


# చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం

## పదవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష, ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్ - 2116/(ప్ర.క్ర. 43/16) ఎస్ డి-4 తేదీ 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 29.12.2017 రోజు సమావేశంలో ఈ పాఠ్య పుస్తకమును 2018-19 విద్యాసంవత్సరంనుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం

## పదవ తరగతి

महाराष्ट्र राज्य पाठ्यपुस्तक निर्मिती व अभ्यासक्रम संशोधन मंडळ

सा विद्या या विमुक्तये

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన మండలి, పుణె

4HF2KZ

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2018

పునర్ముద్రణ: సెప్టెంబర్ 2021

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

### చరిత్ర విషయ సమితి

డా. సదానంద మోరె, అధ్యక్షులు
శ్రీ. మోహన్ శెటె, సభ్యులు
శ్రీ. పాండురంగ బలక్‌వడె, సభ్యులు
డా. శుభాంగనా అత్రే, సభ్యులు
డా. సోమనాథ్ రోడే, సభ్యులు
శ్రీ. బాపూసాహెబ్ శిందే, సభ్యులు
శ్రీ. బాలకృష్ణ చోపడె, సభ్యులు
శ్రీ. ప్రశాంత్ సరూడ్‌కర్, సభ్యులు
శ్రీ. మొగల్ జాధవ్, సభ్యులు సచివ్

### రాజనీతి శాస్త్రం విషయ సమితి

డా. శ్రీకాంత్ పరాంజపే, అధ్యక్షులు
ప్రొ. సాధన కులకర్ణి, సభ్యులు
డా. ప్రకాశ్ పవార్, సభ్యులు
డా. అజింక్యా గాయక్వాడ్, సభ్యులు
ప్రొ. సంగీత ఆహీర్, సభ్యులు
డా. మోహన్ కాశీకర్, సభ్యులు
శ్రీ. వేజనాథ్ కాళె, సభ్యులు
శ్రీ. మొగల్ జాధవ్, సభ్యులు సచివ్

### చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం అధ్యయన మండలి

| | |
|---|---|
| శ్రీ. రాహుల్ ప్రభు | శ్రీ. విశాల్ కులకరీ |
| శ్రీ. సంజయ్ వజ్రేకర్ | ప్రొ. శేఖర్ పాటిల్ |
| శ్రీ. సుభాష్ రాఠోడ్ | శ్రీ. రామ్‌దాస్ ఠాకర్ |
| సౌ. సునితా దళవీ | డా. అజీత్ ఆపటే |
| డా. శివానీ లిమయే | డా. మోహన్ ఖడ్సే |
| శ్రీ. భాహూసాహెబ్ ఉమాటె | సౌ. శివకన్యా కాదేర్కర్ |
| డా. నాగనాథ్ యెవలే | శ్రీ. గౌతమ్ డాంగే |
| శ్రీ. సదానంద్ డోంగరే | డా. వెంకటేశ్ ఖరాత్ |
| శ్రీ. రవీంద్ర పాటిల్ | శ్రీ. రవీంద్ర జిందే |
| సౌ. రూపాలీ గిరకర్ | డా. ప్రభాకర్ లోండే |
| డా. మీనాక్షీ ఉపాధ్యాయ్ | డా. మంజరీ భాలేరావు |
| డా. రావ్‌సాహెబ్ శెళ్కే | ప్రొ. శశి నిఘోజ్కర్ |
| డా. సతీష్ చాపలే | |

### రచయితలు

#### చరిత్ర

డా. శుభాంగన అత్రే
డా. గణేశ్ రావూత్

#### రాజనీతి శాస్త్రం

డా. వైభవీ పళ్‌సులే

### ముఖచిత్రం మరియు అలంకరణ

శ్రీ దేవదత్త ప్రకాశ్ బలక్‌వడే

### అక్షర కూర్పు

సృష్టి, ఖార్‌ఘర్, నవి ముంబయి

### కాగితం

70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్

### ముద్రణాదేశం

### ముద్రణ

### సమన్వయకులు

శ్రీ. మొగల్‌జాధవ్
విశేషాధికారి, చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం
శ్రీమతి వర్షా సరోదే
సహాయ విశేషాధికారి,
చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం
పాఠపుస్తక సంస్థ, పుణె.

### నిర్మితి

శ్రీ. సచ్చితానంద ఆఫళే,
ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. ప్రభాకర్ పరబ్,
నిర్మితి అధికారి
శ్రీ. శశాంక్ కణికదళె,
సహాయక నిర్మితి అధికారి

### అనువాదం

శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు, శ్రీ దొంతుల లక్ష్మీనారాయణ

### సమీక్ష

శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు, శ్రీ దొంతుల లక్ష్మీనారాయణ

### అనువాద సమన్వయకులు

డా॥ శ్రీమతి తులసి భారత్ భూషణ్
విశేషాధికారిణి-తెలుగు, పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

### ప్రకాశకులు

శ్రీ. వివేక్ ఉత్తమ్ గోసావీ, నియంత్రకులు
పాఠ్యపుస్తక సంస్థ,
ప్రభాదేవి, ముంబయి - 25.

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**, అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును** చేకూర్చుటకు; మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**, పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని, ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

విద్యార్థి మిత్రులారా!

మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు చరిత్ర మరియు పౌరశాస్త్రం విషయాన్ని మీరు 'పరిసరాల అధ్యయనం'లో చదివి యున్నారు. ఆరవ తరగతి నుంచి పాఠ్యప్రణాళికలో చరిత్ర మరియు పౌరశాస్త్రం అనునవి స్వతంత్ర విషయాలుగా ఉన్నాయి. ఆరవ తరగతి నుంచి ఈ రెండు విషయాలు ఒకే పాఠ్యపుస్తకంలో పొందుపరచబడినవి. పదవ తరగతి పాఠ్యపుస్తకం మీ చేతికి అందిస్తున్నందుకు మాకు సంతోషంగా ఉన్నది.

పాఠ్యపుస్తకం విషయం స్పష్టంగా అర్థంకావాలని, మనోరంజకంగా ఉండాలనే ఉద్దేశంతోరచింపబడినది. ఈ పాఠ్యపుస్తక అధ్యయనం వలన జ్ఞానంతోబాటు మీకు ఆనందం కలగాలని మా భావన. అందుకోసం పాఠ్యపుస్తకంలో వర్ణచిత్రాలు ఇవ్వబడినవి. పాఠ్యపుస్తకంలోని ప్రతి పాఠం శ్రద్ధతో అధ్యయనం చేయండి. అందులోని ఏ భాగం మీకు అవగతం కాదో ఆ భాగాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ద్వారా అర్థం చేసుకోండి. ఇవ్వబడిన చదరాలలోని విషయం మీ జ్ఞానాన్ని ద్విగుణీకృతం చేస్తుంది. అధిక సమాచారం కొరకు 'యాప్' సహాయంతో క్యు.ఆర్.కోడ్ ద్వారా ప్రతి పాఠానికి సంబంధించిన ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది. అది అధ్యయనానికి తప్పక ఉపయోగపడగలదు. చరిత్ర విషయం మనల్ని రంజింపజేస్తూ మనకు మిత్రునిగా ఉంటుందనే విషయం గ్రహించి ఈ పుస్తకాన్ని చదివినట్లయితే దానిలోని తీయదనం మీకు తప్పకుండా తెలుస్తుంది.

చరిత్ర విభాగంలో 'ఉపయోజిత (అనువర్తిత) చరిత్ర' ఇవ్వబడింది. చరిత్ర అనునది ఒక కుతూహలాన్ని కల్గించే విషయం మరియు అభిరుచిపరంగా చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. కాని అది పాఠశాల పాఠ్యప్రణాళికలో వాస్తవరీత్యా ఎంత వరకు అవసరం అనుదానిపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లయితే భవిష్యత్తులో విద్యార్థులకు ఏ రకమైన వృత్తి అవకాశాలు లభించగలవు, వారు స్వీకరించిన వృత్తిలో వారికి ఈ విషయ అధ్యయనం యొక్క లాభం కొంతైనా జరిగుతుందా అను విషయంలో చాలా మంది మనసుల్లో సందేహం కల్గుతుంది. అవసరమైన సమాచారం అందుబాటులో లేకపోవడం వలన ఈ సందేహాన్ని తొలగించడం కఠినమవుతుంది. ఆ సమాచారం ఈ పాఠ్యపుస్తకం ద్వారా 'చరిత్ర' అను విషయంలో అందుబాటులో ఉంచడం జరిగింది. దైనందిన జీవనంలోని ఏ విషయమైనా కావచ్చు, వృత్తి పరమైన ఏ రంగమైనను కావచ్చు ఆయా విషయాల, ఆయా వృత్తిపరమైన రంగాల అభివృద్ధికి సొంత చరిత్ర ఉంటుంది. ఈ చరిత్ర యొక్క జ్ఞానం వృత్తిలోని నైపుణ్యాల అభివృద్ధి కొరకు ఉపయోగపడుతుందనే అంశం పాఠ్యపుస్తకంలో స్పష్టం చేయబడింది.

రాజనీతి శాస్త్రం విభాగంలో 'భారతీయ సంవిధానం యొక్క ప్రస్థానం' విషయం గురించి సమాచారం ఇవ్వబడింది. అందులో ఎన్నికల ప్రక్రియ వివరాలు, జాతీయ మరియు ప్రాంతీయ ప్రాతిపదికన గల ప్రముఖ రాజకీయ పార్టీలు, వాటి భూమిక, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే సామాజిక, రాజకీయ ఉద్యమాలు అదేవిధంగా భారతీయ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్ళు వీటి గురించి చర్చించడం జరిగింది. ఈ తరగతిలోని విద్యార్థులు త్వరలోనే ఓటర్లు కాగలరు. ఈ నూతన భూమిక కొరకు విద్యార్థులను సమర్థులను చేయుటకు పాఠ్యపుస్తకంలోని ఉద్దేశం ఉపయుక్తమైనదిగా ఉంటుంది.

(డా. సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన మండలి, పుణె

పుణె
తేది: మార్చి 18వ తేది, 2018 ఉగాది
భారతీయ సౌరదినం : 27 ఫాల్గుణం 1939.

# ఉపాధ్యాయుల కొరకు

'చరిత్ర' ఒక కుతూహలాన్ని కలిగించే విషయం మరియు అభిరుచి పరంగా చాలా మందికి ఇష్టమైన విషయం. కాని అది పాఠశాల పాఠ్యప్రణాళికలో వాస్తవంగా ఎంత వరకు అవసరమో దానిమీద ప్రత్యేక దృష్టి సారించినట్లయితే భవిష్యత్తులో పిల్లలకు ఏ రకమైన వృత్తి అవకాశాలు లభించగలవు లేక వారు స్వీకరించిన వృత్తిలో వారికి ఈ విషయాధ్యయనం వలన ప్రత్యేక లాభం జరుగుతుందా అను విషయంపై చాలా మందికి సందేహం కలుగుతుంది. అవసరమైన సమాచారం అందుబాటులో లేని కారణంగా ఈ సందేహాన్ని నివారించడం కఠినమవుతుంది. ఆ సమాచారం ఈ పాఠ్యపుస్తకం ద్వారా అందించడం జరిగింది.

చరిత్ర అధ్యయన పద్ధతి మరియు చరిత్ర లేఖనం అనగా ఏమిటి, అదేవిధంగా చరిత్ర లేఖనం యొక్క చరిత్ర ఈ అంశాల సమాచారం విద్యార్థులకు ఇప్పటివరకు కేవలం కళాశాల మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో అందించబడుచుండేది. పాఠశాల పాఠ్యప్రణాళికలో దానిని పొందుపరచలేదు. అందువలన చరిత్ర యొక్క శాస్త్రీయ పద్ధతి అనగా ఏమిటి అను దాని గురించి విద్యార్థుల మనసుల్లో గందరగోళం ఏర్పడే పరిస్థితిని ఆలోచించి ఈ పాఠ్యపుస్తకంలో చరిత్ర లేఖనం అను విషయంపై మొదటి రెండు పాఠాలలో సులభ పద్ధతిలో సంక్షిప్త సమాచారం ఇవ్వడం జరిగింది.

కేవలం వివిధ రాజ్యాధికారాలు, వాటి మధ్య యుద్ధాలు అదేవిధంగా గొప్ప యోధుల పరాక్రమ గాథలు అంతవరకే చరిత్ర పరిమితం కాదు అని ఈ అంశం యొక్క పరిజ్ఞానం పాఠశాల విద్యార్థులకు చరిత్ర పాఠ్యపుస్తకాల ద్వారా ఎప్పటికప్పుడు అందించడం జరిగింది. అయినప్పటికి ఈ అంశాల బాహ్య చరిత్ర అనగా ఖచ్చితంగా ఏమిటి, చరిత్రకు వర్తమానంతో గల ప్రత్యక్ష సంబంధం ఎలా ఉంటుంది అను దానిని అర్థం చేసుకొను అవకాశం పాఠశాల విద్యార్థులకు లభింపకుండెను. ఈ అంశాన్ని ముఖ్యంగా దృష్టిలో ఉంచుకొని పదవ తరగతి పాఠ్యప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ పాఠ్యపుస్తకంలోని పాఠాల రూపకల్పన కూడా వాటి కనుగుణంగానే చేయడం జరిగింది.

వాస్తవంగా చూచినట్లయితే దైనందిన వ్యవహార జీవనంతో చరిత్రకు చాలా విడదీయరాని బంధం ఉన్నది. దానిని స్పష్టం చేసే 'ఉపయోజిత చరిత్ర' లేక 'ప్రజలకొరకు చరిత్ర' అను నూతన జ్ఞానశాఖలు గత కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధి చెందసాగాయి. విదేశాలలోని విశ్వవిద్యాలయాల ద్వారా ఈ విషయం యొక్క పాఠ్యప్రణాళిక లభ్యమైనది. ఈ పాఠ్యపుస్తకంలో ఈ నూతన విషయం యొక్క పరిచయం చేయుటతోబాటు వివిధ వృత్తులలోని మూల్యవర్ధిత (విలువ ఆధారిత) సేవలకోసం చరిత్ర యొక్క లోతైన అధ్యయనం అదేవిధంగా అటువంటి అధ్యయనం చేసిన గొప్ప చరిత్రకారుల అవసరం ఎలా ఏర్పడుతుందో కూడా చెప్పబడింది. అందుకోసం పాఠ్యప్రణాళిక మరియు ఆ పాఠ్యప్రణాళిక ఎక్కడ అందుబాటులో ఉందో అటువంటి సంస్థల వివరాలను ఇవ్వడం జరిగింది.

నిత్య జీవితంలోని ఏ విషయమునకైనను వృత్తిపరమైన ఏ రంగమునకైనను, ఆయా అంశాల, ఆయా వృత్తిపరమైన రంగాల అభివృద్ధి యొక్క సొంత చరిత్ర ఉంటుంది మరియు ఆ చరిత్ర యొక్క జ్ఞానం వృత్తి నైపుణ్యాల వృద్ధికొరకు ఎలా ఉపయోగపడుతుందనే అంశం ఈ పాఠ్యపుస్తకంలో స్పష్టం చేయడం జరిగింది.

కళాశాల ప్రవేశ ద్వారం ముందు నిలబడియున్న పదవ తరగతి విద్యార్థికి పట్టా లభించుటకు, భవిష్యత్తులో అభివృద్ధి కొరకు అనుకూలమైన వృత్తి ఎన్నుకోగలగాలని సరియైన దిశను ఎలా నిర్ణయించుకోవాలనే విషయం గురించి చాలా సందేహాలు ఉంటాయి. ప్రత్యేకించి చరిత్ర విషయంలో ప్రావీణ్యం సంపాదించాలనే కోరిక గల విద్యార్థులను ప్రోత్సాహించుట కొరకు మార్గదర్శనం చేసే పుస్తకాలు అరుదుగానే ఉన్నాయి. ఈ పాఠ్యపుస్తకం ద్వారా ఆ లోటును పూర్తి చేసే ప్రయత్నం చేయబడింది. అందుకోసం సరియైన సమాచారంతోబాటు ఆనందకర సమాచారం మరియు సంయుక్త చిత్రాలను కూడా పొందుపరచడం జరిగింది.

పాఠశాల స్థాయిలో పౌరశాస్త్రం మరియు రాజనీతి శాస్త్రం విషయ పాఠ్యప్రణాళికలో సామాజిక-రాజకీయ పరిసరాల పరిచయం నుంచి అంతర్జాతీయ సంబంధాలు, మన దేశంలోని రాజకీయ ప్రక్రియల స్వరూపం వరకు ఇంతటి విశాల ఆశయం పొందుపరచబడింది. ఈ ఆశయం యొక్క అధ్యయన ఉద్దేశాలు మనం అధ్యాపనం ద్వారా సాధ్యం చేస్తాం. అయినప్పటికి దానితోబాటు పదవ తరగతిలో మాత్రం తరగతిలోని అంతరక్రియను తప్పింపరాదు. ఆ దైనందిన సంఘటనలు, వ్యవహారాలతో ముడిపెట్టవలెను. భారతీయ ప్రజాస్వామ్యం ముందు సవాళ్ళు నిజంగా ఉండనే ఉన్నాయి. కాని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే సంప్రదాయం పెద్దయెత్తున నిర్మాణం అయింది. దాని వాస్తవ రూపం వివేచన చర్చలు, సంభాషణల ద్వారా జరుగవచ్చును. చిన్న చిన్న జట్ల ద్వారా విద్యార్థులు అభివ్యక్తులగుటకు అవకాశం ఉండాలి.

పాఠ్యపుస్తకంలోని ఆశయ కూర్పు విద్యార్థులలో ఏదో ఒక కొత్త అంశం నేర్చుకొను ఉత్సాహాన్ని నిర్మాణం చేయునదిగా ఉంది. దానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పూర్తిగా మద్దతు నిస్తారనుటలో సందేహం లేదు.

## సామర్థ్యాల వివరణలు

| క్ర. | అంశం | సామర్థ్యములు |
| --- | --- | --- |
| 1. | ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలంలోని చరిత్ర యొక్క చికిత్సాత్మక పరిశీలన | • చరిత్ర లేఖనా సంప్రదాయాన్ని స్పష్టం చేయుట.<br>• చరిత లేఖనా శాస్త్రం అభివృద్ధి జరుగుటకు అనేక పాశ్చాత్య మేధావుల తోడ్పాటు జరిగిందని తెలుసుకోగలుగుట.<br>• భారతదేశ చరిత్రలోని వివిధ కాలఖండాలను చికిత్సాత్మక, తులనాత్మక అధ్యయనం చేయగలుగుట.<br>• భారతదేశంలో అదేవిధంగా ప్రపంచంలో జరిగిన చారిత్రక పరిశోధనల వివరాలు సేకరించగలుగుట.<br>• చరిత్ర శాస్త్రశుద్ధమైన అధ్యయన విషయమని చెప్పగలుగుట. |
| 2. | ఉపయోజిత చరిత్ర | • ఉపయోజిత చరిత్ర భావనను చెప్పగలుగుట.<br>• వివిధ విషయాలలో మరియు జీవనంలో జరిగే చరిత్ర ఉపయోగాన్ని అర్థం చేసుకొనుట మరియు ఆచరణలో పెట్టుట.<br>• చారిత్రక సంఘటనల సమకాలీనతను గుర్తించగలుగుట.<br>• చారిత్రక లేఖనంలోని వివిధ ఆలోచనా స్రవంతులను పరిచయం చేసుకోగలుగుట. |
| 3. | ప్రసార మాధ్యమాలు మరియు చరిత్ర | • వివిధ ప్రసార మాధ్యమాలు మరియు చరిత్ర వీటి మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించ గలుగుట.<br>• వివిధ ప్రసార మాధ్యమాలలోని సమాచారం ఆధారంగా నిష్పక్షపాతంగా సొంత చారిత్రక దృష్టికోణాన్ని అభివృద్ధి పరచుకొన గలుగుట.<br>• సంబంధిత వృత్తిలోని వృత్తిపరమైన రంగాల వివరాలను సేకరించుట. |
| 4. | మనోరంజన మాధ్యమాలు మరియు చరిత్ర | • మనోరంజనం యొక్క ఆవశ్యకతను స్పష్టం చేయగలుగుట.<br>• మనోరంజనం యొక్క మాధ్యమాలు, చరిత్ర వీటిలోని పరస్పర సంబంధాల విశ్లేషణ చేయగలుగుట.<br>• మనోరంజన మాధ్యమాలలో జరిగే మార్పులను తెలుసుకోగలుగుట. |
| 5. | కళలు, క్రీడలు మరియు సాహిత్య రంగం-చరిత్ర | • భారతదేశంలోని వివిధ కళల గురించిన వివరాలు చెప్పగలుగుట.<br>• వేర్వేరు ఆటలలో భారతీయుల కృషి గురించి అభిమానం కలిగియుండుట మరియు దాని నుంచి ప్రేరణ పొందగలుగుట.<br>• కళలు, క్రీడలు, సాహిత్యరంగంలోని వివిధ విషయాల వివరాలను చెప్పుట.<br>• కళలు, క్రీడలు, సాహిత్యాల చారిత్రక ఉపయోగాన్ని చెప్పగలుగుట. |
| 6. | పర్యటన మరియు చరిత్ర | • పర్యటన రంగం కొరకు చరిత్ర ఉపయోగం జరుగుతుందని తెలుసుకొనుట.<br>• మన దేశంలోని పర్యటన యొక్క అవకాశాలను చెప్పగలుగుట.<br>• పర్యటన చాలా మందికి జీవనోపాధి అవకాశాన్ని కల్పిస్తుందని తెలుసుకొనుట.<br>• చరిత్ర మరియు పర్యటనల పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకోగలుగుట. |
| 7. | చరిత్ర మరియు ఇతర రంగాలు | • చరిత్ర అధ్యయనంలో వస్తు సంగ్రహాలయాల/గ్రంథాలయాల ప్రాముఖ్యతను చెప్పగలుగుట.<br>• చరిత్ర అధ్యయనం ద్వారా వాస్తవ విశ్లేషణ చేయవచ్చుననే భావనను పెంపొందించుకొనుట.<br>• చరిత్రను ఇతర అధ్యయన క్షేత్రాలతో సమన్వయపరచుట. |

# విషయ సూచిక

## ఉపయోజిత (అనువర్తిత) చరిత్ర


| క్ర.సం. | పాఠం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | చరిత్ర లేఖనం : పాశ్చాత్య సంప్రదాయం .............. | 1 |
| 2. | చరిత్ర లేఖనం : భారతీయ సంప్రదాయం............. | 7 |
| 3. | ఉపయోజిత చరిత్ర ..................................... | 15 |
| 4. | భారతీయ కళల చరిత్ర ................................ | 22 |
| 5. | ప్రసారమాధ్యమాలు మరియు చరిత్ర .................. | 32 |
| 6. | మనోరంజన మాధ్యమాలు మరియు చరిత్ర........... | 39 |
| 7. | ఆటలు మరియు చరిత్ర ................................ | 46 |
| 8. | పర్యటన మరియు చరిత్ర.............................. | 52 |
| 9. | చారిత్రక సంపదల సంరక్షణ ............................ | 59 |

# 1. చరిత్ర లేఖనం - పాశ్చాత్య సంప్రదాయం

1.1 చరిత్ర లేఖన సంప్రదాయం
1.2 ఆధునిక చరిత్ర లేఖనం
1.3 యూరప్‌లో శాస్త్రీయ దృక్పథ వికాసం, చరిత్ర లేఖనం
1.4 ముఖ్యమైన మేధావులు


గత కాలంలో జరిగిన సంఘటనలను క్రమబద్ధంగా జోడించి వాటిని అవగతం చేసుకొనే ఉద్దేశంతో చరిత్ర యొక్క పరిశోధన, లేఖనం, అధ్యయనం చేయబడుతుంది. ఇది నిరంతరం జరిగే ఒక ప్రక్రియ.

వైజ్ఞానిక జ్ఞానశాఖల్లో లభించే జ్ఞానం యొక్క ప్రామాణికతను పరీక్షించి చూచుటకు ప్రాయోగిక పద్ధతి, ప్రత్యక్ష పరిశీలనలను అవలంబిస్తారు. ఈ పద్ధతుల ఆధారంగా వివిధ సంఘటనల సందర్భంలో సర్వకాలీన, సార్వజనీన నియమాలు ఏర్పరచుట, వాటిని మళ్ళీ మళ్ళీ నిరూపించడం సాధ్యమవుతుంది.

చరిత్ర పరిశోధనలో ప్రాయోగిక పద్ధతి, ప్రత్యక్ష పరిశీలనలను అవలంబించడం సాధ్యం కాదు. ఎందుకంటె చరిత్రలో సంఘటనలు గడిచినవై ఉంటాయి. అప్పుడు వాటిని పరిశీలించడం కొరకు అక్కడ మనం ఉండం, ఆ సంఘటనలను పునరావృతం చేయలేము. అదేవిధంగా సర్వకాలీన, సార్వజనీన నియమాలను ఏర్పరచుట, ఆ నియమాలను నిరూపించడం సాధ్యం కాదు.

ప్రథమంగా చారిత్రక దస్తావేజులు రాయటం కొరకు ఏ భాషలు, లిపి ఉపయోగించడం జరిగిందో వాటిని చదవడానికి, అర్థం చేసుకోవడానికి ఆ భాషలు, లిపి తెలిసిన నిపుణుల అవసరం ఉంటుంది. ఆ తరువాత అక్షరరూపం అనగా అక్షరాల వక్రత, రచయిత భాషాశైలి, ఉపయోగించబడిన కాగితం యొక్క నిర్మాణ కాలం, కాగితం రకం, అధికార దర్శక ముద్ర వంటి వివిధ అంశాలను తెలిసినవారు సంబంధిత దస్తావేజులు నిజమైనవో కావో అనునది నిశ్చయించుటకు సహాయపడగలరు. ఆ తరువాత చరిత్రకారులు చారిత్రక సందర్భాన్ని తులనాత్మక విశ్లేషణ ఆధారంగా దస్తావేజులలోని సమాచారం యొక్క విశ్వసనీయతను పరీక్షించగలుగుతారు.

### చరిత్ర పరిశోధన పద్ధతి



చరిత్ర పరిశోధనకు సహకరించే వివిధ విజ్ఞానశాఖలు, సంస్థలు ఉన్నాయి. ఉదా: పురావస్తుశాస్త్రం, దస్తావేజుల భాండాగారం, వ్యవస్థాపన, వ్రాత ప్రతుల అధ్యయనం, ప్రాచీన దస్తావేజులు, అక్షర లిపి శాస్త్రం భాషారచనా శాస్త్రం, నాణెముల శాస్త్రం, వంశావళుల అధ్యయనం మొదలగునవి.

## 1.1 చరిత్ర లేఖన సంప్రదాయం

చరిత్రలో లభ్యమైన ఆధారాలను చికిత్సాత్మక పరిశోధన చేసి, భూతకాలంలో జరిగిన సంఘటనల యొక్క రూపకల్పన ఎలా చేయబడుతుందో మనం చూసాం. ఇలా రూపకల్పన చేసే లేఖనా పద్ధతిని చరిత్ర లేఖనం అని అంటారు. ఈ విధంగా చరిత్ర యొక్క చికిత్సాత్మక రూపకల్పన చేసే పరిశోధకుడిని చరిత్రకారుడు అని అంటారు.

అనగా చరిత్రను రూపకల్పన చేస్తున్నపుడు భూతకాలంలో జరిగిన ప్రతి సంఘటనను నమోదు చేయుట, దాని జ్ఞానాన్ని కలుగజేయుట చరిత్రకారునికి సాధ్యం కాదు. చరిత్ర యొక్క రూపకల్పన చేస్తున్నపుడు చరిత్రకారుడు భూతకాలంలోని ఏ సంఘటనలను ఎన్నుకొంటాడు అనునది అతడు పాఠకులకు ఏమి అందించాలనుకుంటాడో దానిపై ఆధారపడి ఉంటుంది. ఎన్నుకోబడిన సంఘటనలను రూపకల్పన చేస్తున్నపుడు అవలంబించిన ఆలోచనా దృక్పథం అనే అంశం చరిత్రకారుని రచనాశైలి నిశ్చయిస్తుంది.

ప్రపంచంలోని ప్రాచీన సంస్కృతులలో ఇటువంటి చరిత్ర లేఖనం చేయు సంప్రదాయం లేకుండెను. కాని ఆ ప్రజలకు భూతకాలం యొక్క జ్ఞానం లేక జిజ్ఞాస లేదని చెప్పలేము. పెద్దల ద్వారా విన్న పూర్వీకుల జీవనం, పరాక్రమాల కథలను ముందు తరాల వరకు చేరవేసే అవసరం ఆ కాలంలో కూడా యుండెను. గుహచిత్రాల ద్వారా స్మృతుల సంరక్షణ, కథలను చెప్పుట, పాటలు, జానపద గేయగానం వంటి సంప్రదాయం ప్రపంచంలోని సంస్కృతులలో అతిప్రాచీన కాలం నుంచి అస్తిత్వంలో ఉండెను. ఆధునిక చరిత్ర లేఖనంలోని ఆ సంప్రదాయాలను చరిత్ర ఆధారాల రూపంగా ఉపయోగించబడుచుండును.

**మీకు తెలుసా?**



ఫ్రాన్స్‌లో లువ్ర అను వస్తుప్రదర్శన శాలలోని అతి ప్రాచీన శిలా శాసనాలు

పై చిత్రంలో చేతిలో డాలు, బల్లెం చేతబట్టిన సైనికుల క్రమశిక్షణాపూరితమైన వరుస మరియు వారికి నాయకత్వం వహించే సేనాని కనిపిస్తున్నాడు.

చారిత్రక సంఘటనలను లిఖిత పూర్వకంగా నమోదు చేయు సంప్రదాయం మెసొపెటోమియాలోని సుమేర్ సంస్కృతిలో ప్రారంభమైనదని ప్రస్తుత పరిస్థితిలో చెప్పవచ్చును. సుమేర్ సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులు, వారి మధ్య జరిగిన పోరాటాల కథల వర్ణనలు ఆనాటి శిలాశాసనాలలో భద్రపరచబడినవి. అందులోని అతి ప్రాచీన శిలాశాసనం సుమారు 4500 సంవత్సరాల పూర్వం సుమేర్‌లో రెండు రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాన్ని నమోదు చేయబడియున్న ఆ శిలాశాసనం ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని లువ్ర అను ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వస్తు ప్రదర్శనశాలలో ఉంచబడింది.

## 1.2 ఆధునిక చరిత్ర లేఖనం

ఆధునిక చరిత్ర లేఖన పద్ధతికి నాలుగు ముఖ్యమైన విశిష్టతలు చెప్పబడుతున్నాయి.

(1) ఈ పద్ధతి శాస్త్రీయమైనది. దాని ప్రారంభం యోగ్యమైన ప్రశ్నల రూపకల్పనతో ప్రారంభం అవుతుంది.

(2) ఈ ప్రశ్నలు మానవ కేంద్రితములై యుండును. అనగా అవి భూతకాలంలోని వివిధ మానవ సమాజాల సభ్యులు విశిష్టమైన కాలవ్యవధిలో చేసిన పనులకు సంబంధించి ఉంటాయి. చరిత్రలో ఆ పనులను దైవ

సంఘటనలుగా లేక దేవీదేవతల కథలతో జోడించే ప్రయత్నం చేయబడదు.

(3) ఈ ప్రశ్నల యొక్క సమాధానాలు విశ్వసనీయ ఋజువుల ఆధారంగా ఉంటాయి. అందువలన చరిత్ర రూపకల్పన హేతు బద్ధంగా ఉంటుంది.

(4) మానవజాతి భూతకాలంలో చేసిన కృత్యాల ఆధారంగా మానవజాతి ప్రస్థానం యొక్క సూక్ష్మపరిశీలన చరిత్రలో తీసుకోబడుతుంది.

పై విశిష్టతలతో కూడియున్న ఆధునిక చరిత్ర లేఖనం యొక్క సంప్రదాయ బీజాలు ప్రాచీన గ్రీకు చరిత్రకారుల రచనలలో కనిపిస్తాయి అని భావింపబడుతుంది. 'హిస్టరీ' అను పదం గ్రీకు భాషలోనిది. క్రీ.పూ. 5వ శతాబ్దానికి చెందిన హిరడోటస్ అను గ్రీకు చరిత్రకారుడు ప్రథమంగా అతని 'ద హిస్టరీజ్' అను గ్రంథ శీర్షికకోసం ఉపయోగించాడు.

## 1.3 యూరప్‌లోని శాస్త్రీయ దృక్పథం యొక్క అభివృద్ధి మరియు చరిత్ర లేఖనం

క్రీస్తు శకం పద్దెనిమిదవ శతాబ్దం వరకు యూరప్‌లో తత్వజ్ఞానం, విజ్ఞాన శాస్త్ర రంగాలలో చెప్పుకోదగిన అభివృద్ధి జరిగింది. శాస్త్రీయ పద్ధతిని ఉపయోగించి సామాజిక, చారిత్రక సత్యాలను కూడా అధ్యయనం చేయుట సాధ్యమనే నమ్మకం మేధావులకు అనిపించ సాగింది. తరువాత కాలంలో యూరప్ - అమెరికాలలో చరిత్ర, చరిత్ర లేఖనం అను విషయాలకు సంబంధించి చాలా మేధోమదనం జరిగింది. చరిత్ర లేఖనంలో వాస్తవికతకు ప్రాముఖ్యత వచ్చింది.

పద్దెనిమిదవ శతాబ్దానికి పూర్వం యూరప్‌లోని విశ్వవిద్యాలయాలలో అంతట దైవసంబంధ చర్చలు, దానికి సంబంధించిన తత్వజ్ఞానం అను అంశాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. కాని ఈ పరిస్థితి మెల్లమెల్లగా మారసాగింది. క్రీస్తు శకం 1737లో జర్మనిలో గ్యాటింగెన్ విశ్వవిద్యాలయం స్థాపించబడింది. ఈ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి సారిగా చరిత్రకు ప్రత్యేక స్థానం సంప్రాప్తించింది. ఆ వెనువెంటనే జర్మనీలోని ఇతర విశ్వవిద్యాలయాలు కూడా చరిత్ర అధ్యయన కేంద్రాలుగా తయారైనవి.

## 1.4 ముఖ్యమైన మేధావులు

చరిత్ర లేఖనా శాస్త్రం అభివృద్ధి చెందడంలో చాలా మంది మేధావుల చేయూత అవసరమైంది. అందులోని కొంతమంది ముఖ్యమైన మేధావుల వివరాలు తెలుసుకొందాం.

**రెనె దెకార్త్ (1596-1650) :** చరిత్ర లేఖనం కొరకు ఉపయోగించబడె చారిత్రక ఆధారాలు ముఖ్యంగా దస్తావేజుల విశ్వసనీయతను పరీక్షించుట అవసరం అనే అభిప్రాయం పట్టువదలకుండా ప్రతిపాదించబడుచుండేది. అందులో రెనె దెకార్త్ అను ఫ్రెంచ్ తత్వవేత్త అగ్రేసరుడు. అతడు రచించిన 'డిస్కోర్స్ ఆన్ ద మెథడ్' అను గ్రంథంలోని ఒక నియమం శాస్త్రీయమైన పరిశోధన దృష్ట్యా చాలా ముఖ్యమైనదిగా భావింపబడుతుంది. 'ఏదేని ఒక విషయం సత్యమైనదని సంశయం లేకుండా నిలద్రొక్కుకోదో అప్పటివరకు దానిని స్వీకరించ కూడదు' అనేదే ఆ నియమం.


రెనె దెకార్త్

**వాల్తేర్ (1694-1778) :** వాల్తేర్ అసలు పేరు ఫ్రాన్స్వామరి అరుయె. వాల్తేర్ అను ఫ్రెంచ్ తత్వవేత్త చరిత్ర లేఖనం కొరకు కేవలం విశ్వసనీయత, ప్రమాణికత మరియు సంఘటనల కాలక్రమం వీటి పైనే దృష్టి పెట్టకుండా ఆనాటి సమకాలీన సమాజం యొక్క సంప్రదాయాలు, వ్యాపారం, ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మొదలగు అంశాల గురించి ఆలోచించడం అవసరమనే భావనను ప్రతిపాదించాడు. అందువలన చరిత్ర రచన చేస్తున్నపుడు మానవ జీవనాన్ని సర్వతోముఖంగా ఆలోచించాలనే భావన ముందుకు వచ్చింది. ఆ దృష్టికోణంలో వాల్తేర్ ఆధునిక చరిత్ర లేఖనం యొక్క జనకుడు అని భావింపవచ్చును.


వాల్తేర్

**జార్జ్ విల్హెమ్ ఫ్రెడరిక్ హెగెల్ (1770-1831) :** ఈ జర్మన్ తత్వవేత్త చారిత్రక వాస్తవాలు తార్కిక పద్ధతిలో



జార్జ్ విల్హెమ్ ఫ్రెడరిక్ హెగెల్

రూపకల్పన చేయాలనే అంశంపై శ్రద్ధ చూపాడు. చరిత్రలోని సంఘటనల క్రమం అభివృద్ధిని చూపించేదిగా ఉంటుంది. దానితోబాటు చరిత్ర యొక్క కూర్పును చరిత్రకారుడు ఎప్పటికప్పుడు లభించే ఋజువుల ప్రకారం మార్పు చేస్తుండడం సహజమనే ప్రతిపాదన అతడు చేశాడు. అతని ఆలోచన వలన చరిత్ర అధ్యయన పద్ధతి విజ్ఞానశాస్త్ర పద్ధతికంటె భిన్నం అయినప్పటికి అది తక్కువైనది కాదనే విషయం చాలా మంది తత్వవేత్తలు విశ్వసించారు. 'ఎన్సైక్లోపిడియా ఆఫ్ ఫిలాసిఫికల్ సైన్సెస్' అను గ్రంథంలో అతని వ్యాఖ్యలు, రచనల సంకలనం ఉంది. హెగెల్ రచించిన 'రిజన్ ఇన్ హిస్టరీ' అను పుస్తకం ప్రసిద్ధి గాంచింది.

**తెలుసుకోండి**

హెగెల్ అభిప్రాయం ప్రకారం ఏదేని సంఘటన యొక్క ఆశయం తెలుపుటకు దానిని రెండు విభిన్న తరగతులుగా విభజించవలసి వస్తుంది. అలా చేయకపోయినచో మానవుని అంతరాత్మకు ఆ సంఘటన అవగతం కాదు. ఉదాహరణకు సత్యం -అసత్యం మంచి-చెడు. ఈ పద్ధతిని 'ద్వంద్వవాదం' (డయలెక్టిక్స్) అని అంటారు. ఈ పద్ధతిలో ప్రథమంగా ఒక సిద్ధాంతం రూపొందిచబడును. ఆ తరువాత ఆ సిద్ధాంతాన్ని ఛేదించే ప్రతిసిద్ధాంతం రూపొందించ బడుతుంది. ఆ రెండు సిద్ధాంతాల తర్కబద్ధమైన చర్చల అనంతరం రెండింటి సారం ఎందులో పొందుపరచబడుతుందో అటువంటి సిద్ధాంతం సమన్వయాత్మకంగా రూపకల్పన చేయబడుతుంది.


**లియోపాల్డ్ వాన్ రాంకె (1795-1886) :** పంతొమ్మిదవ శతాబ్దంలో చరిత్ర లేఖన పద్ధతిపై ముఖ్యంగా బర్లిన్ విశ్వవిద్యాలయంలోని లియోపాల్డ్ వాన్ రాంకె యొక్క ఆలోచనల ప్రభావం ఉండెను. అతడు చరిత్ర పరిశోధన యొక్క పరిశీలనాత్మక పద్ధతి ఎలా ఉండాలనే విషయాన్ని చెప్పాడు. మూలాధార దస్తావేజుల ఆధారంగా లభ్యమైన సమాచారం అత్యధిక ప్రాముఖ్యత కలిగినదనే అంశానికి అతడు ప్రాధాన్యతనిచ్చాడు. అదేవిధంగా చారిత్రక సంఘటనతో ముడివడియున్న అన్ని రకాల పత్రాలు,



లియోపాల్డ్ వాన్ రాంకె

దస్తావేజులను శ్రమించి పరిశోధించడం చాలా ముఖ్యమని అతడు తెలిపాడు. ఈ పద్ధతిలో చారిత్రక సత్యం వరకు చేరుకోవడం సాధ్యమవుతందనే అతడు విశ్వాసాన్ని వ్యక్తం చేశాడు. చరిత్ర లేఖనంలో కాల్పనికతను అతడు విమర్శించాడు. అతడు ప్రపంచ చరిత్ర రూపకల్పనపై శ్రద్ధ వహించాడు. 'ద థియరీ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ హిస్టరీ' మరియు 'ద సీక్రెట్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ' అను గ్రంథాలలో అతని వివిధ రచనల పొందుపరచబడినవి.

**కార్ల్ మార్క్స్ (1818-1883) :** పంతొమ్మిదవ శతాబ్ద ఉత్తరార్ధంలో కార్ల్ మార్క్స్ రూపొందించిన సిద్ధాంతం వలన చరిత్ర దృక్కోణంలో ముఖ్యమైన మార్పులు తీసుకువచ్చే ఆలోచనా సరళి అస్తిత్వంలోనికి వచ్చింది. చరిత్ర అమూర్త భావనలకు సంబంధించినది కాకుండా జీవించియున్న మానవులకు సంబంధించియుండును. మనుషుల మధ్య బంధుత్వాలు వారి ప్రాథమిక అవసరాలు తీర్చుకొనుటకు అందుబాటులో ఉన్న ఉత్పాదక సాధనాల స్వరూపం యాజమాన్యాలపై ఆధారపడి ఉంటాయి. సమాజంలో వేర్వేరు



కార్ల్‌మార్క్స్

వర్గాలకు ఈ సాధనాలు సమానపాల్లలో లభ్యంకావు. దానినుంచి సమాజంలో వర్గాధారిత విషమ విభజన జరిగి వర్గపోరాటాలు నిర్మాణమవుతాయి. మానవ చరిత్ర ఇటువంటి వర్గ పోరాట చరిత్ర కావటం

వలన ఏ వర్గం ఆధీనంలో ఉత్పాదక సాధనాలు ఉంటాయో ఆ వర్గం ఇతర వర్గాలను ఆర్థికంగా శోషణ చేస్తుందని ప్రతిపాదించాడు. అతడు రచించిన 'దాస్ క్యాపిటల్' అను గ్రంథం ప్రపంచ ప్రసిద్ధి గాంచింది.

**అనల్స్ పద్ధతి :** ఇరవయవ శతాబ్ద ప్రారంభంలో ఫ్రాన్స్‌లో అనల్స్ అను పేరున పిలువబడే చరిత్ర లేఖన పద్ధతి ఆవిర్భవించింది. అనల్స్ పద్ధతి వలన చరిత్ర లేఖనానికి ఒక విభిన్నమైన మార్గం లభించింది. చరిత్ర అధ్యయనం కేవలం రాజకీయ సంఘటనలు, రాజులు, గొప్ప నాయకులు, వాతో ముడివడి యున్న రాజకీయం, దౌత్యం, యుద్ధాలపైనే కేంద్రీకృతం చేయకుండా సమకాలీన వాతావరణం, స్థానిక ప్రజలు, వ్యవసాయం, వ్యాపారం, సాంకేతిక పరిజ్ఞానం, రవాణా, సంప్రదింపుల సాధనాలు, సామాజిక విభజన, సమూహం యొక్క మానసికత వంటి విషయాల అధ్యయనం చేయడం కూడా ముఖ్యమైనదిగా భావించబడసాగింది. అనల్స్ పద్ధతి ప్రారంభించడం దానిని అభివృద్ధి పరచిన కీర్తి ఫ్రెంచ్ చరిత్రకారులకు ఇవ్వబడుతుంది.

### స్త్రీవాద చరిత్ర లేఖనం

స్త్రీవాద చరిత్ర లేఖనం అనగా స్త్రీల దృష్టికోణం నుంచి చేసిన చరిత్ర పునఃరచన. సీమా-ద-బోవా అను ఫ్రెంచ్ విదుషీమణి స్త్రీ వాదం యొక్క ప్రాథమిక పాత్రను నిరూపించింది. స్త్రీవాద చరిత్ర లేఖనంలో స్త్రీలను చేర్చకొనుటతోబాటు చరిత్ర లేఖనా రంగంలోని పురుషాధిక్యత యొక్క దృష్టికోణాన్ని పునరాలోచించడానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. ఆ తరువాత స్త్రీల జీవనంతో ముడివడిన ఉద్యోగం, జీవనోపాధి, ట్రేడ్ యూనియన్, వారికోసం పని చేయు సంస్థలు, స్త్రీల కుటుంబ జీవనం వంటి వివిధ అంశాలపై విస్తృతమైన ఆలోచన జరిపే పరిశోధనలు ప్రారంభమయ్యాయి. 1990 తరువాత 'స్త్రీలు' ఒక స్వతంత్ర సామాజిక వర్గంగా భావింపబడి చరిత్ర రాయడంపై ప్రాధాన్యం ఇవ్వబడినట్లు కనిపిస్తుంది.

**మైకెల్ ఫుకో (1926-1984) :** ఇరవయవ శతాబ్దం లో ఫ్రెంచ్ చరిత్ర కారుడు మైకేల్ ఫుకో రచన ద్వారా చరిత్రలేఖనంలో ఒక క్రొత్త భావన ముందుకు వచ్చింది. అతడు రాసిన 'ఆర్కియాలజీ ఆఫ్ నాలెజ్' అను గ్రంథం లో అతడు చరిత్రను కాలక్రమానుసారంగా అఖండిత రూపకల్పన చేయుపద్ధతి సరియైనది కాదని ప్రతిపాదించాడు. పురావస్తుశాస్త్రంలో అంతిమ సత్యం వరకు చేరుకొనే ఉద్దేశ్యం కాకుండా భూతకాలం లోని పరిస్థితుల పరిణామాలను స్పష్టీకరించు ప్రయత్నం ఉంటుందనే దిశగా దృష్టిసారించాడు. ఫుకో చరిత్రలోని పరిస్థితుల పరిణామాల (మార్పుల) యొక్క స్పష్టీకరణకు ప్రాధాన్యత నిచ్చాడు. కావున అతడు ఈ పద్ధతిని పురావస్తు పరిజ్ఞానం అని అన్నాడు.


మైకేల్ ఫుకో

చరిత్ర కారులు పూర్వం పరిగణలోనికి తీసుకోని మనోవైకల్యం, వైద్యశాస్త్రం, కారాగార వ్యవస్థ వంటి అంశాలను అతడు చరిత్ర దృష్టి కోణం నుంచి ఆలోచించాడు.

ఆధునిక చరిత్రలేఖనం యొక్క విస్తరణ ఈ విధంగా నిరంతరం విస్తరిస్తూ పోయింది. సాహిత్యం, వాస్తుశాస్త్రం, శిల్పకళ, చిత్రకళ, సంగీతకళ, నృత్య కళ, నాట్య కళ, చలనచిత్ర నిర్మాణం, దూరదర్శిని వంటి వివిధ విషయాల యొక్క ప్రత్యేక చరిత్ర లిఖించబడసాగింది.

1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుంచి సరియైన ప్రత్యమ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) ఆధునిక చరిత్ర లేఖన జనకుడుగా .................. ను చెప్పవచ్చును.

(అ) వాల్తేర్ (ఆ) రెనె దెకార్త్

(ఇ) లియొపాల్డ్ రాంకె (ఈ) కార్ల్ మార్క్స్

(2) ఆర్కియాలజీ ఆఫ్ నాలెజ్ అను గ్రంథాన్ని ................ అనునతడు రాసాడు.

(అ) కార్ల్ మార్క్స్ (ఆ) మైకేల్ ఫుకో

(ఇ) లుసియా ఫెబర్ (ఈ) వాల్తేర్

(ఆ) కింది వాటిలో సరికాని జతను సరిచేసి మరల రాయండి.

(1) జార్జ్ విల్హెమ్ ఫ్రెడరిక్ హెగెల్ - రీజన్ ఇన్ హిస్టరీ

(2) లియొపోల్డ్‌వాన్ రాంకె - ద థియరీ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ హిస్టరీ

(3) హిరొడోటస్ - ద హిస్టరీజ్

(4) కార్ల్ మార్క్స్ - డిస్కోర్స్ ఆన్ ద మెథడ్

2. టిప్పణులు రాయండి.

(1) ద్వంద్వ వాదం (2) అనల్స్ పద్ధతి

3. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టపరచండి.

(1) స్త్రీల జీవనంతో ముడిపడిన వివిధ కోణాలపై ఆలోచన చేయు పరిశోధనలు ప్రారంభమయినవి.

(2) ఫుకో యొక్క లేఖన పద్ధతిని అతడు పురావస్తు పరిజ్ఞానం అని పేర్కొన్నాడు.


4. కింది ప్రశ్నలకు 25 నుంచి 30 పదాలలో జవాబులు రాయండి.

(1) చరిత్ర లేఖనం అనగానేమి?

(2) రెనె దెకార్త్ అనునతడు చరిత్రలేఖనంలో ఏ అభిప్రాయానికి ప్రాధాన్యత నిచ్చాడు?

(3) వాల్తేర్‌ను అధునిక చరిత్రలేఖన జనకుడని ఎందుకు అంటారు?

5. కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.




6. కింది ప్రశ్నలకు విపులంగా జవాబులు రాయండి.

(1) కార్ల్ మార్క్స్ యొక్క వర్గ సిద్ధాంతాన్ని స్పష్టీకరించండి.

(2) ఆధునిక చరిత్రలేఖన పద్ధతి యొక్క నాలుగు విశిష్టతలేవి?

(3) స్త్రీవాద చరిత్ర లేఖనం అనగానేమి?

(4) లియొపాల్డ్ వాన్ రాంకే యొక్క చరిత్రకు సంబంధించిన దృక్పథాన్ని స్పష్టం చేయండి.

**ఉపక్రమం**

(1) నీకు నచ్చిన ఏదేని విషయంపై విస్తృతమైన సమాచారాన్ని సంగ్రహించి దాని చరిత్రను రాయండి.

ఉదా:,

* పెన్ (కలము) యొక్క చరిత్ర
* ముద్రణ కళ యొక్క చరిత్ర
* కంప్యూటర్ (గణన యంత్రం) యొక్క చరిత్ర

58TB2J

# 2. చరిత్ర లేఖనం : భారతీయ సంప్రదాయం

2.1 భారతీయ చరిత్ర లేఖన ప్రస్థానం
2.2 భారతీయ చరిత్ర రచన - వివిధ తాత్విక పద్ధతులు

## 2.1 భారతీయ చరిత్ర లేఖన ప్రస్థానం.

చరిత్ర లేఖనం యొక్క పాశ్చాత్య సంప్రదాయాన్ని మనం మొదటి పాఠంలో పరిచయం చేసుకొన్నాం. ఈ పాఠంలో మనం చరిత్ర లేఖనం యొక్క సంప్రదాయం గురించి తెలుసుకొందాం.

**ప్రాచీన కాలంలోని చరిత్ర లేఖనం :** పాచీన భారత దేశంలో పూర్వీకుల పరాక్రమం, దైవ సంప్రదాయం, సామాజిక పరిస్థితులలో మార్పులు, మొదలగు వానిని గుర్తు తెచ్చుకోవడం కేవలం మౌఖిక సంప్రదాయంతోనే కాపాడబడుతుండేది.

హరప్పా సంస్కృతిలో లభించిన ప్రాచీన రచనల ఆధారంగా భారతదేశంలో లేఖన కళ క్రీ. పూ మూడవ సహస్రాబ్దం నుంచి లేక అంతకంటె ముందు నుంచి అస్తిత్వంలో ఉన్నదని తెలుస్తుంది. కాని హరప్పా సంస్కృతి యొక్క లిపిని చదవటంలో ఇంకను విజయం లభించలేదు.

భారతదేశంలో చారిత్రక స్వరూపంలోని అతి ప్రాచీన లిఖిత ఆధారాలు శిలలపై చెక్కిన శాసనాల రూపంలో ఉన్నవి. వాటి ప్రారంభం మౌర్య చక్రవర్తి అశోకుని కాలం నుంచి అనగా క్రీ. పూ మూడవ శతాబ్దం నుంచి జరిగింది. అశోక చక్రవర్తి యొక్క శాసనాలు శిలలపై, రాతి స్తంభాలపై చెక్కబడినవి.

క్రీ. శ. ఒకటవ శతాబ్దం నుంచి లోహపు నాణెములు, ప్రతిమలు, శిల్పాలు, రాగి పలకాలు మొదలగు వానిపై చెక్కబడిన వ్రాతలు లభ్యమగుచున్నాయి. వీటి ద్వారా ముఖ్యమైన చారిత్రక వివరాలు లభిస్తాయి. ఈ అన్ని రకాల శిలాశాసనాల వలన ఆ రాజుకు సంబంధించిన కాలం, వంశావళి, రాజ్యవిస్తరణ, ఆనాటి పరిపాలనా వ్యవస్థ, ముఖ్యమైన రాజకీయ సంఘటనలు, ఆనాటి సమాజ నిర్మాణం, వాతావరణం, కరువు వంటి ముఖ్యమైన అంశాల వివరాలు లభిస్తాయి.

ప్రాచీన భారతీయ సాహిత్యంలో రామాయణం, మహాభారతం అను మహాకావ్యాలు, పురాణాలు, జైన, బౌద్ధ గ్రంథాలు, మత గ్రంథాలు కాకుండా భారతీయ గ్రంథకర్తలు రచించిన చారిత్రక స్వరూపంలో ఉన్న సాహిత్యం అదే

**దీనిని అర్థం చేసుకోండి.**



**సోహగౌడ రాగి పత్రము :** ఈ రాగి పత్రము సోహగౌడ(జిల్లా: గోరఖ్‌పూర్, ఉత్తరప్రదేశ్) వద్ద లభించింది. ఈ రాగి పత్రము మౌర్య కాలము నాటిదని భావింపబడుతుంది. రాగి పత్రంపై గల రాత బ్రాహ్మీ లిపిలో ఉంది. వ్రాత ప్రారంభంలో ఉన్న చిహ్నాలలో పాదరసంతో కూడిన వృక్షం అదేవిధంగా పర్వతం (ఒకదానిపై ఒకటిగా ఉన్న మూడు తోరణాలు) ఈ చిహ్నాలు ప్రాచీన ముద్రిత నాణెములపై కూడా కనిపిస్తాయి. నాలుగు స్థంబాలపై నిలచిన రెండంతస్థుల భవనం మాదిరిగా కనిపించే చిహ్నాలు గిడ్డంగులకు నిదర్శనంగా ఉండవచ్చునని అధ్యయనకారుల అభిప్రాయం. ఈ గిడ్డం గులలో ధాన్యం జాగ్రత్తగా ఉపయోగించవలెననే ఆదేశం ఆ శాసనంలో ఇవ్వబడింది. కరువు పరిస్థితిని నివారించుటకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అను సందర్భం లోనిదే ఈ ఆదేశమై యుండవచ్చునని భావింపబడుతుంది.

విధంగా విదేశీ యాత్రికుల యాత్రా వర్ణణలు కూడా చరిత్ర లేఖనం యొక్క ముఖ్య ఆధారాలుగా భావింపబడుచున్నాయి.

ప్రాచీన కాలంలోని రాజుల చరిత్రలు, రాజవంశాల చరిత్రను తెలిపే రచనలు భారతీయ చరిత్ర లేఖన ప్రస్థానంలోని ముఖ్యమైన దశలు. క్రీ. శ. ఏడవ శతాబ్దంలో బాణభట్టు అను కవి రాసిన హర్ష చరిత అను సంస్కృత కావ్యం చారిత్రక రచనా స్వరూపానికి చెందినది. అందులో ఆనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, మత, సాంస్కృతిక జీవనం యొక్క వాస్తవిక వర్ణన చేయడం జరిగింది.

**మధ్యయుగ కాలంలోని చరిత్ర లేఖనం :** క్రీస్తు శకం 12వ శతాబ్దంలో కల్హణుడు వ్రాసిన 'రాజతరంగిణి' అను గ్రంథం కాశ్మీరు చరిత్రకు సంబంధించినది. చరిత్ర లేఖనం శాస్త్రీయంగా ఎలా ఉండాలనే అంశంపై ఈ గ్రంథం ఆధునిక భావనలకు దగ్గరి సంబంధాన్ని తెలుపుతుంది. అందులో అనేక చెక్కబడిన వ్రాతలు, నాణెములు, ప్రాచీన వస్తువుల అవశేషాలు, రాజవంశాల అధికారిక నమోదు, స్థానిక సంప్రదాయాల వంటి అనేక ఆధారాలను పరిశీలనాత్మక అధ్యయనం చేసి తాను ఈ గ్రంథాన్ని రచించానని కల్హణుడు తెలిపాడు.

మధ్యయుగ భారతదేశంలో ముస్లిం రాజుల ఆస్థానం లోని చరిత్రకారుల రచనలపై అరబీ, ఫారసీ చరిత్ర లేఖన సంప్రదాయపు ప్రభావం ఉన్నట్లుగా కనిపిస్తుంది. మధ్యయుగ కాలంనాటి ముస్లిం చరిత్రకారులలో ఝియాఉద్దీన్ బరనీ అనునతడు ముఖ్యమైన చరిత్రకారుడు. 'తారీఖ్-ఇ-ఫిరూజ్‌శాహీ' అను గ్రంథంలో అతడు చరిత్ర లేఖనం యొక్క ఉద్దేశాలను స్పష్టం చేశాడు. అతని అభిప్రాయం ప్రకారం చరిత్రకారుని కర్తవ్యం కేవలం రాజు యొక్క పరాక్రమం, సంక్షేమ ధోరణుల వర్ణన చేయడంతో సరిపోదు, అతని దోషాలు, తప్పుడు విధానాలను పరిశీలనాత్మక వివేచనం కూడా అతడు చేయవలెను. అంతేకాకుండా ఆ కాలానికి చెందిన విద్యావంతులు, అధ్యయనకారులు, సాహిత్యకారులు, సాధువుల సాంస్కృతిక జీవనంలోని ప్రభావం కూడా దృష్టిలోకి తీసుకోవలసి ఉంటుంది. బరనీ యొక్క ఈ ఆలోచనా సరళి వలన చరిత్రలేఖనం అధికంగా వ్యాప్తి చెందింది.



**మీకు తెలుసా ?**

అల్బెరూని వివిధ విజ్ఞాన శాఖలలో భారతీయులు చేసిన పనులు మరియు భారతదేశంలోని సామాజిక జీవనానికి సంబంధించిన వివరాలు అరబీ భాషలో రాసిపెట్టాడు. తరువాత కాలంలో చాలామంది విదేశీ చరిత్ర కారులు భారతదేశం గురించి సమాచారాన్నిచ్చే గ్రంథాలు రాశారు. అందులో హసన్ నిజామీ రాసిన తాజుల్-మాసిర్, మిన్హాజ్-ఇ-సిరాజ్ రాసిన తబాకత్-ఇ-నాసిరి, అమీర్ ఖుస్రో రాసిన విపులమైన రచనలు, తుఝుక్-ఇ-తిమురి అను తైమూర్‌లంగ్ ఆత్మచరిత్ర, యాహ్యాబిన్ అహమద్ సర్హిందీ రాసిన తారీఖ్-ఇ-ముబారక్‌శాహీ వంటి గ్రంథాలు ముఖ్యమైనవి. వారి రచనల ద్వారా మనకు భారత దేశంలోని మధ్యయుగ కాలానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారం లభిస్తుంది.

విదేశీ పర్యాటకులు రాసి పెట్టిన వృత్తాంతాలు కూడా భారతదేశ చరిత్ర యొక్క ముఖ్య ఆధారాలు. ఇబ్న్ బతూతా, అబ్దుల్ రజ్జాక్, మార్కోపోలో, నికోలో కాంతీ, బార్బోసా మరియు డామింగోస్ పేస్ అనునవి వాటిలో ఉన్నాయి. వారి రచనల ద్వారా భారతదేశానికి సంబంధించిన చారిత్రక వివరాలు లభిస్తాయి. ఈశ్వర్‌దాస్ నగర్, భీమ్‌సేన్ సక్సేనా, ఖాఫీ ఖాన్ మరియు నికోలాయ్ మనుచి అనువారు ఔరంగజేబు చక్రవర్తి కాలంలోని చరిత్రకారులు. మొఘులు కాలంలోని చరిత్రను అర్థం చేసుకొనుటకు వారి రచనలు చాలా ముఖ్యమైనవి.

మొఘులు చక్రవర్తుల ఆస్థానంలోని చరిత్రకారుల రచనలో రాజ్య పరిపాలకుల పొగడ్త, వారిపట్ల గల రాజభక్తి అను అంశాలకు ప్రత్యేక ప్రాముఖ్యత లభించింది. అంతేగాకుండా వారి వర్ణనలో అంకిత పద్య చరణాలు, అందమైన చిత్రాలను అంతర్భావం చేసే పద్ధతి కూడా ప్రారంభమైనట్లు కనిపిస్తుంది. మొఘులు సామ్రాజ్య సంస్థాపకుడైన బాబర్ ఆత్మచరిత్ర 'తుఝుక్-ఇ-బాబరీ' లో అతనికి చేయవలసి వచ్చిన యుద్ధాల వర్ణన ఉంది. దానితోబాటు అతడు సందర్శించిన ప్రాంతాలు, పట్టణాల వర్ణనలు, అక్కడి స్థానిక ఆర్థిక వ్యవస్థ, ఆచార వ్యవహారాలు, మొక్కలు వాటి సూక్ష్మ పరిశీలన కూడా అందులో పొందుపరచబడింది.

చరిత్ర లేఖనం యొక్క పరిశీలనాత్మక పద్ధతి దృష్ట్యా అబుల్ ఫజల్ రాసిన 'అక్బర్‌నామా' అను గ్రంథానికి చాలా

ప్రాముఖ్యత ఉంది. అధికారిక నమోదు ఆధారంగా చారిత్రక వివరాలను జాగ్రత్తగా చేసిన సంకలనం, అందులోని వివరాల విశ్వసనీయతకై కఠిన శ్రమతో చేసిన పరీక్ష అనునది అబుల్ ఫజల్ అవలంబించిన పరిశోధనా పద్ధతి పూర్వభావనా రహితమైన మరియు వాస్తవవాదమైనదిగా ఉండెనని భావింపబడెను.


'బఖర్' (చారిత్రక వృత్తాంతం) అనునది చారిత్రక సాహిత్యంలోని ఒక ముఖ్యమైన రకం. వీరుల గుణగానం, చారిత్రక సంఘటనలు, యుద్ధాలు, గొప్ప వ్యక్తుల చరిత్రలు వంటి విషయాల రచనలు మనకు చారిత్రక వృత్తాంతాలలో లభిస్తాయి.

మరాఠీ భాషలో వివిధ రకాల బఖర్‌లు అందుబాటులో ఉన్నాయి. అందులోని ఒక ముఖ్యమైన వృత్తాంతం 'సబాసద్ బఖర్' ఛత్రపతి రాజారామ్ మహారాజు యొక్క పరిపాలనా కాలంలో కృష్ణాజీ అనంత సభాసద్ అనునతడు ఈ బఖర్ రచించాడు. ఛత్రపతి శివాజీ మహారాజు పరిపాలనా వివరాలు దీని నుండి లభిస్తాయి.

'భావుసాహెబ్ బఖర్' ఈ చారిత్రక వృత్తాంతంలో పానిపట్టు యుద్ధం వర్ణన ఉంది. ఇదే విషయం ఆధారంగా రచించిన 'పానిపత్ బఖర్' అను ప్రత్యేక బఖర్ (చారిత్రక వృత్తాంతం) ఉన్నది. హోళ్కరాంచీ కైఫియత్ అను బఖర్ నుంచి మనకు హోళ్కరుల వంశం, వారి తోడ్పాటు తెలుస్తుంది.

బఖర్‌లు చారిత్రాత్మక, అనువంశ చరిత్రాత్మక, సంఘటనల వర్ణన, సంప్రదాయాత్మక, ఆత్మచరిత్ర, వాఙ్మాలం, పౌరానిక, రాజనీతికి సంబంధించిన రకాలు ఉన్నాయి.

**ఆధునిక కాలంలోని చరిత్ర లేఖనం మరియు బ్రిటిష్ చరిత్ర కాలం :** ఇరవయవ శతాబ్దంలో బ్రిటిష్‌వారి పరిపాలనలో భారతీయ పురావస్తు అధ్యయనం ప్రారంభమైనది. భారతీయ పురావస్తు సర్వే శాఖ మొదటి ముఖ్య సంచాలకులు అలెగ్జాండర్ కనింగ్‌హామ్ పర్యవేక్షణలో అనేక ప్రాచీన స్థలాల తవ్వకాలు జరుపబడినవి. అందుకోసం వారు ముఖ్యంగా బౌద్ధ గ్రంథంలో పేర్కొనబడిన ప్రదేశాలపై దృష్టి కేంద్రీకృతం చేశారు. తరువాత జాన్ మార్శల్ అనునతని పరిపాలనా కాలంలో హరప్పా సంస్కృతి కనుగొనబడింది. భారతీయ సంస్కృతి చరిత్ర క్రీస్తు పూర్వం


అలగ్జాండర్ కనింగ్‌హామ్


జాన్ మార్శల్

మూడవ సహస్రాబ్ది వరకు లేక అంతకంటె పూర్వం వరకు ఉంటుందని నిరూపితమయినది.

భారతదేశానికి వచ్చిన చాలా మంది ఆంగ్లేయ అధికారులు భారతీయ చరిత్రకు సంబంధించిన రచనలు చేశారు. వారు చేసిన రచనల ఆధారంగా బ్రిటీష్ వారి వలసవాద ధోరణి ప్రభావం ఉన్నట్లు కనిపిస్తుంది.

జేమ్స్ మిల్ అనునతడు రచించిన 'ద హిస్టరీ ఆఫ్ బ్రిటీష్ ఇండియా' అను గ్రంథం యొక్క మూడు భాగాలు 1817 సంవత్సరంలో ముద్రితమయ్యాయి. అది బ్రిటీష్ చరిత్రకారుడు భారతీయ చరిత్రపై రాసిన మొదటి గ్రంథం. అతని రచనలో వాస్తవిక దృక్పథ లేమి భారతీయ సంస్కృతి యొక్క వివిధ కోణాలకు సంబంధించి పూర్వాభిప్రాయ దోషపూరిత భావనా దృక్పథం స్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తుంది.


జేమ్స్ మిల్

1841వ సంవత్సరంలో మౌంట్ స్టువర్ట్ ఎల్ఫిన్‌స్టన్ అనునతడు 'ద హిస్టరీ ఆఫ్ ఇండియా' అను గ్రంథం రచించాడు. మౌంట్ స్టువర్ట్ ఎల్ఫిన్‌స్టన్ ముంబయి గవర్నర్‌గా (1819-1827) ఉండెను.

భారతదేశ చరిత్రలో మరాఠీ సామ్రాజ్య కాలం యొక్క స్థానం అత్యంత ముఖ్యమైనది. మరాఠీ సామ్రాజ్య చరిత్ర రాసిన బ్రిటీష్ అధికారులలో జేమ్స్ గ్రాంట్ డఫ్ అనునతడు ముఖ్యుడు. అతడు 'ఎ హిస్టరీ ఆఫ్ ద మరాఠాస్' అను గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథం మూడు భాగాలుగా ఉంది.

భారతీయ సంస్కృతి, మరియు చరిత్రలను తక్కువ చేసి రాసిన బ్రిటీష్ అధికారుల ప్రవృత్తి గ్రంట్ డఫ్ రచనలో కూడా కొట్టొచ్చినట్లు కనబడుతుంది. అటువంటి ప్రవృత్తియే రాజస్థాన్ చరిత్ర వ్రాయునపుడు కర్నల్ టాడ్ వంటి అధికారి రచనలో కనిపిస్తుంది. విలియమ్ విల్సన్ హంటర్ అనునతడు ద్విఖండాత్మకమైన భారతదేశ చరిత్రను రాశాడు. అందులో అతని నిష్పాక్షిక ప్రవృత్తి కనిపిస్తుంది.

డఫ్ చరిత్ర లేఖనం యొక్క పరిమితులను నీలకంఠ్ జనార్దన్ కీర్తనె వి. కా రాజవాడే వీరు పంతొమ్మిదో శతాబ్దంలో చూపించారు.

## 2.2 భారతీయ చరిత్ర లేఖనంలో వివిధ ధారలు :

**వలసవాద చరిత్ర లేఖనం :** భారతీయ చరిత్ర అధ్యయనం మరియు లేఖనం చేసిన ప్రారంభ చరిత్రకారులలో ముఖ్యంగా బ్రిటిష్ అధికారులు, క్రైస్తవ మత ప్రచారకులు చేర్చబడియుండిరి. భారతీయ సంస్కృతి తక్కువ స్థాయికి చెందినదనే పూర్వాభిప్రాయ ప్రతిబింబం వారిలోని కొందరి రచనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. వలసవాద బ్రిటిష్ అధికార సమర్థన కోసం వారి చరిత్ర రచన ఉపయోగించబడింది. 1922 నుండి 1937 మధ్యకాలంలో ముద్రించబడిన 'కేంబ్రిజ్ హిస్టరీ ఆఫ్ ఇండియా' అను గ్రంథం యొక్క ఐదు భాగాలు ఈ వలసవాద చరిత్ర లేఖనానికి ముఖ్యమైన ఉదాహరణలు.

**ప్రాచ్యవాద చరిత్ర లేఖనం :** యూరప్‌లోని అధ్యయనకారులలో తూర్పు దిక్కున గల సంస్కృతి, దేశాల గురించి కుతూహలం జాగృతమయింది. వాటిపై ఆదరం, ఉత్సాహం కలిగిన కొంతమంది అధ్యయనకారులు వారిలో ఉండిరి. వారిని ప్రాచ్యవాదులు అని పిలిచేవారు.

ప్రాచ్యవాద అధ్యయనకారులు సంస్కృతం, యూరోపియ భాషల్లో సామ్యతలను అధ్యయనం చేశారు. వైదిక వాఙ్మయం, సంస్కృత సాహిత్య అధ్యయనం చేయుటపై ప్రాచ్యవాద మేధావులు శ్రద్ధ కలిగి యుండిరి. దాని నుంచి ఈ భాషల జనని అయిన ఒక ప్రాచీన ఇండో-యురోపియ భాష ఉండేదనే భావన వ్యక్తమయింది.


క్రీస్తుశకం 1784లో సర్ విలియమ్ జోన్స్ కోల్‌కతా వద్ద ఏసియాటిక్ సొసైటీని స్థాపించాడు. దాని ద్వారా



విలియమ్ జోన్స్

ప్రాచీన భారతీయ వాఙ్మయం, చరిత్ర వీటి అధ్యయనానికి ప్రోత్సాహం లభించింది.

ప్రాచ్యవాద అధ్యయనకారులలో ఫ్రెడరిక్ మాక్స్ ముల్లర్ అను జర్మన్ అధ్యయనకారుడిని ముఖ్యంగా పేర్కొనవలెను. అతని దృష్టిలో సంస్కృత భాష ఇండో-యూరోపియ భాషాసముదాయంలో అతిప్రాచీన శాఖ. సంస్కృత సాహిత్యంలో అతనికి ప్రత్యేక అభిరుచి ఉండెను. అతడు 'హితోపదేశ' అను సంస్కృత గ్రంథాన్ని జర్మనీ భాషలోకి అనువదించాడు. అదే విధంగా 'ద సెక్రెడ్ బుక్స్ ఆఫ్ ద ఈస్ట్' అను పేరున 50 ఖండికలను సంపాదకీయం చేశాడు. అతడు ఋగ్వేదాన్ని సంకలనం చేసే పని చేశాడు.



ఫ్రెడరిక్ మాక్స్ ముల్లర్

అవి ఆరు భాగాలలో ముద్రితమయ్యాయి. అతడు ఋగ్వేదాన్ని జర్మన్ భాషలోనికి అనువదించాడు.

ఇటీవలి కాలంలో ప్రాచ్య విద్యావంతుల రచనల వెనుక దాగి ఉన్న సామ్రాజ్యవాద ప్రయోజనాంశాన్ని వెలుగులోనికి తెచ్చే పనిని ఎడ్వర్డ్ సైద్ అను విద్వాంసుడు వెలికి తీశాడు.

**జాతీయవాద చరిత్రలేఖనం :** పంతొమ్మిదవ-ఇరవయవ శతాబ్దంలో ఆంగ్ల విద్యావిధానంలో విద్యనేర్చుకొని తయారైన భారతీయ చరిత్రకారుల రచనల్లో భారతదేశ ప్రాచీన వైభవం యొక్క అభిమానం, భారతీయ ఆత్మాభిమానాన్ని జాగృత పరచే దిశగా సాగిన ప్రవృత్తి కనిపిస్తుంది. వారి రచనలను జాతీయవాద చరిత్రలేఖనం అని అంటారు. మహారాష్ట్రలోని జాతీయవాద చరిత్ర లేఖనానికి విష్ణుశాస్త్రి చిపళూన్‌కర్ నుంచి ప్రేరణ లభించింది. బ్రిటీష్ అధికారులు రాసిన ప్రాచీన భారతదేశ పూర్వగ్రాహ్యదురభిప్రాయ చరిత్రను అతడు వ్యతిరేకించాడు. ఆ విధంగా జాతీయవాద రచనలు చేయు చరిత్రకారులు భారతదేశ చరిత్రలోని స్వర్ణయుగాన్ని పరిశోధించుటకు ప్రయత్నించారు. అలా చేస్తున్నపుడు చారిత్రక

వాస్తవం యొక్క పరిశీలనాత్మక పరీక్ష చేయుటలో నిర్లక్ష్యం చేసారనే విమర్శ కూడా వారిపై చేయబడుతుంది. మహాదేవ్ గోవింద్ రానడే, రామకృష్ణ గోపాల్ భాండార్కర్, వినాయక్ దామోధర్ సావర్కర్, రాజేంద్ర లాల్ మిశ్రా, రమేశ్ చంద్ర మజుమ్దార్, కాశీప్రసాద్ జయస్వాల్, రాధాకుముద్ ముఖర్జీ, భగవాన్‌లాల్ ఇంద్రజీ, వాసుదేవ్ విష్ణు మిరాశీ, అనంత సదాశివ్ ఆళ్తేకర్ వంటి కొంతమంది జాతీయవాద చరిత్రకారుల పేర్లను ఉదాహరణగా పేర్కొనవచ్చును.

**మీకు తెలుసా ?**

'ద రైజ్ ఆఫ్ ద మరాఠా పవర్' అను గ్రంథంలో న్యాయమూర్తి మహాదేవ్ గోవింద్ రానడే అనునతడు మరాఠా అధికార ఉదయానికి గల నేపథ్యాన్ని సవిస్తరంగా తెలియచేశాడు. మరాఠీ అధికార ఉదయం అనగా అకస్మాత్తుగా రాజుకున్న దావానలం కాకుండా దానికై సామాజిక, సాంస్కృతిక, మత రంగాలలో సన్నాహాలు చాలా కాలం మహారాష్ట్రలో కొనసాగాయని అతడు ప్రతిపాదించాడు.

చరిత్ర లేఖనం, భాషాశాస్త్రం, వ్యుత్పత్తి (etymology) వ్యాకరణం ఇలా అనేక విషయాలపై ప్రాథమిక పరిశోధన చేసిన మరియు మరాఠీ భాషలో రచనలు చేసిన చరిత్రకారునిగా రాజ్‌వాడే సుపరిచితుడు. మన చరిత్రను మనం



వి. కా. రాజ్‌వాడే

వ్రాయాలనే విషయాన్ని అతడు ప్రోత్సహించాడు. 'మరాఠీల చరిత్ర ఆధారాలు' అనే శీర్షిక గల 22 ఖండికలకు (భాగాలు) అతడు సంపాదకీయం చేశాడు. అందులో వాటి ప్రస్తావన అత్యంత అధ్యయన యుక్తంగా ఉన్నాయి. "చరిత్ర అనగా భూతకాలీన సమాజ సర్వతోముఖ సమగ్ర జీవన దర్శనం. కేవలం రాజకీయ సంఘటనలు, అధికార మార్పు కోసం సైనిక స్థావరాలు, యుద్ధాలు వాటి యొక్క వర్ణనలు మాత్రమే కాదు" అని అతని భావన. నిజమైన వ్రాతప్రతుల ఆధారంగా చరిత్ర వ్రాయబడాలనేది అతని అభిప్రాయం.

భారతీయులు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన

**మీకు తెలుసా ?**

చరిత్ర పరిశోధన కొరకు వి.కా రాజ్‌వాడే పుణెలో 7 జులై 1910 రోజు భారత చరిత్ర పరిశోధనా మండలి స్థాపించాడు.

"మానవ చరిత్ర కాలం మరియు స్థలం చేత ముడివేయబడి ఉంటుంది. ఏదేని సంఘటన యొక్క వర్ణన చేయాలంటే అనగా ఆ సంఘటన యొక్క కూర్పు విశిష్ట కాలంపై, విశిష్ట స్థలంపై వ్యాపింపజేసి చూపవలెను.

కాలం, స్థలం, వ్యక్తులు ఈ మూడింటి కలయికనే సంఘటన లేక చారిత్రక సంఘటన అని చెప్పవచ్చును."

**– వి. కా. రాజ్‌వాడే**

స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణ నివ్వడం కోసం జాతీయవాద చరిత్రలేఖనం ఉపయోగపడింది. అందులో వి. దా. సావర్కర్ రచించిన 'ద ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ 1857'



స్వాతంత్రవీర్ సావర్కర్

(1857 యొక్క 'స్వాతంత్ర్య సమరం' అను పుస్తకానికి చాలా ప్రాముఖ్యత ఉన్నది.


జాతీయ వాద చరిత్ర లేఖన ప్రభావం వలన ప్రాంతీయ చరిత్ర రచించుటకు కూడా ప్రోత్సాహం లభించింది. దక్షిణ భారతదేశ భౌగోళిక విశిష్టతల వైపు మరియు చరిత్ర వైపు చరిత్రకారుల దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించింది.

**స్వాతంత్ర్యానంతర కాలంలోని చరిత్ర లేఖనం :** ఒక వైపు రాజ వంశాల చరిత్రకు ప్రాధాన్యతనిచ్చే చరిత్రలేఖనం చేయుచుండగానే సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక చరిత్ర కూడా వ్రాయడం ప్రారంభమైనది. స్వాతంత్ర్యానంతర కాలంలో సమాజం, విజ్ఞానశాస్త్రం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయ ధోరణి, మతపరమైన ఆలోచనా సరళి,

సాంస్కృతిక అంశాల చరిత్ర అధ్యయనం చేసే అవసరం ఉందని మేధావులకు అనిపించింది. ఈ కాలంనాటి చరిత్ర లేఖనంలో ముఖ్యంగా మూడు క్రొత్త ఆలోచనా ధోరణులు కనిపిస్తాయి. (1) మార్క్సు వాద చరిత్ర (2) పీడితుల (సబ్ఆల్టర్న్) చరిత్ర (3) స్త్రీ వాద చరిత్ర

**మార్క్సు వాద చరిత్ర :** మార్క్సు వాద చరిత్రకారుల రచనల్లో ఆర్థిక వ్యవస్థలోని ఉత్పాదక సాధనాలు, పద్ధతులు, ఉత్పాదక ప్రక్రియలోని మానవ సంబంధాల ఆలోచనలు కేంద్ర బిందువుగా ఉండెను. ప్రతి సామాజిక సంఘటన సామాన్య ప్రజలపై ఎలాంటి పరిణామం చూపుతుందో అనునది విశ్లేషించుట మార్క్సు వాద చరిత్ర లేఖనం యొక్క ముఖ్యమైన సూత్రం.

మార్క్సువాద చరిత్రకారులు జాతి వ్యవస్థలో జరుగుతూ పోయిన మార్పులను అధ్యాయనం చేశారు. భారతదేశంలో మార్క్సు వాద చరిత్ర లేఖన పద్ధతిని ప్రభావవంతంగా అవలంబించిన చరిత్రకారులలో దామోదర్ ధర్మానంద్ కోసంబీ, కామ్రేడ్ శ్రీపాద అమృత్ డాంగే, రామ్ శరణ్ శర్మ, కామ్రేడ్ శరద్ పాటిల్, మొదలగు వారి తోడ్పాటు ముఖ్యమైనది. డాంగే భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ సంస్థాపక సభ్యులలో ఒకడు. అతడు రచించిన 'ప్రిమిటివ్ కమ్యూనిజం టు స్లేవరీ' అను పుస్తకం మార్క్సు వాద చరిత్రలేఖనానికి ఉదాహరణ.




దామోధర్ కోసంబీ

**పీడితుల (సబాల్టర్న్) చరిత్ర :** పీడిత సమూహాల చరిత్ర వ్రాయడం మార్క్సు వాద చరిత్ర లేఖన సంప్రదాయం నుంచి ప్రారంభమైనది అని చెప్పవచ్చును. చరిత్ర లేఖన ప్రారంభం సమాజం అట్టడుగున ఉన్న సర్వసాధారణ ప్రజల స్థాయి నుంచి చేయవలెనను భావనను కలిగించడంలో అంటోనియో గ్రామ్చి అను ఇటాలియన్ తత్వవేత్త పాత్ర ముఖ్యమైనది.

పీడితుల చరిత్ర రాయుటకు జానపద సంప్రదాయం ఒక ముఖ్యమైన ఆధారంగా భావింపబడింది. పీడితుల చరిత్రకు ఒక ముఖ్యమైన ఆలోచనాసరళి అను స్థానం లభింపజేయు ముఖ్యమైన పని రణ్‌జిత్ గుహా అను భారతీయ చరిత్రకారుడు చేశాడు. కాని అంతకు ముందే భారతదేశంలో పీడిత వర్గ చరిత్ర ఆలోచన మహాత్మ జోతీ రావు ఫులె డా. బాబాసాహెబ్ అంబేడ్కర్‌ల రచనల ద్వారా కనిపిస్తుంది.

మహాత్మా ఫులె 'బానిసత్వం' అను పుస్తకంలో శూద్రాతి శూద్రుల చరిత్ర నూతనంగా ప్రక్షాళన చేసి చూపాడు. మతం పేరున స్త్రీలు, శూద్రులు మరియు అతి శూద్రులకు జరిగే శోషణ వైపు దృష్టి పెట్టాడు.



మహాత్మా జోతిరావు ఫులె

భారతదేశ సాంస్కృతిక, రాజకీయ నిర్మాణంలో దళిత వర్గానిది గొప్ప భాగస్వామ్యం ఉంది. భారతదేశ వలసవాద, జాతీయవాద చరిత్ర రచనలో దీనిపై నిర్లక్ష్యం చేయబడింది. డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఈ అంశాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని నిరంతరం రచనలు చేశాడు. అతడు చేసిన విపులమైన రచనలలో కెల్ల 'హూ వేయర్ ద శూద్రాజ్' 'ద అన్‌టచేబుల్స్' అను గ్రంథం వంచితుల చరిత్రకు ఉదాహరణగా చెప్పుకొనవచ్చును.



డా. బాబాసాహెబ్ అంబేడ్కర్

**స్త్రీ వాద చరిత్ర :** భారతదేశ చరిత్రలేఖన రంగంలో మొదట ముఖ్యంగా పురుష అధ్యయన కారులు పనిచేయడం వలన భారతీయ చరిత్రలో స్త్రీల స్థానం వారి పనులు అను విషయం తులనాత్మకంగా చూసినచో నిర్లక్ష్యం చేయబడింది. దానిని అధికంగా వెలుగులో తీసుకరావడం అనునది స్త్రీ వాద చరిత్రకారుల ముందుగల మొదటి సవాలు. అదే విధంగా స్త్రీలు రూపొందించిన సాహిత్యం యొక్క పరిశోధన, సంకలనం చేయడం అవసరమైనది. చరిత్రలో స్త్రీల స్థానం యొక్క ఆలోచన క్రొత్తగా జరగడం అవసరమైనది.

పంతొమ్మిదవ శతాబ్దంలో స్త్రీలకు సంబంధించిన రచనలు చేసిన రచయిత్రులలో తారాబాయి శిందె

అగ్రగణ్యురాలు. ఆమె పురుషాధిక్య వ్యవస్థ, జాతి వ్యవస్థలను వ్యతిరేకించే రచనలు చేసింది. 1882 సంవత్సరంలో ముద్రితమైన 'స్త్రీ పురుష తూలన' అను ఆమె పుస్తకం భారతదేశంలో మొదటి స్త్రీ వాద రచనగా భావించబడుతుంది. 1888 సంవత్సరంలో పండిత రమాబాయి రచించిన 'ద హై క్యాస్ట్ హిందూ వుమెన్' అను పుస్తకం ముద్రితమైనది.



తారాబాయి శిండె

స్వాతంత్ర్యనంతర కాలంలో జరిగిన రచనలు స్త్రీలకు ఇంటిలో, పనిచేయుచోట లభించే ఆదరణ, వారి రాజకీయ సమానత్వపు హక్కు వంటి రాజకీయ సమానత్వపు హక్కు వంటి విషయాలపై కేంద్రీకృతమైనట్లు కనిపించును. ఇటీవల కాలంలో ముద్రితమైన స్త్రీవాద రచనల్లో మీరా కోసంబి యొక్క 'క్రాసింగ్ థ్రెషోల్డ్స్: ఫెమినిస్ట్ ఎస్సేజ్ ఇన్ సోషల్ హిస్టరీ' అను పుస్తకాన్ని పేర్కొనవచ్చును. అందులో మహారాష్ట్రలోని పండిత రమాబాయి, భారతదేశంలోని మొదటి స్త్రీ డా. రఖ్మాబాయి వంటి స్త్రీల జీవనంపై వ్యాసాలు ఉన్నాయి. మహారాష్ట్రలోని దళిత స్త్రీల దృష్టి కోణం నుంచి సామాజిక వర్గం, జాతి మొదలగు అంశాల విషయంలో రచనలు చేయబడినవి. అందులో శర్మిలా రేగె రచన ముఖ్యమైనది. 'రయటింగ్ క్యాస్ట్, రయటింగ్ జెండర్: రీడింగ్ దళిత్ వుమెన్స్ టెస్టిమొనీజ్' అను పుస్తకంలో ఆమె రాసిన దళిత స్త్రీల ఆత్మచరిత్రకు సంబంధించిన వ్యాసాల సంకలనం ఉన్నది.

విశిష్ట ఆలోచన పద్ధతిని ఆశ్రయించకుండా చరిత్రను రాసిన వారిలో సర్ యధునాథ్ సర్కార్, సురేంద్రనాథ్ సేన్, రియసత్‌కార్ గో.స. సర్‌దేసాయి, త్ర్యంబక్ శంకర్ శేజ్‌వల్కర్ పేర్లను పేర్కొనవలసి వస్తుంది.

ఇటీవల కాలంలో య.ది. ఫడకె, రామచంద్ర గుహ మొదలగు పరిశోధకులు ఆధునిక చరిత్ర రచనలో ముఖ్యమైన పని చేశారు.



**మీకు తెలుసా?**

గోవింద్‌సఖారామ్ సర్‌దేసాయి అనునతడు 'మరాఠీ రియాసత్' ఆవిష్కరించి మరాఠీ చరిత్ర లేఖన రంగంలో గొప్ప పని చేశాడు. అతని ఈ పని ఎంత ప్రజాదరణ పొందిందంటే, సమాజం అతనిని 'రియాసత్‌కార్' అను పేరుతో గుర్తించసాగింది. అతడు మరాఠీయుల సమగ్ర చరిత్ర అనేక ఖండికలుగా ముద్రించాడు.

భారతీయ చరిత్ర లేఖనంపై భారతదేశంలో ఉదయించిన సామాజిక, రాజకీయ ఉద్యమాల ప్రభావం ఉండెను. దానితో బాటు భారతీయ చరిత్ర లేఖన సంప్రదాయం స్వతంత్రంగా, సమృద్ధిగా అభివృద్ధి పొందుతూ పోయింది.



## అభ్యాసం

1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుంచి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) భారతీయ పురావస్తు శాఖ యొక్క మొదటి ముఖ్య సంచాలకులు .............

(అ) అలగ్జాండర్ కనింగ్‌హామ్

(ఆ) విలియమ్ జోన్స్

(ఇ) జాన్ మార్శల్

(ఈ) ఫ్రెడరిక్ మాక్స్ ముల్లర్

(2) హితోపదేశ్ అను సంస్కృత గ్రంథాన్ని జర్మన్ భాషలోకి అనువాదం ............. అనునతడు చేశాడు.

(అ) జేమ్స్ మిల్

(ఆ) ఫ్రెడరిక్ మాక్స్ మ్యుల్లర్

(ఇ) మౌంట్ స్టువర్ట్ ఎల్ఫిన్‌స్టన్

(ఈ) జాన్ మార్శల్

(ఆ) కిందివానిలో తప్పు జతను సరిచేసి మరల రాయండి.

(1) హూ వేయర్ ద శూద్రాస్ - పీడితుల చరిత్ర

(2) స్త్రీ పురుష తులన - స్త్రీ వాద రచన

(3) ద ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ 1857 - మార్క్స్వాద చరిత్ర

(4) గ్రాండ్ డఫ్ - వలసవాద చరిత్ర

2. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టీకరించండి.

(1) ప్రాంతీయ చరిత్ర లేఖనానికి ప్రోత్సాహం లభించింది.

(2) బఖర్ అనునది చారిత్రక సాహిత్యంలో ముఖ్యమైన రకం.

3. కింది ప్రశ్నలకు సవిస్తరంగా సమాధానాలు రాయండి.


(1) మార్క్స్వాది చరిత్ర లేఖనం అనగానేమి ?

(2) చరిత్ర లేఖనంలో చరిత్రాచార్యుడు వి.కా. రాజ్ వాడే యొక్క తోడ్పాటును వివరించండి.

4. (అ) కింది పట్టికను పూరించండి.

| | |
|---|---|
| జేమ్స్ మిల్ | ద బ్రిటిష్ హిస్ట్రీ ఆఫ్ ఇండియా |
| జేమ్స్ గ్రాండ్ డఫ్ | .............................. |
| ................. | ద బ్రిటిష్ హిస్ట్రీ ఆఫ్ ఇండియా |
| శ్రీ అ. డాంగే | .............................. |
| ................. | హూ వేయర్ ద శూద్రాజ్ |

(ఆ) కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.




5. టిప్పణులు రాయండి.

(1) ప్రాచ్యవాద చరిత్రలేఖనం

(2) జాతీయవాద చరిత్రలేఖనం

(3) పీడితుల చరిత్ర

**ఉపక్రమం**

పాఠంలో పేర్కొన్న వివిధ చరిత్రకారుల పనుల సమాచారాన్నిచ్చే చిత్రాలతో కూడిన వ్రాతను అంతర్జాలం సహాయంతో తయారు చేయండి.

# 3. ఉపయోజిత చరిత్ర


3.1 ఉపయోజిత చరిత్ర అనగా నేమి?

3.2 ఉపయోజిత చరిత్ర, వివిధ విషయాలలో పరిశోధన

3.3 ఉపయోజిత చరిత్ర, వర్తమాన కాలం.

3.4 సాంస్కృతిక, నైసర్గిక వారసత్వం యొక్క నిర్వహణ

3.5 సంబంధిత వృత్తి రంగాలు


## 3.1 ఉపయోజిత చరిత్ర అనగానేమి ?

'ఉపయోజిత చరిత్ర' అను పేరు కోసం 'ప్రజల కొరకు చరిత్ర' (పబ్లిక్ హిస్టరీ) అనే ప్రత్యామ్నాయ పదప్రయోగం ప్రచారంలో ఉంది. భూతకాలంలోని సంఘటనలకు సంబంధించిన ఏ జ్ఞానం చరిత్ర ద్వారా లభిస్తుందో, వర్తమాన మరియు భవిష్యత్తు కాలంలో ప్రజలందరకు దాని ఉపయోగం

**తెలుసుకోండి.**

**ప్రజల కొరకు చరిత్ర :** చరిత్ర విషయం గురించి ప్రజల మనసుల్లో అనేక అపోహలు ఉంటాయి. ఉదా: చరిత్ర విషయం కేవలం చరిత్రకారుల కొరకు, చరిత్ర విషయం అధ్యయనం చేయనెంచిన విద్యార్థుల కొరకు ఉంటుంది. దైనందిన జీవనంలో చరిత్ర విషయం యొక్క ఉపయోగం ఏమి ఉండదు, చరిత్ర వంటి విషయం ఆర్థిక దృష్ట్యా ఉత్పాదక రంగాలతో ముడిపెట్టడం సాధ్యం కాదు, మొదలగునవి.

ఇటువంటి అపోహల పై విజయం సాధిస్తూ చరిత్ర యొక్క మూలాలను ప్రజల వర్తమాన కాలంలోని జీవనసరళితో ముడిపెట్టే రంగం అనగా 'ప్రజల కొరకు చరిత్ర'.

విదేశాలలోని అనేక విశ్వవిద్యాలయాలలో ప్రజల కొరకు చరిత్ర అను విషయంలోని పాఠ్యక్రమము బోధింపబడుతుంది. భారతదేశంలో బెంగళూరు వద్ద 'సృష్టి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్ డిజైన్ అండ్ టెక్నాలజీ' అను సంస్థలో 'సెంటర్ ఫర్ పబ్లిక్ హిస్టరి' అను స్వతంత్ర విభాగం ఉంది. అక్కడ ఈ విషయంలో ప్రాజెక్ట్, పరిశోధన పనులు నడుస్తాయి.

ఎలా అవుతుందో అను ఆలోచన ఉపయోజిత చరిత్ర అను అంశం ద్వారా చేయబడుతుంది. వర్తమాన కాలంలో సామాజిక సవాళ్ళపై నివారణోపాయాలు చేయుట, సామాజిక యోగ్యతగల నిర్ణయం తీసుకొనుట వంటి అంశాల కొరకు పూర్వం జరిగిన సంఘటనల విశ్లేషణ దిశాదర్శకం అవుతుంది. అందుకోసం చరిత్ర యొక్క జ్ఞానం అవసరం అవుతుంది.

ఉపయోజిత చరిత్ర రంగంలో కేవలం నిపుణత గల వ్యక్తులదే కాకుండా సాధారణ ప్రజల యొక్క వివిధ రకాల భాగస్వామ్యం ఉండవచ్చును. వస్తు ప్రదర్శనశాలలు, ప్రాచీన స్థలాలను సందర్శించే పర్యటకులుగా వారి భాగస్వామ్యం ముఖ్యమైనదిగా ఉంటుంది. పర్యటన వలన ప్రజలలో చరిత్రకు సంబంధించిన అభిరుచి వృద్ధి చెందుతుంది. సమాజంలో చరిత్ర యొక్క జ్ఞానం నిర్మితమవుతుంది. అదే విధంగా వారి సొంత పట్టణంలో లేక గ్రామంలో ఉండే ప్రాచీన స్థలాల సంరక్షణ, సంవర్ధన ప్రాజెక్టుల్లో కూడా వారు భాగస్వాములవుతారు.

## 3.2 ఉపయోజిత చరిత్ర, వివిధ విషయాలలో పరిశోధన

చరిత్ర భూతకాలంలో జరిగిన సంఘటనలకు సంబంధించినదై ఉంటుంది. వర్తమానంలో కనిపించే మానవ జీవనం యొక్క స్వరూపం ఆ సంఘటనలపైనే ఆధారపడి ఉంటుంది. ఈ సంఘటనలు రాజకీయం, సామాజిక-మతపరమైన సంస్థలు, తత్వజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞాన శాస్త్రం వంటి వివిధ రంగాలలో జరిగినవై ఉంటాయి. ప్రతి రంగంలోని జ్ఞాన సంచయానికి ప్రత్యేక చరిత్ర ఉంటుంది. ఆయా రంగాలలో ముందంజ వేసే దిశ ఈ జ్ఞాన సంగ్రహణం యొక్క స్థితిపై ఆధారపడి ఉంటుంది. ఆ సంబంధం వలన అనేక విషయాల పరిశోధనలో చరిత్ర యొక్క పరిశోధన పద్ధతి సరియైనదిగా ఉంటుంది. ఉదాహరణకు,

**1. తత్వజ్ఞానం :** వివిధ ఆలోచన పద్ధతుల పుట్టుక, దాని నేపథ్యంలో గల ఆలోచనా సంప్రదాయం, ఆ ఆలోచనా పద్ధతుల ప్రస్థానం యొక్క చరిత్ర అవగతం చేసుకొనుట.

అందుకోసం తత్వజ్ఞాన చరిత్రను అధ్యయనం చేయవలసి వస్తుంది. తత్వజ్ఞానాన్ని అర్థం చేసుకొంటున్నప్పుడు ఆ తత్వజ్ఞానం ఏ భాష నుంచి వ్యక్తం అయిందో ఆ భాష యొక్క చరిత్ర కూడా ఉపయోగపడుతుంది.

**2. విజ్ఞాన శాస్త్రం :** వైజ్ఞానిక పరిశోధనలు, సిద్ధాంతాల కాలక్రమం, ఆ పరిశోధనల నేపథ్యంలోని కారణాల పరం పర యొక్క క్రమాన్ని అర్థం చేసుకొనుట. అందుకోసం విజ్ఞాన శాస్త్ర చరిత్రను అధ్యయనం చేయవలసి వస్తుంది. అవసరం పరిశోధనకు తల్లి వంటిది అని అంటారు. చాలా సార్లు వైజ్ఞానిక పరిశోధనలు మానవుల అవసరాలను తీర్చి, జిజ్ఞాస(కుతూహలం) ను సంతృప్తి పరచు ప్రయత్నంతో చేయబడి ఉంటాయి. అందుకోసం మొదట మనుగడలో ఉన్న వైజ్ఞానిక జ్ఞానం ఉపయోగింపబడును. ఈ పరిశోధనల నేపథ్యంలోని కారణాల పరంపర, కాలక్రమం అర్థం చేసుకొనుటకు విజ్ఞాన శాస్త్ర చరిత్ర పరిజ్ఞానం ఉపయోగపడుతుంది.

**3. సాంకేతిక పరిజ్ఞానం :** వ్యవసాయ ఉత్పత్తులు, వస్తువుల ఉత్పత్తి, వాస్తు శాస్త్రం, ఇంజినీరింగ్ మొదలగు వానిలో జరుగుతూ పోయిన మార్పులు, వాని నేపథ్యంలో గల కారణపరంపర యొక్క క్రమాన్ని అర్థం చేసుకొనుట. అందుకోసం సాంకేతిక పరిజ్ఞానం చరిత్రను అధ్యయనం చేయవలసి వస్తుంది. శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం లోని ప్రగతి పరస్పరావలంబనంగా ఉంటుంది. మానవుని పరిణామ క్రమంలో రాతి ఆయుధాలు తయారు చేయుట నుంచి వ్యవసాయోత్పత్తి యొక్క అభివృద్ధి వరకు అతనికి అవగతమైన విజ్ఞానం, దానిపై ఆధారపడిన సాంకేతిక పరిజ్ఞానం అత్యంత ముఖ్యమైనదిగా ఉండెను. తరువాత విజ్ఞానశాస్త్ర అభివృద్ధి వలన ఉత్పాదక ప్రక్రియల యాంత్రికీరణ జరుగుతూ పోయింది. అది ఎలా జరుగుతూ పోయింది, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం ఎలా ఎప్పుడూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి అనేది అర్థం చేసుకొనుటకు సాంకేతిక పరిజ్ఞాన చరిత్ర అవగతం చేసుకొనుట అవసరం.

**4. పరిశ్రమలు, వ్యాపారం :** పరిశ్రమలు, వ్యాపారం వలన మానవ సమాజాలలో పరస్పర వ్యవహారాల రంగం విస్తరిస్తుంది. అందువలన సాంస్కృతిక సంబంధాల జాలము కూడా నిరంతరం అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు, వ్యాపారం యొక్క నిర్వహణకు చెందిన ఒక విభాగంగానే ఉంటుంది. వాటి చరిత్రను అవగాహన చేసుకొనుట చాలా ముఖ్యం. మార్కెట్, వ్యాపారుల స్వరూపం మారుతూ పోయింది, వీటన్నిటి నేపథ్యంలో మానవీయ సంబంధాల స్వరూపం, సమాజ రచన మారుతూ పోయింది. ఈ ప్రవాహాన్నంతా అర్థం చేసుకొనుటకు సాంస్కృతిక నిర్మాణం, సామాజిక రచన, ఆర్థిక వ్యవస్థ మొదలగు వాని చరిత్రను అధ్యయనం చేయవలసి వస్తుంది.

**5. నిర్వహణా శాస్త్రం :** ఉత్పాదక వనరులు, మానవ వనరులు, వివిధ ఉత్పాదక ప్రక్రియలు, బజార్లు విక్రయం వీటి నిర్వహణ క్రమంలో వాటికి సంబంధించిన భూతకాలీన యంత్రాంగం ఎలా ఉండేదో తెలుసుకొవటం అవసరమవుతుంది. ఈ గొలుసుకట్టు క్రమంలో నిమగ్నమైన వివిధ స్థాయిలలోని ప్రజల సంప్రదాయబద్ధమైన మానసికత అర్థం చేసుకొనుటకు వీటన్నిటి ఉపరినిర్మాణం వేరు వేరు సామాజిక, ఆర్థిక సంస్థల సంఘటితశక్తిపై ఆధారపడి ఉంటుంది. వాటి చరిత్ర తెలుసుకొన్నచో వర్తమానంలో వివిధ స్థాయిల్లో నిర్వహణ చేయడం సులభమవుతుంది.

**6. కళలు :** వివిధ కళా రంగాలలోని భావప్రకటన దాని వెనుక గల ఆలోచనాత్మక-భావనిక-సాంస్కృతిక సంప్రదాయాల ఆధారంగా జరిగిన కళల అభివృద్ధి అవగతం చేసుకొనుట ముఖ్యమైనది. ఏదేని కళావిష్కరణ అంతరార్థం, కళాకారుని మానసికత, విశిష్ట కళాశైలి యొక్క అభివృద్ధి క్రమం సాంస్కృతిక చరిత్ర అధ్యయనం ద్వారా అర్థం చేసుకోవచ్చును.

**7. మానవీయ జ్ఞాన శాఖ :** చరిత్ర, పురావస్తు శాస్త్రం, సాంఘికశాస్త్రం, మానవ శాస్త్రం, రాజ్య శాస్త్రం, అర్థ శాస్త్రం వంటి జ్ఞాన శాఖల పుట్టుక, అభివృద్ధి వీటి చరిత్రను అర్థం చేసుకొనుటకు ఈ జ్ఞానశాఖల అధ్యయనం అవసరం. తత్వజ్ఞానం అనునది విజ్ఞాన శాస్త్రం, ఇతర అన్ని జ్ఞాన శాఖలకు జననిగా భావింపబడుతుంది. విశ్వ వ్యాప్తి, అందులో మానవుని మనుగడ వీటి పరస్పర సంబంధం అర్థం చేసుకొను కుతూహలం నుంచి ప్రపంచంలోని అన్ని మానవ సమాజాలలో వాటికి సంబంధించిన అభిప్రాయాలను

ప్రజలు ఏర్పరచకో సాగారు. అందు నుంచి ప్రపంచం యొక్క పుట్టుకకు సంబంధించిన కథలు, సృష్టి చక్రం, మానవ జీవనానికి సంబంధించిన పురాణాలు, దేవీ దేవతలకు సంబంధించిన కల్పన, ఆ దేవీ దేవతలను ప్రసన్నం చేయడానికి చేసిన విధులు, దానికి సంబంధించిన తాత్విక వివేచనల అభివృద్ధి జరిగింది. ప్రాచీన ప్రజలు చేసిన ఈ అంశాలకు సంబంధించిన ఆలోచనలో తత్వజ్ఞాన బీజాలు ఉన్నాయి. ఇక్కడ పేర్కొనబడిన మానవీయ శాఖలోని వివిధ శాఖల అభివృద్ధికి తత్వజ్ఞానంలోని సిద్ధాం తాల పునాది ఉన్నది. చరిత్ర ఆధారంగా ఈ ప్రస్థానం గురించి అవగాహన చేసుకోవచ్చును.

### 3.3 ఉపయోజిత చరిత్ర, వర్తమాన కాలం

దైనందిన వ్యవహారంలో చరిత్ర యొక్క ఉపయోగం ఏమిటి అని ఎప్పుడూ ప్రశ్నించబడుతుంది. ఉపయోజిత చరిత్ర అనగా ఏమిటి అను ప్రశ్న యొక్క జవాబులో పై ప్రశ్న జవాబు కూడా దానికదే లభిస్తుంది. భూతకాలం యొక్క మూర్త, అమూర్త స్వరూపంలోని అనేక అవశేషాలు వర్తమాన కాలంలో మనుగడలోకి వస్తాయి. వాటి గురించి మన మనసులో కుతూహలం ఉంటుంది, ఆత్మీయత ఉంటుంది. వాటి అస్తిత్వం యొక్క చరిత్ర మనకు అర్థం చేసుకోవాలని ఉంటుంది ఎందుకంటె అవి మన పూర్వీకులు తయారు చేసిన కళాఖండాల, సంప్రదాయాల అవశేషాలై ఉంటాయి. అది మన సాంస్కృతిక వారసత్వమై ఉంటుంది. అది మన గుర్తింపుగా ఉంటుంది. అందువలన ఆ సాంస్కృతిక వారసత్వం మన మరియు ముందు తరాల మేలు కొరకు సుదీర్ఘకాలం సంరక్షించుకొను మరియు దానిని సంవర్ధనం చేసుకొనే అవసరం ఏర్పడుతుంది. ఉపయోజిత చరిత్ర ఆధారంగా మూర్త, అమూర్త రూపంలోని సాంస్కృతిక వారసత్వం యొక్క సంరక్షణ, సంవర్ధన చేయవచ్చును. అందువలన వృత్తుల యొక్క అనేక అవకాశాలు ఏర్పడుతాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే చరిత్ర ఆధారంగా వర్తమాన కాలం యొక్క యథోచిత అవగాహన, భవిష్యత్కాలం యొక్క దిశానిర్దేశం అని ఉపయోజిత చరిత్రను వర్ణించవచ్చును.

### 3.4 సాంస్కృతిక, నైసర్గిక వారసత్వం యొక్క నిర్వహణ

**(అ) సాంస్కృతిక వారసత్వం :** ఇది మానవ నిర్మితమైనది. అది మూర్త, అమూర్త అను రెండు రకాలుగా ఉంటుంది.

**1. మూర్త సాంస్కృతిక వారసత్వం :** ఈ రకంలో ప్రాచీన స్థలాలు, వాస్తు నిర్మాణాలు, వస్తువులు, వ్రాత ప్రతులు, శిల్పాలు, చిత్రాలు మొదలగునవి పొందుపరచబడి ఉంటాయి.

**2. అమూర్త సాంస్కృతిక వారసత్వం :** ఈ రకంలో కింది అంశాలు పొందుపరచబడి ఉంటాయి.

- మౌఖిక సంప్రదాయం, అందుకోసం ఉపయోగింపబడే భాష.
- సంప్రదాయక జ్ఞానం
- పండుగలు ఉత్సవాలు జరుపుకొను సామాజిక పద్ధతి, మత సంబంధ విధులు
- కళలను ప్రదర్శించు పద్ధతులు
- విశిష్ట సంప్రదాయక నైపుణ్యాలు.
- ఇటువంటి సంప్రదాయాలు పద్ధతులు, నైపుణ్యాలు మొదలగువానికి ప్రాతినిధ్యం వహించు సమూహాలు, జట్లు.

**(బ) నైసర్గిక వారసత్వం :** ప్రకృతిలోని జీవవైవిధ్యం గురించి నైసర్గిక వారసత్వ భావనలో ఆలోచించడం జరిగింది. అందులో కింది అంశాలు పొందుపరచబడి ఉంటాయి.

(1) జంతువులు (2) మొక్కలు (3) వాటి మనుగడ కోసం అవసరమైన వ్యవస్థ భూమి నిర్మాణ విశిష్టతలు.

రాబోయే మానవ తరాల హితం కొరకు మన వారసత్వాన్ని సంరక్షించుకోవడం చాలా అవసరం. అంతరించి పోవు బాటలో ఉన్న సాంస్కృతిక, నైసర్గిక వారసత్వాన్ని సంరక్షణ జరగాలనే ఉద్దేశంతో యునెస్కో అను ప్రపంచ సంస్థ కొన్ని మార్గదర్శక సూత్రాలను ప్రకటించింది. ఆ మార్గదర్శక సూత్రాల ఆధారంగా ప్రపంచ వారసత్వ హోదాకు పాత్రమగు స్థలాలు, సంప్రదాయాల జాబితా ప్రకటించబడుతుంది.



ఒక దృష్టిక్షేపంలో

**భారతదేశంలోని ప్రపంచ మౌఖిక, అమూర్త వారసత్వ జాబితాలో పొందుపరచబడిన సంప్రదాయాలు :**

2001 : 'కుటియట్టం' కేరళకు చెందిన సంస్కృత నాటక సంప్రదాయం.

2003 : వైదిక పఠన సంప్రదాయం.

2005 : ఉత్తర భారతదేశంలోని 'రామ్‌లీలా' ప్రదర్శన.

2009 : గఢ్వాల్ (ఉత్తరాఖండ్) లోని 'రమ్మన్' మతోత్సవం, వీదినాట్యం.

2010 : రాజస్థాన్ కల్బెలియా జానపద సంగీతం, జానపద నృత్యం.

2010 : పశ్చిమ బంగాల్, ఝార్ఖండ్, ఒడిశాలలోని ఛావూ నృత్యం.

2010 : కేరళలోని 'ముడియెట్టూ' వీధి నాట్యం, నృత్య నాట్యం.

2012 : లడాఖ్, జమ్మూ-కాశ్మీర్ లోని బౌద్ధ మంత్ర పఠన సంప్రదాయం

2013 : మణిపూర్‌లోని 'సంకీర్తన్' సంప్రదాయం.

2014 : పంజాబ్‌లోని ఠఠేరా తెగల రాగి, ఇత్తడి పాత్రలు తయారు చేయు కళా సంప్రదాయం.

2016 : నవరోజ్

2016 : యోగా

**భారతదేశంలోని ప్రపంచ వారసత్వ స్థలాలు - సాంస్కృతికం**

1983 : ఆగ్రా కోట

1983 : అజంతా గుహలు

1983 : వేరుల్ గుహలు

1983 : తాజ్ మహల్

1984 : మహాబలిపురంలోని మందిరాలు

1984 : కోణార్క్ సూర్యదేవాలయం.

1986 : గోవాలోని చర్చ్‌లు, కాన్వెంటులు

1986 : ఫతేపూర్ సిక్రీ

1986 : హంపీలోని కట్టడాల సముదాయం

1986 : ఖజురహో లోని మందిరాలు

1987 : ఘూరాపురి (ఎలిఫెంటా) గుహలు

1987, : చోళ మందిరాలు-తంజావూరు బృహదీశ్వరాలయం

2004 గంగైకొండచోళీశ్వరంలోని బృహదీశ్వరాలయం, దారాసురం లోని ఐరావతేశ్వరాలయం

1987 : పట్టదకల్ లోని మందిరాలు

1989 : సాంచీ స్తూపం

1993 : హుమాయూన్ సమాధి

1993 : కుతుబ్‌మినార్ మరియు పరిసరాలలోని కట్టడాలు.

1999 : (1) డార్జిలింగ్ హిమాలయన్ రేల్వే (2) నీలగిరి మవుంటన్ రేల్వే (3) ద కాల్కా శిమ్లా రేల్వే

2002 : బోధగయాలోని మహాబోధి మందిరం మరియు పరిసరాలు.

2003 : భీమ్‌బెట్కాలోని శైలాశ్రయం

2004 : చంపానేర్-పావగఢ్ పురాతత్వ స్థలం

2004 : ఛత్రపతి శివాజీ మహారాజు టర్మినస్, ముంబయి.

2007 : లాల్‌ఖిల్లా (ఎర్రకోట), ఢిల్లీ

2010 : జంతర్ మంతర్, జయపూర్

2013 : రాజస్థాన్‌లోని పర్వతీయ కోటలు.

2014 : గుజరాత్‌లోని పాటన్‌లోని 'రాణీ-కీ-బావ్'

2016 : నలంద మహావిహార పురావస్తు స్థలం.

2016 : చండీగఢ్‌లోని క్యాపిటల్ కాంప్లెక్స్

2017 : అహ్మదాబాద్ - చారిత్రక పట్టణం

**భారతదేశంలోని ప్రంపచ వారసత్వ స్థలాలు - నైసర్గికం**

1985 : కాఝీరంగా జాతీయ ఉద్యానవనం.

1985 : కేవల్‌దేవ్ జాతీయ ఉద్యానవనం.

1985 : మానస్ వన్యజీవుల అభయారణ్యం.

1987 : సుందర్‌బన్ జాతీయ ఉద్యానవనం.

1988 : నందాదేవీ మరియు వాలీ ఆఫ్ ఫ్లావర్స్

2005 : జాతీయ ఉద్యానవనాలు.

2012 : పశ్చిమ కనుమలు

2014 : గ్రేట్ హిమాలయన్ పార్క్

**భారతదేశంలోని ఉమ్మడి స్వరూపంలో ఉన్న ప్రపంచ వారసత్వ స్థలం.**

2016 : కాంచనగంగా జాతీయ ఉద్యానవనం.

యునెస్కో యొక్క ప్రపంచ వారసత్వ జాబితాలో పశ్చిమ కనుమలను 2012లో పొందుపరచడం జరిగింది. సాతారా



కైలాస మందిరం, వేరుళ్

జిల్లాలోని కాస్ పీఠభూమి పశ్చిమ కనుమల శ్రేణిలోనే ఉంది. సాంస్కృతిక, నైసర్గిక వారసత్వం యొక్క నిర్వహణ అనునది ఉపయోజిత చరిత్ర యొక్క ఒక ముఖ్యమైన భాగం. ఈ వారసత్వ సంరక్షణ, సంవర్ధన చేయు పని అధిక శాతం భారత ప్రభుత్వం యొక్క పురావస్తు శాఖ, భారతదేశంలోని ప్రతి రాష్ట్ర ప్రభుత్వ పురావస్తు శాఖలు చేస్తుంటాయి. ఇన్‌టక్ అను (ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్) స్వచ్ఛంద సేవా సంస్థ ఈ రంగంలో 1948 నుంచి పని చేస్తున్నది. సాంస్కృతిక, నైసర్గిక వారసత్వ స్థలాల సంరక్షణ మరియు సంవర్ధనం యొక్క ప్రాజెక్టులలో అనేక విషయాలలోని నిపుణుల భాగస్వామ్యం అవసరమౌతుంది. వీటన్నిటిలో స్థలాలకు సంబంధించిన సాంస్కృతిక, సామాజిక రాజకీయ చరిత్ర యొక్క అవగాహన ఏర్పరచే పని ఉపయోజిత చరిత్ర ద్వారా చేయవచ్చును.

అందువలన :

(1) ప్రాజెక్టు అంతర్గత వారసత్వ స్థలం మూల స్వరూపాన్ని మార్పు చేయకుండా సంరక్షణ, సంవర్ధనం యొక్క పనులు చేయుట సాధ్యమగును.

(2) స్థానిక సమాజ నిర్మాణం, మానసికత వాటి ముందుండే వర్తమానంలోని వివిధ సవాళ్ళు, స్థానిక ప్రజల ఆశలకు సంబంధించిన సమీక్ష చేయవచ్చును.

(3) సాంస్కృతిక వారసత్వ స్థలాల సంరక్షణ, సంవర్ధనం చేస్తున్నప్పుడు స్థానిక ప్రజల మనోభావనలు దెబ్బతినకుండా ఉండుటకు చేయవలసిన తరుణోపాయాల ప్రణాళిక చేయవచ్చును.

(4) స్థానిక ప్రజలను ఆ ప్రాజెక్టులో భాగస్వాములను చేయవచ్చును.

(5) స్థానిక ప్రజల సంప్రదాయ నైపుణ్యాలకు ప్రోత్సాహం ఇచ్చునటువంటి వృత్తి పరిశ్రమలకు ప్రేరణ లభించాలి. అందుకోసం పద్ధతి ప్రకారం ప్రణాళిక చేయుట సాధ్యమగును.

### 3.5 సంబంధిత వృత్తి రంగాలు:

కింద పేర్కొనబడిన రంగాలకు సంబంధించిన చట్టబద్ధ నియమాలు, సార్వజనీన ధోరణులు నిర్ణయించుటకు చరిత్ర యొక్క జ్ఞానం పరిపూరకం అవుతుంది.

1. వస్తు ప్రదర్శన శాలలు, వ్రాతపత్రాల భాండాగారాలు.
2. చారిత్రక స్థలాల సంరక్షణ, సంవర్ధనం.
3. పర్యటన, ఆతిథ్యం.
4. మనోరంజనం, ప్రసార మాధ్యమాలు

**మీకు తెలుసా ?**



పురావస్తు వస్తువుల వర్ణన చేయు మట్టి వాటిక

ప్రపంచంలో అతి ప్రాచీనమైనదిగా భావింపబడే (క్రీ. పూ 6వ శతాబ్దం) వస్తుప్రదర్శనశాల మెసొపొటెమియాలోని 'ఉర్' అను పురాతన పట్టణంలో త్రవ్వకాలు జరుపునపుడు బయటపడింది. ఈ పురావస్తు త్రవ్వకం బ్రిటిష్ పురావస్తు శాస్త్రవేత్త సర్ లియోనార్డ్ వులి అనునతడు 1922 నుంచి 1934 ఈ కాల వ్యవధిలో చేశాడు. దానిని ఎనిగాల్డీ అను పేరు గల మెసొపొటెమియా రాజకుమారి నిర్మించింది. ఆమె స్వయంగా ఆ వస్తు ప్రదర్శనశాల నిర్వాహకురాలుగా పనిచేస్తుండేది. ఈ వస్తు ప్రదర్శనశాలలో లభించిన పురాతన వస్తువులతో బాటు ఆ వస్తువుల గురించి విపులంగా వర్ణించే మట్టివాటికలు (clay tablets) ఉండెను.

**మీకు తెలుసా ?**



ఇండియన్ మ్యూజియం - కోల్‌కతా

కోల్‌కతా లో ఉన్న 'ఇండియన్ మ్యూజియం' ఏసియాటిక్ సొసైటీ తరపున 1814 సంవత్సరములో స్థాపించబడింది. నాథనియెల్ వాలిక్ అను డానిశ్ వృక్ష శాస్త్రవేత్త దాని సంస్థాపకుడు మరియు మొదటి సంగ్రహాలయ నిర్వాహకుడు. ఇక్కడ ఇవ్వబడిన వస్తు ప్రదర్శనశాల ఛాయాచిత్రం 1905 సంవత్సరం నాటిది. కళ, పురావస్తు శాస్త్రం, మానవ శాస్త్రం అను మూడు విభాగాలు వస్తు ప్రదర్శనశాలకు గలవు. వాటితో ముడివడి ఉన్న సంరక్షణ, ఆవిష్కరణ, ఛాయాచిత్రణం, ప్రదర్శన నివేదన, నమూనా నిర్మితి, శిక్షణ, గ్రంథాలయం, భద్రత అను విభాగాలు కలవు.

అందులోని ప్రతి రంగం యొక్క నిర్వహణ కొరకు కౌశల్యాలను పొందిన మానవ వనరుల అవసరం ఉంటుంది. ఉదా: వాస్తు కళావిశారదులు, ఇంజనీర్లు, చరిత్రకారులు, పురావస్తుశాస్త్ర వేత్తలు, వస్తు సంగ్రహాలయ నిర్వాహకులు, సామాజిక శాస్త్రవేత్తలు, అభిలేఖాగార నిర్వాహకులు, న్యాయ (చట్ట) నిపుణులు, ఛాయాచిత్రకారులు మొదలగువారు. ఈ జాబితా ఇంతటితో ఆగిపోదు. ప్రాచీన స్థలాలు, కట్టడాలు, వస్తువుల చారిత్రక నేపథ్యం గురించి నిపుణులందరికి తగినంత జ్ఞానం ఉండటం అవసరం. ఉపయోజిత చరిత్ర రంగంలో ప్రాజెక్టుల వలన పైన పేర్కొనబడిన రంగాలలో వృత్తికి సంబంధించిన అనేక అవకాశాలు పొందవచ్చును.

**తెలుసుకోండి.**

అధికార పత్రాల భాండాగారంలో ముఖ్యమైన పాత కాగితపు పత్రాలు, దస్తావేజులు, పాత చలనచిత్రాలు మొదలగునవి భద్రపరచబడతాయి.

భారతదేశ జాతీయ అధికార పత్రాల భాండాగారం ఢిల్లీలో ఉంది. భారతదేశంలో ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక అధికార పత్రాల భాండాగారం ఉంది.

**విశిష్టభరిత అధికార పత్ర భాండాగారం**

పుణెలో 'నేషనల్ ఫిల్మ్ అర్కైవ్' (జాతీయ ఫిల్మ్ సంగ్రహాలయం) అను సంస్థ యొక్క ముఖ్య కార్యాలయం ఉన్నది. భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార శాఖ యొక్క మాధ్యమ విభాగంగా 1964 సంవత్సరంలో స్థాపించబడింది. దాని వెనుక ముఖ్యమైన మూడు ఉద్దేశాలు ఉన్నాయి.

- భావి తరాల కొరకు దుర్లభమైన భారతీయ చలన చిత్రాలను పరిశోధించుట, వాటిని సంపాదించుట, చలన చిత్రాల వారసత్వాన్ని సంరక్షించుట.
- చలన చిత్రాలతో సంబంధం ఉన్న ముఖ్యమైన అంశాలను వర్గీకరించుట, వాటిని శాశ్వతరూపంలో నమోదు చేయుట, పరిశోధన చేయుట;
- చలన చిత్ర సంస్కృతి యొక్క ప్రసార కేంద్రాలను స్థాపించుట.

ఈ పాఠంలో మనం మొదట 'ఉపయోజిత చరిత్ర' అను కార్యక్షేత్రం ప్రజలలో చరిత్రకు సంబంధించిన ప్రబోధనం ఎలా చేయవచ్చును, మన సాంస్కృతిక, నైసర్గిక వారసత్వ సంరక్షణ మరియు సంవర్ధనం చేయుట గురించి సమాజంలో జాగృతి ఎలా నిర్మాణం చేయవచ్చునో అందుకోసం చరిత్ర పరిజ్ఞానం యొక్క ఉపయోగం ఎలా చేయవచ్చునో, దానికి అనుబంధంగా వృత్తిపరమైన నైపుణ్యాలు, పరిశ్రమల రంగంలో వృద్ధి ఎలా చేయవచ్చునో మొదలుగు అంశాల ఆలోచన, ప్రణాళిక చేసే పని

ఉపయోజిత చరిత్రలో చేయబడను. చారిత్రక, సార్వజనిక స్థలాలు వికృతరూపం దాల్చకూడదని వాటిని రాబోవు తరాల హితం కోసం సరియైన రీతిలో సంరక్షణ సంవర్ధనం జరుగుటకు ఇది అవసరం.

## అభ్యాసం

**1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాలలో సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) ప్రపంచంలోని అతి ప్రాచీనమైన వస్తు ప్రదర్శనశాల ............... అను పట్టణంలో త్రవ్వకాలు జరుపుతున్నప్పుడు బయటపడింది.

(అ) ఢిల్లీ (ఆ) హరప్పా

(ఇ) ఉర్ (ఈ) కోల్‌కతా

(2) భారతదేశ జాతీయ అధికార పత్రాల భాండాగారం ............ లో ఉన్నది.

(అ) కొత్త ఢిల్లీ (ఆ) కోల్‌కతా

(ఇ) ముంబయి (ఈ) చెన్నై

**(ఆ) కింది వానిలో తప్పు జతను గుర్తించి రాయండి.**

(1) కుటియట్టమ్ - కేరళలోని సంస్కృత నాట్య సంప్రదాయం.

(2) రమ్మన్ - పశ్చిమ బంగాల్‌లోని నృత్యం.

(3) రామ్‌లీల - ఉత్తర భారతదేశంలోని ప్రదర్శన.


(4) కాల్బెలియా - రాజస్థాన్ జానపద సంగీతం, జానపద నృత్యం.

**2. టిప్పణులు రాయండి.**

(1) ఉపయోజిత చరిత్ర

(2) అధికార పత్రాల భాండాగారం

**3. కింది సంకల్పనా చిత్రాన్ని పూరించండి.**




......................................... .........................................

......................................... .........................................

......................................... .........................................

**4. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టీకరించండి.**

(1) సాంకేతిక పరిజ్ఞాన చరిత్ర అధ్యయనం చేయవలసి వస్తుంది.

(2) ప్రపంచ వారసత్వ హోదాకు పాత్రమైన స్థలాలు, సంప్రదాయాల జాబితా యునెస్కో ద్వారా ప్రకటించబడుతుంది.

**5. కింది ప్రశ్నలకు సవిస్తరంగా సమాధానాలు రాయండి.**

(1) కింది విషయాల పరిశోధనలో చరిత్ర పరిశోధనా పద్ధతి ఎలా ఉపయుక్తమగునో స్పష్టం చేయండి.

(అ) విజ్ఞానశాస్త్రం (బ) కళలు (క) నిర్వహణాశాస్త్రం

(2) ఉపయోజిత చరిత్రకు వర్తమానకాలంతో ఎటువంటి అవినాభావ సంబంధం ఉంటుంది?

(3) చరిత్ర ఆధారాల సంరక్షణ జరుగుటకై కనిష్ఠంగా 10 ఉపాయాలను సూచించండి.

(4) నైసర్గిక, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించే ప్రాజెక్టు నుంచి ఏ విషయాలు సాధ్యమవుతాయి?

**ఉపక్రమం**

భారతదేశ మానచిత్ర పటంలో వారసత్వ స్థలాలను చూపించండి.

59C35U

# 4. భారతీయ కళల చరిత్ర

**4.1 కళ అనగానేమి?**
**4.2 భారతదేశంలోని దృశ్య కళా సంప్రదాయం**
**4.3 భారతదేశంలోని లలిత/ఆంగిక కళా సంప్రదాయం**
**4.4 కళలు, ఉపయోజిత కళలు మరియు వృత్తి అవకాశం**

## 4.1 కళ అనగానేమి?

తనకు కలిగిన అనుభవం, దానినుంచి లభించిన జ్ఞానం అదేవిధంగా మనసులోని అనుభూతులను ఇతరులకు చేరవేయవలెననే భావన ప్రతి వ్యక్తి యొక్క స్వాభావిక ప్రవృత్తి. ఈ స్వాభావిక ప్రవృత్తి యొక్క ప్రేరణ నుంచి ఎప్పుడైతే ఏదేని సౌందర్యభరిత నిర్మాణం చేయబడుతుందో అప్పుడు దానిని కళ అని అంటారు. కళా నిర్మితికి మూల సంబంధం కలిగిన కళాకారుని కాల్పనికత, సంవేదనశీలత, భావనాశీలత, కౌశల్యం అను అంశాలు అత్యంత ముఖ్యమైనవిగా ఉంటాయి.

**దృశ్య కళలు మరియు లలిత కళలు :** 'దృశ్య కళలు' మరియు 'లలిత కళలు' అని కళలు విభజింపబడతాయి. లలిత కళలను ఆంగిక కళలు అని కూడా అంటారు. దృశ్య కళల పుట్టుక చరిత్రకు పూర్వకాలంలోనే జరిగిందని చూపే అనేక కళల నమూనాలు ప్రపంచవ్యాప్తంగా రాతి యుగం నాటి గుహల ద్వారా లభ్యమైనవి.

**జానపద కళలు, అభిజాత కళలు :** కళలలో 'జానపద కళలు', 'అభిజాత కళలు' అను రెండు సంప్రదాయాలుగా భావిస్తారు. 'జానపద కళ' అనునది రాతియుగ కాలం నుంచి నిరంతరంగా వస్తున్న సంప్రదాయం. దాని ఆవిష్కరణ ప్రజల నిత్యజీవనంలో భాగమై ఉంటుంది. అందువల్ల ఈ సంప్రదాయంలోని భావప్రకటన అధిక భాగం ఆశువుగా ఉంటుంది. జానపద కళా నిర్మితి సమూహంలోని ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ద్వారా జరుగుతుంది. 'అభిజాత కళ' అనునది ప్రామాణిక నియమాల పరిధిలో బంధింపబడి ఉంటుంది. దానిని నేర్చుకొనుటకు దీర్ఘకాల శిక్షణ అవసరమవుతుంది.

**కళాశైలి :** ప్రతి కళాకారునికి కళా నిర్మితి యొక్క సొంత పద్ధతి అనగా శైలి ఉంటుంది. ఏదేని పద్ధతి ఎప్పుడైతే సంప్రదాయ స్వరూపం దాల్చుతుందో అప్పుడు ఆ పద్ధతి విశిష్ట కళాశైలిగా గుర్తింపబడడం జరుగుతుంది. ప్రతి సంస్కృతిలో వేర్వేరు కాలాలు మరియు ప్రదేశాలతో ముడిపడియున్న విశిష్టమైన కళాశైలులు అభివృద్ధి చెందుతాయి. ఆ కళాశైలులు ఆధారంగా ఆ యా సంస్కృతులలోని కళల చరిత్రను అధ్యయనం చేయవచ్చును.



**మరాఠా చిత్రశైలి :** కళాశైలి యొక్క ఉదాహరణగా మరాఠా చిత్రశైలిని పరిగణలోనికి తీసుకోవచ్చును. సాధారణంగా క్రీస్తుశకం పదిహేడవ శతాబ్ద ఉత్తరార్ధంలో మరాఠా చిత్రశైలి అభివృద్ధి చెందుట ప్రారంభించింది. ఈ శైలిలోని చిత్రాలు రంగులతో కూడినవియై అవి కుడ్య చిత్రాలు, హస్తలేఖనంలోని లఘుచిత్రాల స్వరూపంలోనున్నవి. వాయి, మెణ్‌వలీ, సాతారా వంటి ప్రదేశాలలోని పాత వాడలలో మరాఠా చిత్రశైలిలోని కొన్ని కుడ్య చిత్రాలు చూచుటకు లభిస్తాయి. మరాఠా చిత్రశైలిపై రాజపుత్రుల చిత్రశైలి, యురోపియన్ చిత్రశైలి యొక్క ప్రభావం పడినట్లు కనిపిస్తుంది.

ఏదేని విశిష్ట చిత్రశైలి ఏ కాలంలో అభివృద్ధిచెందియుంటుందో ఆ కాలం లోని జీవన విధానం, వస్త్రధారణ, ఆచారవ్యవహారాలు మొదలగు అంశాల అధ్యయనం ఆ శైలిలోని చిత్రాల ఆధారంగా చేయవచ్చును.

## 4.2 భారతీయ దృశ్యకళా సంప్రదాయం



కుడ్య చిత్రం : బోధిసత్వ పద్మపాణి

దృశ్యకళలలో చిత్రకళ, శిల్పకళలు పొందుపరచబడి ఉంటాయి.

**చిత్రకళ** : చిత్రకళ ద్విమితీయమైనది. ఉదా: ప్రకృతి చిత్రం, వస్తు చిత్రం, వ్యక్తి చిత్రం, వస్తువుల రేఖాచిత్రాలు మొదలగు చిత్రాలు చిత్రించ బడతాయి. అందుకోసం శిలాఖండం, గోడ, కాగితం, నూలు లేక పట్టు వస్త్ర ఫలకం, మట్టి పాత్రలు వంటి మాధ్యమాలు ఉపయోగింపబడును. ఉదా: అజంతా గుహలలోని బోధిసత్వ పద్మపాణి యొక్క కుడ్య చిత్రం.

**జానపద కళాశైలి** : రాతి యుగం కాలంలోని గుహ చిత్రాలు అనేక దేశాలలో కనిపిస్తాయి.

భారతదేశంలో మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బిహార్, ఉత్తరాఖండ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గుహ చిత్రాలు ఉన్న స్థలాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లోని భీంబెట్కాలోని గుహ చిత్రాలు ప్రసిద్ధి చెందినవి. భీంబెట్కా ప్రపంచ సాంస్కృతిక వారసత్వ స్థలాలలో పొందుపరచబడింది.

గృహచిత్రాలలో మానవాకృతులు, జంతువులు, కొన్ని రేఖాగణిత ఆకారాలు పొందుపరచబడి ఉంటాయి. పురాతన రాతి యుగం నుంచి వ్యవసాయం ప్రారంభమగుకాలం వరకు ఈ చిత్రాల శైలి, వాటి విషయాలలో మార్పులు జరుగుతూ వస్తున్నట్లు కనిపిస్తుంది. చిత్రాలలో క్రొత్త జంతువులు, మొక్కలు చేర్చబడినట్లు కనిపిస్తుంది. అదేవిధంగా మానవాకృతుల చిత్రించే పద్ధతిలో, ఉపయోగించిన రంగులలో కూడా భేదం కనబడుతుపోతుంది. ఈ చిత్రాలలో నలుపు, ఎరుపు, తెలుపు వంటి నైసర్గిక వస్తువుల నుంచి తయారు చేసిన రంగులు ఉపయోగింపబడియుంటాయి. ఆ యా కాలాలలోని ప్రజలు, వారి పరిసరాలకు సంబంధించిన జ్ఞానం, నైసర్గిక వనరుల నుపయోగించుకొను సాంకేతిక పరిజ్ఞానం వీటి అభివృద్ధి ఎలా జరుగుతూపోయిందో ఈ చిత్రాల ద్వారా ఊహించవచ్చును.

జానపద కళల సంప్రదాయం గుహచిత్రాల సంప్రదాయంతో గల సంబంధం తెలుపునదిగా ఉంటుంది. ఇంటిలో పెళ్ళి కార్యక్రమంలో, పండుగలు పబ్బాలలో

**మీకు తెలుసా?**



మహారాష్ట్రలోని వార్లీ చిత్ర సంప్రదాయం, పింగుళ్ లేక చిత్రకథీ సంప్రదాయం అనునవి ముఖ్యమైన ఉదాహరణలు. వార్లీ చిత్రకళ ప్రసిద్ధ పొందుటకు ఠాణె జిల్లాలోని జివ్యా సోమ్యా మశె యొక్క భాగస్వామ్యం చాలా పెద్ద యెత్తున ఉన్నది. అతనికి తన యొక్క వార్లీ చిత్రాల కొరకు భారతీయ, ప్రపంచ స్థాయిలో అనేక బహుమతులు లభించాయి. 2011లో అతనికి పద్మశ్రీ పురస్కారం లభించింది.

**దీనిని తెలుసుకోండి.**



క్రీస్తుశకం పన్నెండవ శతాబ్దంలోని సోమేశ్వర్ అను చాళుక్య రాజు రచించిన 'మానసోల్లాస్' లేక 'అభిలషితార్థ చింతామణి' అను గ్రంథంలో చిత్రకథీ సంప్రదాయ వర్ణన చేసినట్లు తెలుస్తుంది. దానినుంచి ఈ సంప్రదాయం యొక్క ప్రాచీనతను ఉహించవచ్చు. తోలుబొమ్మలు లేక చిత్రాల సహాయంతో రామాయణం, మహాభారతంలోని

కథలు చెప్పే సంప్రదాయం అనగా చిత్రకథీ సంప్రదాయం. అది కొంకణంలోని కుడాళ్ దగ్గర గల పింగుళీ గ్రామంలోని ఠాకర్ అను ఆదివాసీ సమాజ ప్రజలు కాపాడారు. ఈ సంప్రదాయంలోని చిత్రాలు కాగితంపై గీసి నైసర్గిక రంగులతో పులుమబడి ఉంటాయి. ఒక కథ కోసం సాధారణంగా 30 నుంచి 50 చిత్రాలను ఉపయోగిస్తారు. వేరువేరు కథలు చెప్పుట కోసం ఇటువంటి చిత్రాలను తరతరాలుగా కొనసాగిస్తూ వస్తున్న పుస్తకాలు చిత్రకథీ కుటుంబాలలో సంరక్షింపబడి ఉంటాయి. అంతరించి పోతున్న ఈ సంస్కృతిని పునరుజ్జీవనం గావించే ప్రయత్నం ప్రభుత్వం మరియు కళకారుల తరపున చేయబడుతుంది.

గోడలపై చిత్రాలు వేయుట, వాకిట్లో రంగవళ్ళులు వేయుట అదేవిధంగా చిత్రాల సహాయంతో పూర్వ చరిత్రను చెప్పుట వంటి వాటినుంచి ప్రాంతీయ జానపదకళల సంప్రదాయం లోని వివిధ చిత్ర పద్ధతులు అభివృద్ధి చెందాయి.

**అభిజాత చిత్రకళ :** ప్రాచీన భారత వాఙ్మయంలో వివిధ కళల గురించిన అన్ని అంశాలను ఆలోచించినట్లు కనిపిస్తుంది. అందులో మొత్తం 64 కళలు పేర్కొనబడ్డాయి. అందులో చిత్రకళను 'ఆలేఖ్యం' లేక 'ఆలేఖ్య విద్య' అను పేరుతో పేర్కొనబడింది. ఆలేఖ్య విద్యలో 'షడాంగాలు' అనగా ఆరు ముఖ్యమైన భాగాలు ఉన్నాయి. వాటి గురించి ప్రాచీన భారతీయులు అతి సూక్ష్మంగా పరిశీలన చేశారు. అందులో రూపభేదం (వివిధ ఆకారాలు), ప్రమాణం (ప్రామాణిక రచన మరియు కొలతలు), భావం (భావ ప్రదర్శన), లావణ్య యోజన (సౌందర్య స్పర్శ), సాదృశ్యత (వాస్తవానికి దగ్గరగా ఉండే వర్ణన) మరియు వర్ణికాభంగ్ (రంగుల ప్రణాళిక) ఇవి పొందుపరచబడి ఉన్నాయి. వివిధ మత సంప్రదాయల ఆగమ గ్రంథాలు, పురాణాలు, వాస్తు శాస్త్రంపై గల గ్రంథాల నుంచి చిత్రకళ, శిల్పకళ వీటి గురించిన ఆలోచన దేవాలయాల నిర్మాణ సందర్భంలో చేసినట్లు కనిపిస్తుంది.

**హస్తలేఖనంలోని లఘుచిత్రాలు :** హస్తలేఖనంలోని లఘు చిత్రాలపై ప్రారంభంలో పర్షియన్ శైలి ప్రభావం ఉండెను. దక్షిణం దిక్కుగల ముస్లిం రాజ్యపరిపారిపాలన ప్రభావం క్రింద దక్కన్ లఘు చిత్ర శైలి అభివృద్ధి చెందింది. మొఘల్ చక్రవర్తి అక్బర్ పరిపాలన కాలంలో పర్శియన్ మరియు భారతీయ చిత్రకారుల శైలి నుంచి మొఘల్ లఘుచిత్ర శైలి ఆవిర్భవించింది.



మొఘల్ శైలి

**పాశ్చాత్య చిత్రశైలి :** బ్రిటిష్ రాజ్య పరిపాలనా కాలంలో పాశ్చాత్య చిత్రశైలి ప్రభావం భారతీయ చిత్రశైలిపై పడినట్లు కనిపిస్తుంది. పుణెలోని శనివార్‌వాడలో సవాయీ మాధవరావు పేశ్వా కాలంలో జేమ్స్‌వేల్స్ అను స్కాటిష్ చిత్రకారుని నేతృత్వంలో ఒక కళాశాల స్థాపించబడింది. అతడు సవాయీ మాధవరావు మరియు నానా ఫడ్నవీస్‌ల చిత్రాలు గీశాడు. వేల్స్‌తో బాటు పని చేసే ఒక మరాఠీ చిత్రకారుడు గంగారాం తాంబట్‌ను ఇక్కడ ప్రత్యేకంగా పేర్కొన వలసి ఉంటుంది. అతడు వేరుళ్, కార్లేలోని గుహల చిత్రాలు చిత్రించాడు. అతని చిత్రాలు కొన్ని అమెరికాలోని యెల్ విశ్వవిద్యాలయంలో ఉన్న 'యెల్ సెంటర్ ఆఫ్ బ్రిటిష్ ఆర్ట్'లో సంరక్షింపబడినవి.



సవాయీ మాధవరావు మరియు నానా ఫడ్నవీస్



గంగారాం తాంబట్ తన గురువు సమేతంగా చిత్రించిన స్వీయ చిత్రం.

చిత్రవస్తువును సరూప చిత్రణ చేయడం పాశ్చాత్య చిత్రశైలి యొక్క విశిష్టతగా భావింపబడుతుంది. ముంబయిలో 1857 సంవత్సరంలో స్థాపించబడిన జె.జె స్కూల్ ఆఫ్ ఆర్ట్ అండ్ ఇండస్ట్రీ అను పాశ్చాత్య కళాశైలుల శిక్షణ నిచ్చెడి కళాశాల నుంచి అనేక శ్రేష్ఠమైన చిత్రకారులు పేరుగాంచారు. అందులో పెస్తన్‌జీ బోమన్‌జీ అజంతా గుహలలోని చిత్రాల నమూనాలను తయారు చేసే పని చేశాడు.

**శిల్పకళ :** శిల్పకళ త్రిమితీయమైనది. ఉదా: ప్రతిమలు, విగ్రహాలు, కళాభరితమైన పాత్రలు, వస్తువులు. శిల్పాలు చెక్కబడతాయి లేక నిర్మించబడతాయి. అందుకోసం రాయి, లోహం, మట్టి ఉపయోగించబడును. వేరుళ్ కైలాస గుహలు అఖండ శిలాఖండం నుంచి చెక్కబడిన అద్వితీయ శిల్పం. సారనాథ్‌లోని అశోకుని స్తంభం యొక్క శీర్షం పైగల నాలుగు సింహాల శిల్పం పై ఆధారపడిన చిత్రం భారతదేశ జాతీయ గౌరవ చిహ్నం.



అశోక స్తంభం

**జానపద శిల్పకళా శైలి :** చిత్రకళ మాదిరిగానే శిల్పకళ కూడా రాతియుగ కాలం అంతటి పురాతనమైనది. రాతి ఆయుధాలు తయారు చేయుట ప్రారంభం అనునది ఒక రకంగా శిల్పకళ యొక్క ప్రారంభం అని చెప్పవచ్చును. భారతదేశంలో మతపరమైన సందర్భాలలో మట్టి ప్రతిమలు తయారు చేసి వాటిని పూజించే లేక వానిని ఆరాధించే సంప్రదాయం హరప్పా సంస్కృతి కాలం నుంచి ఉండెను. అది ఇప్పటికి బంగాల్, బిహార్, గుజరాత్, రాజస్థాన్ వంటి అనేక రాష్ట్రాలలో మనుగడలో ఉన్నట్లు కనిపిస్తుంది. మహారాష్ట్రలో తయారు చేసే గణపతి ప్రతిమలు, గౌరీ ముఖ ప్రతిమలు, ఎద్దుల పరుగు పందెం పోలా ఉత్సవం కొరకు తయారు చేయబడే మట్టి ఎద్దులు, పూర్వీకుల సంస్మరణం కోసం నిలిపే కర్ర ముఖప్రతిమ స్తంభాలు, వీరుల రాతి స్తంభాలు, ఆదీవాసీ ఇండ్లలోని ధాన్యం నిలువచేసే మట్టి కాగులు మొదలగు అంశాలు ఈ శిల్పకళ యొక్క జానపద సంప్రదాయానికి సాక్ష్యం అవుతాయి.

**అభిజాత శిల్పకళా శైలి :** హరప్పా సంస్కృతిలోని ముద్రలు, రాతి, కాంస్య విగ్రహాలు ఐదువేల సంవత్సరాలు లేక అంతకంటె ఎక్కువ ప్రాచీనమైన భారతీయ శిల్పకళా సంప్రదాయానికి సాక్ష్యంగా నిలుస్తాయి. మౌర్య చక్రవర్తి అశోకుని కాలంలో రాతి స్తంభాల నుంచి భారతదేశంలోని చెక్కబడిన రాతి శిల్పాల నిర్మాణం వాస్తవరూపంలో ప్రారంభమైనదని భావింపబడుతుంది.



బార్‌హూత్ స్తూపం శిల్పం

మధ్యప్రదేశ్‌లోని సాంచీ వద్ద గల స్తూపం ప్రథమంగా అశోకుని కాలంలో నిర్మింపబడింది. వాటిపైగల దృశ్య శిల్పాల అలంకరణ మాత్రం తరువాత కాలంలో చేయబడి యుండవచ్చునని భావింపబడుతుంది. భారతదేశంలో శిల్పకళా వికాసం తరువాత కాలంలో జరిగింది. దానికి సాక్ష్యం మనకు భారహూత్‌లోని స్తూపంపై గల శిల్పాల ద్వారా లభిస్తుంది. బౌద్ధమత ప్రచారం భారతదేశం బయట సుదూర ప్రాంతాలలో చేయబడింది. అందువలన ఆ దేశాలలో స్తూపం నిర్మించే సంప్రదాయం ప్రారంభమైనది. ఇండోనేషియాలోని బోరోబుదుర్ వద్దగల స్తూపం ప్రపంచంలో అతిపెద్ద స్తూపం. అది క్రీస్తుశకం ఎనిమిదవ-తొమ్మిదవ శతాబ్దం లో నిర్మింపబడింది. క్రీ.శ. 1991 సంవత్సరంలో యునెస్కో బోరోబుదుర్‌ను ప్రపంచ వారసత్వ స్థలంగా ప్రకటించింది.



బోరోబుదుర్ స్తూపం

**భారతీయ విగ్రహ విజ్ఞానం :** అఫ్ఘనిస్తాన్, సమీప ప్రాంతంలో క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలో గ్రీకు, పర్షియన్ ప్రభావం కనబరచే గాంధార శిల్పకళాశైలి ఆవిర్భవించింది. క్రీ.శ. ఒకటవ శతాబ్దం నుంచి మూడవ శతాబ్దం అనగా కుశాణుల కాలంలో మథుర శిల్పశైలి ఉదయించింది. ఈ శైలితో భారతీయ విగ్రహ విజ్ఞానం యొక్క పునాది పడింది.

దేవుని విగ్రహాలను ఉపయోగించే భావన కుశాణ నాణెములపై ప్రథమంగా చూచుటకు లభిస్తుంది. గుప్త



నటరాజు

సామ్రాజ్య కాలంలో భారతీయ విగ్రహవిజ్ఞానం యొక్క నియమాలు తయారయి శిల్పకళ యొక్క లక్షణ శాస్త్రం నిర్మాణమయింది క్రీస్తుశకం తొమ్మిదవ శతాబ్దం నుంచి పదమూడవ శతాబ్ద కాలంలో చోళ రాజుల అధిపత్యం క్రింద దక్షిణ భారతదేశంలో కాంస్యవిగ్రహాలు తయారు చేసే కళ అభివృద్ధి చెందింది. అందులో శివ-పార్వతులు, నటరాజు, లక్ష్మీ, విష్ణు వంటి దేవతల విగ్రహాలు తయారు చేయబడసాగినవి.

**వాస్తు మరియు శిల్పకళ :** భారతదేశంలో అనేక గుహలు తొలచబడినవి. గుహలను తొలిచే సంప్రదాయం భారతదేశంలో క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దంలో ప్రారంభమైనది. సాంకేతిక దృష్ట్యా మొత్తం గుహలు వాస్తు కళకు మరియు చెక్కబడిన శిల్పాలకు ఏకీకృత ఉదాహరణ. ప్రవేశద్వారాలు, లోపలి స్తంభాలు, విగ్రహాలు శిల్పకళకు ఉత్తమ చిత్రలేఖన కార్యం. గోడ మరియు పైకప్పు వీటిపై చేసిన ఉత్తమ చిత్రలేఖన కార్యం కొన్ని గుహలలో ఇప్పటికీ కొంతమేరకు నిలిచియున్నది. మహారాష్ట్రలోని అజంతా మరియు వేరుళ్‌లోని గుహలకు క్రీస్తుశకం 1983లో ప్రపంచ వారసత్వ హోదాను ఇవ్వడం జరిగింది.

భారతదేశంలో దేవాలయ వాస్తు నిర్మాణం ప్రారంభం సాధారణంగా క్రీస్తుశకం నాలుగవ శతాబ్దంలో గుప్త సామ్రాజ్య కాలంలో జరిగింది. గుప్తులకాలం ప్రారంభంలో గర్భగుడి, దాని బయట నాలుగు స్థంభాలు గల వరండా వరకే దేవాలయ స్వరూపం ఉండెను.

క్రీస్తుశకం ఎనిమిదవ శతాబ్దం వరకు భారతదేశంలోని దేవాలయాల వాస్తుకళ పూర్తిగా అభివృద్ధి చెందియుండెనని వేరుళ్‌లోని కైలాస దేవాలయం యొక్క భవ్యమైన నిర్మాణం ద్వారా సహజంగా తెలియవస్తుంది. మధ్యయుగ కాలం వరకు భారతీయ దేవాలయాల వాస్తు నిర్మాణం యొక్క అనేక శైలులు అభివృద్ధి చెందాయి. శిఖరాల నిర్మాణ విశిష్టతల ప్రకారం ఈ పద్ధతులు నిర్ణయింపబడతాయి. అందులో ఉత్తర భారతదేశంలో 'నాగర్', దక్షిణ భారతదేశంలోని 'ద్రావిడ' అను రెండు పద్ధతులు ముఖ్యమైనవిగా భావింపబడుతున్నాయి. ఈ రెండింటి నుంచి అభివృద్ధి చెందిన మిశ్రమ శైలిని 'వేసర్' అని అంటారు. మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్రలో కనిపించే 'భూమిజ్' దేవాలయశైలి మరియు 'నాగర్' దేవాలయ శైలి వీటి మధ్య నిర్మాణ దృష్ట్యా పోలిక కనిపిస్తుంది. భూమిజ్ శైలిలో క్రమంగా చిన్నదిగా అవుతూపోయే శిఖరాల నమూనాలు పైవరకు నిర్మించబడతాయి.



నాగర్ శైలి యొక్క శిఖరం



అజంతా గుహలు సంఖ్య 19 ప్రవేశద్వారం



ద్రావిడ శైలి గోపురం


**దీనిని తెలుసుకోండి.**

మహారాష్ట్రలో పన్నెండు-పదమూడవ శతాబ్దంలోని దేవాలయాలను హేమాడ్‌పంతీ దేవాలయాలని అంటారు. హేమాడ్‌పంతీ దేవాలయాల బాహ్య కుడ్యం అధికంగా నక్షత్రాకారంలో ఉంటాయి. నక్షత్రాకారపు దేవాలయాల నిర్మాణంలో దేవాలయ బాహ్యకుడ్యం అనేక కోణాలలో విభజింపబడుతుంది. అందువలన ఆ గోడలు, వాటిపైనున్న శిల్పాలు వాటిపై వెలుగు నీడల యొక్క సుందరమైన దృశ్యం వీక్షించుటకు లభిస్తుంది. హేమాడపంతి దేవాలయాల ముఖ్యమైన విశిష్టత అనగా గోడల రాళ్ళమధ్యలో సున్నం ఉపయోగింపబడదు. రాళ్ళ మధ్యలోనే ఒకదానికొకటి బలంగా స్థిరపడునట్లు తొలచబడిన ద్రోణి, కుసి రాళ్ళ ఆధారంగా గోడ నిర్మించబడును. ముంబయి సమీపంలోని అంబర్‌నాథ్‌లో అంబ్రేశ్వర్, నాశిక్ సమీపంలోని సిన్నర్‌లో గోందేశ్వర్, హింగోలి జిల్లాలోని ఔండా నాగనాథ్ అనునవి హేమాడపంతి దేవాలయాలకు ఉత్తమ ఉదాహరణలు. వాటి నిర్మాణం నక్షత్రాకార రకానికి చెందియుండెను. అంతేకాకుండా మహారాష్ట్రలో అనేక చోట్ల హేమాడపంతి దేవాలయాలు వీక్షించుటకు లభిస్తాయి.




గోందేశ్వర్ దేవాలయం - సిన్నర్

మధ్యయుగ కాలంనాటి భారతదేశంలో ముస్లిం అధికారాల ఆశ్రయంలో పర్షియన్, మధ్య ఆసియా, అరబ్ మరియు ఇస్లాంపూర్వ భారతీయ వాస్తుశైలి యొక్క అనేక పద్ధతులు కలిసిపోయాయి. అందునుంచి భారతదేశంలోని ముస్లిం వాస్తు నిర్మాణం అభివృద్ధి చెందింది. అనేక సుందరమైన కట్టడాలు నిర్మించబడినవి. ఢిల్లీ సమీపంలో మెహరౌలిలోని కుతుబ్‌మినార్, ఆగ్రాలోని తాజ్‌మహల్, బీజాపూర్‌లోని గోల్‌గుమ్మటం ఈ కట్టడాలు ముస్లిం వాస్తుకళా శైలికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఉదాహరణలు. కుతుబుద్దీన్ ఐబక్ (క్రీ.శ. పన్నెండవ శతాబ్దం) కాలంలో కుతుబ్‌మినార్ నిర్మించుట ప్రారంభమైనది. అతని తరువాత సింహాసనం అధిష్టించిన అల్తమష్ (క్రీ.శ. పదమూడవ శతాబ్దం) పరిపాలన కాలంలో కుతుబ్‌మినార్ యొక్క నాలుగు అంతస్థు నిర్మాణం పూర్తి జరిగింది. ఫిరోజ్ తుఘ్లకి పరిపాలనా కాలంలో కుతుబ్‌మినార్ యొక్క నాలుగు అంతస్థుల నిర్మాణం జరిగింది. ఫిరోజ్ తుఘ్లక్ పరిపాలనా కాలంలో కుతుబ్‌మినార్ నిర్మాణం పూర్తి అయినది. కుతుబ్‌మినార్ ప్రపంచంలో అత్యంత ఎత్తైన మినార్. దాని ఎత్తు 73 మీటర్లు (240 అడుగులు) ఉంది. ఏ కట్టడాల సముదాయంలో కుతుబ్‌మినార్ భాగం ఉందో ఆ కుతుబ్ కట్టడాల సముదాయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా ప్రకటించింది.



కుతుబ్‌మినార్

మొఘల్ చక్రవర్తి షాజహాన్ యొక్క బేగం ముంతాజ్ మహల్ ఆమె స్మరణార్థం తాజ్ మహల్‌ను నిర్మించాడు. తాజ్‌మహల్ అనునది భారతదేశంలోని సుందరమైన ముస్లిం వాస్తుకళా సౌందర్యం యొక్క అగ్రగణ్య ఉదాహరణగా



తాజ్‌మహల్

భావింపబడుతుంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఈ కట్టడాన్ని ప్రపంచ వారసత్వ స్థలంగా యునెస్కో ప్రకటించింది.

క్రీస్తుశకం పదిహేడవ శతాబ్దంలో నిర్మించిన బీజాపూర్ గోల్‌గుమ్మటం అను అత్యంత భవ్యమైన భవనం మొహమ్మద్ అదిల్‌శాహా యొక్క సమాధి. ఈ భవనానికి గోల్‌గుమ్మటం అనే పేరు ఎలా వచ్చిందంటే ఆ గుమ్మటం లోపలి పరిధి ప్రక్కన గుండ్రని అటక ఉన్నది. ఈ అటకలో నిలబడి గుసగుస లాడినను ఆ శబ్దం అంతట వినిపిస్తుంది. గట్టిగా చప్పట్లు మ్రోగించినను వాటి ప్రతిధ్వని చాలాసార్లు మారుమ్రోగును.



గోల్ గుమ్మటం

భారతదేశంలో బ్రిటిష్ అధికారం నెలకొన్న తరువాత ఒక క్రొత్త వాస్తుశైలి పుట్టుకొచ్చింది. దానిని ఇండో-గోథిక్ వాస్తుశైలి అని అంటారు. బ్రిటిష్ కాలంలో నిర్మించబడిన చర్చ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, పెద్ద పదాధికారుల నివాసస్థానాలు, రైల్వే స్టేషన్ల వంటి భవనాలలో ఈ శైలిని చూడ వచ్చును. ముంబయి ఛత్రపతి శివాజీ రైల్వే టర్మినస్ అను భవనం ఈ శైలి యొక్క ఒక ఉత్తమమైన ఉదాహరణ. అది యునెస్కో ప్రకటించిన ప్రపంచ వారసత్వ స్థలాల జాబితాలో పొందుపరచబడినది.



ఛత్రపతి శివాజి మహారాజు రైల్వే టర్మినస్

## 4.3 భారతదేశంలోని లలిత/ఆంగిక కళా సంప్రదాయం

**జానపదకళా సంప్రదాయం :** భారతదేశంలోని ప్రతి ప్రాంతంలో వైవిధ్యభరితమైన జానపద గీతాలు, జానపద వాద్యాలు, జానపద నృత్యాలు, జానపద నాట్య సంప్రదాయాలు ఉన్నాయి. మహారాష్ట్రలో కూడా జానపద కళల అనేక సంప్రదాయాలు మనుగడలో ఉన్నాయి. ఈ జానపద కళలు మత ఉత్సవాలు, సామాజిక జీవనం యొక్క అవిభాజ్య భాగాలుగా అభివృద్ధి చెందాయి. కోళీ నృత్యం, తార్పా నృత్యం, కొంకణంలోని దశావతారం, పోవాడాలు, కీర్తనలు, జాగర్-గోంధళ్ అనునవి వాటిలో కొన్ని ముఖ్య ఉదాహరణలు.


**అభిజాత కళా సంప్రదాయం :** భారతదేశానికి జానపద కళల మాదిరిగానే అభిజాత కళల అత్యంత సమృద్ధమైన వారసత్వం లభించింది. భరతముని రచించిన 'నాట్యశాస్త్రం' అనునది గానం, వాద్యం, నృత్యం, నాట్యం అను కళల గురించి సవిస్తరంగా చర్చించే అతి ప్రాచీన గ్రంథంగా భావింపబడుతుంది. శృంగారం, హాస్యం, బీభత్సం, రౌద్రం, కరుణ, వీరత్వం, భయానకం, అద్భుతం, శాంతం అను నవరసాలు భారతీయ లలిత కలల ప్రదర్శనలో ప్రాథమికమైనవిగా భావింపబడినవి.

భారతీయ ప్రజలకు విదేశాలలోని ప్రజలను నిరంతరం కలుసుకొనే అవకాశం కల్గుతుండేది దాని ద్వారా ఆ కళల ప్రదర్శనలో అనేక ధారలు కలుస్తూపోయాయి. అందువలన అవి అత్యధికంగా సమృద్ధమవుతూ పోయాయి. శాస్త్రీయ గానం, వాద్యం, నృత్యం, వీటి యొక్క వివిధ శైలులు ఆ శైలులను కాపాడే వంశాలు తయారైనవి.

భారతదేశంలో 'హిందుస్థానీ సంగీతం', 'కర్ణాటక సంగీతం' అను రెండు ప్రముఖ శాస్త్రీయ గాన శాఖలు ఉన్నాయి. అదేవిధంగా శాస్త్రీయ, ఉపశాస్త్రీయ అను రెండు విభాగాలు ఉన్నాయి. ఉపశాస్త్రీయ గానంలో అనేక జానపద శైలులు చేరినట్లు కనిపిస్తుంది.



**మీకు తెలుసా?**



نورس سورپ جگ جوتی آن سرستی

یوست سرستی ماتا ابراهیم پرساد بهی دوی

در مقام بهیرو نورس

బీజాపూర్ సుల్తాన్ రెండవ ఇబ్రహిం ఆదిల్‌శాహ అనునతడు పర్శియన్ భాషలో 'కితాబ్-ఎ-నవరస్' అను గ్రంథాన్ని రాశాడు. ఈ గ్రంథం సంగీత శాస్త్రంతో సంబంధం కలిగియుండి, గాయనానుకూల గీతాలు గల, ధృపద గాయన పద్ధతిని ముందుంచుకొని గీతాలను ఆలపించే ఉత్తమమైన దర్జా గల కావ్య గ్రంథం యొక్క అనుభూతిని రసికులకు అందించునటువంటిది.

ఈ గ్రంథాన్ని మరాఠీ భాషలో డా. అరుణ్ ప్రభుణె అనునతడు కూర్పు చేశాడు. ఈ గ్రంథం యొక్క ముఖపృష్ఠంపై ద్విపద యొక్క అనువాదం కింది విధంగా ఉన్నది.

''ఓ సరస్వతీమాత, నీవు జగత్ జ్యోతివి, సర్వ గుణసంపన్నురాలవు. ఇబ్రహింపై నీ కృప యున్నచో (నీ ఆశీర్వాదంతో) నవరస భరిత గీతాలు యుగ యుగాలు జీవించి యుంటాయి.''

ఉత్తర భారతదేశంలో కథక్, మహారాష్ట్రలో లావణీ, ఒరిస్సాలోని ఒడిసీ, తమిళనాడులోని భరతనాట్యం, ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి, కేరళలోని కథాకళి, మోహినీఅట్టం అను నృత్యశైలుల ప్రదర్శనలో శాస్త్రీయ గానం, వాద్యం, నృత్యం వీటి యొక్క అందమైన కలయిక వీక్షించుటకు దొరుకుతుంది.

స్వతంత్ర భారతదేశంలో శాస్త్రీయ సంగీతం, నృత్యం సామాన్య రసికుల వరకు చేరాలనే దృష్టితో వివిధ ప్రాంతాలలో సంగీత-నృత్య మహోత్సవాలు నిర్వహింపబడతాయి. వాటిని ఆస్వాదించుటకు కేవలం భారతదేశం



లావణీ నృత్యం - మహారాష్ట్ర



కథాకళి - కేరళ

నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా అనేక మంది రసికులు వస్తారు. పుణెలో ప్రతి సంవత్సరం సవాయి గంధర్వ్ అనునతని పేరున జరిగే సంగీతమహోత్సం చాలా ప్రసిద్ధిగాంచింది.

ఇటీవలి కాలంలో భారతీయ సంగీత రంగంలో విశిష్ట శైలి లేక విశిష్ట వంశాలు పరిమితులను దాటి అభినవ ప్రయోగాలు చేయు దిశగా ఆసక్తి చూపుతున్నట్లు కనిపిస్తుంది. అందులో పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యం, వీటిని భారతీయ సంగీతంతో సమ్మిళితం చేసే ప్రయత్నం కూడా కనిపిస్తుంది. ఈ విధంగా నూతన శైలిని అభివృద్ధి పరచే కళాకారులలో ఉదయ శంకర్ పేరు ముఖ్యంగా తీసుకోవలసి యుంటుంది. అతడు భారతీయ శాస్త్రీయ నృత్యం, యురోపీయ రంగస్థల నృత్యనాట్య సంప్రదాయాల కలయికను సాధించాడు. దానితోబాటు అతడు అతని శైలిలో జానపద నృత్యం యొక్క వివిధ శైలులకు కూడా స్థానం కల్పించాడు.

భారతీయ లలిత కళల ప్రదర్శనా రంగం ఈ విధంగా విస్తరిస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ అంశం భారతీయ దృశ్య కళల రంగంలో కూడా నిరంతరం జరుగుతుంది.

## 4.4 కళలు, ఉపయోజిత కళలు, వృత్తి అవకాశాలు

**కళలు :** కళా చరిత్ర అనునది ఒక జ్ఞాన శాఖ. ఆ రంగంలో పరిశోధనలు మరియు వృత్తి అవకాశాలు లభించవచ్చును.

(1) కళా చరిత్ర అభ్యాసకులు పత్రికా రంగంలో కూడా పని చేయవచ్చును.

(2) కళావస్తువుల క్రయ-విక్రయాలకు ఒక స్వతంత్ర ప్రపంచం ఉన్నది. అక్కడ కళావస్తువుల విలువను నిర్ణయించుటకు ఆ కళా వస్తువు నకిలీది కాదని నిర్ధారించుటకోసం పరీక్షించే అవసరం ఉంటుంది. అందుకోసం కళా చరిత్రను లోతుగా అధ్యయనం చేసిన నిపుణుల అవసరం ఉంటుంది.

(3) సాంస్కృతిక వారసత్వ సంరక్షణ, సంవర్ధన అటులనే సాంస్కృతిక పర్యటన అనునవి ఇప్పుడు నూతనంగా అభివృద్ధి చెందుతున్న రంగాలు. ఈ రంగాలలో కళలనును నేర్చుకొనే వారికి అనేక వృత్తి పరమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో వస్తు ప్రదర్శనశాలలు, అధికార పత్రాల భాండాగారాలు, గ్రంథాలయాలు, సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం, పురావస్తు పరిశోధనలు, భారతీయ విద్య అనునవి కొన్ని ముఖ్యమైన రంగాలు.

**ఉపయోజిత కళలు :** దృశ్య, లలిత కళల రంగంలో కేవలం రసికులు మాత్రమే కళ యొక్క రసాస్వాదన చేయాలని కళా నిర్మితి చేయబడును. అన్ని కళా రంగాలలోని కళాకారులకు అది ప్రాథమిక ఉద్దేశంగా ఉంటుంది. అంతేకాకుండా కళాత్మక రచన, ప్రయోజనాలను ముడిపెట్టి అనేక రకాల కళా నిర్మాణాలు చేయబడును. ఆ విధంగా ప్రయోజనం అను ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని కళా నిర్మితి చేయడం అనగా ఉపయోజిత కళ.

(1) పారిశ్రామిక, ప్రకటనా రంగం, అదేవిధంగా గృహాలంకరణ, అలంకరణ వస్తువులు, రంగస్థల నేపథ్యం, చలన చిత్రాలు, దూరదర్శినిలో కార్యక్రమాలకు అవసరమయ్యే కళా దర్శకత్వం, ఆవిష్కరణ మరియు ముద్రణా రంగంలో పుస్తకాలు, నియతకాలికలు, వార్తాపత్రికల కూర్పు, అలంకరణ, సులేఖనం, అభినందన పత్రికలు, ఆహ్వాన పత్రికలు, వ్యక్తిగత లేఖన సామాగ్రి, బహుమతుల వస్తువులు మొదలగు అనేక అంశాల కొరకు ఉపయోజిత కళా రంగంలో మేధావుల అవసరం ఉంటుంది.

(2) వాస్తుకళ, ఛాయాచిత్ర రంగాలు కూడా ఉపయోజిత కళల క్రిందకు వస్తాయి. ప్రస్తుత కాలంలో గణనయంత్రంపై తయారు చేసిన స్థిర, చలన చిత్రాలు, నగిషీలు, రేఖాచిత్రాలు ఉపయోగింపబడుతున్నాయి. అవి కూడా ఉపయోజిత కళలోని భాగాలే. ఆభరణాలు, విలువైన లోహపు కళావస్తువులు, రంగు రంగుల నగిషీలతో కూడిన మట్టి పాత్రలు, వెదురు, పేము వస్తువులు, కళాభరితమైన గాజు వస్తువులు, అందమైన వస్త్రాలు, దుస్తులు మొదలగు వాని తయారీ ఇవన్నీ ఉపయోజిత కళ యొక్క అత్యంత విస్తారమైన జాబితా.

పైన పేర్కొన్న ప్రతి రంగంలో బుద్ధి సంబంధమైన ప్రాతిపదికన ఏదేని సంకల్పనను కూర్పు చేసి దానిని ప్రత్యక్షంగా తయారు చేసే వరకు గల నిర్మాణంలో అనేక దశలు ఉంటాయి. ప్రతి దశలో తర్ఫీదుపొందిన, నిపుణత గల వ్యక్తుల యొక్క అవసరం అధిక ప్రమాణంలో ఉంటుంది. కళా వస్తువులను ఉత్పత్తి చేస్తున్నపుడు వాటి నిర్మాణ ప్రక్రియలు కొన్ని విశిష్ట సాంస్కృతిక సంప్రదాయాలతో ముడివేయబడి ఉంటాయి. ఈ రంగంలోని ప్రక్రియల ప్రతి దశ యొక్క అభివృద్ధి చరిత్ర ఉంటుంది. ప్రశిక్షణ పాఠ్యప్రణాళికలో కళావస్తువుల ఉత్పాదక ప్రక్రియ యొక్క పారిశ్రామిక, సాంస్కృతిక సంప్రదాయాల చరిత్ర పొందుపరచబడి ఉంటుంది.

పైన పేర్కొనబడిన రంగాలలో సాంకేతిక, వృత్తిపరమైన శిక్షణ నిచ్చు అనేక సంస్థలు భారతదేశంలో కలవు. గుజరాత్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, అహ్మదాబాద్ అనునది ప్రపంచంలో అటువంటి తర్ఫీదు నిచ్చునటువంటి అగ్రగణ్య సంస్థలలో ఒకటిగా భావింపబడుతుంది. 2015 సంవత్సరంలో ఈ సంస్థ ఒక ఆన్‌లైన్ పాఠ్యప్రణాళిక ప్రారంభించింది.

తరువాతి పాఠంలో మనం ప్రసార మాధ్యమాలు, చరిత్ర గురించి తెలుసుకోనున్నాము.



## అభ్యాసం

1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాలలో సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) చిత్రకళ, శిల్పకళలు .................. లో పొందుపరచబడతాయి.

(అ) దృశ్యకళలు (బ) లలిత కళలు

(క) జానపద కళలు (డ) అభిజాతకళలు

(2) మథుర శిల్పశైలి ............ కాలంలో ఆవిర్భవించింది.

(అ) కుశాణుల (బ) గుప్తుల

(క) రాష్ట్రకూటుల (డ) మౌర్యుల

(బ) కిందివానిలో తప్పుడు జతను సరిచేసి మరల రాయండి.

(1) కుతుబ్‌మినార్ - మెహరౌలీ

(2) గోల్‌గుమ్మటం - బీజాపూర్

(3) ఛత్రపతి శివాజీ రైల్వే టర్మినస్ - ఢిల్లీ

(4) తాజ్‌మహల్ - ఆగ్రా

2. కింది భావనలను స్పష్టీకరించండి.

(1) కళలు (2) హేమాడ్‌పంతీశైలి

(3) మరాఠా చిత్రశైలి

3. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టీకరించండి.

(1) కళా చరిత్రను లోతుగా అధ్యయనం చేసిన నిపుణుల అవసరం ఉంటుంది.

(2) చిత్రకథీ వంటి కనుమరుగయ్యే మార్గంలో ఉన్న సంప్రదాయాన్ని పునరుజ్జీవనం చేసే అవసరం ఉన్నది.

4. కింది ప్రశ్నలకు 25 నుండి 30 పదాలలో సమాధానాలు రాయండి.

(1) జానపద శిల్పకళ గురించిన వివరాలు రాయండి.

(2) గాంధార శిల్పకళాశైలి గురించిన వివరాలు రాయండి.

5. కింది పట్టికను పూరించండి.

| దేవాలయాల వాస్తుకళా శైలి | నాగర్ | ద్రావిడ | హేమాడ్‌పంతీ |
|---|---|---|---|
| విశిష్టతలు | | | |
| ఉదాహరణలు | | | |

6. కింది ప్రశ్నలకు విపులంగా సమాధానాలు రాయండి.

(1) జానపద చిత్ర శైలి గురించి విపులంగా వివరాలు రాయండి.

(2) భారతదేశంలోని ముస్లిం వాస్తు నిర్మాణ శైలి విశిష్టతలను ఉదాహరణలతో స్పష్టీకరించండి.

(3) కళా రంగంలో వృత్తిపరమైన ఏ అవకాశాలు అందుబాటులో ఉన్నాయో స్పష్టం చేయండి.

(4) పుట సంఖ్య 23 పైగల చిత్రాన్ని పరిశీలించి కింద అంశాల ఆధారంగా వార్లీ చిత్రక కళ గురించి సమాచారాన్ని రాయండి.

(అ) ప్రకృతి చిత్రీకరణ (బ) మానవ ఆకృతుల చిత్రీకరణ

(క) వృత్తులు (డ) ఇండ్లు

### ఉపక్రమం

(1) యునెస్కో ప్రకటించిన భారతదేశంలోని ప్రపంచ వారసత్వ స్థలాల గురించి అధిక వివరాలు సంగ్రహించండి.

(2) మన పరిసరాలలో విగ్రహాలు తయారుచేయు కళాకారుల పనిని పరిశీలించండి మరియు వారితో ముఖాముఖి తీసుకోండి.

59KY7H

# 5. ప్రసార మాధ్యమాలు మరియు చరిత్ర


5.1 ప్రసార మాధ్యమాల పరిచయం
5.2 ప్రసార మాధ్యమాల చరిత్ర
5.3 ప్రసార మాధ్యమాల అవసరం
5.4 ప్రసార మాధ్యమాల ద్వారా లభించే సమాచారం యొక్క పరిశీలనాత్మక అవగాహన
5.5 సంబంధిత వృత్తి రంగాలు


**ఆలోచించండి.**

మొఘలుల కాలంలో బిహార్‌లో కరవు ఏర్పడినప్పుడు ఆ వార్త ఢిల్లీకి ఎలా చేరి యుండవచ్చును? దానిపై చర్చలు జరిపి ఢిల్లీ చక్రవర్తి ఏ నివారణోపాయాలు చేసి ఉండవచ్చును. అవి బిహారులోనికి చేరుటకు ఎంత సమయం పట్టియుండ వచ్చును?

## 5.1 ప్రసార మాధ్యమాల పరిచయం

'ప్రసార మాధ్యమాలు' ఈ పదంలో 'ప్రసారం మరియు మాధ్యమాలు' అను రెండు పదాలు ఉన్నాయి. ప్రసారం అనగా దూరానికి చేరవేయడం. ఏదేని సమాచారం మనం ఏదేని మాధ్యమం సహాయంతో దూరానికి చేరవేయవచ్చును. పూర్వ కాలంలో రాజుకు ఏదేని వార్త రాజ్యమంతటా చేర వేయవలసి వస్తే అందుకోసం చాలా రోజులు పట్టేది. పూర్వం గ్రామగ్రామానికి దండోరా వేసేవారు. ఒకని నుంచి రెండోవానికి, రెండోవాని నుంచి మూడోవానికి ఇలా వార్త చేరిపోయేది.

## 5.2 ప్రసార మాధ్యమాల చరిత్ర


భారతదేశంలో ఆంగ్లేయుల రాక తరువాత ముద్రణకళ, వార్తాపత్రికలు ప్రారంభమైనవి. వార్తా పత్రికల వలన ముద్రిత వార్తలు అన్నివైపుల చేరుటకు తోడ్పాటు జరిగింది. వార్తా పత్రిక సమాచార మరియు జ్ఞాన ప్రసార సాధనం అయింది.

**వార్తాపత్రికలు :** ముఖ్యంగా వార్తలు, సంపాదకీయాలు, ప్రజల అభిప్రాయాలు, ప్రకటనలు, ఆనందదాయక, ఇతర పరిపూరక విషయాలు పొందుపరచబడి, నిర్ధారిత సమయంలో క్రమంగా ముద్రించి పంపిణీ చేయబడే ప్రచురణ అనగా 'వార్తాపత్రిక'.

వార్తాపత్రికలు స్థానిక, దేశాంతర్గత, ప్రపంచ స్థాయి వివిధ వార్తలు అందించే పని చేస్తాయి. జరుగుతున్న సంఘటనలను నమోదు చేయు వార్తాపత్రికలు అనగా చారిత్రక దస్తావేజులు.

**వార్తాపత్రికల పూర్వ స్థితి :** ఈజిప్టులో క్రీస్తు పూర్వ కాలంలో ప్రభుత్వ ఆదేశాలను చెక్కబడిన శిలాశాసనము సార్వజనిక ప్రదేశంలో ఉంచేవారు. ప్రాచీన రోమన్ సామ్రాజ్యం లో ప్రభుత్వ ఆదేశాలను కాగితాలపై వ్రాసి వాటిని అన్ని ప్రాంతాలలో పంచేవారు. అందులో దేశం, రాజధానిలోని సంఘటనల సమాచారం ఉండేది. జ్యూలియస్ సీజర్ ఆధిపత్యం క్రింద 'అక్టాడాయర్నా' (డేలీ ఆక్ట్ - రోజువారీ సంఘటనలు) పేరుగల వార్తాపత్రికలు, రోమ్‌లో సార్వజనిక ప్రదేశాలలో ఉంచేవారు. ప్రజల చెంతకు ప్రభుత్వ నివేదనలు చేరవేయుటకు ఇది ఒక ప్రభావవంతమైన మార్గంగా ఉండెను. ఏడవ శతాబ్దంలో చైనాలో ప్రభుత్వ నివేదనలు సార్వజనిక ప్రదేశాలలో పంచిపెట్టేవారు. ఇంగ్లండ్‌లో యుద్ధాలు లేక ముఖ్యమైన సంఘటనల పత్రాలు అప్పుడప్పుడు పంచి పెట్టేవారు. ధర్మశాలలలో విడిది చేసే యాత్రీకులు, సంచారులు అక్కడి స్థానిక ప్రజలకు దూరదూరాలలోని వార్తలు వర్ణించి చెప్పేవారు. రాజుల యొక్క ప్రతినిధులు వేరు వేరు చోట్ల ఉండేవారు. వారు తాజా వార్తలు రాజదర్బారుకు పంపేవారు.

**బెంగాల్ గెజెట్ :** భారతదేశంలోని మొదటి ఆంగ్ల వార్తాపత్రిక 29 జనవరి 1780 రోజు ప్రారంభమైనది. 'కలకత్తా జనరల్ అడ్వర్టైజర్' లేక 'బెంగాల్ గెజెట్' అను పేరుతో గుర్తింపబడుతుంది. జేమ్స్ ఆగస్టస్ హికీ అను బ్రిటిష్ వ్యక్తి దానిని ప్రారంభించాడు.


జేమ్స్ ఆగస్టస్ హికీ

**దర్పణ్ :** 'దర్పణ్' అను పత్రిక 1832 సంవత్సరం లో ముంబయిలో ప్రారంభమైనది. బాలశాస్త్రి జాంభేకర్ అనునతడు 'దర్పణ్'కు సంపాదకుడుగా ఉండెను.

> **జాబితా తయారు చేయండి.**
>
> స్వాతంత్ర్య పూర్వ కాలంలోని కొంతమంది ప్రముఖ నేతలు, వారు ప్రారంభించిన వార్తాపత్రికల జాబితాను తయారు చేయండి.


బాలశాస్త్రి జాంభేకర్

'దర్పణ్' సంచికలలోని వార్తల నుంచి మనకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక చరిత్ర లభిస్తుంది. ఉదా: (1) కంపనీ ప్రభుత్వం యొక్క మూడు ప్రాంతాలలోని జమాఖర్చుల పట్టిక. (2) ఈ దేశంపై రష్యావారు దాడి జరుపుతారనే భయం. (3) పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచే కమిటి నియామకం. (4) హిందూ వితంతు పునర్వివాహం (5) కోల్‌కతాలో థియేటర్ ప్రారంభం. (6) రాజారామ మోహన్‌రాయ్ ఇంగ్లండ్‌లో చేసిన పని. దీనిని బట్టి ఆనాటి పరిస్థితులు వెలుగులోకి వచ్చును.

> **మీకు తెలుసా ?**
>
> 'దర్పణ్' అను మొదటి మరాఠీ పత్రిక సంపాదకునిగా బాలశాస్త్రి జాంభేకర్‌ను ఆద్యసంపాదకుడని అంటారు. జనవరి 6 అతని జన్మదినం. ఆ రోజును 'పాత్రికేయుల రోజు'గా మహారాష్ట్రలో నిర్వహించబడుచున్నది.

**ప్రభాకర్ :** ఈ వార్తాపత్రిక భావు మహాజన్ అనునతడు ప్రారంభించాడు. అందులో ఫ్రెంచ్ తిరుగుబాటు చరిత్ర (ఫ్రెంచ్ విప్లవం), లోకహితవాది (గోపాల్ హరిదేశ్‌ముఖ్) గారి సమాజ ప్రబోధనకు సంబంధించిన 'శతపత్రాలు' ముద్రించబడినవి.

**జ్ఞానోదయ్ :** 'జ్ఞానోదయ్' అను వార్తాపత్రికలో 1842లో ఆసియా ఖండం, 1851లో 'యూరప్ మానచిత్రపటం' అచ్చువేయబడింది. మరాఠీ వార్తాపత్రికలో మొదటి చిత్రం ముద్రించిన కీర్తి జ్ఞానోదయ్ పత్రికకు చెందుతుంది. విద్యుత్ సహాయంతో వార్తలను చేరవేయు యంత్రం అనగా టెలిగ్రాఫ్ 1852 నుంచి ప్రారంభమైనదనే సమాచారం 'జ్ఞానోదయ్' నుంచి లభిస్తుంది. భారతదేశంలో మొదటిసారి రైల్వే ప్రారంభమైన సమాచారం జ్ఞానోదయ్‌లో 'చాక్యా మసోబా' శీర్షికలో అచ్చువేయబడింది. 1857 యొక్క స్వాతంత్ర్య పోరాటపు వార్తలు ఈ వార్తాపత్రికలో అచ్చువేయబడినవి.

వార్తాపత్రికలు అనునవి సమాజ ప్రబోధనా కార్యం చేయు ముఖ్యమైన మాధ్యమాలుగా ఉండెను. ఉదా: 'ఇందుప్రకాశ్' అను పత్రిక వితంతు వివాహాలను బాగుగా ప్రోత్సహించింది. బహుజన సమాజ ప్రచార పత్రిక అనగా 'దీనబంధు' మహాత్మా జ్యోతిరావు ఫులె అనుచరుడు కృష్ణారావు భాలేకర్ ఈ పత్రికను ప్రారంభించాడు. ఈ పత్రిక ద్వారా మనకు బహుజన సమాజం యొక్క సమకాలీన పరిస్థితులు అవగతమగుతాయి.

> **చేసి చూడండి.**
>
> తరగతిలోని ప్రతి విద్యార్థి ఒక వార్త చెప్పున కత్తిరింపులను తెచ్చి వాటి పుస్తకాన్ని తయారు చేయండి.

**కేసరి మరియు మరాఠా :** స్వాతంత్రానికి పూర్వం కాలంలోని భారతీయ వార్తాపత్రికల చరిత్రలో ముఖ్యమైన మైలురాయిని 'కేసరి' మరియు 'మరాఠా' అను వార్తాపత్రికలు చేరుకొన్నాయి. 1881లో గోపాల్ గణేశ్ ఆగరకర్, బాల గంగాధర్ తిలక్ అనువారు ఈ పత్రికలను ప్రారంభించారు. ఆ పత్రికల ద్వారా నాటి సమకాలీన, సామాజిక, రాజకీయ సమస్యల గుట్టువిప్పారు. దేశ పరిస్థితులు, దేశభాషలలోని గ్రంథాలు, విదేశాలలోని రాజకీయం వీటికి సంబంధించిన విషయాలను కేసరి పత్రిక వ్రాయడం ప్రారంభించింది.

ఇరువది యొకటవ శతాబ్దంలో వర్తమాన పత్రికలు ప్రజాస్వామ్యం యొక్క నాలుగవ స్తంభంగా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

**నియతకాలికలు :** నిర్దిష్ట కాలవ్యవధిలో విడుదలయ్యే ముద్రిత సాహిత్యం అనగా నియతకాలిక. ఇందులో వార, పక్ష, మాసిక, ద్వైమాసిక, త్రైమాసిక, షాణ్మాసిక, వార్షిక నియతకాలికలు పొందుపరచబడి ఉంటాయి. ఇవేకాకుండా

అనియతకాలికలు అనునవి కూడా ప్రచారంలో ఉండెను. అనియతకాలికల ముద్రణకాలం నిర్దిష్టంగా ఉండదు.

**చేసి చూడండి.**

ఆధునిక కాలంలో అనేక వార్తాపత్రికలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ-సంచికలు ప్రారంభింపబడినవి. వాటికి పాఠకుల ద్వారా మంచి స్పందన లభిస్తుంది.

ఉపాధ్యాయుల సహాయంతో ఈ-వార్తాపత్రికలు ఎలా చదవాలో అర్థం చేసుకోండి.

బాలశాస్త్రి జాంభేకర్ అనునతడు మరాఠీ భాషలోని మొదటి మాసపత్రిక 'దిగ్దర్శన్'ను ప్రారంభించాడు. నియతకాలికల గురించి చెప్పదలచినట్లయితే 'ప్రగతి' (1929) వారపత్రిక ముఖ్యమైనది. దాని సంపాదకుడు త్ర్యంబక్ శంకర్ శెజ్‌వల్కర్. అతడు 'ప్రగతి' ద్వారా చరిత్ర శాస్త్రం, మహారాష్ట్ర చరిత్ర, సామాజిక ఉద్యమాలు మొదలగు వివిధ విషయాలపై విపులంగా వ్రాయడం జరిగింది.

ఆధునిక కాలంలో భారతీయ చరిత్రతో సంబంధమున్న అనేక నియతకాలికలు వెలువడుతున్నాయి. ఉదా: మరాఠీ భాషలోని 'భారతీయ చరిత్ర మరియు సంస్కృతి', మరాఠ్వాడా ఇతిహాస్ పరిషద్ పత్రిక' మొదలగునవి.

**కనుగొందాం పద**

పై ఉదాహరణలు కాకుండా మహారాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో చరిత్ర పరిశోధనతో ముడివడి యున్న సంస్థలు/విశ్వవిద్యాలయాలు మరాఠీ, హిందీ, ఆంగ్ల భాషలలో నియతకాలికలు ప్రచురిస్తున్నాయి. అంతర్జాల సహాయంతో వాటిని కనుగొనండి.

**వెబ్ పాత్రికేయత :** అత్యాధునిక నియతకాలికలలో 'వెబ్ పాత్రికేయత' రకంలో ప్రచురితమవుతున్న నియతకాలికలు పొందుపరచబడతాయి. అందులో 'చరిత్ర' ప్రధానమైనదిగా ఉంటుంది. వెబ్‌న్యూజ్ పోర్టల్స్, సోషల్ మీడియా, వెబ్ చానెల్స్, యూ ట్యూబ్ వీటిలో ఆంగ్ల మరియు భారతీయ భాషల ద్వారా పాఠకులకోసం విషయాల సారాంశం అందుబాటులో ఉంచబడుతుంది.

**ఆకాశవాణి :** స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో 1924లో 'ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపని' (అయ్.బి.సీ) అను పేరున ప్రతిరోజు కార్యక్రమాలను ప్రసారం చేయు ఒక ప్రైవేటు రేడియో కేంద్రం ప్రారంభమైనది. తరువాత బ్రిటిష్ ప్రభుత్వం ఈ కంపనినే 'ఇండియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్' (ఆయ్ఎస్‌బిఎస్)గా నామకరణం చేసింది. 8 జూన్ 1936 రోజున ఈ కంపనీ పేరు 'ఆల్ ఇండియా రేడియో' (ఎఅయ్ఆర్) గా మార్చబడింది.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత AIR భారత ప్రభుత్వం యొక్క సమాచార మరియు ప్రసారణ శాఖకు ఒక భాగమయింది. ప్రభుత్వ కార్యక్రమాలు, ఉపక్రమాల సమాచారాన్ని ఇచ్చే అధికారిక కేంద్రంగా ప్రారంభంలో దాని స్వరూపం ఉండెను. ప్రఖ్యాత కవి పండితుడు నరేంద్ర శర్మ సూచన ప్రకారం 'ఆకాశవాణి' అను పేరు ఇవ్వబడింది. ఆకాశవాణి తరపున వివిధ మనోరంజక, ప్రబోధాత్మక, సాహిత్య విలువలు కలిగిన కార్యక్రమాలు ప్రసారం చేయబడతాయి. అదేవిధంగా రైతులు, కార్మికులు, యువకులు, స్త్రీల కొరకు విశేష కార్యక్రమాలు ప్రసారం చేయబడతాయి. 'వివిధ భారతి' అను ప్రజాదరణ పొందిన రేడియో (ఆకాశవాణి) సేవల ద్వారా 24 భాషలు మరియు 146 లిపిలేని భాషలతో కార్యక్రమాలు ప్రారంభమైనవి. ఇటీవల కాలంలో ప్రైవేటు రేడియో సేవలు ప్రారంభమైనవి. ఉదా: రేడియో మిర్చీ.

**మీకు తెలుసా ?**

23 జులై 1927 రోజు ముంబయి రేడియో కేంద్రం నుంచి మొదటి 'న్యూస్ బులెటిన్' ప్రసారం చేయబడింది. ఆ తరువాత కోల్‌కతా నుంచి బంగాలీ భాషలో భాష వార్తలు ప్రారంభమైనవి.

**దూరదర్శిని :** 15 ఆగస్టు 1959 రోజున భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ 'ఢిల్లీ దూరదర్శిని కేంద్రం' ప్రారంభించాడు. మహారాష్ట్రలో 1972 మే 1వ తేదీన ముంబయి కేంద్రం యొక్క కార్యక్రమాలు ప్రారంభమైనవి. 1982 ఆగస్టు 15 రోజున రంగుల2 దూరదర్శిని వచ్చింది. 1991లో విదేశ మరియు స్వదేశ ప్రైవేటు ప్రసారాలు కేబల్ సాంకేతిక పరిజ్ఞాన మాధ్యమం ద్వారా కార్యక్రమాలు ప్రసారం చేయుటకు అనుమతి ఇవ్వబడింది. ఇప్పటివరకు భారతీయ ప్రేక్షకుల కొరకు 100 కంటె అధిక వాహినుల అందుబాటులో ఉన్నాయి.

## 5.3 ప్రసార మాధ్యమాల అవసరం

సమాచారం యొక్క స్వేచ్ఛా ప్రసారం సమాజంలో వ్యాపింపజేయుటకు ప్రసార మాధ్యమాల అవసరం ఉంటుంది. సంపాదకీయం, వివిధ శీర్షికారచనలు, అనుబంధాలు వార్తాపత్రికల అవిభాజ్య భాగాలుగా ఉంటాయి. పాఠకుల ఉత్తర ప్రత్యుత్తరాల మాధ్యమం ద్వారా పాఠకులు కూడా తమ అభిప్రాయాలను తెలుపుతూ ఉంటారు. ప్రజాస్వామ్యం అధికంగా బలోపేతమగుటకు వార్తాపత్రికలు సహాయపడ గలవు.

దూరదర్శిని దృశ్య-శ్రవణ మాధ్యమం కాబట్టి అది వార్తాపత్రికలు, ఆకాశవాణి వీటి పరిధిని దాటి ప్రజలకు 'ప్రత్యక్షంగా ఏం జరిగింది' అను దానిని చూపించడం ప్రారంభించింది. ప్రజలకు ఏదేని సంఘటన యొక్క 'ప్రత్యక్ష ప్రసారం' చూచుటకు దూరదర్శినికి మించిన ప్రత్యామ్నాయం లేదు.



**చేసి చూడండి.**

ప్రస్తుత కాలంలోని వివిధ దూరదర్శినిలలో వాహినుల సమాచారం మీ మిత్రుల జట్టులో జట్టుపనిగా రాయండి.


## 5.4 ప్రసార మాధ్యమాల ద్వారా లభించే సమాచారం యొక్క పరిశీలనాత్మక అవగాహన

ప్రసార మాధ్యమాల ద్వారా లభించే సమాచారాన్ని పరిశీలనాత్మకంగా అవగాహన చేసుకోవలసి వస్తుంది. ప్రతిసారి వార్తాపత్రికల ద్వారా మన ముందుకు వచ్చే సమాచారం వాస్తవాధారితమైనదిగా ఉండక పోవచ్చును. మనం దానిని పరీక్షించవలసి ఉంటుంది. అనధికార వార్తకు సుప్రసిద్ధ ఉదాహరణ ఉంది. స్టర్న్ అను పేరుగల జర్మన్ వారపత్రికలో అడాల్ఫ్ హిట్లర్ సొంత హస్తములతో రాసిన అనేక రోజువారీ పత్రాలను ఖరీదు చేసింది. వాటిని ఇతర ప్రచురణ సంస్థలకు అమ్మింది. అందులోని కొన్ని పరిచ్ఛేదాలు హిట్లర్ యొక్క యధాతథ హస్తలిఖిత దినచర్యతో పోలి ఉన్నాయనే వార్త ప్రచురితమైనది. కాని దినచర్యపుస్తకం నకిలీదని నిరూపితమైనది. అందువలన ప్రసార మాధ్యమాల ద్వారా లభించే సమాచారం ఉపయోగించునపుడు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

## 5.5 అనుబంధ వృత్తి రంగాలు

వార్తాపత్రికలకు ప్రతిరోజు తాజా వార్తలు పాఠకులకు అందించవలసి వస్తుంది. ఈ పని చేస్తున్నపుడు 'వార్త వెనుక వార్త' చెప్పవలసి వస్తుంది. అటువంటి సమయంలో వార్తాపత్రికలకు చరిత్ర అవసరం ఉంటుంది. ఏదేని వార్తను విస్తారంగా సమీక్షిస్తున్నపుడు భూత కాలంలో అటువంటి రకమైన ఏదేని సంఘటన ఇతరత్రా జరిగినచో వార్తాపత్రికలు ఆ వార్తలో చదరం వేసి అచ్చువేస్తారు. అప్పుడు పాఠకునికి అధిక వివరాలు లభిస్తాయి, సంఘటన మూలం వరకు వెళ్ళవచ్చును.

వార్తా పత్రికలలోని ప్రత్యేక శీర్షికా రచనలలో యాభై సంవత్సరాల క్రితం, వంద సంవత్సరాల క్రితం ఇటువంటి శీర్షికా రచనలు ఉండేవి. అవి చరిత్ర ఆధారాలు మరియు చరిత్రపై ఆధారపడినవిగా ఉంటాయి. ఈ రకమైన శీర్షికా రచనల ద్వారా మనకు భూతకాలంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ, చారిత్రక సంఘటనలు అర్థమవుతాయి. భూతకాల నేపథ్యం వర్తమానం తెలుసుకొనుటకు సహాయపడుతుంది.



వార్తాపత్రికలకు ప్రత్యేక సంఘటనలను అందించుట లేక విశేష సంచికలు ప్రచురించవలసి వస్తుంది. ఉదా: 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. దానికి 2014లో 100 సంవత్సరాలు పూర్తయినవి. ఆ యుద్ధం యొక్క పూర్తి పునఃసమీక్ష నందించే అనుబంధ సంచిక తీస్తున్నప్పుడు ఆ సంఘటన యొక్క చరిత్ర తెలియవలసి ఉంటుంది. 1942 నాటి 'క్విట్ ఇండియా' ఉద్యమానికి 2017లో 75 సంవత్సరాలు పూర్తి అయినవి. అటువంటి సందర్భంలో వార్తాపత్రికలు, రచనలు, సంపాదకీయాలు, దినవిశేషాలు, సమీక్షల ద్వారా ఆ సంఘటనలపై దృష్టిసారిస్తారు. ఆ సమయంలో చరిత్ర అధ్యయనం ఉపయోగపడుతుంది.



**చేసి చూడండి.**

వార్తాపత్రికలు ప్రహేళికల కోసం కూడా చరిత్రను ఆధారంగా తీసుకొంటారు. మీరు కూడా వేరువేరు ప్రహేళికలు తయారు చేయవచ్చును. ఉదా: కోటల పేర్లు.

ఆకాశవాణి కొరకు కూడా చరిత్ర ముఖ్యమైన విషయంగా ఉంటుంది. ఉదా: 1947 ఆగస్టు 15 లేక ఆ తరువాతి ప్రధాన మంత్రులు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా చేసిన ప్రసంగాలు ఆకాశవాణి సంగ్రహంలో ఉండటం వలన వారి సమకాలీన పరిస్థితులను అర్థం చేసుకొనుటకు ఉపయోగపడును.

**తెలుసుకోండి**

1942 యొక్క ఉద్యమంలో రహస్య రేడియో కేంద్రాలు చేపట్టిన కార్యాల గురించి ఉపాధ్యాయుల సహాయంతో తెలుసుకోండి.

ఆకాశవాణికి కొన్ని విశేష కార్యక్రమాల సందర్భంలో చరిత్ర అధ్యయనకారుల అవసరం కలుగుతుంది. జాతీయ నేతల జయంతులు, వర్ధంతులు, ఏదేని చారిత్రక సంఘటనకు 1 సంవత్సరం, 25 సంవత్సరాలు, 50 సంవత్సరాలు, 100 సంవత్సరాలు, అంతకంటె ఎక్కువ రెట్ల సంవత్సరాలు పూర్తయితే వాటి గురించి చర్చించుటకు ఆ సంఘటనల సమాచారం అవసరమవుతుంది. జాతీయ నేతల పనులపై ప్రసంగించుటకు వక్తలకు చరిత్ర యొక్క ఆధారం తీసుకోవలసి ఉంటుంది. ఆకాశవాణిలో కూడా దినవిశేష కార్యక్రమం ప్రసారమవుతుంది.

దూరదర్శిని మరియు చరిత్రకు దగ్గరి సంబంధం ఉన్నది. చరిత్ర సందర్భంలో అభిరుచి కలిగించుట, జాగృతి కలిగించుట వంటి ముఖ్యమైన పని దూరదర్శిని మరియు ఇతర వాహినులు చేస్తాయి. దూరదర్శినిలో రామాయణం, మహాభారతం వంటి పౌరాణిక ధారావాహికలు అదేవిధంగా భారత్ ఏక్ ఖోజ్, రాజా శివ ఛత్రపతి అను చారిత్రక ధారావాహికలు చాలా పెద్ద ఎత్తున ప్రేక్షకవర్గాన్ని ఆకర్షించాయి. రామాయణ-మహాభారతం వంటి ధారావాహికలను నిర్మాణం చేయునపుడు ఆనాటి వాతావరణం, వేషధారణ, శస్త్రాస్త్రాలు, జీవన విధానం, భాష వీటికి సంబంధించిన జ్ఞానం కలవారి అవసరం ఏర్పడుతుంది. అందుకోసం చరిత్రను సూక్ష్మంగా అధ్యయనం చేయవలసి ఉంటుంది.

ఆధునిక కాలంలో డిస్కవరీ, నేషనల్ జియాగ్రఫీ, హిస్టరీ వంటి చానెల్స్‌పై ప్రసారమయ్యే ధారావాహికల ద్వారా ప్రపంచ వ్యాప్తమైన చరిత్ర యొక్క భాండాగారాన్ని ప్రేక్షకుల కోసం తెరిచి ఉంచడం జరిగింది. దాని ద్వారా ప్రజలు ప్రపంచ చరిత్ర, భూగోళం గురించి ఇంటిలో కూర్చొని తెలుసుకోవచ్చును. ఈ ధారావాహికలు అధిక ఆనందదాయకం కావడానికి కొన్నిసార్లు చరిత్రలోని ఎంపిక చేసిన భాగాన్ని వ్యక్తిత్వ వర్ణనల మాధ్యమం ద్వారా ప్రదర్శించడం జరుగుతుంది. ఉదా: కర్తృత్వవంతులైన స్త్రీ-పురుషులు, ఆటగాళ్ళు, సేనానులు మొదలగువారు. అంతేకాకుండా కట్టడాలు, కోటలు, సామ్రాజ్యాల ఉదయాస్తాలు, ఇంతేకాకుండా పాకకళ యొక్క చరిత్రపై దారావాహికలు కూడా ప్రజలు ఉత్సుకతతో చూస్తారు.

పై అన్ని రంగాల కొరకు చరిత్రను లోతుగా అధ్యయనం చేయుట అవసరమవుతుంది.

**తెలుసుకోండి**

భారతదేశం యొక్క ప్రాచీనం నుంచి అర్వాచీన (ఆధునిక) చరిత్ర సందర్భంలో దూరదర్శినిలో ప్రసారం అయిన 'భారత్ ఏక్ ఖోజ్' ఈ ధారావాహిక ముఖ్యమైనది. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన 'డిస్కరీ ఆఫ్ ఇండియా' అను గ్రంథం ఆధారంగా ఈ ధారావాహిక ఉండెను. శ్యామ్ బెనెగల్ దర్శకత్వంలో ఈ ధారావాహిక ప్రాచీన కాలం నుంచి అర్వాచీన కాలం యొక్క సామాజిక, సాంస్కృతిక, రాజకీయ చరిత్రను కూర్పు చేశాడు. లోతైన పరిశోధన, ప్రదర్శన అను ప్రాతిపదికన ఈ ధారావాహిక విజయవంతమైనది.

హరప్పా సంస్కృతి, వైదిక కాలం, రామాయణ-మహాభారతం యొక్క అన్వయార్థం, మౌర్యుల కాలఖండం, భక్తి ఉద్యమం, తురుష్క-అఫ్గాన్, ముఘలుల దండ యాత్రలు, మొఘలుల కాలం, మొఘలు చక్రవర్తుల తోడ్పాటు, ఛత్రపతి శివాజీ మహారాజు కార్యాలు, సమాజ సంస్కరణోద్యమాలు, స్వాతంత్ర్య పోరాటం వంటి అనేక సంఘటలను ఈ ధారావాహికలో పొందుపరచడం జరిగింది.

ఈ ధారావాహికలో నాట్యం, జానపద కళలు, ప్రబోధనాత్మక సమాచారాలను ఆధారంగా చేసుకొని నెహ్రూ రూపంలో కళాకారుడైన రోశన్ సేఠ్ ప్రస్తావన, భావార్థం చెప్పేవాడు. నెహ్రూకు చరిత్రపై గల దృష్టికోణం, అతని ప్రభావవంతమైన ప్రదర్శన మూలంగా ధారావాహిక భారతదేశమంతటా వీక్షింపబడింది.



## అభ్యాసం

**1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాలలో సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) భారతదేశంలోని మొదటి ఆంగ్ల వార్తాపత్రికను ................. ప్రారంభించాడు.

(అ) జేమ్స్ ఆగస్టస్ హికీ

(ఆ) సర్ జాన్ మార్శల్ (ఇ) అలన్ హ్యూమ్

(2) దూరదర్శన్ ................ మాధ్యమం.

(అ) దృశ్య (ఆ) శ్రావ్య

(ఇ) దృశ్య - శ్రవణ

**(ఆ) కింది వానిలో తప్పు జతను గుర్తించి రాయండి.**

(1) ప్రభాకర్ - ఆచార్య ప్ర.కే. అత్రే

(2) దర్పణ్ - బాలశాస్త్రి జాంభేకర్

(3) దీనబంధు - కృష్ణారావు భాలేకర్

(4) కేసరి - బాల గంగాధర్ తిలక్

**2. వ్యాఖ్యలు రాయండి.**

(1) స్వాతంత్ర్య పోరాటంలో వార్తాపత్రికలు చేసిన పని.

(2) ప్రసార మాధ్యమాల అవసరం.

(3) ప్రసార మాధ్యమాలతో సంబంధం గల వృత్తి రంగాలు.

**3. కింది వాక్యాలను కారణ యుక్తంగా స్పష్టం చేయండి.**

(1) ప్రసార మాధ్యమాల ద్వారా లభించే సమాచారం పరిశీలనాత్మకంగా అవగాహన చేసుకొనవలసి వస్తుంది.

(2) వార్తాపత్రికలకు చరిత్ర అనే విషయం అవసరమవుతుంది.

(3) అన్ని ప్రసార మాధ్యమాలలో దూరదర్శిని అత్యంత ప్రజాదరణ పొందిన మాధ్యమం.

**4. కింది పరిచ్ఛేదాన్ని చదివి దాని కింది ప్రశ్నలకు సమధానాలు రాయండి.**

**ఆకాశవాణి :** స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో 1924లో 'ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపని' (అయ్.బి.సి) అను పేరున ప్రతిరోజు కార్యక్రమాలను ప్రసారం చేయు ఒక ప్రైవేటు రేడియో కేంద్రం ప్రారంభమైనది. తరువాత బ్రిటీషు ప్రభుత్వం ఈ కంపనీనే 'ఇండియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్' (అయ్ఎస్‌బిఎస్)గా నామకరణం చేసింది. 8 జూన్ 1936 రోజున ఈ కంపనీ పేరు 'ఆల్ ఇండియా రేడియో' (ఏఅయ్ఆర్) గా మార్చబడింది.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత AIR భారత ప్రభుత్వం యొక్క సమాచార మరియు ప్రసార శాఖ యొక్క ఒక భాగం అయింది. ప్రభుత్వ కార్యక్రమాలు మరియు ఉపక్రమాల సమాచారం

ఇచ్చే అధికారిక కేంద్రంగా దీని స్వరూపం మొదట ఉండెను. ప్రఖ్యాత కవి పండితుడు నరేంద్ర శర్మ సూచన ప్రకారం 'ఆకాశవాణి' అనే పేరు ఇవ్వబడినది. ఆకాశవాణి తరపున వివిధ మనోరంజక, ప్రబోధాత్మక, సాహిత్య విలువలు గల కార్యక్రమాలు ప్రసారం చేయబడతాయి. అదేమాదిరిగా రైతులు, కార్మికులు, యువకులు, స్త్రీల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేయబడుచుండును. 'వివిధ భారతి' అను ప్రజాదరణ పొందిన రేడియో సేవల ద్వారా 24 భాషలు మరియు 146 లిపిలేని భాషలలో కార్యక్రమాలు ప్రారంభమైనవి. ఇటీవల కాలంలో ప్రైవేటు రేడియో సేవలు ప్రారంభమైనవి. ఉదా: రేడియో మిర్చి.

(1) ఆకాశవాణి ఏ శాఖ క్రిందకు వస్తుంది?
(2) IBC యొక్క పేరు ఏమని పెట్టబడింది?
(3) వివిధ భారతి ద్వారా ఎన్ని భాషల్లో మరియు ఎన్ని లిపిలేని భాషల్లో కార్యక్రమాలు ప్రసారం చేయబడును?
(4) ఆకాశవాణి అను పేరు ఎలా పెట్టబడింది?

5. సంకల్పనా చిత్రం తయారు చేయండి.

| | వార్తాపత్రికలు | ఆకాశవాణి | దూరదర్శిని |
|---|---|---|---|
| ప్రారంభం /నేపథ్యం | | | |
| సమాచారం/ కార్యక్రమాల స్వరూపం | | | |
| పనులు | | | |

**ఉపక్రమం**

మీరు చూచిన ఒక చారిత్రక ధారావాహికకు సమీక్ష రాయండి.

59UU95

# 6. మనోరంజన మాధ్యమాలు మరియు చరిత్ర


6.1 మనోరంజన ఆవశ్యకత
6.2 జానపద కళలు
6.3 మరాఠీ రంగస్థలం
6.4 భారతీయ చలన చిత్ర సృష్టి
6.5 మనోరంజన రంగంలో వృత్తి అవకాశాలు


మనసుకు ఉల్లాసాన్ని కలిగించే విషయాలు అనగా మనోరంజన సాధనాలు అవుతాయి. రకరకాల అభిరుచులు, ఆటలు, నాటకాలు-చలన చిత్రాలు మొదలగు వినోదభరిత సాధనాలు, పఠనం-లేఖనం వంటి అలవాట్లు మొదలగునవి మనోరంజనంలో అంతర్భాగమై ఉంటాయి.

## 6.1 మనోరంజనం యొక్క ఆవశ్యకత

ఉత్తమ రకమైన స్వచ్ఛమైన మనోరంజనం వ్యక్తి యొక్క ఆరోగ్యాభివృద్ధి కొరకు తోడ్పడుతుంది. సామాన్యమైన జీవనంతో వచ్చిన విసుగును దూరం చేసి మనసుకు చైతన్యం, తాజాతనం, శరీరానికి ఉత్సాహం, కార్యశక్తి లభింపజేయు పని మనోరంజనం చేస్తుంది. అభిరుచి మరియు ఆటలు ఆడడం ద్వారా వ్యక్తిత్వ వికాసం జరుగుతుంది. భారతదేశంలో ప్రాచీన మరియు మధ్యయుగ కాలంలో ఉత్సవాలు, పండుగలు-పబ్బాలు, ఆటలు, నృత్యగానాలు మొదలగు మనోరంజక సాధనాలు ఉండెను.

ఆధునిక కాలంలో మనోరంజనం యొక్క అనేక సాధనాలు అందుబాటులో ఉన్నాయి.

**జాబితా తయారు చేద్దాం.**

మనోరంజనం యొక్క వివిధ రకాలను తెలిపి వాటిని వర్గీకరించండి.

మనోరంజనాన్ని రెండు రకాలుగా వర్గీకరింపవచ్చును. కృతిశీలము మరియు అకృతిశీలము. కృతిశీల మనోరంజనం అనగా ఏదేని క్రియలో ఆ వ్యక్తి ప్రత్యక్ష శారీరక - మానసిక భాగస్వామ్యం. హస్తకళల వృత్తి, ఆటలు ఈ కృతిశీల మనోరంజనానికి ఉదాహరణలు.

మనం ఎప్పుడైతే ఆటల పోటీని చూస్తామో, సంగీతం వింటామో, చలనచిత్రం చూస్తామో అప్పుడు ఆ మనోరంజనం అకృతిశీల ప్రాతిపదికన ఉంటుంది. మనం అందులో కేవలం ప్రేక్షకులుగా ఉంటాం.



**చేసి చూడండి.**

చరిత్ర విషయంలో ముడివడి యున్న కృతిశీల మరియు అకృతిశీల మనోరంజన పట్టికను తయారు చేయండి.

## 6.2 జానపద నాట్యము

**తోలుబొమ్మల ప్రయోగం :** మొహెంజోదారో, హరప్పా, గ్రీసు, ఈజిప్టులలోని పురావస్తు త్రవ్వకాలలో మట్టి బొమ్మల అవశేషాలు లభించాయి. అవి తోలు బొమ్మల మాదిరిగా ఉపయోగింపబడే అవకాశం కలదు. దీనిని బట్టి ఈ ఆట



తోలుబొమ్మల ఆట

ప్రాచీనమైనదని తెలుస్తుంది. పంచతంత్రం, మహాభారతంలో ఈ ఆటల ప్రస్తావన కలదు.

ప్రాచీన భారతదేశంలో ఈ బొమ్మలను తయారు చేయుటకు కర్ర, ఉన్ని, తోళ్ళు, కొమ్ములు మరియు ఏనుగుదంతాలు ఉపయోగిస్తుండేవారు. ఈ ఆటలో రాజస్థానీ మరియు దక్షిణాత్యమను రెండు పద్ధతులు ఉన్నాయి.

ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ అస్సాం, పశ్చిమ బంగాల్, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో

తోలుబొమ్మలాటను ప్రదర్శించే కళాకారులు ఉన్నారు. తోలుబొమ్మలాట ప్రదర్శన రక్తికట్టుటకు సూత్రదారుని నైపుణ్యత చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. చిన్న రంగస్థలం, వెలుతురు, శబ్దాల లాక్షణిక ఉపయోగాన్ని ఇందులో చేస్తారు. ఛాయా-బొమ్మలు, చేతి-బొమ్మలు, కర్ర-బొమ్మలు, దారం-బొమ్మలు అనునవి వీని యొక్క రకములు.

**దశావతార నాటకాలు :** దశావతార నాటకాలు అనునవి మహారాష్ట్రలోని జానపదకళలలోని ఒక రకం. ఖరీఫ్ పంట తరువాత కొంకణం, గోవాలో దశావతారాల నాటకాల ప్రదర్శన జరుగుతుంది. దశావతారం నాటకాలు మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, వామన, పరుశరామ, రామ, కృష్ణ, బుద్ధ, కల్కి అను పది అవతారాలపై ఆధారపడి ఉంటాయి. మొట్టమొదట సూత్రదారుడు విఘ్నహరుడైన గణపతిని ఆవాహనం చేస్తాడు.

దశావతార నాటకాలలోని పాత్రల, అభినయం, వేషధారణ, వస్త్రాలంకరణ సంప్రదాయబద్ధంగా ఉండును. నాటకంలోని చాలా భాగం పద్యమయంగా ఉంటుంది. కొన్ని సంభాషణలను పాత్రధారులు స్వయం స్ఫూర్తితో మాట్లాడతారు. దేవతల కొరకు కర్రముసుగులు ఉపయోగిస్తారు. కుండను బద్దలు కొట్టి పెరుగన్నం పంచిపెట్టుట, హారతినిచ్చుటతో నాటకం యొక్క సమాప్తి అవుతుంది.



దశావతార నాటకం

18వ శతాబ్దంలో శ్యామ్ జీ నాయక్ కాళే దశావతార ఆటను చూపే ఒక కళాకారుల సముదాయాన్ని స్థాపించాడు. ఆ సమూహాన్ని తీసుకొని అతడు మహారాష్ట్ర అంతటా తిరిగేవాడు.

విష్ణుదాస్ భావె దశావతార నాటక సాంకేతికతను సంస్కరించి తన పౌరాణిక నాటకాలను ప్రదర్శించాడు. అందువలన మరాఠీ నాటకం యొక్క పూర్వప్రస్తావన దశావతార నాటకం వరకు వెళుతుంది.

భజనలు : తాళాలు, మృదంగం లేక పఖ్వాజ్ మొదలగు వాద్యాల సమేతంగా భగవంతుని గుణవర్ణనపై మరియు నామస్మరణపై కావ్యరచన పాటలను భజనలు అంటారు. భజనల్లో చెక్కభజనలు, వేషధారణ భజనలు అను రెండు రకాలు ఉన్నాయి.

చెక్క(చక్రీ) భజనలు : ఆగకుండా చక్రాకారంగా తిరుగుతూ భజన చేయుట.

వేషధారణ భజనలు : దేవుని భక్తునిగా పాత్రధారణ చేసి సంభాషణ రూపంలో భజన చేయుట.

ఇటీవలి కాలంలో సంత్‌తుకడోజీ మహారాజు 'ఖంజరీ భజన'లను ప్రజారంజకం చేశాడు.

ఉత్తర భారతదేశంలో సంత్ తులసీదాసు, మహాకవి సూరదాసు, సంత్ మీరాబాయి, సంత్ కబీర్‌ల భజనలు పేరుగాంచినవి.



**చేసి చూడండి.**

తులసీదాసు, సూరదాస్, మీరాబాయి, కబీరు, ఈ సంత్‌ల భజనలు వినండి వాటిని సంగీత ఉపాధ్యాయులు లేక తెలిసినవారి సహాయంతో అర్థం చేసుకోండి.

కర్ణాటకలో పురందర దాసు, కనకదాసు, విజయదాసు, బోధేంద్రగురుస్వామి, త్యాగరాజు మొదలగు వారి రచనలు భజనలుగా పాడబడుతాయి.

గుజరాత్‌లో సంత్ నర్సీమెహతా భక్తి సంప్రదాయానికి చేయూత నిచ్చాడు. మహారాష్ట్రలో సంత్ నామదేవ్ వార్కరీ సంప్రదాయ మాధ్యమం ద్వారా భజనలు-కీర్తనలకు ప్రోత్సాహమిచ్చాడు. వార్కరీ సంప్రదాయం నామస్మరణ రకానికి చెందినదిగా భజనలకు వైభవాన్ని చేకూర్చిపెట్టింది.

**కీర్తనలు :** సంప్రదాయం ప్రకారం కీర్తనల పరంపరకు ఆద్య ప్రబోధకుడు నారదముని అని భావింపబడుతుంది. సంత్ నామ్‌దేవ్‌ను మహారాష్ట్ర యొక్క ఆద్య కీర్తన కారునిగా భావిస్తారు. అతని తరువాత ఇతర సంత్‌లు ఈ సంప్రదాయాన్ని ప్రచారం చేశారు.

కీర్తన కారున్ని హరిదాసు లేక కథకుడు అని అంటారు. కీర్తన చేయువానికి వస్త్రాలంకరణ, విద్వత్తు,

వక్తృత్వం, గానం, వాద్యం, నృత్యం, వినోదం వీటి వైపు శ్రద్ధ వహించవలసి వస్తుంది. అతనిలో బహుశ్రుతత ఉండాల్సి ఉంటుంది. కీర్తనలు మందిరంలో లేక మందిర పరిసరాలలో చేయబడుతాయి.

**తెలుసుకోండి.**

కీర్తనలు నారదీయ లేక హరిదాస మరియు వార్కరి అను రెండు ముఖ్య సంప్రదాయాలు ఉన్నాయి. హరిదాసు కీర్తన ఏకపాత్రాభినయం మాదిరిగా ఉంటుంది. ఈ కీర్తనలో 'పూర్వరంగం', 'ఉత్తరరంగం' ఉంటాయి. నమనం, వర్ణన అభంగం, వర్ణనను పూర్వరంగమనియు మరియు ఉదాహరణకై ఏదేని కథనం చేయడాన్ని ఉత్తర రంగమనియు అంటారు. వార్కరీ కీర్తనలో సామూహికతకు ప్రాధాన్యత ఉంటుంది. కీర్తనకారులతో బాటు తాళాలు వేయువారి భాగస్వామ్యం ముఖ్యమైనది. స్వాతంత్ర్య ఉద్యమకాలం లో జాతీయ కీర్తన పేరున క్రొత్త కీర్తన రకం ముందుకు వచ్చింది. ఈ కీర్తన నారదీయ కీర్తన మాదిరిగానే ప్రదర్శింపబడుతుంది. అందులో స్వాతంత్రోధ్యమ నాయకులు, శాస్త్రజ్ఞులు, సంఘసంస్కర్తలు ఇలాంటి గొప్పవారి చరిత్ర ఆధారంగా చేయు సంఘప్రబోధనలకు ప్రాధాన్యత ఉంటుంది. దాని ప్రారంభం వాయీ ప్రాంతపు దత్తోపంత్ పట్వర్ధన్ చేశాడు.

అంతేకాకుండా మహాత్మా జ్యోతిరావు ఫులె తయారు చేసిన సత్యశోధక సమాజం కూడా కీర్తనల మాధ్యమం నుంచి సమాజ జాగృతి పనులు చేసింది. సంత్ గాడ్గే మహారాజు కీర్తనలు సత్యశోధక కీర్తనలకు అనుబంధంగా ఉండెను. జాతి బేధ నిర్మూలనం, స్వచ్ఛత, వ్యసనముక్తి వంటి విషయాలపై అతడు అతని కీర్తనల ద్వారా ప్రబోధన చేసేవాడు.

**లళిత్ :** మహారాష్ట్రలో మనోరంజనం యొక్క ఒక పాత పద్ధతి అనగా లళిత్. నారదీయ కీర్తనల సంప్రదాయం లో ఈ రకమైన పద్ధతి చేరియుంటుంది. కొంకణ్, గోవా ప్రాంతంలో దీని ప్రాముఖ్యత చాలా ఉంది.

లళిత్ ను ప్రదర్శనలో మత ఉత్సవ సందర్భంలో ఉత్సవ దేవత సింహాసనంపై కూర్చున్నదనే భావనతో ఆమె ముందు కోరికలు కోరుకుంటారు. ఎవరికి ఏం కావాలో వారికి అది లభించనీ । గ్రామమంతా వచ్చేయేడు లళిత్ వరకు వర్ధిల్లనీ । అంతర్గత కలహాలు లళిత్‌లో పరిష్కరించబడనీ । ఎవరి మనసులోనూ కల్మషం మిగలనీకు । మంచి మనసుతో వ్యవహారాలు నడవనీ । సదాచారంతో సమాజం ప్రవర్తించనీ । ***'ज्याला जे हवे असेल त्याला ते मिळो । सगळा गाव आनंदाने पुढच्या ललितापर्यंत नांदो । आपापसांतले कलह ललितात मिटोत । कोणाच्याही मनात किल्मिष न उरो । निकोप मनाने व्यवहार चालोत । सदाचरणाने समाज वागो ।'*** ఈ విధంగా ఈ కోరిక కోరడం జరుగుతుంది.

నాటక ప్రవేశం మాదిరిగా లళిత్ ప్రదర్శింపబడుతుంది. అందులో కృష్ణుడు మరియు రాముని కథలు, భక్తుల కథలను చెబుతారు. కొన్ని లళిత్‌లు హిందీ భాషలో కూడా ఉన్నాయి. ఆధునిక మరాఠీ రంగస్థలానికి లళిత్ యొక్క నేపథ్యం కలదు.

**భారుడ్ :** ఆధ్యాత్మిక నైతిక బోధన నిచ్చే మరాఠీలోని రూపకాత్మక గీతాలు అనగా భారుడ్. వీధినాటకాల మాదిరిగా భారుడ్లు ప్రయోగశీలంగా ఉంటాయి. మహారాష్ట్రలో సంత్ ఏకనాథ్ బారుడ్లు వైవిధ్యంగా నటనాత్మకముగ, వినోదాత్మకముగా గేయాత్మకంగా ఉంటాయి. అందువలన జనప్రియమైనవి. జనప్రబోధన అనునది సంత్ ఏకనాథ్ రచించిన భారుడ్ల ఉద్దేశం.

**తమాశా :** 'తమాశా' అను పదం పర్శియన్ భాషలోనిది. మనసుకు నిర్మలత్వాన్ని (ప్రసన్నతను) ఇచ్చే దృశ్యం అని దీని అర్థం. వివిధ జానపదకళల, అభిజాత కళల స్రవంతిని కలుపుకొంటూ పద్దెనిమిదవ శతాబ్దం వరకు తమాశా అభివృద్ధి చెందినది. సంప్రదాయ తమాశా రెండు రకాలుగా ఉన్నది. - సంగీత బృందం మరియు మద్దెల బృందం సంగీతం బృందంలో నటనకంటే నృత్యం మరియు సంగీతానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రాధాన్యత క్రమంలో నృత్య-సంగీతాలతో కూడిన తమాశాలో కాలక్రమంగా 'వగ్' అను నాట్యరూపాన్ని పొందుపరచడం జరిగింది. ఆశు కవిత్వ వినోదం ఆధారంగా వగ్ రక్తికడుతుంది. తమాశా ప్రారంభంలో 'గణ్' అనగా గణేశ వందనం గానం చేయబడుతుంది. ఆ తరువాత 'గవళణ్' ప్రదర్శింపబడుతుంది. తమాశా యొక్క రెండవ భాగంలో ముఖ్య నాటకం అనగా 'వగ్' ప్రదర్శింపబడును. 'విచ్ఛా

మార్ఝు పురీ కరా' (నా కోరిక తీర్చు) మరియు 'గాడవాచే లగ్న్' (గాడిద పెండ్లి) వంటి మరాఠీ రంగస్థలంపై ప్రదర్శింపబడిన ప్రయోగాలు తమాశా యొక్క ఆధునిక స్వరూపాన్ని కనబరుస్తాయి.

**పోవాడా:** ఇది గద్య పద్య మిశ్రిత ప్రదర్శన రకానికి చెందినది. పోవడాలో శూర స్త్రీ-పురుషుల పరాక్రమాలను ఉద్వేగభరితంగా, స్ఫూర్తి దాయక భాషలో కథనం చేయబడును. ఛత్రపతి శివాజీ మహారాజు కాలంలోని అజ్ఞానదాస్ అను కవి రచించిన అఫ్జల్‌ఖాన్ వధ మరియు తులసీదాస్ రచించిన సింహగడ్ పోరాట పోవాడాలు ప్రసిద్ధి గాంచాయి.

బ్రిటిష్ వారి కాలంలో ఉమాజీ నాయిక్, చాపేకర్ సోదరులు, మహాత్మాగాంధీలపై పోవాడాలు రచించిరి. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమ కాలంలో అమర్ శేఖ్, అణ్ణా భావూ సాఠే, గవాణ్కర్ అను కవులు రచించిన పోవడాలతో మహారాష్ట్ర మారుమ్రోగింది, పోవాడాల మాధ్యమం ద్వారా మహారాష్ట్రను జాగృత పరచడం జరిగింది.

## 6.3 మరాఠీ రంగస్థలం (నాటకశాల)

లలిత కళను వ్యక్తి లేక సమూహికంగా ప్రదర్శించే చోటు అనగా రంగస్థలం. లలిత కళలలో కళాకారులు, ప్రేక్షకులు వీరిరువురి భాగస్వామ్యం అవసరమవుతుంది. నాటక ప్రతి, నాటక దర్శకుడు, కళాకారులు, ముఖాలంకరణ, వస్త్రధారణ, రంగస్థలవేదిక, నేపథ్యం, వెలుతురు వ్యవస్థ, నాటక ప్రదర్శన ప్రేక్షకులు, సమీక్షకులు ఇలా అనేక అంశాలు రంగస్థలంతో ముడివడి ఉంటాయి. నృత్యం, సంగీతాలు కూడా నాటకంలో పొందుపరచబడి ఉండవచ్చును. నాటకం అనునది చాలా సార్లు సంభాషణల రూపంలో ప్రదర్శింపబడుతుంది. కాని కొన్ని నాటకాలలో మూకాభినయం కూడా ఉంటుంది. ఈ రకాన్ని మూకనాటకం అని అంటారు.

> ఛత్రపతి శివాజీ మహారాజు, ఛత్రపతి సంభాజీ మహారాజు, మహాత్మ జోతిరావుపులె, లోకమాన్యతిలక్, మహాత్మాగాంధీ, డా. బాబా సాహెబ్ అంబేడ్కర్‌ల జీవితాలకు సంబంధించిన నాటకాల సమాచారాన్ని సేకరించండి.

తంజావూరు భోస్లే రాజవంశీయులు మరాఠీ, దక్షిణాత్య భాషల్లోని నాటకాలకు ప్రోత్సాహనిచ్చిరి. ఆ రాజవంశలోని రాజులు స్వయంగా నాటకాలు రాశారు. అదే విధంగా సంస్కృత నాటకాలను అనువదించారు.

మహారాష్ట్రలోని రంగస్థల వికాసంలో 19వ శతాబ్దం యొక్క స్థానం ప్రధానమైనది. విష్ణుదాస్ భావే మరాఠీ రంగస్థల జనకుడు అని భావిస్తారు. 'సీతా స్వయంవరం' అనునది అతడు రంగస్థలం పైకి తెచ్చిన మొదటి నాటకం. విష్ణుదాస్ భావె రాసిన నాటకాల తరువాత మహారాష్ట్రలో చారిత్రక, పౌరానిక నాటకాలతో బాటు చిన్న చిన్న హాస్యనాటికలు కూడా రంగస్థలానికి వచ్చాయి. అందులో హాస్యరసంతో సామాజిక విషయాలు ప్రదర్శింపబడును.

ప్రారంభంలో నాటకాల కథాసన్నివేశాల రచన లిఖిత స్వరూపంలో ఉండేది కాదు. అధికశాతం అందులోని గీతాలు వ్రాయబడినప్పటికి గద్య సంభాషణలు అశువుగా ఉండేవి. ముద్రిత స్వరూపంలో కథా సన్నివేశాల రచన అందుబాటులోనికి వచ్చిన మొదటి నాటకం వి.జ కీర్తనే అనునతడు 1861 సంవత్సరంలో రచించిన 'థోరలే మాధవరావు పేశ్వే'. ఈ నాటకం వలన సంపూర్ణంగా వ్రాసిన సన్నివేశాలు గల నాటకాల నూతన సంప్రదాయం ప్రారంభమైనది.

పంతొమ్మిదవ శతాబ్ద చివరలో ఉత్తర భారతదేశంలోని ఖ్యాల్ సంగీతాన్ని మహారాష్ట్రలో నాటే ప్రయత్నం బాలకృష్ణ బువా ఇచల్ కరంజీకర్ చేశాడు. అతని తరువాత ఉస్తాద్ అల్లాదియా ఖాన్, ఉస్తాద్ అబ్దుల్ కరీం ఖాన్, ఉస్తాద్ రహిమత్ ఖాన్‌లు మహారాష్ట్రలో రసికులకు సంగీతంపై అభిరుచి కలిగించారు. దాని పరిణామంగా సంగీత రంగస్థలం ఆవిర్భవించింది. కిర్లోస్కర్ మండలి అను నాటక కంపని యొక్క సంగీత నాటకాలు ప్రజారంజకమయ్యాయి. అందులో అన్నా సాహెబ్ కిర్లోస్కర్ రచించిన 'సంగీత్ శాకుంతల్' అను నాటకం చాలా పేరొందింది. సంగీత నాటకాలలో గోవింద బల్లాళ్ దేవల్ రాసిన 'సంగీత శారద' అను నాటకం చాలా ప్రధానమైనది. ఈ నాటకంలో జరఠ్ కుమారి వివాహం గురించి ఆనాటి మూఢాచారంపై హాస్య పద్ధతిలో కాని నర్మగర్భంగా విమర్శించబడింది. ఇవే కాకుం డా శ్రీపాద కృష్ణ కొల్హట్కర్ రచించిన 'మూకనాయక్'

కృష్ణాజీ ప్రభాకర్ ఖాడిల్కర్ రచించిన 'సంగీత మానాపమాన్', రామ్ గణేశ్ గడ్కరీ రచించిన 'ఏకచ్ ప్యాలా' అను నాటకాలు రంగస్థల చరిత్రలో ప్రధానమైనవి.

**మీకు తెలుసా?**

మహాభారత్ అను మహాకావ్యంలోని సంఘటన లను తీసుకొని అలనాటి బ్రిటిష్ సామ్రాజ్య పరిపాలనపై సూచనప్రాయ వ్యాక్యలు చేసిన 'కీచకవధ' అను నాటకాన్ని ఖాడిల్కర్ రచించాడు. కీచకవధలోని ద్రౌపది అనగా అసహాయ భారతమాత, యుధిష్ఠరుడు అనగా మితవాదుల పక్షం, భీముడు అనగా అతివాదుల పక్షం మరియు కీచకుడు అనగా అధికార మదాంధుడు వైస్రాయ్ లార్డ్ కర్జన్ ఈ విధంగా ప్రేక్షకులు నాటకాన్ని చూసేవారు వారి మనసుల్లో బ్రిటిష్ సామ్రాజ్య పరిపాలన పట్ల కోపం ఏర్పడేది.

మరాఠీ రంగస్థల అవసాన దశలో ఆచార్య ఆత్రే రాసిన 'సాష్టాంగ నమస్కార్', 'ఉద్యాచా సంసార్', 'ఘరాబాహెర్' వంటి జనం మెచ్చిన నాటకాలు మరాఠీ రంగస్థలం పుంజుకోవడంలో సహాయపడ్డాయి. ఇటీవలి కాలంలో వసంత్ కానెట్కర్ రాసిన 'రాయగడాలా జెవ్హా జాగ్ యేతే', 'ఇథె ఓశాళలా మృత్యు', విజయ్ తెండూల్కర్ రచించిన 'ఘాశీరామ్ కోత్వాల్' , విశ్రామ్ బేడేకర్ రచించిన 'తిలక్ మరియు ఆగర్కర్' మొదలగు నూతన శైలిగల నాటకాలు ప్రసిద్ధి చెందాయి.

వివిధ విషయాలపై నాటకాలు, నాటక రకాల ఆవిష్కరణ వలన మరాఠీ రంగస్థలం సమృద్ధి చెందింది. నాటక కళాకారులుగా గణ్‌పత్‌రావు జోషి, బాలగంధర్వ్, నారాయణ్‌రావు రాజహంస్, కేశవరావు భోస్లే, చింతామణ్‌రావు కోల్హట్‌కర్, గణపతిరావు బోడస్ మొదలగువారి పేర్లు ప్రాధాన్యంగా తీసుకోబడతాయి. వారి మరాఠీ నాటకాలు బహిరంగ మైదానాలలో ప్రదర్శింపబడేవి. బ్రిటిషువారు మొదట ముంబయిలో 'ప్లేహౌస్', 'రిపన్' , 'విక్టోరియా' అను నాటకశాలలను నిర్మించారు. ఆ తరువాత మెల్లమెల్లగా మరాఠీ నాటకాల ప్రదర్శనలు కూడా నాటకశాలల్లో ప్రదర్శింపబడసాగాయి.

**మీకు తెలుసా?**

ప్రసిద్ధి గాంచిన సాహిత్యకారుడు వి. వా. శిరవాడ్కర్ మరియు కుసుమాగ్రజ్‌లు శేక్స్‌పియర్ రచించిన 'కింగ్ లియర్' నాటకం ఆధారంగా రచించిన 'నటసామ్రాట్' అను నాటకం చాలా పేరు గాంచింది. ఈ నాటకంలో శోకాత్మ నాయక్, గణపతిరావు బెల్‌వల్కర్ అను పాత్ర శిరవాడ్కర్ పూర్వకాలంలో పేరుగాంచిన గణపతిరావు జోషి మరియు నానా సాహెబ్ ఫాటక్ ఈ నటశ్రేష్ఠుల వ్యక్తిత్వంలోని ఛాయలను సమ్మిళితం చేసి తయారు చేశారు.

## 6. 4 భారతీయ చలనచిత్ర సృష్టి

**చలనచిత్రం:** చలనచిత్రం కళాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాల సంగమం జరిగే మాధ్యమం. కదిలే చిత్రం కనుగొన్న తరువాత చలనచిత్ర కళ జన్మించింది. దీని నుంచి మూగ చలనచిత్రాల యుగం ప్రారంభమైనది. తరువాత ధ్వని ముద్రణ (sound recording) సాధ్యమైనది మరియు మాటల చలన చిత్రాల యుగం ప్రారంభమైనది.

**మీకు తెలుసా?**

చలనచిత్రాల రకాలు - వ్యంగ్య చలనచిత్రాలు, వార్తా చలనచిత్రాలు, లఘుచిత్రాలు, ప్రకటనల చలనచిత్రాలు, బాలల చలనచిత్రాలు, సైనిక చలనచిత్రాలు, విద్యా చలనచిత్రాలు, కథా చలనచిత్రాలు మొదలగునవి.

భారతదేశంలో ప్రథమంగా పూర్తి నిడివిగల చలన చిత్రాన్ని నిర్మించి ప్రదర్శించిన ఖ్యాతి మహారాష్ట్రకు దక్కుతుంది. 'భారతీయ చలన చిత్ర జనని' అని మహారాష్ట్ర పేరుగాంచింది. భారతీయ చలన చిత్ర వికాసంలో మదనరావు మాధవరావు పితళే, కళ్యాణ్‌కు చెందిన పట్వర్ధన్ కుటుంబీకులు, హరిశ్చంద్ర సఖారామ్ భాటవడేకర్ అలియాస్ సావేదాదాల తోడ్పాటు ఉన్నది.

తరువాత దర్శకుడు గోపాల్ రామ చంద్ర, దాదాసాహెబ్ తోరణె, అ.ప. కందీకర్, ఎస్. ఎన్. పాటన్కర్, వి. పి దివేకర్‌లు విదేశ సాంకేతిక నిపుణుల సహాయం తీసుకొని 'పుండలీక్' అను కథా చలనచిత్రాన్ని 1912 సంవత్సరంలో ముంబయిలో ప్రదర్శించారు. 1913 సంవత్సరంలో దాదా సాహెబ్ ఫాల్కే



దాదాసాహెబ్ తోరణె

స్వయంగా దర్శకత్వం వహించి, అన్ని ప్రక్రియలు భారతదేశంలోనే పూర్తి చేసుకొన్న 'రాజాహరిశ్చంద్ర' అను చలనచిత్రాన్ని ముంబయిలో ప్రదర్శించాడు. దాని వెనువెంటనే మోహినీ-భస్మాసుర, సావిత్రీ-సత్యవాన్, అను మూగ చలనచిత్రాలు, వేరుళ్ గుహలు, నాశిక్ మరియు త్రయం బకేశ్వర్ పుణ్యక్షేత్రాలపై ఫాళ్కే లఘు చలనచిత్రాలు నిర్మిం చాడు. ఆ తరువాత చారిత్రక, పౌరాణిక విషయాలపై చలన చిత్రాలు తయారుచేసే సంప్రదాయం ప్రారంభమైనది.



దాదా సాహెబ్ ఫాళ్కే

తరువాత భారతదేశం లో మొదటి సినీ-కెమెరా తయారు చేసిన ఆనందరావు పేంటర్ చలన చిత్ర నిర్మాణంలో ఆసక్తి చూపించాడు. అతని మాతృపక్ష సోదరుడు బాబురావు పేంటర్ మరియు మిస్త్రీలు 1918 సంవత్సరంలో 'సైరంధ్రి' అను చలన చిత్రాన్ని తీసారు. 'సింహగడ్' అనునది మొదటి చారిత్రక మూగ చలనచిత్రం. కళ్యాణ్‌చా ఖజినా, బాజీ ప్రభు దేశ్ పాండె, నేతాజీ పాల్కర్ అను చారిత్రక చలన చిత్రాలను వారు నిర్మించారు. అవే కాకుండా 'సావకారీ పాశ్' అను మొదటి వాస్తవవాద చలన చిత్రాన్ని కూడా తీశారు. 1925లో 'బాజీరావు-మస్తానీ' అను చలన చిత్రం నిర్మించిన భాల్‌జీ పెంఢార్కర్ యొక్క చారిత్రక చలన చిత్రాల ద్వారా జాతీయ భావన ప్రచారం అవుతుందని దృష్టికి వచ్చిన తరువాత బ్రిటీష్ వారు వాటిపై నిషేధం విధించారు.

**తెలుసుకోండి.**

పూర్వం చలన చిత్రశాలలో చలనచిత్రం ప్రారంభం కావడానికి ముందు లఘు చలనచిత్రం, వార్తా చలన చిత్రాలు చూపించబడేవి. వాటి నిర్మాణం కోసం భారత ప్రభుత్వం 'ఫిల్మ్స్ డివిజన్' స్థాపించింది. ఈ లఘు చలన చిత్రాల, వార్తా చలన చిత్రాల ఉపయోగం ప్రజల సామాజిక ప్రబోధన కోసం జరిగేది. దాని గురించి తెలుసుకోండి.

కమలాబాయి మంగరూల్కర్ మరాఠీలో మొదటి స్త్రీ చలనచిత్ర నిర్మాణ. ఆమె 'సావళ్యా తాండేల్', 'పన్నాదాయి' (హిందీ) అను మాటల చలన చిత్రాలను నిర్మించింది. 1944లో ప్రభాత్ కంపనీ నిర్మించిన 'రామశాస్త్రి' అను చలన చిత్రం పేరుగాంచింది. స్వాతంత్ర్యానంతర కాలంలో ఆచార్య అత్రే 'మహాత్మా ఫులే' జీవితం పై , విశ్రామ్ బేడేకర్ వాసుదేవ్ బలవంత్ ఫడ్కే జీవితంపై చలన చిత్రాలు నిర్మించారు. దినకర్ ద. పాటిల్ అనునతడు 'దన్య్ తె సంతాజీ ధనాజీ' అను చలన చిత్రం నిర్మించాడు. ప్రభాకర్ పెండార్కర్ 'బాల శివాజీ' అను చలనచిత్రం ముఖ్యమైనది.

భారతీయ చలన చిత్రాలకు అంతర్జాతీయ స్థాయిని లభింప జేసిన మొదటి చలన చిత్రం సంత్ తుకారాం. ఈ చలన చిత్రం పారిస్‌లో అంతర్జాతీయ చలన చిత్ర మహోత్సవంలో ప్రదర్శింపబడింది. ఈ చలన చిత్రంలో విష్ణుపుంత పాగనీస్ అనునతడు సంత్ తుకారాం పాత్రను పోషించాడు.

**కనుగొందాం పద**

ఈ పాఠంలో పేర్కొనబడని కానీ చరిత్రతో సంబంధం కలిగియున్న చలన చిత్రాల జాబితాను అంతర్జాలం సహాయంతో తయారు చేయండి.

మరాఠీ భాషలో ఏ విధంగా చారిత్రక చలన చిత్రాలు నిర్మించబడినవో అదే విధంగా హిందీ భాషలో కూడా అనేక చారిత్రక చలన చిత్రాలు నిర్మింపబడినవి. స్వాతంత్ర్య పూర్వ కాలంలో నిర్మించబడిన హిందీ చలన చిత్రాలలో సికందర్, తాన్‌సేన్, సమ్రాట్ చంద్రగుప్త్, పృథ్వీవల్లభ్, ముఘల్-ఏ-ఆఝమ్ మొదలగు చలన చిత్రాలు చరిత్రను ఆధారంగా చేసుకొని నిర్మింపబడినవి. 'డా. కోట్‌ణీస్ కీ అమర్ కహానీ' అను చలన చిత్రం వాస్తవ సంఘటనపై ఆధారపడినది. స్వాతంత్ర్య ఉద్యమ ఆధారంగా తీసిన 'ఆందోళన్', 'ఝూన్సీ కీ రాణీ' అను చలన చిత్రాలు ప్రధానమైనవి.

బాంబే టాకీస్, ఫిల్మిస్తాన్, రాజ్‌కమల్ ప్రొడక్షన్స్, ఆర్. కె. స్టూడియో, నవకేతన్ మొదలగు కంపనీలు చలన చిత్ర నిర్మాణ రంగంలో గొప్ప కార్యాన్ని చేశాయి.

**కనుగొందాం పద**

అంతర్జాల సహాయంతో 1970 నుంచి 2015 వరకు గల చరిత్రకు సంబంధించిన మరాఠీ చలన చిత్రాలను వెదకండి.

## 6.5 మనోరంజన రంగంలో వృత్తి అవకాశాలు

రంగస్థలం, చలన చిత్ర రంగాలలో చరిత్ర చదివే విద్యార్థులకు అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**నాటకం** : (1) నేపథ్యం, వస్త్రాలంకరణ, కేశాలంకరణ, వేషధారణ మొదలగునవి దోషరహితంగా ఉండుట కొరకు సంబంధిత చారిత్రక కాలంలోని చిత్రకళ, శిల్పకళ, వాస్తు వీటి గురించిన లోతైన అధ్యయనం చేసిన నిపుణులు కళా దర్శకత్వ ప్రణాళిక చేయవచ్చును లేక అందుకోసం సలహాదారుగా పనిచేయవచ్చును.

(2) సంభాషణల రచనా ప్రక్రియలో రచయిత, రచయితలకు సలహాదారునిగా భాషా, సంస్కృతుల చరిత్ర తెలిసిన వారి అవసరం ఉంటుంది.

**చలనచిత్రం** : (1) చలన చిత్రాలలో కథతో సంబంధమున్న కాలం నాటి వాతావరణ నిర్మాణం అదే విధంగా పాత్రల వస్త్రాలంకరణ, కేశాలంకరణ, వేషధారణ మొదలగు వాటిని ఏర్పాటు చేసే పనిని కళా దర్శకులు చేస్తారు. ఈ రంగంలో కూడా చరిత్ర తెలిసిన వారు ప్రత్యక్ష కళా దర్శకత్వం లేక కళా దర్శకత్వం కొరకు సలహాదారునిగా పని చేయవచ్చును.

(2) చలన చిత్రానికి సంభాషణలు రాయడం కొరకు భాష, సంస్కృతులు తెలిసిన వారి అవసరం ఉంటుంది.



## అభ్యాసం

1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) మహారాష్ట్ర ఆద్యకీర్తన కారుడిగా .................. ను భావిస్తారు.

(అ) సంత్ జ్ఞానేశ్వర్ (బ) సంత్ తుకారాం
(క) సంత్ నామ్‌దేవ్ (డ) సంత్ ఏకనాథ్

(2) బాబురావు పేంటర్ ........ అను చలన చిత్రాన్ని నిర్మించాడు.

(అ) పుండలీక్ (బ) రాజా హరిశ్చంద్ర
(క) సైరంధ్రీ (డ) బాజీరావు-మస్తానీ

(బ) కింది వానిలో తప్పు జతను సరిచేసి మరల రాయండి.

(1) రాయగడాలా జెవ్హా జాగ్ యేతే - వసంత్ కానేట్కర్
(2) తిలక్ మరియు ఆగర్కర్ - విశ్రామ్ బేడేకర్
(3) సాష్టాంగ నమస్కార్ - ఆచార్య ఆత్రే
(4) ఏకచ్ ప్యాలా - అణ్ణాసాహెబ్ కిర్లోస్కర్

2. కింది పట్టిక పూరించండి.

| | భజనలు | కీర్తనలు | లళిత్‌లు | భారుడ్లు |
|---|---|---|---|---|
| గుణవిశిష్టతలు | | | | |
| ఉదాహరణలు | | | | |

3. టిప్పణులు రాయండి.

(1) మనోరంజనం యొక్క ఆవశ్యకత
(2) మరాఠీ రంగస్థలం
(3) రంగస్థలం, చలనచిత్ర రంగంతో సంబంధం కలిగిన వృత్తి రంగాలు

4. కింది వాక్యాలకు సరియైన కారణాలు స్పష్టంగా రాయండి.

(1) చలన చిత్ర మాధ్యమంలో చరిత్ర అను విషయం ప్రధానమైనది.
(2) సంత్ ఏకనాథ్ భారుడ్లు ప్రజారంజకమైనవి.

5. కింది ప్రశ్నలకు 25 నుంచి 30 పదాలలో జవాబులు రాయండి.

(1) భారతీయ చలన చిత్ర సృష్టికి జనని అని మహారాష్ట్రకు పేరెందుకు వచ్చింది.
(2) పోవాడా అనగానేమిటో స్పష్టం చేయండి.

**ఉపక్రమం**

సంత్ ఏకనాథ్ యొక్క 'వించూ చావలా' అను భారుడ్‌ను సేకరించి పాఠశాల సాంస్కృతిక కార్యక్రమంలో అభినయయుక్తంగా ప్రదర్శించండి.

5A4QAS

# 7. ఆటలు మరియు చరిత్ర


7.1 ఆటల ప్రాముఖ్యత

7.2 ఆటల రకాలు

7.3 ఆటల అంతర్జాతీయీకరణ

7.4 ఆటల ఉపకరణాలు మరియు ఆట బొమ్మలు

7.5 ఆట బొమ్మలు మరియు చరిత్ర

7.6 ఆటలు మరియు వాఙ్మయాన సాహిత్యం మరియు చలనచిత్రాలు

7.7 ఆటలు మరియు వృత్తి అవకాశాలు


మనోరంజనం మరియు శారీరక వ్యాయామం కోసం చేయబడే ఏదేని కృతి అనగా ఆట.

ఆటల చరిత్ర మానవుల చరిత్ర అంత పురాతనమైనది ఎందుకంటె ఆట అనునది మానవుని సహజ ప్రవృత్తి. మానవుని ప్రారంభకాలంలో వివిధ రకాల ఆటలు ఆడబడేవి. వేట ఏ విధంగా పొట్ట నింపుకొనే మార్గమయిందో అదే విధంగా అది ఆట, మనోరంజనం యొక్క ఒక భాగమైనది.



కుస్తీ

**మీకు తెలుసా ?**

వడోదరాలో ప్రసిద్ధి చెందిన పహిల్వాన్ (మల్లుడు) జుమ్మాదాదా, మాణిక్‌రావుల వ్యాయామశాల, పటియాలాలో క్రీడా విశ్వవిద్యాలయం, గుజరాత్‌లో 'స్వర్ణిమ గుజరాత్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం', గాంధీనగర్, కొల్హాపూర్‌లలోని ఖాస్‌బాగ్ మరియు మోతీబాగ్ తాలీమ్, అమరావతిలోని హనుమాన్ వ్యాయామ ప్రసారక మండలి, పుణెలోని బాలెవాడి వద్ద శ్రీ శివఛత్రపతి క్రీడా సంకుల్ కుస్తీ మరియు ఇతర ఆటల ప్రశిక్షణకు ప్రసిద్ధి చెందినది.

భారతదేశంలోని ప్రాచీన సాహిత్యం మరియు మహాకావ్యాలలో పాచికలాట, కుస్తీ, రథాలు-గుర్రాల పరుగు పందెం, చదరంగాల గురించి పేర్కొనడం జరిగింది.

**మీకు తెలుసా ?**



ఆటలు మరియు గ్రీకు ప్రజలకు గల సంబంధం ప్రాచీనమైనది. ఆటలకు క్రమబద్ధత, సుసంఘటిత స్వరూపాన్ని గ్రీకులు ఇచ్చారు. పరుగు, థాళీఫేక్ (discus throw), రథం, గుర్రాల పరుగుపందెం, కుస్తీ, ముష్టియుద్ధం మొదలగు పోటీలు వారు ప్రారంభించారు. ప్రాచీన ఒలంపిక్ ఈ ఆటల పోటీలు ఒలంపియా అను గ్రీకు పట్టణంలో నిర్వహించబడేవి. ఈ పోటీలలో పాల్గొనడం, విజయం సాధించడం గౌరవంగా భావించబడుతుంది.

## 7.1 ఆటల ప్రాముఖ్యత

ఆటలకు మన జీవితంలో ముఖ్యమైన స్థానం ఉన్నది. జీవనంలోని బాధలు, వ్యాకులతలను మరిపింపజేసే సామర్థ్యం ఆటల్లో ఉన్నది. మనసుకు ఆనందానిచ్చి, మనసును తాజాగా మార్చేపని ఆటలు చేస్తాయి. ఏ ఆటల్లో చాలా శ్రమ, శారీరక కదలికలు చేయవలసి వస్తుందో ఆ ఆటగాళ్ళకు వ్యాయామం అవుతుంది. శరీరం దృఢంగా, శక్తివంతంగా తయారగుటకు ఆటలు సహకరిస్తాయి. ఆటల వలన మనోధైర్యం, పట్టుదల, క్రీడాస్ఫూర్తి మొదలగు గుణాలు పెంపొందుతాయి. సాంఘిక ఆటలు ఆడడం వలన పరస్పర సహకారం, సంఘీభావం వృద్ధి చెందును మరియు

నాయకత్వ లక్షణాలు అభివృద్ధిచెందుతాయి.

## 7.2 ఆటల రకాలు

ఆటలలో ఆసీన ఆటలు, మైదాన ఆటలు అను రెండు రకాలు ఉన్నాయి.

**ఆసీన ఆటలు :** ఆసీన అనగా కూర్చొని ఆడే ఆటలు. ఉదా. చదరంగం, ఆకులు (playing cards), పాచికలు, క్యారమ్, కాచ్ కవడ్యా అను ఆటలు ఎక్కడయినా కూర్చొని ఆడవచ్చును. అచ్చనగుండ్లు అను ఆసీన ఆటను ముఖ్యంగా ఆడపిల్లలు ఆడుతారు. భాతుకలి అను రాజా రాణి ఆటను కూడా బాలికల ఆటగా భావించినప్పటికిని అందులో ఇంటిలోని సభ్యులందరు పాల్గొనవచ్చును. ప్రత్యేకించి బొమ్మలపెండ్లి అనునది ఒక కుటుంబానికి చెందిన ఆనందకరమైన ఉత్సవం.



చదరంగం

**మైదాన ఆటలు :** మైదాన ఆటలలో దేశీయ, విదేశీయ ఆటలు అను రకములు కలవు. దేశీయ ఆటల్లో కుంటే ఆట (లంగడి), కబడ్డీ, ఖో-ఖో మొదలగు ఆటలు పొందుపరచబడి ఉంటాయి.



కబడ్డీ

బాలబాలికలలో గోళీలు, లగోరీ, బిల్లంగోడు, ఛింగిరీలు, బొంగరాలు, ఫుగడీ (బాలికల నృత్యం), ఝిమ్మా, లంగడీ (కుంటే ఆట) అను ఆటలు ప్రసిద్ధి చెందాయి.



లంగడీ (కుంటే ఆట)



**మీకు తెలుసా ?**

**ఝాన్సీ రాణీ లక్ష్మీబాయి దినచర్య :**

"రాణిగారికి శరీర సౌష్టవంపై అభిరుచి కలదు. ఉదయం లేచి మల్లకంబ వద్దకు వెళ్ళి రెండు ఘడియలు కసరత్తు చేసి తరువాత గుర్రాన్ని ఎక్కి ఒక చుట్టు స్వారీ చేసిన తరువాత ఏనుగుపై ఎక్కి ఏనుగును త్రిప్పి నాలుగు ఘడియల సమయంలో పౌష్టికాహారం భుజించి, పాలు త్రాగి స్నానం చేసేది."

(విష్ణు భట్ గోడ్సే రచించిన 'మాఝా ప్రవాస్' అను పుస్తకం నుండి)

విదేశీయ మైదాన ఆటలలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్, గోల్ఫ్, పోలో మొదలగు ఆటలు పొందుపరచబడి ఉంటాయి.

మైదాన ఆటలలో పరుగు పందేలు ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందినవి. ఇందులో 100 మీటర్లు, 200 మీటర్లు, మారథాన్ మరియు అడ్డంకుల పరుగు పందెములు ఇందులో పొందుపరచబడి ఉంటాయి.



టేబుల్-టెన్నిస్



ఫుట్‌బాల్

శారీరక కౌశల్యంపై ఆధారపడిన మైదాన ఆటలలో గోళాఫేక్ (shot put), థాళీఫేక్ (discus throw), లాంగ్ జంప్, హై జంప్, నీటిలోని ఆటలలో ఈత పోటీలు, వాటర్ పోలో, నౌకానయన్, అదే విధంగా శారీరక కసరత్తు ఆటలలో మల్లకంబం, త్రాడు మల్లకంబం, జిమ్నాస్టిక్స్ మొదలగునవి పొందుపరచబడి ఉంటాయి.



మల్లకంబం

**మీకు తెలుసా?**

శ్రీమతి మనిషా బాఠే చేసిన పరిశోధన ప్రకారం కుస్తీ క్రీడకు పూరకమైన మల్లకంబం, పట్లు వాటి నిర్మితి పేశ్వాల తరువాత కాలంలోని మల్లవిద్య గురువు బాళంభట్ దేవధర్ అనునతనిది. బాళంభట్ గారికి ఈ వ్యాయామ పద్ధతి చెట్లపై కోతులు ఆడే క్రీడలు చూసి స్ఫురించాయని ఆమె నమోదు చేసింది.



స్కేటింగ్

సాహసోపేతమైన ఆటలు - స్కేటింగ్, స్కియింగ్ (జారుడు పందెం), ఐస్ హాకీ అనునవి ప్రసిద్ధి చెందినవి.

సాహసోపేతమైన, రోమాంచకమైన ఆటలలో శిలారోహణం, గ్లాయిడింగ్, మోటార్ సైకిల్, మోటార్ కార్ల పందెములు పొందుపరచబడి ఉంటాయి.

**కనుగొందాం పద.**

ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల, అంతర్జాలం సహాయంతో కుస్తీగీర్ ఖాశాబా జాధవ్, మారుతి మానె, భారతరత్న సచిన్ తెండూల్కర్‌ల జీవితానికి సంబంధించిన వివరాలు సేకరించండి.

**ఆటల పోటీలు** : ఆటల పోటీలకు ప్రపంచమంతట అనుమతి లభించింది. ఒలంపిక్, ఏశియాడ్, దివ్యాంగుల ఒలంపింక్, క్రికెట్ ప్రపంచకప్ పోటీలు, హాకీ, కుస్తీ, చదరంగం మొదలగు ఆటల పోటీలు ప్రపంచ స్థాయిలో జరుగుతాయి. మన దేశంలో హాకీ, క్రికెట్ ఆటలు ప్రసిద్ధి గాంచినవి. హాకీ భారతదేశ జాతీయ క్రీడ. ఈ ఆటల యొక్క



క్రికెట్

పోటీలు స్థానిక, పట్టణ, తాలూకా, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతాయి. జాతీయ-అంతర్జాతీయ పోటీలలో పేరుపొందిన ఆటగాళ్ళకు ఆ రంగంలో ఉత్తమ కరియర్ సాధించవచ్చును.

**మీకు తెలుసా?**

మేజర్ ధ్యాన్‌చంద్ అనునతడు భారతీయ హాకీ జట్టు ఆటగాడు మరియు జట్టు నాయకుడు. అతని నాయకత్వంలో 1936 సంవత్సరంలో భారతీయ హాకీ జట్టు బర్లిన్ ఒలంపిక్‌లో స్వర్ణపతకం గెలుచుకొన్నది. అంతకు పూర్వం 1928 మరియు 1932 సంవత్సరాలలో కూడా భారతీయ హాకీ జట్టు స్వర్ణపతకాలు గెలుచుకొన్నది. అప్పుడు ధ్యాన్‌చంద్ భారతీయ జట్టులో ఆడియుండెను. 29 ఆగస్టు అతని జన్మదినాన్ని 'జాతీయ క్రీడా దినం'గా జరుపుకొనబడుతుంది. అతనిని హాకీ ఇంద్రజాలికుడు అని అంటారు. 1956 సంవత్సరంలో అతడు హాకీ ఆటలో చేసిన విశేషకృషికి అతనిని 'పద్మభూషణ్' అను బిరుదుతో సన్మానించడం జరిగింది.

## 7.3 ఆటల అంతర్జాతీయీకరణ :

ఇరవయవ-ఇరువది ఒకటవ శతాబ్దంలో ఆటల అంతర్జాతీయీకరణ జరిగింది. ఒలంపిక్, ఏశియాడ్, బ్రిటిష్ జాతీయ సంఘం, వింబుల్డన్ వంటి పోటీల ద్వారా ఆడబడే క్రికెట్, ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్ మొదలగు పోటీల ప్రత్యక్ష ప్రసారం దూరదర్శిని, ఇతర వాహినుల ద్వారా ప్రపంచమంతటా ఒకే సమయంలో చేయబడుతుంది. ఏ దేశ ప్రజలు ఆ ఆటల్లో భాగస్వాములు కారో అటువంటి దేశాల ప్రేక్షకులు కూడా ఆ ఆటలు వీక్షించి ఆనందాన్ని పొందుతుంటారు. ఉదా. క్రికెట్ ప్రపంచకప్ పోటీలో భారతదేశం ఫైనల్ (అంతిమ పోటీ)లో చేరుకొన్న మీదట ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరు ఆ పోటీని చూశారు. ఈ ప్రపంచ వ్యాప్త ప్రేక్షకులందరు ఆటల అర్థాన్నే మార్చివేశారు. అభిరుచిగల ఆటగాళ్ళు నేర్చుకొనుటకు పోటీలను ప్రత్యక్షంగా చూస్తారు. ప్రేక్షకులు మనోరంజనం కోసం చూస్తారు. కంపనీలు ప్రకటనల అవకాశాల కోసం సామాన్యుల వైపు చూస్తాయి. ప్రేక్షకులకు ఆటలపోటీలు ప్రత్యక్షంగా అవగాహన చేయడం కోసం విశ్రాంత ఆటగాళ్ళు వస్తారు.

## 7.4 ఆటల ఉపకరణాలు మరియు ఆటవస్తువులు

చిన్న పిల్లల ఆనందం కోసం, శిక్షణ (విద్య) కోసం రంగురంగుల వివిధ సాధనాలు మరియు ఉపకరణాలు ఉంటాయి. వాటిని ఆటవస్తువులు అంటారు. ప్రాచీన ప్రాంతాల పురావస్తు త్రవ్వకాలలో మట్టితో చేసిన ఆటవస్తువులు లభించాయి. ఈ ఆటవస్తువులను చేతితో లేక మూసతో తయారు చేసేవారు.

ప్రాచీన కాలంలోని భారతీయ సాహిత్యంలో బొమ్మల గురించి పేర్కొనడం జరిగింది. శుద్రకుని ఒక నాటకం పేరు మృచ్ఛకటికం అని ఉన్నది. మృచ్ఛకటికం అనగా మట్టి బండి.

**మీకు తెలుసా?**

కథాసరిత్సాగర్ అను గ్రంథంలో మనోరంజక ఆటలు మరియు ఆట వస్తువుల వర్ణన వచ్చింది. అందులో ఎగిరే కర్ర బొమ్మల వర్ణన ఉన్నది. ఆ బొమ్మలు మీట నొక్కగానే పైకి ఎగురును, కొన్ని నాట్యం చేయును మరికొన్ని శబ్దం చేయును అని పేర్కొనబడింది.

**కనుగొందాం పద**

పూర్వం భారతదేశంలో అనేక ప్రాంతాలలో కర్ర బొమ్మలు తయారు చేసేవారు. మహారాష్ట్రలో 'ఠకీ' అను పేరుతో గుర్తింపబడే రంగురంగుల కర్ర బొమ్మలు తయారు చేయబడేవి.

అటువంటి కర్ర బొమ్మలు తయారు చేసే సంప్రదాయం భారతదేశంలో ఇతర ఏ ప్రాంతాలలో ఉండేదో/ఉన్నదో కనుగొందాం.

ఆయా ప్రాంతాల్లో ఆ బొమ్మలకు ఏ పేర్లు ఉన్నాయో కనుగొనండి.

## 7.5 ఆట వస్తువులు మరియు చరిత్ర

ఆటవస్తువుల ద్వారా చరిత్ర మరియు సాంకేతిక పరిజ్ఞానం యొక్క అభివృద్ధి వెలుగు చూస్తాయి, మత మరియు సాంస్కృతిక సంప్రదాయాలు అర్థమవుతాయి.

మహారాష్ట్రలో దీపావళి పండుగకు కోటలు కట్టే గొప్ప సంప్రదాయం ఉన్నది. ఈ మట్టి కోటలపై ఛత్రపతి శివాజీ మహారాజు, అతని అనుచరుల ప్రతిమలు ఉంచుతారు. ఇది మహారాష్ట్రలోని కోటల సహాయంతో గతించిన చరిత్రకు వెలుగునివ్వడానికి ఒక రకమైన ప్రయత్నం.

ఇటలీలోని పాంపేయీ పట్టణ పురావస్తు త్రవ్వకాలలో ఒక భారతీయ ఏనుగు దంతపు బొమ్మ లభించింది. అది మొదటి శతాబ్దం లోనిది అయి ఉండవచ్చునని చరిత్రకారుల అంచనా. దానిని బట్టి భారతదేశం మరియు రోముల మధ్య పరస్పర సంబంధాల గురించి అంచనా వేయవచ్చును. ఈ విధంగా త్రవ్వకాలలో లభించిన ఆట వస్తువుల వలన ప్రాచీన కాలంలోని వివిధ దేశాల మధ్య పరస్పర సంబంధం పై దృష్టి సారించవచ్చును.

### 7.6 ఆటలు మరియు వాఙ్మయాన సాహిత్యం, చలన చిత్రాలు

ఆటలకు సంబంధించిన సాహిత్యం అనునది ఒక క్రొత్త జ్ఞాన శాఖ. ఆటలకు సంబంధించిన పుస్తకాలు, నిఘంటువులు క్రొత్తగా తయారవుతున్నాయి. మరాఠీ భాషలో ఇటీవల మల్లకంబం యొక్క చరిత్ర ఆవిష్కరించబడింది. వ్యాయామం అను విషయంపై నిఘంటువు ఉంది. ఆటల విషయానికి సంబంధించిన 'షట్కార్' అను పేరున నియతకాలిక పూర్వం వెలువడుతుండేది. ఆంగ్లంలో 'ఆటలు' అను విషయంపై అధిక ప్రమాణంలో సాహిత్యం అందుబాటులో ఉంది. ఆటలను ప్రసారం చేసే దూరదర్శిని వాహినులు ఉన్నాయి.

ఇటీవలి కాలంలో 'ఆటలు' మరియు ఆటగాళ్ళ జీవిత కథలపై కొన్ని హిందీ, ఇంగ్లీష్ చలనచిత్రాలు నిర్మాణమైనవి. ఉదా. మెరీకోమ్ మరియు దంగల్. మెరీకోమ్ ఒలంపిక్‌లో పాల్గొని కాంస్యపతకం అందుకొన్న మొదటి మహిళా, ముష్టియోధురాలు మరియు ఫోగట్ సోదరీమణులు మొదటి మహిళా, కుస్తీ యోధురాళ్ళ జీవితంపై ఆధారపడిన చలన చిత్రాలు.

చలన చిత్రాలు నిర్మిస్తున్నప్పుడు చలనచిత్రం యొక్క కాలం, ఆ కాలంలోని భాష, వస్త్రధారణ, సామాన్య ప్రజల జీవనం వీటన్నిటిని లోతుగా అధ్యయనం చేయవలసి వస్తుంది. ఈ అంశాల గురించి లోతైన అధ్యయనం చేయడం చరిత్ర విద్యార్థులకు సాధ్యం అవుతుంది. నిఘంటువులో మరియు వార్తా పత్రికలు లేక ఇతరత్రా 'క్రీడలు' ఈ అంశం పై రాయునపుడు ఆటల చరిత్ర తెలిసియుండటం అవసరం.

### 7.7 ఆటలు మరియు వృత్తి అవకాశాలు

ఆటలు మరియు చరిత్ర అను అంశాలను పైపైన చూసినప్పుడు భిన్నంగా అనిపించినప్పటికి వాటికి దగ్గరి సంబంధం ఉన్నది. చరిత్ర విద్యార్థులకు 'క్రీడా' రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయి. ఒలంపిక్ లేక ఏసియాడ్ పోటీలు లేక ఏదేని రూపంలో జాతీయ, అంతర్జాతీయ స్పర్థల సందర్భంలోని రచనలు, సమీక్షలు చేయుటకొరకు చరిత్రకారుల సహాయం తీసుకోవలసి వస్తుంది.

ఆటల పోటీలు నడుస్తున్నప్పుడు వాటి గురించి సమీక్షపూరిత నివేదన చేయుట కొరకు నిపుణుల అవసరం కలుగుతుంది. ఈ నిపుణులు ఆటల చరిత్ర, గతకాలపు సంఖ్యలు, ఆటలలోని రికార్డులు, పేరుగాంచిన ఆటగాళ్ళు, ఆటలకు సంబంధించిన చారిత్రక స్మృతులు వంటి అంశాల వివరాలు ఇవ్వటం అవసరమవుతుంది. అందుకోసం చరిత్ర ఉపయుక్తం అవుతంది.

దూరదర్శినిలో హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ, చదరంగం మొదలగు ఆటల పోటీలు ప్రత్యక్షంగా నడుస్తున్నప్పుడు ప్రత్యక్ష ప్రసారం కొనసాగుతుంది. వివిధ వాహినుల వలన ఈ ఆటలకు సంబంధించిన రికార్డులు నమోదు చేయు వారికి ప్రాముఖ్యత లభించింది. ఆటలతో సంబంధం ఉన్న వాహినులు 24 గంటలు నడుస్తుంటాయి. అందువలన ఈ రంగంలో జీవనోపాధికి అనేక అవకాశాలు ఉన్నాయి.

ఆటల పోటీలలో అంపైర్ల అవసరం ఉంటుంది. అంపైర్‌గా అర్హత పొందడానికి పరీక్షలు ఉంటాయి. అటువంటి అర్హతను పొందిన అంపైర్లకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పనిచేసే అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థాయిలో ఆటలకు ప్రోత్సాహం అందించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆటగాళ్ళ కోసం ఉపకారవేతనాల ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ మరియు ప్రైవేటు నియామకాలలో ఆటగాళ్ళ కొరకు రిజర్వేషన్లు కేటాయించబడినవి.

### మీకు తెలుసా ?



క్రికెట్ పోటీలను మరాఠీ భాషలో వ్యాఖ్యానం (commetary) పూర్వం బాల జ. పండిత్ చేసేవాడు. ఆకాశవాణిలో ఈ కామెంట్రీ వినడానికి ప్రజలు చెవులు రిక్కించేవారు. ఈ వ్యాఖ్యానం చేస్తున్నప్పుడు బాల పండిత్ ఆ మైదానం యొక్క చరిత్ర, ఆటగాళ్ళ చరిత్ర, ఆటలకు సంబంధించిన స్మృతులు, గత రికార్డుల గురించి వివరిస్తుండేవాడు. అతనికి ఆటల గురించి, ఆటల చరిత్ర గురించి మంచి పరిజ్ఞానం ఉండడం వలన అతని వ్యాఖ్యానం (కామెంటరీ) మనోరంజకంగా ఉండేది.

## అభ్యాసం

1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

(1) ఒలంపిక్ పోటీల సంప్రదాయం ................ లో ప్రారంభమైనది.

(అ) గ్రీసు (ఆ)రోము

(ఇ) భారతదేశం (ఈ) చైనా

(2) మహారాష్ట్రలో తయారు అయ్యే కర్ర బొమ్మను ............. అంటారు.

(అ) ఠకీ (ఆ) కాళిచండిక

(ఇ) గంగావతి (ఈ) చంపావతి.

(ఆ) కింది వానిలో తప్పు జతను గుర్తించి రాయండి.

(1) మల్లకంబం - శారీరక కసరత్తు ఆట

(2) వాటర్ పోలో - నీటిలోని ఆట

(3) స్కేటింగ్ - సాహస ఆట

(4) చదరంగం - మైదాన ఆట

2. టిప్పణులు రాయండి.

(1) ఆట వస్తువులు మరియు ఉత్సవాలు

(2) ఆటలు మరియు చలనచిత్రాలు

3. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టం చేయండి.

(1) ఇటీవలి కాలంలో ఆటల అర్థం మారిపోయింది.

(2) ఆట వస్తువుల ద్వారా చరిత్ర వెలుగు చూస్తుంది.

4. కింది ప్రశ్నలకు సవిస్తరంగా సమాధానాలు రాయండి.

(1) భారతదేశంలోని ఆటల సాహిత్య చరిత్ర గురించి వివరించండి.

(2) ఆటలు మరియు చరిత్ర వీటి మధ్య గల పరస్పర సంబంధాన్ని స్పష్టం చేయండి.

(3) మైదాన ఆటలు మరియు ఆసీన ఆటలు వీటిలోని భేదాన్ని స్పస్టం చేయండి.

### ఉపక్రమం

(1) నీకు నచ్చిన ఆట మరియు ఆ ఆటకు సంబంధించిన ఆటగాళ్ళ వివరాలు సేకరించండి.

(2) ఆటగాళ్ళ మీద పుస్తకాలు/ సమాచార చిత్రాలు/చలన చిత్రాల వీటి ద్వారా ఆటగాళ్ళకు ఆ ఆట గురించి ఎంత కష్టపడవలసి వస్తుందో అను విషయంపై చర్చించండి.

5ADLCF

# 8. పర్యటన మరియు చరిత్ర

8.1 పర్యటన యొక్క సంప్రదాయం

8.2 పర్యటన రకాలు

8.3 పర్యటన అభివృద్ధి కొరకు

8.4 చారిత్రక ప్రదేశాల సంరక్షణ మరియు సంవర్ధనం

8.5 పర్యటన మరియు ఆతిథ్య రంగంలో వృత్తి అవకాశాలు

## 8.1 పర్యటన యొక్క సంప్రదాయం

మన దేశంలో పర్యటన యొక్క సంప్రదాయం ప్రాచీనకాలం నుండి కొనసాగుతుంది. పుణ్యక్షేత్రాలను సందర్శించుట, స్థానిక జాతరలకు వెళ్ళుట, విద్యాభ్యాసం కొరకు దూరప్రాంతాలకు వెళ్ళుట, వ్యాపారం కొరకు వెళ్ళుట ఈ కారణాల చేత పూర్వం పర్యటనలు చేయడం జరుగుచుండేది. క్లుప్తంగా చెప్పాలంటే మానవునికి చాలా పురాతన కాలం నుంచి తిరిగే అభిరుచి ఉన్నది.

**మీకు తెలుసా ?**

బౌద్ధ వాఙ్మయంలో ప్రజలకు ప్రబోధనం చేయుటకొరకు స్వయంగా గౌతమ బుద్ధుడు భారతదేశంలో అనేక ప్రాచీన పట్టణాలను సందర్శించినట్లుగా పేర్కొనబడింది. బౌద్ధ భిక్షువులకు నిరంతరం తిరుగుతూ ఉండటం అవసరం అయ్యేది. అటులనే జైన మునులు మరియు సాధువులు కూడా నిరంతరం తిరుగుతూ ఉండేవారు.

క్రీ.శ. 630లో చైనా యాత్రికుడు యువాన్‌శ్వాంగ్ చైనా నుంచి భారతదేశానికి వచ్చాడు. మధ్యయుగంలో సంత్ నామదేవ్, సంత్ ఏకనాథ్, గురునానక్ దేవ్, రామదాస స్వామి వీరు భారతదేశమంతట తిరిగే వారు.

**పర్యటన :** సుదూర ప్రాంతాలను విశిష్ట ఉద్దేశంతో సందర్శించడానికి ప్రయాణం చేయడం అనగా పర్యటన.

పంతొమ్మిదవ శతాబ్దపు ఉత్తరార్ధంలో థామస్ కుక్ 600 మంది ప్రజలతో లీస్టర్ నుంచి లాఫ్‌బరో వరకు రైల్వే విహార

**మీకు తెలుసా ?**

ప్రపంచంలో మొదటి యూరోపీయ పరిశోధక పర్యటకునిగా బెంజమిన్ ట్యుడెలా ప్రసిద్ధిచెందాడు. అతడు స్పేన్‌లో జన్మించాడు. 1159 నుంచి 1173 మధ్యకాలంలో అతడు ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్, సిరియా, అరబిస్తాన్, ఈజిప్టు, ఇరాక్, పర్శియా (ఇరాన్), భారతదేశం, చైనా దేశాలను సందర్శించాడు. అతడు అతని పర్యటన కాలంలోని అనుభవాలను దినచర్యలో రాశాడు. ఈ దినచర్య చరిత్ర యొక్క ముఖ్యమైన దస్తావేజు అవుతుంది.

**మార్కోపోలో :** పదమూడవ శతాబ్దంలో మార్కోపోలో అను ఇటాలియన్ పర్యటకుడు ఆసియా ఖండం, ముఖ్యంగా చైనాను యూరప్‌కు పరిచయం చేశాడు. అతడు 17 సంవత్సరాలు చైనాలో ఉన్నాడు. ఆసియాలోని ప్రకృతి, సామాజిక జీవనం, సాంస్కృతిక జీవనం, వ్యాపారాలను అతడు ప్రపంచానికి పరిచయం చేశాడు. దీనినుంచే యూరప్, ఆసియాల మధ్య సంప్రదింపులు మరియు వ్యాపారం ప్రారంభమైనవి.

**ఇబ్న్ బతూతా :** పదునాలుగవ శతాబ్దంలో సుదీర్ఘ పర్యటన జరిపిన ఇస్లాం పర్యటకుడు అనగా ఇబ్న్ బతూతా. అతడు ముప్పది సంవత్సరాలు ప్రపంచమంతట తిరిగాడు. ఒకే మార్గం గుండా రెండు మార్లు ప్రయాణం చేయకూడదనేది ఆయన అభిప్రాయం. మధ్యయుగ చరిత్ర మరియు సామాజిక జీవనం తెలుసుకొనుటకు బతూతా రచనలు ఉపయోగ పడుతాయి.

**గేర్‌హర్ట్ మర్కేటర్ :** పదహారవ శతాబ్దంలో గేర్‌హర్ట్ మర్కేటర్ అనునతడు ప్రపంచ మానచిత్రపటం, భూగోళం (గ్లోబు) రూపొందించిన మాన చిత్రరేఖాగోళం గీసిన వానిగా ప్రసిద్ధి చెందాడు. అతని వలన యూరప్‌లోని పరిశోధనా కార్యకలాపాలకు చలనం లభించింది.

యాత్రను నిర్వహించాడు. పూర్తి యూరప్ యొక్క భవ్యమైన వృత్తాకార విహారయాత్ర విజయవంతంగా జరిపాడు. కుక్ పర్యటన టికెట్లు అమ్మే ఎజెన్సీ వృత్తి ప్రారంభించాడు. దీనినుంచి ఆధునిక పర్యటన ప్రారంభమైనది.



**మీకు తెలుసా ?**

తీర్థయాత్రల కొరకు దేశంలోని ఒక చివర నుంచి రెండవ చివర వరకు కాలినడకన ప్రయాణం చేయు సంప్రదాయం భారతదేశంలో పూర్వం నుంచి ఆచరణలో ఉన్నది. మహారాష్ట్ర నుంచి ఉత్తరంవైపుగల అయోధ్య వరకు మరియు అక్కడి నుంచి మరల మహారాష్ట్ర వరకు పర్యటన యొక్క వర్ణన విష్ణుభట్ గోడ్సే వ్రాసి పెట్టాడు. 'మాఝూ ప్రవాస్' అనునది అతడు రచించిన పర్యటన వర్ణన యొక్క పుస్తకం పేరు. ఈ పుస్తకం యొక్క విశిష్టత అనగా విష్ణుభట్ ఈ పర్యటన 1857 యొక్క స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో చేశాడు. ఈ స్వాతంత్ర్య సంగ్రామ సంబంధమైన అనేక విషయాలకు అతడు ప్రత్యక్ష సాక్షిగా ఉండెను. అందువలన ఈ స్వాతంత్ర్య సంగ్రామం మరియు ముఖ్యంగా రాణీ లక్ష్మీబాయి జీవనమునకు సంబంధించిన అనేక వివరాలు మనకు తెలుస్తాయి. అంతేకాకుండా పద్దెనిమిదవ శతాబ్దంలో మరాఠీ భాష స్వరూపం కూడా మనకు అర్థమవుతుంది. ఈ పుస్తకం ఆనాటి సమకాలీన చరిత్రకు ఒక ముఖ్య ఆధారం.

## 8.2 పర్యటన రకాలు

ఆధునిక కాలంలో పర్యటన అనునది ఒక స్వతంత్రమైన స్థానిక, అంతరరాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ వృత్తి అయింది. దేశంలోని మరియు విదేశాలలోని పురావస్తు, చరిత్ర ప్రసిద్ధిగాంచిన, ప్రకృతి సౌందర్య స్థలాలు, ప్రాచీన కళా నిర్మితి కేంద్రాలు, పుణ్యక్షేత్రాలు, పారిశ్రామిక, ఇతర ప్రాజెక్టులు మొదలగు వాటిని సందర్శించుట అనునది పర్యటన వెనుక గల ముఖ్యమైన ఉద్దేశం. ప్రకృతి నిర్మిత మరియు మానవ నిర్మిత విషయాలలోని రమ్యత, గొప్పదనం వీటిని ప్రత్యక్షంగా అనుభవించే కోరిక ప్రపంచవ్యాప్త పర్యటకులకు ఉంటుంది. అందువలన హిమశిఖరాలు, సముద్ర తీరాలు, దట్టమైన అడవులు ఇటువంటి అలక్ష్యము చేయబడిన ప్రాంతాలు పర్యటనలోకి వచ్చాయి. వాటిపై దృశ్యశ్రవణ ప్రసార మాధ్యమాల ద్వారా కార్యక్రమాలు తయారవసాగినవి. పర్యటన యొక్క స్థానిక, జాతీయ, అంతర్జాతీయ, మత, చారిత్రక, ఆరోగ్యభరిత, విజ్ఞాన శాస్త్ర, వ్యవసాయ, యాదృచ్ఛిక, క్రీడా పర్యటనలు అను స్థూలమైన రకాలుగా ఉంటాయి.

**స్థానిక మరియు జాతీయ పర్యటన :** ఈ పర్యటన సులభంగా ఉంటుంది. అది దేశంలోనే ఉండుట వలన అందులో భాష, ద్రవ్యం, దస్తావేజుల్లో అంతగా అడ్డంకులు ఉండవు. విశేషమేమిటంటే మనకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం మనం ఆ పర్యటన ప్రణాళికను చేసుకోవచ్చును.

**అంతర్జాతీయ పర్యటన :** ఓడలు, రైల్వే, విమానాలు వీటివలన అంతర్జాతీయ పర్యటన చేయడం పూర్వంకంటె సులభం అయింది. ఓడల వలన సముద్ర తీరాల దేశాలు కలుపబడినవి. రైల్వే పట్టాలతో యూరప్ కలుపబడింది. విమానాలు ప్రపంచాన్ని దగ్గరకు చేర్చాయి. ఆర్థిక సరళీకరణ తరువాత భారతదేశం నుంచి విదేశాలకు పోయే వారి మరియు విదేశాల నుంచి భారతదేశంలోనికి వచ్చేవారి సంఖ్య పెరిగింది. అధ్యయనం, విశ్రాంతి, స్థల దర్శనం, వృత్తి పనులు (సమావేశాలు, ఒప్పందాలు మొదలగునవి) చలన చిత్రాల చిత్రీకరణ వంటి పనుల కొరకు దేశ-విదేశాలకు వచ్చిపోయే పర్యటకుల సంఖ్య పెరిగింది.

**చారిత్రక పర్యటన :** ప్రపంచ వ్యాప్తంగా ఇది ఒక ముఖ్యమైన పర్యటన రకం. చారిత్రక సందర్భంలో ప్రజలకుండే కుతూహలాన్ని దృష్టిలో ఉంచుకొని చారిత్రక విహార యాత్రలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. కోటల అధ్యయనకారుడు గోపాల్ నీలకంఠ దాండేకర్ మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ మహారాజుకు సంబంధించిన కోటలపై దుర్గభ్రమణ యాత్రలు నిర్వహిస్తుంటాడు. భారతీయ స్థాయిలో రాజస్థాన్‌లోని కోటలు, మహాత్మా గాంధీ, ఆచార్యవినోబా భావేలకు సంబంధించిన ఆశ్రమాలు, 1857 యొక్క స్వాతంత్ర్య పోరాట సంబంధ స్థలాలు ఇటువంటి చారిత్రక ప్రాంతాల విహార యాత్రలు కూడా నిర్వహించబడుతున్నాయి.

**భౌగోళిక పర్యటన :** ఇందులో వివిధ భౌగోళిక విశిష్టతలను పరీక్షించుట కొరకు పర్యటన చేయబడును. అభయారణ్యాలు, వ్యాలీ ఆఫ్ ఫ్లావర్స్ (ఉత్తరాఖండ్), సముద్ర

తీరాలు, భౌగోళిక విశిష్టతల స్థలాలు (ఉదా: లోణార్ సరోవర్, నిఘోజ్‌లో రాంజణ్ ఖళగే మొదలగునవి) మొదలగునవి భౌగోళిక పర్యటనలో పొందుపరచబడి ఉంటాయి. ఇందులో అనేక స్థలాలలోని ప్రకృతిని ఆస్వాదించాలనే కోరికతో మరియు కుతూహలంతో చాలా మంది పర్యటకులు అక్కడికి వెళుతుంటారు.



వ్యాలీ ఆఫ్ ఫ్లావర్స్

**తెలుసుకోండి**

వివిధ సమాజాలలోని ప్రజలు ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో అక్కడక్కడ నివసిస్తున్నారు. వారిలో ప్రచలితమైన పురాణ కథలు, ఆ పురాణ కథలతో కలపబడిన భౌగోళిక స్థలాలు వీటివలన వారిలోని ఐకమత్యభావన నిలిచి యుంటుంది. ఆ స్థలాలను సందర్శించుట ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. దానినుంచే ధార్మిక (మత) పర్యటన ప్రారంభమవుతుంది. ఉదా: చార్‌ధామ్, పన్నెండు జ్యోతిర్లింగాలు వీటిలోని చాలా ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థం పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ తన వ్యక్తిగత ఖజానా నుంచి ప్రజోపయోగ పనులను చేసింది.

**ఆరోగ్య పర్యటన :** పాశ్చాత్యుల అభిప్రాయం ప్రకారం భారతదేశంలోని వైద్య సేవలు, సౌకర్యాలు చౌక మరియు నాణ్యమైనవి. ఈ కారణం చేత విదేశీ ప్రజలు భారతదేశానికి వస్తున్నారు. భారతదేశంలో కావలసినంత సూర్య కాంతి అందుబాటులో ఉన్నది. దానిని పొందడానికి ఎంతో మంది ప్రజలు భారతదేశానికి వస్తారు. యోగశిక్షణ మరియు ఆయుర్వేద చికిత్సకొరకు విదేశీ పర్యటకులు భారత దేశానికి వస్తారు.

**వ్యవసాయ పర్యటన :** పట్టణ సంస్కృతిలో పెరిగిన మరియు వ్యవసాయ జీవనం గురించి తెలియని వారి కొరకు వ్యవసాయ పర్యటన అను రకం ఇటీవల కాలంలో హఠాత్తుగా ముందుకు వచ్చింది. ఇటీవల భారతీయ రైతులు దూరంగా ఉన్న వ్యవసాయ పరిశోధన కేంద్రాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఇజ్రయిల్ వంటి వ్యవసాయ రంగంలో అభినవ ప్రయోగాల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపరచే దేశాల వంటి ప్రదేశాలను వ్యవసాయ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క సమాచారాన్ని తెలుసుకొనుటకు సందర్శిస్తున్నారు.

**క్రీడా పర్యటన :** క్రీడా పర్యటన అనునది ఇరవయవ శతాబ్దంలో ఆవిర్భవించిన పర్యటన రకం. ప్రపంచస్థాయిలో ఒలంపిక్, వింబల్డన్, ప్రపంచ చదరంగపోటీలు, అంతర్జాతీయ క్రికెట్ పోటీలు భారతీయ స్థాయి హిమాలయలలో కారు ర్యాలీ మరియు మహారాష్ట్ర స్థాయిలో మహారాష్ట్ర కేసరి కుస్తీ స్పర్ధలు వంటివి ఉన్నాయి. ఈ పోటీలు చూడటానికి వెళ్ళడం అనగా క్రీడా పర్యటన.

**యాదృచ్ఛిక పర్యటన :** మానవుడు పర్యటన కొరకు కారణాలు వెదుకుతుంటాడు. ఇరవై ఒకటో శతాబ్దంలో అటువంటి అనేక అవకాశాలు లభ్యమవుతున్నాయి. ఉదా: ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని ఫిల్మ్ ఫెస్టివల్స్, సమ్మేళనాలు, అంతర్జాతీయ పుస్తక ప్రదర్శనలు మొదలగునవి. ఈ కారణాలచేత ప్రజలు పలు ప్రాంతాలకు వెళ్ళుతుంటారు. మహారాష్ట్రలోని సాహిత్య రసికులు కూడా ప్రతి సంవత్సరం నిర్వహింపబడే అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనం కొరకు వెళ్ళుతుంటారు.

**కనుగొందాం పద**

పై రకములే కాకుండా విజ్ఞాన శాస్త్ర సంబంధ పర్యటనలు, విశ్రాంతి, సాంస్కృతిక పర్యటనలు, సమూహ పర్యటనల రకాల గురించి వివరాలను ఉపాధ్యాయులు మరియు అంతర్జాలం సహాయంతో కనుగొందాం.

## 8.3 పర్యటన అభివృద్ధి కొరకు

దేశ, విదేశ పర్యటకులకు ప్రబోధనం అనునది

అన్నింటిలోకెల్ల ముఖ్యమైన అంశం.

పర్యటకుల రవాణా, భద్రత, ప్రయాణంలోని సౌకర్యాలు, ఉత్తమ స్థాయి నివాస స్థానాల అందుబాటు, ప్రయాణంలో

**తెలుసుకోండి**

స్వచ్ఛభారత్ అభియాన్ గురించిన సమాచారం తెలుసుకోండి.

మరుగుదొడ్ల సౌకర్యం వంటి విషయాలకు పర్యటనలో ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. ఇందులో దివ్యాంగుల అవసరాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరం.

చారిత్రక వారసత్వాన్ని సంరక్షించుటకొరకు మనకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరమవుతుంది. చారిత్రక వారసత్వం కలిగిన స్థలాల వికృతీకరణ, గోడలపై అక్షరాలు రాయడం లేక చెట్లపై చెక్కడం, పురాతన వస్తువులను తళతళలాడే రంగులతో పులుమడం, పరిసర ప్రాంతంలో సౌకర్యాల కొరత ఉండటం వలన అపరిశుభ్రత పెరుగుతుంది ఇటువంటి విషయాలను వదిలిపెట్టాలి.

**చెప్పుకోండి చూద్దాం?**

- పర్యటకుల కొరకు మనం ఏయే సౌకర్యాలను అందుబాటులో ఉంచవలెను?
- పర్యటకులతో స్థానికునిగా నీవు ఎలా ప్రవర్తిస్తావు?

ప్రపంచ స్థాయి ముఖ్యభాషలలో సమాచార పుస్తకాలు, మార్గదర్శికలు, మానచిత్రపటాలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులోకి తేవడం అవసరం. పర్యటకులను వాహనంలో త్రిప్పుటకు తీసుకువెళ్ళే వాహన చోదకులకు రెండు భాషలు నేర్పించుట, వారు మార్గదర్శకులుగా పని చేయుట వంటివి చేయవచ్చును.

## 8.4 చారిత్రక ప్రదేశాల సంరక్షణ మరియు సంవర్ధనం

చారిత్రక స్థలాల సంరక్షణ మరియు సంవర్ధనం చేయడం అనునది ఒక పెద్ద సవాలు. మన దేశానికి ప్రాచీన, మధ్యయుగ మరియు అర్వాచీన చారిత్రక స్థలముల వారసత్వం లభించింది. దానితోబాటు ప్రకృతి సమృద్ధి వారసత్వం కూడా మనకు లభించింది. ఈ వారసత్వం సహజ, మానవ నిర్మిత (సాంస్కృతిక) వారసత్వం అను రెండు రకాలు. ప్రపంచ మంతట పొగడబడిన కొన్ని ముఖ్యమైన స్థలాలు భారతదేశంలో ఉన్నాయి. అందులో తాజ్‌మహల్ మరియు జంతర్‌మంతర్ గ్రహశాల (Planetarium) వీటితోబాటు మహారాష్ట్రలోని అజంతా, వేరుల్, ఘారాపురి (ఎలిఫంటా గుహలు), ఛత్రపతి శివాజీ మహారాజు రైల్వే స్టేషన్, పశ్చిమ కనుమలలోని కాస్ పీఠభూమి పొందుపరచబడి ఉన్నాయి.



ఘారాపురి గుహలు

**చేసి చూడండి**

అంతర్జాలం సహాయంతో భారతదేశంలోని సాంస్కృతిక, సహజ, సమ్మిళిత చారిత్రక వారసత్వ స్థలాల చిత్రాలను సేకరించండి.



కాస్ పీఠభూమి

ప్రపంచ వారసత్వ స్థలాలను సందర్శించే కోరిక ప్రపంచంలోని పర్యటకులందరికి ఉంటుంది. ఈ వారసత్వ స్థలాలను చూచుటకు మన దేశానికి విదేశాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు వస్తారు. ప్రపంచ వారసత్వం కలిగిన స్థలాలలో భారతదేశంలోని ఏదేని స్థలం ఎన్నికయినచో మన ఛాతి అభిమానంతో పొంగుతుంది. కాని మనం ఎప్పుడయితే విహార యాత్ర కారణంగా అటువంటి ప్రదేశానికి వెళ్ళితే అప్పుడు మనకు ఏ చిత్రం కనబడుతుంది? ఆ స్థలం యొక్క పరిసరాలలో పర్యటకులు సుద్దముక్కలతో, బొగ్గుతో తమ పేర్లను రాస్తారు, చిత్రాలను గీస్తారు. దానివలన విపరీత పరిణామం మన దేశంపై పడుతుంది. పర్యటన స్థలాల సంరక్షణకోసం కింది నిర్ణయాలు తీసుకోవడం అవసరం.

(1) నేను పర్యటన స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుతాను, చెత్తవేయను.

(2) ఏ చారిత్రక వస్తువునైనను వికృతంగా మార్చను.

## 8.5 పర్యటన మరియు ఆతిథ్య రంగంలోని వృత్తి అవకాశాలు

పర్యటన అనునది అన్నిటికంటె అధికమైన ఉద్యోగాలను కల్పించే పరిశ్రమ కాగలదు. ఒకవేళ మనం దానివైపు వృత్తిపరమైన పద్ధతితో శ్రద్ధవహిస్తే అది ఒక శాశ్వత స్వరూపమైన వృత్తి అవుతుంది. ఇందులో నూతనత్వంతో కూడిన ప్రయోగాలు చేయుటకు చాలా అవకాశాలు కలవు.

పర్యటన వలన అనేక మంది ప్రజలకు జీవనోపాధి దొరికే అవకాశాలు తయారవుతాయి. విదేశీ పర్యటకుడు విమానాశ్రయంలో అడుగు పెట్టె ముందు నుంచే అతడు సందర్శించే దేశానికి ఆదాయం అందించడం ప్రారంభిస్తాడు. అతడు చెల్లించిన వీసా రుసుము వలన మన దేశానికి పన్ను లభిస్తుంది. ప్రయాణ ఖర్చులు, హోటల్‌లో బసచేయడం, భోజనం, ద్విభాషి సహాయం తీసుకొనుట, వార్తాపత్రికలు, సందర్భ గ్రంథాలు ఖరీదు చేయుట, గుర్తింపుకోసం స్థానిక వస్తువులు ఖరీదు చేయుట ఇవన్నీ పర్యటకుడు మాతృదేశానికి వెళ్ళేంతవరకు చేస్తాడు.

పర్యటన కేంద్రాల పరిసరాలలో బాజారుల (మార్కెట్ల) విస్తరణ జరుగుతుంది. అక్కడి హస్తకళల పరిశ్రమ, కుటీర పరిశ్రమల అభివృద్ధి జరుగుతుంది. ఆ వస్తువుల క్రయ-విక్రయాలలో పెరుగుదల జరుగుతుంది. ఉదా: స్థానిక తినుబండారాలు, అక్కడి హస్త కళా వస్తువులు మొదలగు వాటిని పర్యటకుడు ఇష్టంగా కొనుగోలు చేస్తాడు. అందువలన స్థానికుల ఉపాధిలో పెరుగుదల జరుగుతుంది.

**వారసత్వ ప్రయాణం (హెరిటేజ్ వాక్) :** చారిత్రక వారసత్వ స్థలాన్ని సందర్శించుటకు వెళ్ళుటను 'హెరిటేజ్ వాక్' అని అంటారు. ఎక్కడ చరిత్ర సంభవించిందో అక్కడికి ప్రత్యక్షంగా వెళ్ళి చరిత్రను తెలుసుకోవటం అను అనుభూతి హెరిటేజ్ వాక్‌లోకి వస్తుంది.

ప్రపంచ మంతటా ఇటువంటి ఉపక్రమాలు నిర్వహింపబడుతున్నాయి. భారతదేశానికి వందల సంవత్సరాల చరిత్ర ఉన్నది. భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో చారిత్రక స్థలాలు ఉన్నాయి. ఇందులో ప్రాచీన, మధ్య యుగ మరియు ఆధునిక స్థలాలు పొందుపరచబడి ఉన్నాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్ పట్టణంలో హెరిటేజ్ వాక్ ప్రసిద్ధి చెందింది. మహారాష్ట్రలో ముంబయి-పుణె మొదలగు పట్టణాలలో ఈ ఉపక్రమాలు ఏర్పాటు చేయబడుచున్నవి. అందువలన చారిత్రక కట్టడాలు సంరక్షించడం దాని వివరాలు సేకరించడం, వాటిని ప్రపంచమంతటికి వివిధ మాధ్యమాల ద్వారా చేరవేయుట మొదలగు ఉపక్రమాలు నడుపబడుచున్నవి. చారిత్రక వ్యక్తుల నివాస స్థానాలు కూడా చారిత్రక వారసత్వాలుగా ఉంటాయి. కొన్నిచోట్ల అటువంటి స్థలాలపై నీలిఫలకం పెట్టెపద్ధతి ఉన్నది.



**చేసి చూడండి.**

మన పరిసరాలలో చారిత్రక స్థలాలను సందర్శించుట కొరకు ఉపాధ్యాయుల సహాయంతో హెరిటేజ్ వాక్ (వారసత్వ ప్రయాణం) నిర్వహించండి.

**మహారాష్ట్రలోని పర్యటన అభివృద్ధి :** మహారాష్ట్ర పర్యటన దృష్ట్యా వైభవోపేతమైన వారసత్వాన్ని పొందిన రాష్ట్రం. అజంతా వేరుళ్, ఘారాపురి (ఎలిఫంటా) వంటి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గుహలు, చిత్రాలు, శిల్పాలు, పంఢర్‌పూర్, శిర్డీ, శెగావ్, తుల్జాపూర్, కొల్హాపూర్, నాశిక్, పైఠణ్,

త్ర్యంబకేశ్వర్, దేహు, ఆళందీ, జెజురీ వంటి అనేక దేవాలయాలు, హాజీమలంగ్, నాందేడ్‌లోని గురుద్వార, ముంబయిలోని మౌంట్ మేరి చర్చ్, మహాబలేశ్వర్, పాచ్‌గణి, ఖండాలా, లోణావళా, మాథేరాన్, చిఖల్‌దరా, అనునవి శీతల ప్రదేశాలు, కోయనా నగర్, జాయక్‌వాడి, భాట్‌ఘర్, చాందోలి అను ఆనకట్టలు, దాజీపూర్, సాగరేశ్వర్, తాడోబా అను అభయారణ్యాలు కూడా మహారాష్ట్రలోని పర్యటన స్థలాలు ముఖ్యమైనవి. క్రీ.శ. 1975లో 'మహారాష్ట్ర పర్యటన వికాస్ మహామండలి' స్థాపించబడింది. అందువలన పర్యటన అభివృద్ధికి ప్రోత్సాహం లభించింది. ఈ మహామండలి తరపున రాష్ట్రంలో 47 చోట్ల పర్యటకులకు వసతి సౌకర్యం కల్పించింది. అందులో సుమారు నాలుగు వేలకంటె ఎక్కువ పర్యటకులకు వసతి సౌకర్యం కలుగుతుంది. అదేవిధంగా అనేక ప్రైవేటు వ్యాపారస్థులు కూడా ఈ వ్యాపారంలో దిగారు.

**మీకు తెలుసా ?**

### భారతదేశంలోని మొదటి రకరకాల 'పుస్తకాల గ్రామం'

మహాబళేశ్వర్‌కు దగ్గరలోనే ఉన్న భిలార్ అను ప్రకృతి సౌందర్యం గల, స్ట్రాబెరీ తీపిగల గ్రామం. ఈ పుస్తకాల గ్రామంలో అనేక ఇండ్లల్లో పర్యటకు కొరకు పుస్తకాలు ఉన్నాయి. పఠన ఉద్యమం పెరగాలి; మరాఠీ భాషలోని కొత్త-పాత రచయితల, సంత్ సాహిత్యం, కథలు-నవలలు, కవితలు, లలిత్‌లు, చరిత్రలు-ఆత్మచరిత్రలు, స్త్రీ సాహిత్యం, క్రీడలు, బాలసాహిత్యాలతో విరబూసిన పుస్తక పూల ప్రపంచంలో మీరు 'పఠన-ఆనందం' పొందాలనే, ఉద్దేశంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్నది.

మీరు పర్యటన కొరకు మహాబళేశ్వర్‌కు వెళితే భిలార్ గ్రామం అనగా పుస్తకాల గ్రామాన్ని తప్పక సందర్శించండి.

**మీకు తెలుసా ?**

మహాబళేశ్వర్, పాచ్‌గణి అనునవి శీతల ప్రదేశాలు. ఈ ప్రదేశాలను వేల పర్యటకులు సందర్శిస్తుంటారు. అక్కడ మార్గదర్శకులు పర్యటకులకు కొన్ని ముఖ్యమైన ప్రాంతాల వివరాలు చెబుతారు, ఆ ప్రాంతాలను చూపుతారు. కొన్ని విశిష్టమైన ప్రాంతాలలో ఫోటోగ్రాఫర్‌లు ఛాయాచిత్రాలను తీసి ఇస్తారు. పర్యటకులను గుర్రాలపై ఎక్కించి త్రిప్పి తీసుకొచ్చేవారు, గుర్రపుబండిలో త్రిప్పే వారుంటారు. ఈ పనులన్ని అక్కడి స్థానికులు చేస్తారు. ఈ పనుల ద్వారా వారికి మంచి ఉపాధి లభిస్తుంది. అనగా పర్యటన వారి జీవనోపాధికి సాధనమవుతుంది.

**అర్థం చేసుకోండి**

నాణ్యమైన విద్యా సంస్థలను సందర్శించుట, ఏదేని స్థలం యొక్క స్థానిక సంస్కృతి, చరిత్ర, సంప్రదాయం, చారిత్రక స్మారకాలను సందర్శించుట, అక్కడి ప్రజలు సాధించిన వివిధ రంగాలలోని విజయాలను అధ్యయనం చేయుట అదేవిధంగా అక్కడి నృత్యం, సంగీతం, ఉత్సవాలలో పాల్గొనుట మొదలగు ఉద్దేశాలతో చేయు పర్యటన అనగా సాంస్కృతిక పర్యటన.

**చెప్పుకోండి చూద్దాం ?**

- పర్యటన వలన మీ పరిసరాలలో ఏయే వృత్తులు తయారయినవి ?
- పర్యటన వలన పరిసరాలలోని ప్రజల జీవన విధానంలో ఏ మార్పు కనిపిస్తుంది ?



## అభ్యాసం

1. (అ) ఇవ్వబడిన ప్రత్యామ్నాయాలలో నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.

1. కుక్‌నే .................... అమ్మే ఏజెన్సీ వ్యాపారాన్ని ప్రారంభించాడు.
   (అ) హస్తకళా వస్తువులు
   (ఆ) బొమ్మలు
   (ఇ) తినుబండారాలు
   (ఈ) పర్యటన టికెట్లు

2. మహాబళేశ్వర్ సమీపంలోని భిలార్ ................ గ్రామంగా ప్రసిద్ధి చెందింది.
   (అ) పుస్తకాల (ఆ) మొక్కల
   (ఇ) మామిడి పండ్ల (ఈ) కోటల

(ఆ) కింది వానిలో తప్పు జతను గుర్తించి రాయండి.

(1) మాథేరాన్ - శీతల ప్రదేశం
(2) తాడోబా - గుహ
(3) కొల్హాపూర్ - దేవాలయం
(4) అజంతా - ప్రపంచ వారసత్వ స్థలం

2. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టం చేయండి.

(1) నేటికాలంలో విదేశాలకు పోయే వారి సంఖ్య పెరుగుతుంది.
(2) మనం మన నైసర్గిక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవలెను.


3. టిప్పణులు రాయండి.

(1) పర్యటన సంప్రదాయం (2) మార్కోపోలో
(3) వ్యవసాయ పర్యటన

4. కింది ప్రశ్నలకు సవిస్తరంగా జవాబులు రాయండి.

(1) పర్యటన అభివృద్ధి కొరకు ఏ జాగ్రత్తలు తీసుకోవడం అవసరం?
(2) పర్యటన వృత్తి వలన స్థానిక స్థాయిలో జీవనోపాధి ఎలా తయారు అవుతుంది.
(3) మీ పరిసరాలను పర్యటన దృష్ట్యా ఎలా అభివృద్ధి చేయగలవు?

5. కింది సంకల్పనా చిత్రాన్ని పూరించండి..




6. కింది ప్రశ్నలకు సవిస్తరంగా జవాబులు రాయండి.

(1) పర్యటనకు సంబంధించిన వృత్తి రంగాలను స్పష్టం చేయండి.
(2) పర్యటన యొక్క ఏవేని మూడు రకాలను స్పష్టం చేయండి.

**ఉపక్రమం**

చారిత్రక స్థలాల సంరక్షణ మరియు సంవర్ధనకు గల అవసరాన్ని స్పష్టం చేయండి. అందుకోసం ఏ తరుణోపాయాలను చేయవచ్చునో చర్చించండి.

5AHHE3

# 9. చారిత్రక సంపదల సంరక్షణ


9.1 చరిత్ర ఆధారాలు, వాటి సంరక్షణ

9.2 కొన్ని ప్రసిద్ధిచెందిన వస్తుప్రదర్శన శాలలు

9.3 గ్రంథాలయాలు మరియు అభిలేఖాగారాలు

9.4 నిఘంటు వాఙ్మయం


చాలా మంది చరిత్రకారులు చేసిన అవిరళ పరిశ్రమ ఫలితం అనగా నేడు మనకు అందుబాటులోనున్న చరిత్ర ఆధారాలు మరియు ఆ ఆధారాల మూలంగా రచించిన గ్రంథాలు. అత్యంత విలువైనటువంటి ఈ చారిత్రక సంపదల సంవర్ధనం - సంరక్షణం చేయుట మరియు అందులోని ముఖ్యమైన దస్తావేజులు, గ్రంథాలు, పురాతన వస్తువులను ప్రదర్శించు పని వస్తుప్రదర్శన శాలలు, వాటితో సంబంధం కలిగిన అభిలేఖాగారాలు, గ్రంథాలయాలు చేస్తాయి. ప్రజలవరకు వాటి పనులకు సంబంధించిన శాస్త్రీయ సమాచారం చేరవేయాలని వాటి పక్షాన పరిశోధనా నియత కాలికలు మరియు ఇతర ప్రచురణలు ప్రచురించబడతాయి.

కొన్ని దస్తావేజులు, పురాతన వస్తువులు మొదలగునవి ప్రదర్శింపబడకపోయినప్పటికి చారిత్రక దృష్ట్యా ముఖ్యమైనవి అయినట్లయితే అవి అభిలేఖాగారాలలో భద్రపరచబడతాయి. పరిశోధకులకు ఆ దస్తావేజులు, పురాతన వస్తువుల అవసరాన్నిబట్టి అందజేయబడతాయి. గ్రంథాలయాలు గ్రంథాలను కాపాడటం మరియు నిర్వహణ చేస్తాయి.

## 9.1 చరిత్ర ఆధారాలు, వాటి సంరక్షణ

చరిత్ర ఆధారాలను సేకరించడం, వాటిని నమోదుచేసి వాటి జాబితా తయారు చేయుట, వ్రాతప్రతులు, పురాతన గ్రంథాలు, పురాతన వస్తువుల రూపంలో ఉన్న భౌతిక ఆధారాలను శుభ్రపరుచుట, వాటిని ప్రదరించుట ఈ పనులు చాలా జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది. ఆ పనుల కోసం వివిధ విషయాలలోని కృత్యాలకొరకు శిక్షణ అవసరమవుతుంది. సరియైన శిక్షణ పొందిన తరువాతనే ఈ పని చేయవలసి వస్తుంది.

### 1. మౌఖిక ఆధారాలు

- జానపద సంప్రదాయంలోని గీతాలు, కథలు మొదలగు వాటిని సంకలనం చేయుట.
- సంకలనం చేసిన సాహిత్యాన్ని వర్గీకరించుట, విశ్లేషించుట, అర్థం చెప్పుట.
- పరిశోధించిన మౌఖిక సాహిత్యాన్ని ప్రచురించుట.

**తగిన శిక్షణ :** (1) సాంఘిక శాస్త్రం, (2) సామాజిక మానవ శాస్త్రం, (3) పురాణ కథలు మరియు భాషా శాస్త్రం, (4) గ్రంథాలయ వ్యవస్థాపనం, (5) చరిత్ర మరియు చరిత్ర పరిశోధన పద్ధతి, (6) పరిశోధనపై రచనలు.

### 2. లిఖిత ఆధారాలు

- రాగిఫలకాలు, ఆస్థాన దస్తావేజులు, వ్యక్తిగత (ప్రైవేటు) పత్రాలు, దినచర్యల, చారిత్రక గ్రంథాలు, వ్రాత ప్రతులు (హస్తలిఖితాలు), చిత్రాలు, ఛాయాచిత్రాలు, పాత గ్రంథాలు మొదలగు దస్తావేజులను సంకలనం - సంపాదకీయం చేయుట.
- దస్తావేజుల సంవర్ధనం కొరకు అవసరమైన పరిశుభ్రత మరియు ఇతర రసాయనిక ప్రక్రియలు చేయుట.
- దస్తావేజుల చారిత్రక విలువను నిర్ణయించుట.
- శ్రేష్ఠమైన దస్తావేజులను ప్రదర్శించుట.
- సంపాదకీం చేయబడిన సాహిత్యం మరియు పరిశోధన యొక్క నిష్కర్షను ప్రచురించుట.

**తగిన శిక్షణ**

1. బ్రాహ్మీ, మోడీ, పర్షియన్ వంటి లిపులు, వాటి అభివృద్ధి క్రమం యొక్క పరిజ్ఞానం.
2. చరిత్రకాలంలోని సమాజ నిర్మాణం, సంప్రదాయాలు, సాహిత్యం, సంస్కృతి, రాజ్యాధికారం, పరిపాలనా వ్యవస్థ మొదలగువాని గురించిన ప్రాథమిక పరిజ్ఞానం.
3. వివిధ చిత్రశైలులు, శిల్పకళాశైలి, వాటి అభివృద్ధి క్రమము యొక్క పరిజ్ఞానం.
4. కాగితాల రకాలు, సిరా, రంగుల పరిజ్ఞానం.

5. చెక్కబడిన శిలాశాసనాలకు ఉపయోగించిన రాయి, లోహాల స్వరూపం గురించిన సమాచారం.
6. దస్త్రావేజులను శుభ్రపరచుట, వాటి సంవర్ధనానికి ఆవశ్యకమైన రసాయనిక ప్రక్రియలకోసం అవసరమయే ఉపకరణాలు, రసాయనాలకు సంబంధించిన సమాచారం.
7. వస్తుప్రదర్శన శాల గదులలో ప్రదర్శన నిర్వహణ మరియు సాంకేతిక పరిజ్ఞానం.
8. పరిశోధనపై రచనలు.

**3. భౌతిక ఆధారాలు**

- పురాతత్వ వస్తువుల సంకలనం, కాలవ్యవధి మరియు రకమును బట్టి వర్గీకరించుట, జాబితా తయారుచేయుట.
- పురాతన వస్తువులను సంవర్ధనం చేయుట కొరకు అవసరమైన పరిశుభ్రత మరియు ఇతర రసాయనిక ప్రక్రియలు చేయుట.
- శ్రేష్ఠమైన పురాతన వస్తువులు లేక వాటి నమూనాలు ప్రదర్శించుట.
- పురాతన వస్తువులకు సంబంధించిన రచనలు ప్రచురించుట.
- మొక్కలు మరియు జంతువుల శిలాజపు అవశేషాలను వర్గీకరించుట. జాబితా తయారు చేయుట.
- ముఖ్యమైన శిలాజాలు లేక వాటి నమూనాలు ప్రదర్శించుట.


**తగిన శిక్షణ**

1. పురాతత్వ అధ్యయన పద్ధతి, సిద్ధాంతాలు, ప్రాచీన సంస్కృతుల పరిచయం.
2. పురాతత్వ వస్తువులు తయారు చేయుటకు ఉపయోగింపబడిన రాయి, ఖనిజాలు, లోహాలు, బంకమట్టి వంటి మాధ్యమాల ప్రాంతీయ మూలాలు, వాటికి సంబంధించిన రసాయన శాస్త్ర విశిష్టతల పరిజ్ఞానం.
3. పురాతత్వ వస్తువులను శుభ్రపరచుట, ఇతర రసాయనిక ప్రక్రియల కొరకు అవసరమగు ఉపకరణాలు, రసాయనాల సమాచారం.
4. వివిధ కళాశైలులు, వాటి అభివృద్ధి క్రమముల గురించిన పరిజ్ఞానం.
5. పురాతత్వ వస్తువులు, శిలాజాల నమూనాలు తయారు చేసే నైపుణ్యం.
6. వస్తుప్రదర్శన శాల గదులలో ప్రదర్శన నిర్వహణ, సాంకేతిక సమాచార పరిజ్ఞానం.
7. పరిశోధనలపై రచనలు.

## 9.2 కొన్ని ప్రసిద్ధిచెందిన వస్తుప్రదర్శన శాలలు

మధ్యయుగంలో యూరప్‌లోని రాజవంశానికి చెందిన వ్యక్తులు, శ్రీమంతులు సంగ్రహించిన కళావస్తువుల నిర్వహణ అవసరం నుంచి వస్తుప్రదర్శన శాలల భావన ఆవిర్భవించింది.

**లువ్ర వస్తుప్రదర్శన శాల, ఫ్రాన్స్ :** ఫారిస్ పట్టణంలో లువ్ర వస్తుప్రదర్శన శాల స్థాపన క్రీస్తు శకం పద్దెనిమిదవ శతాబ్దంలో జరిగింది. ఫ్రెంచ్ రాజవంశంలోని వ్యక్తులు సేకరించిన కళావస్తువుల సంగ్రహాన్ని లువ్ర వస్తుప్రదర్శన శాలలో మొట్టమొదట ప్రదర్శించడం జరిగింది. అందులో లియోనార్డో ద వించీ అను ప్రపంచ ప్రఖ్యాత ఇటాలియన్ చిత్రకారుడు చిత్రించిన 'మోనాలిసా' అను బహుచర్చనీయమైన చిత్రం పొందుపరచబడి ఉన్నది. లియోనార్డో ద వించీ పదహారవ శతాబ్దంలోని ఫ్రాన్స్ రాజు మొదటి ఫ్రాన్సిస్‌కు ప్రత్యేక అతిథి అయ్యాడు. నెపోలియన్ బోనాపార్ట్ తన దండయాత్రల కాలంలో మాతృదేశంలోకి తెచ్చిన కళావస్తువుల వలన లువ్ర వస్తుప్రదర్శన శాలలో సంగ్రహము చాలా పెరిగింది. ప్రస్తుతం ఈ వస్తుప్రదర్శన శాలలో రాతియుగం నుంచి ఆధునిక కాలంలోని 3 లక్షల 80 వేల కంటె ఎక్కువ కళా వస్తువులు ఉన్నాయి.


మోనాలిసా

**బ్రిటిష్ వస్తుప్రదర్శన శాల, ఇంగ్లండ్ :** లండన్ నగరంలో ఉన్న బ్రిటిష్ వస్తుప్రదర్శన శాల స్థాపన క్రీస్తుశకం పద్దెనిమిదవ శతాబ్దంలో జరిగింది. సర్ హాన్స్ స్లోవన్ అను సమకాలీన ప్రకృతి శాస్త్రవేత్త అతని సంగ్రహములోని సుమారు డెబ్బది ఒక్క వేల వస్తువులను ఇంగ్లండ్ రాజైన రెండవ జార్జ్‌కు అప్పగించాడు. అందులో అనేక గ్రంథాలు, చిత్రాలు, మొక్కలు నమూనాలు మొదలగునవి పొందుపరచబడియుండెను. తరువాత ఆంగ్లేయులు వారి ఆధీనంలో ఉన్న వివిధ వలస ప్రాంతాల నుంచి మాతృదేశానికి తెచ్చిన కళావస్తువులు, ప్రాచీన అవశేషాల వలన బ్రిటిష్ వస్తుప్రదర్శన శాలలోని వస్తువుల

సంఖ్య పెరుగుతూ పోయింది. ఇప్పటివరకు ఆ వస్తుప్రదర్శన శాలలో సుమారు ఎనభై లక్షల వస్తువులు సంగ్రహించబడియున్నవి. భారతదేశంలోని అనేక పురాతత్త్వ వస్తువులు అందులో పొందుపరచబడి ఉన్నాయి.



బ్రిటిష్ వస్తుప్రదర్శన శాల, ఇంగ్లండ్

**నేషనల్ మ్యూజియమ్ ఆఫ్ నాచురల్ హిస్టరీ, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా :** అమెరికాలోని స్మిత్ సోనియమ్ ఇన్స్టిట్యూషన్ అను సంస్థ నిర్వహణలో ఉన్న నైసర్గిక చరిత్ర యొక్క వస్తుప్రదర్శనశాల క్రీస్తుశకం 1846లో ప్రారంభమైనది. ఇక్కడ మొక్కలు, జంతువుల అవశేషాలు, శిలాజాల ఖనిజాలు, రాళ్ళు, మానవజాతి శిలాజాల అవశేషాలు, పురాతత్త్వ వస్తువులు ఇలా పన్నెండు కోట్ల కంటె అధిక నమూనాలు సంగ్రహింపబడినవి.



నేషనల్ మ్యూజియమ్ ఆఫ్ నాచురల్ హిస్టరీ

**తెలుసుకోండి.**

**భారతదేశంలోని ప్రఖ్యాతిగాంచిన వస్తుప్రదర్శన శాలలు**

ఇండియన్ మ్యూజియం, కోల్‌కతా; నేషనల్ మ్యూజియం, ఢిల్లీ; ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుప్రదర్శన శాల, ముంబయి; సాలార్‌జంగ్ మ్యూజియం, హైదరాబాదు; ద కాలికో మ్యూజియం ఆఫ్ టెక్స్‌టైల్స్, అహ్మదాబాద్ ఇవి భారతదేశంలోని కొన్ని ప్రసిద్ధ వస్తుప్రదర్శన శాలలు.

**భారతదేశంలోని వస్తుప్రదర్శన శాలలు :** కోల్‌కతాలోని 'భారతీయ సంగ్రహాలయ్' అనునది భారతదేశంలోని మొదటి వస్తుప్రదర్శనశాల 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్' అను సంస్థ తరపున క్రీస్తు శకం 1814లో స్థాపించబడింది. చెన్నైలోని 'గవర్నమెంట్ మ్యూజియం' క్రీస్తు శకం 1851లో ప్రారంభింపబడిన భారతదేశంలోని రెండవ వస్తుప్రదర్శన శాల. క్రీస్తు శకం 1949లో ఢిల్లీలోని 'జాతీయ వస్తుప్రదర్శన శాల' (నేషనల్ మ్యూజియం) స్థాపింపబడినది. ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో అనేక వస్తుప్రదర్శన శాలలు ఉన్నాయి. చాలా వరకు పెద్ద వస్తుప్రదర్శన శాలలకు సొంత అభిలేఖాగారాలు, గ్రంథాలయాలు ఉంటాయి. కొన్ని వస్తుప్రదర్శన శాలలు విశ్వవిద్యాలయాలతో అనుబంధం కలిగి ఉంటాయి. అటువంటి వస్తుప్రదర్శన శాలల తరపున సంగ్రహాలయ శాస్త్రం (వస్తుప్రదర్శనశాల శాస్త్రం) అను విషయం యొక్క వివిధ పాఠ్యక్రమాలను నేర్పడం జరుతుంది.

సంగ్రహాలయ శాస్త్రంలో డిగ్రీ (పట్టా) మరియు డిప్లమో (పదవిక) పాఠ్యక్రమం అందించే కొన్ని భారతదేశంలోని ప్రముఖ సంస్థలు, విశ్వవిద్యాలయాలు.

1. జాతీయ వస్తుప్రదర్శన శాల, ఢిల్లీ
2. మహారాజు సయాజీరావు విశ్వవిద్యాలయం, వడోదరా
3. కోల్‌కతా విశ్వవిద్యాలయం, కోల్‌కతా
4. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారాణసీ
5. అలిగఢ్ ముస్లిం యునివర్సిటీ, అలిగఢ్
6. శివాజీ విశ్వవిద్యాలయం, గ్వాలియర్

**ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుప్రదర్శన శాల, ముంబయి :** క్రీస్తు శకం 1904 సంవత్సరంలో ముంబయిలోని కొందరు ప్రసిద్ధ వ్యక్తులు కలిసి ప్రిన్స్ ఆఫ్ వేల్స్ భారత సందర్శన గుర్తింపుగా ఒక వస్తు ప్రదర్శన శాల స్థాపించుటకు నిర్ణయించారు. క్రీస్తు శకం 1905 నవంబర్ నెలలో ఈ సంగ్రహాలయ భవన శంకుస్థాపన జరిగింది. సంగ్రహాలయం పేరు 'ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియం ఆఫ్ వెస్టర్న్ ఇండియా' అని నిశ్చయించడం జరిగింది. క్రీస్తు శకం 1998లో ఈ వస్తుప్రదర్శనశాల పేరును మార్చి 'ఛత్రపతి శివాజీ మహారాజు వస్తు సంగ్రహాలయం' అని పెట్టడం జరిగింది.



ఛత్రపతి శివాజీ మహారాజు వస్తు సంగ్రహాలయం, ముంబయి

వస్తు సంగ్రహాలయం యొక్క కట్టడం ఇండో-గోథిక్ శైలిలో నిర్మింపబడింది. దానికి ముంబయి నగరంలోని 'మొదటి పాశ్చాత్య సాంస్కృతిక వారసత్వ భవనం'గా హోదా కల్పించబడింది. వస్తుప్రదర్శన శాలలో కళా, పురాతత్వ, ప్రకృతి చరిత్ర అను మూడు విభాగాలుగా విభజింపబడిన సుమారు యాభైవేల పురాతత్వ వస్తువులు సంగ్రహింపబడినవి.

## 9.3 గ్రంథాలయాలు మరియు అభిలేఖాగారాలు

గ్రంథాలయాలు జ్ఞాన మరియు సమాచర భాండాగారాలుగా ఉంటాయి. గ్రంథాలయ శాస్త్రానికి నిర్వహణా శాస్త్రం, సాంకేతిక సమాచార పరిజ్ఞానం, విద్యా శాస్త్రం వంటి విషయాలతో దగ్గరి సంబంధం ఉన్నది. గ్రంథాల సంకలనం, వాటిని పద్ధతి ప్రకారం నిర్వహించుట, కాపాడుట, సంవర్ధనం చేయుట, సమాచార మూలాలను ప్రచారం చేయుట వంటి ముఖ్యమైన పనులు గ్రంథాలయాల ద్వారా నెరవేర్చబడును. అందులోని చాలా పనులు నూతనీకరించిన గణన యంత్ర (computer) వ్యవస్థ ఆధారంగా చేయబడును. పాఠకుల అవసరాన్నిబట్టి కావలిసినన్ని ముఖ్యమైన గ్రంథాలను అందుబాటులో ఉంచుట అను అంశానికి గ్రంథాలయ నిర్వహణలో చాలా ప్రాముఖ్యత ఉన్నది.

తక్షశిల విశ్వవిద్యాలయంలో గ్రంథాలయం (క్రీ.పూ సుమారు ఐదవ శతాబ్దం నుంచి క్రీ.శ. ఐదవ శతాబ్దం వరకు), మెసొపొటెమియాలోని అసిరియన్ సామ్రాజ్య చక్రవర్తి అసురబానీపాల్ యొక్క గ్రంథాలయం (క్రీ.పూ ఏడవ శతాబ్దం), ఈజిప్టులోని అలెక్జాండ్రియాలోని గ్రంథాలయం (క్రీ.పూ నాలుగవ శతాబ్దం) అనునవి ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన గ్రంథాలయాలని భావింపబడుచున్నవి.

తమిళనాడులోని తంజావూరులోని 'సరస్వతి మహల్ గ్రంథాలయం' అనునది క్రీస్తు శకం పదహారు - పదిహేడు శతాబ్దంలోని నాయక్ రాజుల కాలంలో నిర్మించబడినది. క్రీస్తు శకం 1675లో వెంకోజీరాజే భోస్లే తంజావూరును జయించి. తన స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. వెంకోజీరాజే భోస్లే, అతని వంశజులు సరస్వతీ మహల్ గ్రంథాలయాన్ని అధికంగా సమృద్ధి పరచారు. వారిలో సరఫోజీరాజే భోస్లేది ముఖ్యమైన భాగస్వామ్యం కలదు. అతని గౌరవార్థం క్రీస్తు శకం 1918లో ఈ గ్రంథాలయానికి అతని పేరు పెట్టడం జరిగింది. ఈ గ్రంథాలయ సంగ్రహములో సుమారు నలభైతొమ్మిది వేల గ్రంథాలు ఉన్నాయి.

భారతదేశంలోని అనేక గ్రంథాలయాలలో కొన్ని గ్రంథాలయాలు ప్రత్యేకంగా పేర్కొనదగినవిగా ఉన్నాయి. అందులో కోల్‌కతాలోని 'నేషనల్ లైబ్రరీ', ఢిల్లీలోని 'నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ', హైదరాబాదులోని 'స్టేట్ సెంట్రల్ లైబ్రరీ', ముంబయిలోని 'లైబ్రరీ ఆఫ్ ఏసియాటిక్ సొసైటీ', 'డేవిడ్ ససూన్ లైబ్రరీ' మొదలగు గ్రంథాలయాలు పొందుపరచబడి ఉన్నాయి.

అభిలేఖాగారాలలో నిర్వహణ అనునది సాంకేతిక దృష్ట్యా గ్రంథాలయ వ్యవస్థాపన యొక్క ఒక విభాగం. ముఖ్యమైన నమోదులు ఉన్న వ్రాతప్రతులు అందులో ఏ మాత్రం మార్పు చేయకుండా భద్రంగా ఉంచడం, వాటి జాబితాలు తయారు చేయుట, అవసరమున్నన్ని అందుబాటులో ఉంచడం వంటి పనులు అభిలేఖాగార

నిర్వహణలో ముఖ్యమైనవి. అందువలన ఈ దస్తావేజులు చారిత్రక దృష్ట్యా అత్యంత విశ్వసనీయమైనవిగా భావింపబడతాయి. గణన యంత్ర వ్యవస్థలను ఉపయోగించుట వలన ఆధునిక కాలంలో గ్రంథాలయం మరియు అభిలేఖాగారాల యొక్క నిర్వహణ అనివార్యంగా సాంకేతిక సమాచార పరిజ్ఞానంతో జోడింపబడినది.

భారతదేశంలోని మొదటి ప్రభుత్వ అభిలేఖాగారం క్రీస్తు శకం 1891లో 'ఇంపిరియల్ రెకార్డ్ డిపార్ట్‌మెంట్' అను పేరున కోల్‌కతాలో స్థాపించబడినది. క్రీస్తు శకం 1911లో దానిని ఢిల్లీకి మార్చడం జరిగింది.

క్రీస్తు శకం 1998లో భారతదేశ అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ 'జాతీయ అభిలేఖాగార్'లను ప్రజలకోసం తెరచడం జరిగిందని ప్రకటించాడు. అది భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖలో అంతర్భాగంగా ఉన్న ఒక శాఖ. క్రీస్తు శకం 1748 నుంచి గల దస్తావేజులు ఇక్కడ క్రమబద్ధంగా పెట్టబడినవి. అందులో ఇంగ్లీషు, అరబీ, హిందీ, ఫారసీ, సంస్కృత, ఉర్దూ భాషలు మరియు మోడీ లిపిలోని నమోదులు పొందుపరచబడి ఉన్నాయి. ఈ నమోదులను సార్వజనిక, ప్రాచ్యవిద్యా సంబంధ, వ్రాతప్రతులు, ప్రైవేటు దస్తావేజులు ఇలా నాలుగు రకాలుగా వర్గీకరించడం జరిగింది.

అంతేకాకుండా భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి స్వతంత్ర అభిలేఖాగారం ఉన్నది. మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ అభిలేఖాగారం సంచాలనాలయ శాఖ ముంబయి, పుణె, కొల్హాపూర్, ఔరంగబాదు, నాగపూర్‌లో ఉన్నాయి. పుణె అభిలేఖాగారంలో మరాఠీయుల చరిత్రకు సంబంధించిన సుమారు ఐదు కోట్ల మోడీ లిపిలో వ్రాసిన వ్రాతప్రతులు ఉన్నాయి. దానిని పేశ్వే దప్తర్ అని అంటారు.

## 9.4 నిఘంటు వాఙ్మయం

నిఘంటువు అనగా పదాల, వివిధ సమాచార మరియు జ్ఞానాన్ని పద్ధతి ప్రకారం చేసిన సంగ్రహం. వివిధ పరిజ్ఞానాలను విశిష్ట పద్ధతిలో చేసిన సంకలనం, కూర్పు అనగా నిఘంటువు. లభ్యమైన జ్ఞానాన్ని నిర్వహణ, సులభ పద్ధతిలో దానిని అందించే సౌకర్యం అనునది దీని ఉద్దేశం.

**నిఘంటువు యొక్క అవసరం :** నిఘంటువు వలన పాఠకుల వరకు జ్ఞానం చేరవేయబడుతుంది. వారి జిజ్ఞాసను పూర్తి చేసే ప్రయత్నం చేయబడుతుంది. ఒక అంశం సవిస్తరంగా వివరింపబడుతుంది. పాఠకునికి తన అధ్యయనాన్ని అభివృద్ధిపరచుకొనుటకు ప్రేరణ లభిస్తుంది. అధ్యయన కారులు, పరిశోధకుల కొరకు జ్ఞానం యొక్క పూర్వ సంగ్రహం అందుబాటులో ఉంచి దానికి అధిక తోడ్పాటు అందించుటకు, పరిశోధన చేసే అవసరం నిఘంటువులు కల్పిస్తాయి. నిఘంటు వాఙ్మయం జాతి యొక్క సాంస్కృతిక దశకు ప్రతీకగా ఉండి సమాజం యొక్క బుద్ధి సంబంధమైన, సాంస్కృతిక అవసరం ఏయే రకమైనవో, ఆ రకమైన నిఘంటు వాఙ్మయ నిర్మాణం ఆయా సమాజాలలో జరుగుతుంది.

నిఘంటువులోని వివరాల కూర్పు కొరకు దోషరహిత, నిర్దిష్టత, వస్తు నిష్ఠత, నిబద్ధత, నూతనీకరణ ఈ అంశాలు అవసరమవుతాయి. నూతనీకరణ చేయుటకొరకు నిర్ణీత కాలంలో నిఘంటువుల సంస్కరించిన సంచికలు లేక అనుబంధాలు ప్రచురించవలసి ఉంటుంది.

నిఘంటు రచన చేస్తున్నపుడు అక్షరక్రమంలో, విషయ వారీగా ఇలా రెండు పద్ధతులను స్థూలంగా ఉపయోగిస్తారు. ఇది చేస్తున్నపుడు పాఠకుల సౌకర్యం, సమాచారాన్ని వెదికే సౌకర్యం ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవలసి వస్తుంది. నిఘంటువు చివరలో పట్టిక ఇవ్వబడినచో పాఠకునికి మంచి సౌకర్యం కలుగుతుంది.

పై విధమైన నిఘంటు రచన ఎవరైనా ఒక వ్యక్తి లేక సంపాదక మండలి చేయగలుగుతుంది. నిఘంటు వాఙ్మయంలో రచన చేస్తున్నపుడు వివిధ విషయాలలోని నిపుణుల అవసరం కలుగుతుంది.

**నిఘంటు రకాలు :** నిఘంటువులను సాధారణంగా నాలుగు విభాగాలుగా వర్గీకరించు. (1) పదకోశం (నిఘంటువు) (2) విశ్వకోశం (విజ్ఞాన సర్వస్వం) (3) కోశసదృశ వాఙ్మయం (4) సూచీ వాఙ్మయం

**(1) పదకోశం (నిఘంటువు) :** ఇందులో పదాల సంగ్రహం, పదాల అర్థం, పర్యాయపదములు, సమానార్థ పదములు, పదముల వ్యుత్పత్తి ఇవ్వబడి ఉంటాయి.

నిఘంటువుల ముఖ్యమైన రకాలు అనగా సర్వసంగ్రాహక నిఘంటువు, విశేష పదకోశం, పారిభాషిక పదకోశం, వ్యుత్పత్తి పదకోశం, సమానార్థ, వ్యతిరేకార్థ పదకోశం, సామెతలు-జాతీయాల సంగ్రహకోశం మొదలగునవి.

**(2) విజ్ఞాన సర్వస్వం :** విజ్ఞాన సర్వస్వం రెండు భాగాలుగా విభజింపబడుతుంది. (అ) సర్వ సంగ్రాహకం (ఉదా: ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా, మహారాష్ట్రీయ జ్ఞానకోశం, మరాఠీ విశ్వకోశం మొదలగునవి (ఆ) విశిష్ట విషయ కోశం - ఇవి ఏదేని విషయాన్ని సంగ్రహపరిచే కోశాలుగా ఉంటాయి. ఉదా : భారతీయ సంస్కృతి కోశం, వ్యాయామ జ్ఞాన కోసం మొదలగునవి.

**(3) కోశ సదృశ వాఙ్మయం :** ఇందులో ఏదేని విషయం యొక్క సమగ్రమైన కూర్పు చేయబడి ఉంటుంది. ఇందులో ఒక విశిష్ట విషయంపై నిపుణుల ద్వారా రచనలు చేయించుకొని గ్రంథ నిర్మాణం చేస్తారు. ఉదా: మహారాష్ట్ర జీవన ఖండం -1,2 శహర్ పుణె ఖండం-1,2, ఇయర్‌బుక్ (మనోరమా, టైమ్స్ ఆఫ్ ఇండియా)

**(4) సూచీ వాఙ్మయం :** గ్రంథం చివరలో ఇవ్వబడిన ఆ గ్రంథంలోని వ్యక్తులు, విషయం, స్థలాలు, గ్రంథాల జాబితా, పదాలు వీటి పట్టికను సూచిక అంటారు. సూచిక అకారక్రమంలో ఉంటుంది. అది ఆయా గ్రంథాల పఠనానికి సహాయ పడేదిగా ఉంటుంది. ఉదా: మరాఠీ నియత (అను) కాలికలకై దాతే అనునతడు సిద్ధం చేసిన సూచిక.

**నిఘంటువు (కోశం) మరియు చరిత్ర :** చరిత్ర విషయంలో మరియు నిఘంటువు (కోశం)లో యదార్థతకు ప్రాముఖ్యత ఉంటుందనునది ఈ రెండింటిలో సమాన సూత్రం. ప్రతి రాష్ట్రంలోని, ప్రతి భాషలోని విజ్ఞాన సర్వస్వాలు వేరుగా ఉంటాయి. ఎందుకంటె వాటి ప్రాధాన్య క్రమాలు వేరుగా ఉంటాయి. స్వరాజ్యధ్యేయ ధోరణులు, జీవన విలువలు, ఆదర్శాలు వీటి ప్రభావం విజ్ఞానకోశాలపై పడుతుంది. తత్వజ్ఞానం మరియు సంప్రదాయాల ప్రభావం కూడా కోశములపై పడుతుంది. జాతీయాభిమానం మేలుకొలిపే ప్రయత్నం కోశాల ద్వారా చేయవచ్చును. ఉదా: మహాదేవశాస్త్రి జోషి సంపాదకత్వం చేసిన భారతీయ సంస్కృతి కోశం. జీవితంలోని వివిధ రంగాలలో జ్ఞానం అందరి అభివృద్ధి కొరకు అందుబాటులో ఉంచుట అనునది నిఘంటు రచనకు ఒక ప్రేరణ. జ్ఞానార్జన మరియు జ్ఞాన ప్రసారం వీటిని ఒక జీవనసారంగా భావించి అందుకోసం



**మీకు తెలుసా ?**

పాశ్చాత్య దేశాలలో (1) 'నాచురల్ హిస్టరీ' (క్రీ.శ. మొదటి శతాబ్దం) అనునది గొప్ప వ్యక్తి ప్లినీ రచించిన మొదటి కోశం. (2) 18 శతాబ్దంలో డిడేరో రచించిన ఫ్రెంచ్ విశ్వకోశం ముఖ్యమైనది. (3) ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికా అను విశ్వకోశాన్ని ప్రథమంగా క్రీ.శ. 1767లో ప్రచురించడం జరిగింది. ఈ విశ్వకోశ రచనా ప్రస్థానంలో అతి ముఖ్యమైన దశగా భావింపబడుతుంది.

సంస్కృత భాషలో నిఘంటూ, ధాతుపాఠ్ వంటి పదకోశాల సంప్రదాయం ప్రాచీనమైనది. మధ్యయుగంలో మహానుభావ సంప్రదాయ వాదుల కోశరచన, ఛత్రపతి శివాజీ మహారాజు పరిపాలనా కాలంలోని రాజ్య వ్యవహారకోశం అనునవి ముఖ్యమైనవి.

వ్యక్తిగత మరియు సామూహిక రూపంలో ప్రయత్నం చేయబడుచుండును. కాబట్టి నిఘంటువు (కోశం) అనగా సమాజం యొక్క గౌరవ చిహ్నంగా భావింపబడుతుంది. సమాజం యొక్క ప్రజ్ఞ మరియు ప్రతిభ వీటి ప్రాతినిధ్యపు ఆవిష్కరణ కోశ రచనలో వీక్షించ వచ్చును.

**చరిత్రకు సంబంధించిన కోశం :** చరిత్ర విషయంలోని కోశ సంప్రదాయం సమృద్ధిగా ఉన్నది. రఘునాథ భాస్కర్ గోడ్‌బోలే రచించిన భారత్‌వర్షీయ ప్రాచీన ఐతిహాసిక్ కోశం (1876) అనునది మొదటి కోశం. భారత్‌వర్షీయ ప్రాచీన ఐతిహాసిక్ కోశ్‌లో ప్రాచీన కాలంలోని భారతీయ వ్యక్తులు మరియు స్థలాలు అందులో అంతర్భాగమై ఉన్నాయి. ఈ కోశంలో 'భారతవర్షంలో పూర్వం మనలో ఏయే ప్రఖ్యాతి గాంచిన ప్రజలు జీవించారో వారు, వారి భార్యలు, వారి పుత్రులు, వారి మతం, వారి దేశాలు మరియు రాజధానులు, అదేవిధంగా ఆయా దేశాలలోని నదులు మరియు పర్వతాలు మొదలగువానితో సహితంగా... ఏ చరిత్ర జరిగినదో దానిని ఇందులో ఇవ్వడం జరిగింది.

శ్రీధర్ వెంకటేశ్ కేత్కర్ రచించిన 'మహారాష్ట్రీయ జ్ఞానకోశ్' ఇరువది మూడు భాగాలుగా ఉన్నది. మరాఠీ మనుషులను తెలివిమంతులను చేయాలని, వారి జ్ఞాన పరిధిని పెంచాలని, వారి ఆలోచనా క్షేత్రం చాలా విశాలం

కావాలని మరియు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన ప్రజలతో సమానంగా వారు ఎదగాలని కేత్కర్ జ్ఞానకోశ రచన వెనుక గల ఉద్దేశం. ఈ భాగాల ద్వారా అతడు విపులమైన చరిత్రను కూర్పు చేశాడు.

దీని తరువాత ముఖ్యమైన కోశం అనగా భారతవర్షీయ చరిత్రకోశం. సిద్ధేశ్వర శాస్త్రి చిత్రావ్ 'భారతీయ చరిత్రకోశ్ మండలి'ని స్థాపించి దాని పక్షాన భారతవర్షీయ ప్రాచీన చరిత్ర కోశ్ (1932), భారతవర్షీయ మధ్యయుగీన చిత్రకోశ్ (1937), భారతవర్షీయ అర్వాచీన చిత్రకోశ్ (1946) అను మూడు చరిత్ర కోశాలను కూర్పుచేసి ప్రచురించాడు. ఈ కోశాల గురించిన అవగాహనకై ప్రాచీన చరిత్ర కోశంలోని నమోదులను (రికార్డును) చూడవచ్చును. ఈ కోశంలో శ్రుతి, స్మృతి, సూత్రాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, పురాణాలు అదేవిధంగా జైన మరియు బౌద్ధ సాహిత్యంలోని మార్గదర్శక వ్యక్తుల వివరాలు ఇవ్వబడినవి.



**మీకు తెలుసా?**

**కొన్ని విశేషభరితమైన కోశాలు**

(1) సంగీత శాస్త్రవేత్తల మరియు కళాకారుల చరిత్ర (లక్ష్మణ్ దత్తాత్రయ జోషీ)

(2) విప్లవకారుల చరిత్రకోశం (శం.రా.దాతే) అందులో భారతదేశంలోని సుమారు 250 మంది విప్లవకారుల చరిత్రలు మరియు ఛాయా చిత్రాలు ఉన్నాయి.

(3) స్వాతంత్ర్య సైనిక్ : చరిత్రకోశ్ (న.ర.ఫాటక్) ఈ కోశంలో స్వాతంత్ర్యపోరాటంలో ప్రత్యక్షంగా శారీరక హింస, కారాగారవాసం అనుభవించిన మరియు స్వాతంత్రానికి పూర్వకాలంలో సమాజంలోని వివిధ రంగాలలో పని చేసిన స్వాతంత్ర్య సైనికుల సమాచారం ఉన్నది.

**స్థల కోశం :** చరిత్ర అధ్యయనం కొరకు భూగోళం ముఖ్యమైనది. వివిధ చారిత్రక స్థలాలకు సంబంధించిన వివరాలు తెలిపే కోశములు ఉన్నాయి.

(1) మహానుభావ సంప్రదాయంలోని మునివ్యాస్ రచించిన స్థానపోథీ (14వ శతాబ్దం) అను గ్రంథంలో మహానుభావ సంప్రదాయం యొక్క స్థాపకుడు శ్రీ చక్రధర స్వామి ఏయే గ్రామానికి వెళ్ళాడో ఆ గ్రామాల వివరాలు క్రమబద్ధంగా నమోదు చేయబడినవి. అప్పటి మహారాష్ట్రను ఈ గ్రంథం ద్వారా ఊహించవచ్చును. లీలా చరిత్రలోని వివిధ సంఘటనలు ఎప్పుడు, ఏ స్థలంలో మరియు ఏ సందర్భం లో జరిగినవో అవి కూడా స్థాన అధ్యయన రచయితలు చెబుతారు. అందువలన శ్రీ చక్రధర స్వామి రచించిన ఈ గ్రంథం చరిత్ర రచనకు ఉత్తమ సందర్భ గ్రంథం అవుతుంది.

(2) ప్రాచీన భారతీయ స్థలకోశం (1969) : సిద్ధేశ్వర శాస్త్రి చిత్రావ్ ఈ కోశ రచన చేశాడు. వైదిక సాహిత్యం, కౌటిల్యుని అర్థశాస్త్రం, పాణిని వ్యాకరణం, వాల్మీకి-రామాయణం, మహాభారతం, పురాణాలు, మధ్యయుగ సంస్కృత మరియు పదకోశ సాహిత్యం, అదేవిధంగా ఫార్సీ, జైన, బౌద్ధ, గ్రీకు మరియు చైనా సాహిత్యం వీటిలోని భౌగోళిక ప్రదేశాల వివరాలు కోశంలో ఇచ్చాడు.

**విశ్వకోశం (విజ్ఞాన సర్వస్వం) :** మహారాష్ట్ర రాష్ట్రం యొక్క మొదటి ముఖ్యమంత్రి యశ్వంత్ రావు చవ్హాన్ మరాఠీ భాష మరియు సాహిత్యాల అభివృద్ధి కొరకు మహారాష్ట్ర రాష్ట్ర సాహిత్య సంస్కృతి మండలి ఆధ్వర్యంలో మరాఠీ విశ్వకోశం నిర్మించుటకు ప్రోత్సహించాడు. తర్కతీర్థ లక్ష్మణ శాస్త్రి జోషి నేతృత్వంలో విశ్వకోశ నిర్మాణం ప్రారంభమైనది. ప్రపంచవ్యాప్త జ్ఞానమంతా సారాంశ రూపంలో ఈ కోశంలోనికి తీసుకు వచ్చారు. చరిత్ర విషయంతో ముడివడి ఉన్న ముఖ్యమైన నమోదులు ఇందులో ఉన్నాయి.

**భారతీయ సంస్కృతి కోశం :** మహాదేవశాస్త్రి జోషి సంపాదకత్వంలో భారతీయ సంస్కృతి కోశం యొక్క పది భాగాలు తయారు చేయబడినవి. ఈ కోశాలలో ఆసేతుహిమాచల భారతదేశ చరిత్ర, భూగోళం, భిన్న భాషల ప్రజలు, వారు సృష్టించిన చరిత్ర, పండుగలు - ఉత్సవాలు సాంస్కృతిక విషయాలు చేర్చబడినవి.

**సంజ్ఞా కోశం :** చరిత్రలోని సంజ్ఞలు వేరుగా చేసి వాటిని అర్థమగునట్లు చెప్పే కోశాన్ని చరిత్రకై తయారు చేస్తారు. అధ్యయనకారులకు దాని అవసరం కలుగుతుంది.

చరిత్ర విషయ అధ్యయనకారులకు కోశ రచన కార్యం లో చాలా అవకాశాలు లభిస్తాయి. ఏదేని విషయంపై గల కోశం అయినను దానికి చరిత్రను జోడించటం అవసరమవుతుంది. ప్రతి విషయానికి చరిత్ర ఉంటుంది.

చరిత్ర అధ్యయనకారులు కోశాల అధ్యయనం ద్వారా సంఘటనల కోశం, దినవిశేషం, వ్యక్తికోశం, సంజ్ఞాకోశం, స్థలకోశం మొదలగు కోశాలు తయారు చేయుటలో భాగస్వాములు కావచ్చును.

ఈ పాఠ్యపుస్తకం అభ్యసించిన తరువాత మీరు చరిత్ర విషయములో ప్రావీణ్యత సంపాదిస్తే అనేక రంగాలలో వృత్తిపరమైన అవకాశాలు లభించవచ్చుననే విషయం కూడా మీ దృష్టికి వచ్చియుండవచ్చును. ఈ పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన వివరాలను ఉపయోగించి మీకు మీ అభిరుచి ప్రకారం భవిష్యత్తులో కార్యరంగాన్ని ఎన్నుకోవచ్చును.

## అభ్యాసం

**1. ఇవ్వబడిన ప్రత్యామ్నాయాలలో సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) లియోనార్డో ద వించీ అను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇటాలియన్ చిత్రకారుడు చిత్రించిన .............. అను చిత్రం లువ్ర వస్తుప్రదర్శన శాలలో పొందుపరచబడి ఉన్నది.

(అ) నెపోలియన్ (బ) మోనాలిసా
(క) హాన్స్ స్లోవన్ (డ) రెండవ జార్జ్

(2) కోల్‌కతాలోని ...................... అనునది భారతదేశంలోని మొదటి వస్తుప్రదర్శన శాల.

(అ) గవర్నమెంట్ మ్యూజియం
(బ) జాతీయ వస్తుప్రదర్శనశాల
(క) ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుప్రదర్శన శాల
(డ) భారతీయ వస్తుప్రదర్శన శాల

**(బ) కింది వానిలో తప్పు జతను సరిచేసి మరల రాయండి.**

(1) మహారాజు సయాజీరావు విశ్వవిద్యాలయం - ఢిల్లీ
(2) బనారస్ హిందూ విశ్వవిద్యాలయం - వారాణసీ
(3) అలిగఢ్ ముస్లిమ్ యునివర్సిటీ - అలిగఢ్
(4) శివాజీ విశ్వవిద్యాలయం - గ్వాలియర్

**2. కింది వాక్యాలను సరియైన కారణాలతో స్పష్టం చేయండి.**

(1) అభిలేఖాగారాలు మరియు గ్రంథాలయాలు నియతకాలికలు మరియు ఇతర ప్రచురణలను ముద్రిస్తాయి.

(2) వివిధ విషయాలలోని కృత్యముల కొరకు ప్రశిక్షణ అవసరముంటుంది.


**3. టిప్పణులు రాయండి.**

(1) స్థల కోశం (2) విశ్వకోశం (విజ్ఞాన సర్వస్వం)
(3) సంజ్ఞాకోశం (4) సరస్వతీ మహల్ గ్రంథాలయం

**4. కింది ప్రశ్నలకు సవిస్తరంగా జవాబులు రాయండి.**

(1) గ్రంథాలయ నిర్వహణ ఎందుకు ముఖ్యమైనది?
(2) అభిలేఖాగారం యొక్క నిర్వహణలో ఏ పనులు ముఖ్యమైనవి.

**5. కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**




**ఉపక్రమం**

అంతర్జాలం సహాయంతో మహారాష్ట్రలోని ముఖ్యమైన గ్రంథాలయాల వివరాలు సేకరించండి. మీ పరిసరాలలోని గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి కార్యాచరణ పద్ధతిని అర్థం చేసుకోండి.

5AHDFQ

# రాజనీతి శాస్త్రం

## విషయ సూచిక

### సంవిధాన ప్రస్థానం


| క్ర.సం. | పాఠము పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | సంవిధాన ప్రస్థానం...................................... | 69 |
| 2. | ఎన్నికల ప్రక్రియ........................................ | 75 |
| 3. | రాజకీయ పార్టీలు ...................................... | 82 |
| 4. | సామాజిక మరియు రాజకీయ ఉద్యమాలు.......... | 91 |
| 5. | భారతదేశ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్ళు .... | 97 |

# సామర్థ్యాల వివరణ

| క్ర.సం. | విభాగం | సామర్థ్యాలు |
|---|---|---|
| 1. | సంవిధాన ప్రస్థానం | ■ సంవిధానం వలన భారతదేశంలో ప్రజాస్వామ్యం దృఢపడిందని తెలుసుకొనుట.<br>■ సంవిధాన ప్రస్థానం సామాజిక పరివర్తన దిశగా జరుగుచున్నదని చెప్పగలుగుట. |
| 2. | ఎన్నికల ప్రక్రియ | ■ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యతను తెలుసుకొనుట.<br>■ ఎన్నికలలో ప్రతి ఓటరు ఓటువేయడమనేది సంవిధాన పరమైన బాధ్యత అనే జ్ఞానాన్ని పెంపొందించుకొనుట.<br>■ ఎన్నికల ప్రక్రియలో ప్రజల పాత్ర ముఖ్యమైనదని గుర్తించుట.<br>■ ఎన్నికల ప్రక్రియ యొక్క సమాచారాన్ని పొందడం కోసం వీడియో క్లిప్స్‌ల సహాయాన్ని తీసుకొనుట.<br>■ నియోజకవర్గ మానచిత్ర పటంలో తన నియోజక వర్గమును వెతుకుట/లోకసభ నియోజక వర్గమును వెతుకుట/గుర్తించుట. |
| 3. | రాజకీయ పార్టీలు (జాతీయ) | ■ రాజకీయ పార్టీల బాధ్యతలు మరియు పనులను తెలుసుకొనుట.<br>■ కొత్తగా ఏర్పడుతున్న పార్టీలకు గల కారణాలను తెలుసుకొనుట.<br>■ భారతదేశంలోని జాతీయ పార్టీల విధానాలను పోల్చి సారాంశమును తెలియపర్చుట.<br>■ రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలను సేకరించి పట్టికను తయారుచేయుట. |
| 4. | రాజకీయ పార్టీలు (ప్రాంతీయ) | ■ మహారాష్ట్రలోని ప్రాంతీయ పార్టీల సిద్ధాంతాలను, పనులను తెలుసుకొనుట.<br>■ ఏదేని ఒక పార్టీ నాయకులు, వారి సమావేశాలకు సంబంధించిన వార్తలను ప్రోగుచేయుట.<br>■ ప్రాంతీయ పార్టీలు ఎందుకు బలపడుతున్నాయి దీనిపై చర్చించుట. |
| 5. | సామాజిక మరియు రాజకీయ ఉద్యమాలు | ■ సామాజిక మరియు రాజకీయ ఉద్యమాల అర్థాన్ని తెలుసుకొనుట.<br>■ సామాజిక ఉద్యమాలు ప్రజాచైతన్యం కోసం ఎలాంటి మార్గాలను అవలంబించునో గుర్తించగలుగుట.<br>■ మహిళలు మరియు ఇతర బలహీన వర్గాల సాధికారత యొక్క అర్థాన్ని చెప్పగలుగుట.<br>■ రైతు మరియు కార్మికుల కోర్కెలను వివరంగా తెలుసుకొనుట.<br>■ విద్యార్థుల ఉద్యమాలకు సంబంధించిన వార్తలను వార్తాపత్రికల నుండి సేకరించుట. |
| 6. | భారతదేశం ముందున్న సవాళ్ళు | ■ 'భిన్నత్వంలో ఏకత్వం' అర్థాన్ని చెప్పగలుగుట.<br>■ భారతదేశంలో భిన్నత్వాన్ని ఆదరించు ప్రవర్తన పెంపొందించుకొనుట.<br>■ వివిధ సవాళ్ళను యదార్థ రూపంలో స్పష్ట పరచగలుగుట.<br>■ అంతర్గత సవాళ్ళను ఎలా ఎదుర్కొవాలని ఆలోచించగలుగుట. |

# 1. సంవిధాన ప్రస్థానం

రాజనీతి శాస్త్ర పాఠ్య పుస్తకంలో ఇప్పటి వరకు మనం స్థానిక పరిపాలనా సంస్థలు, భారతదేశ సంవిధానంలోని విలువలు, అందు నుండి వ్యక్తమగు తత్వజ్ఞానంతోబాటు సంవిధానం ఏర్పాటు చేసిన పరిపాలనా యంత్రాంగం మరియు అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశ స్థానం వంటి వాటి గురించి విస్తృత పునర్విమర్శ చేశాం. భారతదేశ సంవిధానం భారతదేశం సార్వభౌమ్య, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఏర్పడాలనే ఉద్దేశాన్ని ప్రతిపాదించింది. పౌరులకు న్యాయం లభించాలని, వారికి స్వేచ్ఛ నిరాటంకంగా ఉండాలని సంవిధానంలో అతి ముఖ్యమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. సామాజిక న్యాయం, సమానత్వం పై ఆధారపడిన ఒక ప్రగతి పథంలో పయనించు అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించుకొనుటకు ఒక సాధనంగా భారతదేశ సంవిధానాన్ని చూడటం జరుగుతుంది. భారతదేశంలో సంవిధానానుసారంగా దేశ పరిపాలన జరుపడం 26 జనవరి 1950 నుండి ప్రారంభమైంది. అప్పటి నుండి ఇప్పటి వరకు సంవిధానం ఆధారంగా ఏదైతే పరిపాలన జరిగిందో దాని నుండి భారతదేశంలో ప్రజాస్వామ్యం విస్తృతమవుతున్న స్వరూపం, భారతదేశం లోని రాజకీయ ప్రక్రియలో జరిగిన ముఖ్యమైన మార్పులు, సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించాలనే దృష్టితో లేవనెత్తిన అడుగులు, వంటి వాటి గురించి ప్రస్తుత అధ్యాయంలో మనం క్లుప్తంగా పునర్విమర్శ చేసుకుందాం. ఈ ఆశయం వాస్తవంగా మూడు అంశాలకు పరిమితమైంది. (1) ప్రజాస్వామ్యం (2) సామాజిక న్యాయం మరియు సమానత్వం (3) న్యాయవ్యవస్థ.

## ప్రజాస్వామ్యం

**రాజకీయ పరిపక్వత :** ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతి కేవలం నిర్మాణాత్మకంగా ఉంటే సరిపోదు. ఆ నిర్మాణం ఆధారంగా ప్రత్యక్ష వ్యవహారం జరిపినట్లయితేనే ప్రజాస్వామ్యం సమాజం యొక్క రాజకీయ జీవనపు ఒక అవిభాజ్య భాగం అవుతుంది. దానినను సరించి మన దేశంలోని ప్రజలకు ప్రత్యక్షంగా ప్రాతినిధ్యం కల్పించు పార్లమెంట్, రాష్ట్ర విధాన సభ మరియు స్థానిక పరిపాలనా సంస్థలు ఉన్నాయి. ప్రజల భాగస్వామ్యం, రాజకీయ పోటీని ఆలోచించినట్లయితే భారతదేశంలో ప్రజాస్వామ్యం పెద్ద పరిణామంలో విజయవంతమైందని గోచరిస్తుంది. నిర్దిష్ట కాలం తరువాత స్వేచ్ఛా మరియు న్యాయమైన వాతావరణంలో జరుపబడు ఎన్నికలు ఇది భారతదేశ ప్రజాస్వామిక విజయం. జనాభా, విస్తరణ ఈ రెండు విషయాలలో పెద్దదైన మన దేశంలో వివిధ స్థాయిల్లో ఎన్నికలు జరుపడం అనే విషయం సవాలుతో కూడినది. తరచుగా జరుపబడు ఎన్నికల వల్ల భారతదేశ ఓటరు యొక్క రాజకీయ చైతన్యం పరిపక్వత నొందడానికి సహాయపడింది. ఎన్నికల సందర్భంలో ముందుకు వచ్చే సార్వజనిక విధానాలు, సమస్యల విషయంలో భారతదేశ ఓటరు తన పాత్రను పోషిస్తున్నాడు. సమస్యల ప్రత్యమ్నాయాలను ఆలోచించి ఓటువేయు ఆచారం వృద్ధినొందింది.

**ఓటుహక్కు :** భారతదేశ సంవిధానం వయోజన ఓటు హక్కును కల్పించింది. దానిననుసరించి ఓటు హక్కు అధికారం నిజంగా విస్తృతమైంది. ఓటుహక్కును సంకుచిత పరుచు స్వాతంత్రపూర్వకాలంలో అమలులోనున్న అన్ని ఏర్పాట్లను రద్దుచేసి స్వతంత్ర భారతదేశంలోని స్త్రీ-పురుషులకు 21 సంవత్సరముల వయస్సు నిబంధనను నిర్ణయించి సంవిధానం ఓటు హక్కును కల్పించింది. అది ఇంకా విస్తృతం చేస్తూ ఓటరు వయస్సు 21 నుండి 18 సంవత్సరముల వరకు తెచ్చింది. స్వతంత్ర భారతదేశంలోని నవ యువక వర్గానికి దీనివల్ల వాస్తవంగా రాజకీయ అవకాశం లభించింది. ఈ విధంగా ప్రజాస్వామ్య వ్యాప్తిని పెంచే మార్పుల వలన భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అన్నింటికంటే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భావింపబడుతుంది. ఇంత మంది ఓటర్ల సంఖ్య ఇతర ఏదేశ ప్రజాస్వామ్యంలో అగుపించదు. ఈ మార్పు కేవలం సంఖ్యాపరంగా కాకుండా అది గుణాత్మకంగా కూడా కలదు. అనేక రాజకీయ పార్టీలు ఈ యువ ఓటర్ల మద్దతు వలన అధికార పోటీలోకి దిగుతారు. దీనివల్ల భారతదేశంలో రాజకీయ పోటీ యొక్క స్వరూపం కూడా

మారిపోయింది. ప్రజల అభీష్టం - ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించాలనే ఉద్దేశంతో నేడు అనేక పార్టీలు ఈ పోటీలో కనిపిస్తున్నాయి.

**ప్రజాస్వామ్య వికేంద్రీకరణ :** అధికార వికేంద్రీకరణ అనేది ప్రజాస్వామ్య మౌలికాంశం. కేంద్రీకరణ వల్ల అధికార దుర్వినియోగాన్ని ఏవిధంగా అరికట్టవచ్చో, అదే విధంగా సామాన్య ప్రజలకు అధికారంలో భాగస్వాములగుటకు అవకాశాలు కూడా లభిస్తాయి. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విషయంలో సంవిధానంలోని ఆదేశిక సూత్రాలలో తగిన నిబంధనలు ఉన్నాయి. స్థానిక స్థాయిలోని పరిపాలనా సంస్థలకు తగినన్ని అధికారాలు ఇస్తూ వాటి ద్వారా నిజమైన ప్రజాస్వామ్యం ప్రత్యక్షంగా తీసుకువచ్చే ప్రయత్నం చేయాలనేటువంటి స్వరూపం గల ఆదేశిక సూత్రాలు కలవు. వాటి ననుసరించి స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు చాలా ప్రయత్నం జరిగింది. వాటిలో అన్నింటి కంటె పెద్ద ప్రయత్నం అనగా 73, 74వ సంవిధాన సవరణలు. ఈ సవరణల మూలంగా స్థానిక పరిపాలనా సంస్థలకు సంవిధానం యొక్క అనుమతి మాత్రం లభించింది. కాని దానికంటే చాలా ఎక్కువగా వాటి అధికారాలలో పెరుగుదల జరిగింది.

**కింది మార్పులు ఎందువల్ల జరిగాయో చెప్పగలవా?**

- దేశ పరిపాలనలో మహిళల భాగస్వామ్యం పెరగాలని వారి కోసం రిజర్వేషన్ స్థానాలను కేటాయించడమైనది.
- సమాజంలోని బలహీన వర్గాలు అధికారంలో భాగస్వాములవుతూ ఉండాలని వారి కోసం రిజర్వేషన్ స్థానాలను కేటాయించడమైనది.
- రాష్ట్ర ఎన్నికల కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.
- సంవిధానంపై 11,12 వంటి రెండు నూతన ఉప భాగాలు (అనుబంధాలు) అదనంగా వచ్చి చేరాయి.

**సమాచార హక్కు (R.T.I.2005) :** ప్రజాస్వామ్యంలో పౌరుల సాధికారత అనేక మార్గాలలో జరగాలి. పౌరులకు భాగస్వాములగు అవకాశం కల్పిస్తున్నపుడే వారితో జరిగే ప్రభుత్వ సంభాషణలు (చర్చలు) పెరగాలి. ప్రభుత్వం -పౌరుల మధ్య ఎంత అంతరం తక్కువో అంత సంభాషణలు ఎక్కువ, ఆ పరిమాణంలో ప్రజాస్వామ్య ప్రక్రియ పెంపొందుతూ బలోపేతమవుతుంది. వారిలో పరస్పర విశ్వాసం పెరగడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందో పౌరులకు అర్థం కావాలి. పారదర్శకత, జవాబుదారీతనం ఇవి సుపరిపాలన యొక్క రెండు విశిష్టతలను ప్రత్యక్షంగా తీసుకురావడానికి భారతదేశ పౌరులకు సమాచార హక్కును కల్పించడం జరిగింది. సమాచార హక్కు వల్ల ప్రభుత్వ వ్యవహారాలలోని గోప్యత తగ్గిపోయింది. ప్రభుత్వ వ్యవహారాలు ఎక్కువ బాహాటం, పారదర్శం కావడానికి దోహదపడినవి.

క్రీ. శ. 2000 తర్వాత కాలంలో పౌరుల కోసం సంస్కరణలు చేస్తున్నపుడు అవి వారి హక్కుగా భావించి సంస్కరణలు చేయుట దిశగా మొగ్గు చూపుట పెరిగింది. దానిననుసరించి సమాచారం, విద్య, ఆహార-భద్రత హక్కులు భారతీయులకు లభించాయి. ఈ హక్కుల వలన భారతదేశంలో ప్రజాస్వామ్యం నిశ్చయముగా బలోపతమయింది.



**మీకు తెలుసా?**

**హక్కుల ఆధారిత దృష్టికోణం (Rights based approach) :** స్వాతంత్ర్యానంతర కొన్ని దశాబ్దాలలో భారతదేశ ప్రజాస్వామ్యీకరణ కొరకు అనేక సంస్కరణలు జరిగాయి, వాటిలో పౌరులు ప్రయోజనార్థులు అనే దృష్టితో చూడబడ్డారు. గడిచిన కొన్ని దశాబ్దాల సంస్కరణలు మాత్రం అవి పౌరుల హక్కులు అనే దృక్పథం నుండి జరుగుతున్నాయి.

ఈ విధమైన దృక్పథం మూలంగా ప్రభుత్వం మరియు పౌరుల సంబంధాలలో ఏ విధమైన మార్పులు జరుగగలవని మీకు అనిపిస్తుంది?

**చర్చించండి.**

భారతదేశ పౌరులకు ఉద్యోగాలు లభించే హక్కు ఉండాలి అని మీకు అనిపిస్తుందా?

అందరికి ఆశ్రయం పొందు హక్కు లభించినట్లయితే మన దేశంలోని ప్రజాస్వామ్యం పై దాని పరిణామం ఏ విధంగా ఉంటుందో అని మీకు అనిపిస్తుందా ?

## సామాజిక న్యాయం, సమానత్వం

సామాజిక న్యాయం, సమానత్వం అనేవి మన సంవిధాన ఉద్దేశాలు. ఈ రెండు విలువలపై ఆధారపడిన ఒక నూతన సమాజాన్ని నిర్మించుట అనేది మన ధ్యేయం. సంవిధానం

ఆ దిశలో ప్రయాణించు మార్గాన్ని స్పష్టం చేసింది. ఆ దిశగా మన ప్రస్థానం కూడా జరుగుతూవుంది.

సామాజిక న్యాయం స్థాపించడమంటే సామాజిక అంశాల వల్ల వ్యక్తులపై అన్యాయం జరుగుతుంటే దానిని దూరం చేయడం, వ్యక్తిగా అందరి హోదా సమానంగా ఉంటుందని పట్టుపట్టుట. జాతి, మతం, భాష, లింగ, జన్మస్థానం, కులం, సంపత్తి వంటి వాటి ఆధారంగా గొప్పవాళ్ళు తక్కువ వాళ్ళు అనే వివక్షతను చూపకూడదు. అందరికి అభివృద్ధినొందు సమాన అవకాశాలను కల్పించాలనేది న్యాయం మరియు సమానత్వం యొక్క ఉద్దేశం.

సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించుట కొరకు సమాజంలో అన్ని స్థాయిల్లో ప్రయత్నం చేయవలసి ఉంటుంది, అయినప్పటికి ప్రభుత్వ విధానాలకు, ఇతర ప్రయత్నాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. ప్రజాస్వామ్యం మరింత విపులం కావటానికి అన్ని సామాజిక వర్గాలు ముఖ్య స్రవంతిలోకి రావలసి ఉంటుంది. ప్రజాస్వామ్యం ఇది అన్ని సమాజవర్గాలను కలుపుకొని వెళ్ళు ప్రక్రియ. అదే విధంగా సమగ్ర ప్రజాస్వామ్యం వల్ల సమాజంలోని ఘర్షణలు తగ్గుతాయి. వీటన్నింటిని దృష్టిలోనుంచుకొని మన దేశంలో ఏయే ప్రయత్నాలు జరిగాయో చూద్దాం.

**రిజర్వేషన్ విధానం:** ప్రజా సమూహం లేదా సామాజిక వర్గం విద్య, ఉద్యోగ అవకాశాల నుండి సుదీర్ఘ కాలం వరకు వంచింపబడ్డారో అటువంటి సామాజిక వర్గాల కోసం రిజర్వేషన్ విధానాన్ని స్వీకరించడమైనది. దానిననుసరించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారి కోసం విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో కొన్ని స్థానాలకై రిజర్వేషన్లు కల్పించబడును. అదే విధంగా ఇతర వెనుకబడిన తరగతుల వారి కోసం రిజర్వేషన్ స్థానాల ఏర్పాట్లు ఉన్నాయి.

**షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారిపై జరుగు అత్యాచారం నుండి రక్షణ కల్పించు చట్టం :**

సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించాలనే దృష్టితో ఒక ముఖ్యమైన చట్టాన్ని రూపొందించడం జరిగింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వ్యక్తులపై ఏ విధమైన అన్యాయం జరపడాన్ని కూడా ఈ చట్టం ద్వారా నిరోధించబడినది. ఒకవేళ అత్యాచారం జరిగినచో శిక్షించుటకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది.



**చేసి చూడండి.**

పై చట్టం లోని నిబంధనలను చదవండి. ఉపాధ్యాయుల సహాయంతో వాటిని అర్థం చేసుకోండి. అత్యాచారాలు జరగరాదు అందుకు ఎలాంటి ప్రయత్నాల అవసరముంటుంది?

**అల్పసంఖ్యాకుల విషయంలో ఏర్పాట్లు :** భారతదేశ సంవిధానం అల్పసంఖ్యాకులకు రక్షణ కల్పించుటకై అనేక ఏర్పాట్లు చేసింది. అల్ప సంఖ్యాకులకు విద్య, ఉద్యోగ అవకాశాలు లభించుట కొరకు ప్రభుత్వం అనేక ప్రణాళికలను అమలు చేసింది. భారతదేశ సంవిధానం జాతి, మతం, కులం, భాష, ప్రాంతం మొదలగు అంశాల ఆధారంగా వివక్షత చూపుటను నిషేధించింది. అల్ప సంఖ్యాకులకు సంబంధించిన విషయం ఇది విస్తృతమైన ఏర్పాటు కావడం వల్ల సమానత్వపు హక్కు, స్వాతంత్ర్యపు హక్కు, పీడనాన్ని నిరోధించు హక్కు, సాంస్కృతిక విద్యా విషయక హక్కుల వల్ల అల్పసంఖ్యాకులకు ప్రాథమిక స్వరూప రక్షణ లభించింది.

**మహిళా సంబంధ చట్టాలు - ప్రాతినిధ్యానికి సంబంధించిన ఏర్పాట్లు :** స్వాతంత్ర్యోత్తర కాలం నుండి మహిళల సాధికారత ప్రయత్నాలు మొదలయ్యాయి. మహిళలలో నిరక్షరాస్యత దూరం చేయడం, వారు అభివృద్ధి నొందుటకు పూర్తి అవకాశాలను కల్పించుట కొరకై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళల సమస్యలను గుర్తించి కొన్ని విధానాలను రూపొందించడం జరిగింది.

తండ్రి, భర్త ఆస్తిలో మహిళలకు సమాన వాటా, వరకట్న నిషేధ చట్టం, లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించు చట్టం, గృహ హింస నిషేధ చట్టం వంటి కొన్ని ముఖ్యమైన ఏర్పాట్లతో మహిళలు వారి స్వేచ్ఛను సంరక్షించుకొనుటకు, తమ అభివృద్ధిని సాధించుకొనుటకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం జరిగింది.

మన దేశంలో ప్రారంభం నుండి రాజకీయం, రాజకీయ సంస్థలలో స్త్రీ ప్రాతినిధ్యం తక్కువ. ప్రపంచంలోని అనేక దేశాలు

మహిళల ప్రాతినిధ్యం పెంచటానికి ప్రయత్నం చేశాయి. భారతదేశంలో కూడా అదే దృష్టితో మార్పులు జరుగుతూ ఉన్నాయి. 73వ, 74వ సంవిధాన సవరణతో స్థానిక పరిపాలనా సంస్థల్లో 33% స్థానాలు మహిళల కోసం రిజర్వు(ఆరక్షితం) చేయబడ్డాయి. ఆ తరువాత దీని పరిమాణం మహారాష్ట్రతో పాటు అనేక రాష్ట్రాలలో 50% వరకు పెంచడం జరిగింది. మహిళల కోసం జాతీయ మహిళా కమీషన్ స్థాపించబడింది. రాష్ట్రాలలో కూడ రాష్ట్ర మహిళా కమీషన్ కలదు.

గృహ హింస నుంచి మహిళలకు సంరక్షణ నిచ్చే చట్టం అనునది ప్రజాస్వామీకరణానికి పుష్టినిచ్చే ముఖ్యమైన అడుగు. స్త్రీల ప్రతిష్ఠ, ఆత్మగౌరవం కాపాడే అవసరాన్ని ఈ చట్టం కలుగజేసింది. సంప్రదాయ అధికారం, రాచరికాన్ని తిరస్కరించే ఈ నిర్ణయంతో భారతదేశ ప్రజాస్వామ్య ప్రాముఖ్యత పెరిగింది, అందులో చేర్చిన అంశాలు అర్థవంతం చేశాయి.



**చేసి చూడండి.**

### లోకసభలో మహిళల ప్రాతినిధ్యం

| క్ర. సం | సంవత్సరం | మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య | మహిళా పార్లమెంట్ సభ్యుల శాతం |
|---|---|---|---|
| 1. | 1951–52 | 22 | 4.50% |
| 2. | 1957 | 22 | 4.45% |
| 3. | 1962 | 31 | 6.28% |
| 4. | 1967 | 29 | 5.58% |
| 5. | 1971 | 28 | 5.41% |
| 6. | 1977 | 19 | 3.51% |
| 7. | 1980 | 28 | 5.29% |
| 8. | 1984 | 43 | 7.95% |
| 9. | 1989 | 29 | 5.48% |
| 10. | 1991 | 39 | 7.30% |
| 11. | 1996 | 40 | 7.37% |
| 12. | 1998 | 43 | 7.92% |
| 13. | 1999 | 49 | 9.02% |
| 14. | 2004 | 45 | 8.29% |
| 15. | 2009 | 59 | 10.87% |
| 16. | 2014 | 66 | 12.15% |

పక్కనున్న పట్టికను జాగ్రత్తగా చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

- అన్నింటిలో అత్యల్ప మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య ఏ సంవత్సరం ఎన్నికల్లో కనిపిస్తుంది?
- అత్యధిక మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య ఏ సంవత్సరం ఎన్నికల్లో కనిపించును?
- పట్టికలోని సమాచారం ఆధారంగా లోకసభ ఎన్నికల్లో మహిళా పార్లమెంట్ సభ్యులు (1951-2014) (వృత్త చిత్రం Pie Chart)/ కమ్మీ రేఖా చిత్రం (Bar Chart)ను తయారు చేయండి.

**మీకేమనిపిస్తుంది?**

సార్వజనిక జీవనంలో మహిళలను తక్కువ చేసి చూడటం (visibility) జరిగింది. కుటుంబ నిర్మాణం, సామాజిక పరిసరాలు, ఆర్థిక రంగాలు, రాజకీయ అవకాశాలు అత్యధికంగా తెరువబడడం చేత మహిళలకు నిర్ణయాత్మక ప్రక్రియల్లో పాల్గొని మొత్తం దేశ పరిపాలనలో మరోదిశ నిచ్చుటకు అవకాశం లభించును. దీని కోసం ప్రాతినిధ్య సంస్థల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి.

## న్యాయస్థానాల పాత్ర

ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయు ప్రక్రియలో, సామాజిక న్యాయం సమానత్వం వంటి ఉద్దేశాల దిశగా దేశ ప్రగతిని సాధించుటకు భారతదేశంలోని న్యాయస్థానాల పాత్ర చాలా ముఖ్యమైనది. న్యాయస్థానాలు సంవిధానంలోని ఏర్పాట్ల అర్థాన్ని వివరిస్తూ సంవిధానంలోని మూలభూత ఉద్దేశాలు, సంవిధానకారుల ఉద్దేశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ సందర్భంలో కోర్టుల యొక్క తోడ్పాటు మనం కింది

అంశాల ఆధారంగా అర్థం చేసుకుందాం.

**1. సంవిధానం యొక్క ప్రాథమిక నిర్మాణం:** సంవిధానం స్రవంతి వంటిది. ఒక సజీవ దస్తావేజు మాదిరిగా (living document) దాని స్వరూపం ఉంటుంది. పరిస్థితులననుసరించి సంవిధానంలో సవరణలు చేయవలసి ఉంటుంది. అలాంటి అధికారం వాస్తవంగా పార్లమెంట్‌కు ఉంది. పార్లమెంట్ యొక్క ఈ అధికారాన్ని సమ్మతిస్తూ కోర్టు సంవిధానానికి దాని ఈ అధికారంపై గల పరిమితులను తెలియజేసింది. సంవిధానంలో సవరణలు చేస్తున్నప్పుడు సంవిధానం యొక్క ప్రాథమిక నిర్మాణానికి (Basic structure of the Constitution) పార్లమెంట్ విఘాతం ఏర్పరచనీయకుండా ఉండే పాత్రను కోర్టు పోషించింది.

**ఇది కూడా తెలుసుకోండి !**

సంవిధాన ప్రాథమిక నిర్మాణంలో సాధారణంగా కింది ఏర్పాట్లు పొందుపరుచబడినవి.

- ప్రభుత్వం యొక్క గణతంత్ర, ప్రజాస్వామ్య స్వరూపం
- సంవిధానం యొక్క సమాఖ్య స్వరూపం
- దేశ ఐక్యతను, సమైక్యతను పెంపొందించుట
- దేశ సార్వభౌమత్వం
- లౌకికత మరియు సంవిధానం యొక్క సర్వశ్రేష్ఠత

**2. న్యాయాలయ ముఖ్యమైన నిర్ణయాలు :** సంవిధానంలోని ప్రాథమిక హక్కుల ద్వారా పౌరులకు లభించిన రక్షణ మరింత అర్థవంతం చేయు దృష్టితో కోర్టులు అనేక తీర్పులు ఇచ్చాయి. కోర్టులు (న్యాయస్థానాలు) కొన్ని ముఖ్యమైన విషయాలపై వెల్లడించిన నిర్ణయాలలో పిల్లల హక్కులు, మానవ హక్కుల సంరక్షణ, మహిళల ప్రతిష్ఠ మరియు వారిని గౌరవించవలసిన అవసరం, వ్యక్తి స్వాతంత్ర్యం, ఆదివాసుల సాధికారత వంటి విషయాలను చేర్చవచ్చును. న్యాయస్థానం ఈ విషయాలపై వెలిబుచ్చిన నిర్ణయాలు భారతదేశంలోని రాజకీయ ప్రక్రియ పరిపక్వం కావడానికి దోహద పడింది.

**అర్థం చేసుకోండి! కొన్ని ముఖ్యమైనవి.**

ప్రజాస్వామ్యం కోసం సుపరిపాలన లేదా ఉత్తమ ప్రభుత్వ వ్యవహారాలు చేయు అవసరం ఉంటుంది. దాని కోసం కింది విశిష్టతలను పొందు పరచడం అవసరముంటుంది. సుపరిపాలన విశిష్టతలు ప్రజాస్వామ్యంలో తీసుకురావడానికి ఏమి చేయవలసి ఉంటుంది?

- జవాబుదారీతనం / బాధ్యత వహించు ప్రభుత్వం.
- ప్రభావవంతమైన మరియు కార్య దీక్షత గల ప్రభుత్వం.
- ప్రతిస్పందన నిచ్చు ప్రభుత్వం.
- పారదర్శక పరిపాలన
- న్యాయం, అందరిని కలుపుకోవటం ద్వారా అభివృద్ధి
- ప్రభుత్వ యంత్రాంగంలో, నిర్ణయ ప్రక్రియల్లో ప్రజల భాగస్వామ్యం.

**తెలుసుకోండి!**

అత్యున్నత న్యాయస్థానం ఇటీవలి కొన్ని సంవత్సరాలలో పై విషయాల గురించి ఏ నిర్ణయాలు వెలిబుచ్చిందో పరిశోధించి వాటిపై చర్చించండి.

భారతదేశంలో ప్రజాస్వామ్య సందర్భంలో సంవిధానం దానిపై ఆధారపడిన ప్రభుత్వం చేసిన ప్రస్థానం గురించి మనమిక్కడ పునర్విమర్శ చేసుకున్నాం. అనగా భారతదేశ సంవిధానం ముందు అనేక సవాళ్ళు కలవు. ప్రభుత్వ చట్టాల వల్ల, విధానాల వల్ల అన్ని సమస్యలు సమసిపోయాయని దీని అర్థం కాదు. నేడు కూడా మన ముందు అనేక నూతన సమస్యలు కలవు. అయినప్పటికి ప్రజాస్వామ్యానికి అవసరమైనటువంటి కనీస జనాధారణను సంతరించుకుంది.

రాబోవు పాఠంలో మనం భారతదేశంలోని ఎన్నికల ప్రక్రియ అను విషయానికి సంబంధించిన సమాచారం పొందుదాం.



## అభ్యాసం

**1. ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

1. మహారాష్ట్రలో స్థానిక పరిపాలన సంస్థలలో మహిళల కోసం ............... స్థానాలు కేటాయించడం జరిగింది.
   (అ) 25% (బ) 30%
   (క) 40% (డ) 50%

2. కింది వాటిలోని ఏ చట్టం ద్వారా మహిళలకు వారి స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనుటకు మరియు అభివృద్ధిని సాధించుటకు అనుకూల వాతావరణ ఏర్పాటు చేయబడింది?
   (అ) సమాచార హక్కు చట్టం
   (బ) వరకట్న నిషేధ చట్టం
   (క) ఆహార భద్రత చట్టం
   (డ) వీటిలో ఏదీ కాదు

3. ప్రజాస్వామ్య మౌలికాంశం అనగా.................
   (అ) వయోజన ఓటు హక్కు
   (బ) అధికార వికేంద్రీకరణ
   (క) రిజర్వేషన్ (ఆరక్షణ) విధానం
   (డ) న్యాయస్థానాల నిర్ణయం

**2. కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భావింపబడుతుంది.
(2) సమాచార హక్కు వల్ల ప్రభుత్వ పరిపాలనలో గోప్యత పెరిగింది.
(3) సంవిధాన స్వరూపం ఒక సజీవ దస్తావేజు మాదిరిగా ఉంటుంది.

**3. టిప్పణులు రాయండి.**

(1) అల్పసంఖ్యాకుల విషయంలో ఏర్పాట్లు
(2) ఆరక్షణ(రిజర్వు) స్థానాలకు సంబంధించిన ధోరణులు
(3) లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం

**4. కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) హక్కు ఆధారిత దృక్పథం
(2) సమాచార హక్కు

**5. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

(1) ఓటరు వయస్సు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు చేయడం వల్ల ఎలాంటి పరిణామం జరిగింది?
(2) సామాజిక న్యాయం స్థాపించడమంటే ఏమిటి?
(3) న్యాయస్థానం ఇచ్చిన ఏయే తీర్పుల వల్ల మహిళల గౌరవం, ప్రతిష్ఠ కాపాడటం జరిగింది?

**ఉపక్రమం**

(1) సమాచార హక్కు నుండి ఏ రకమైన సమాచారం సేకరించవచ్చును. ఉపాధ్యాయుల సహాయంతో దాని వివరాలు సేకరించండి.

(2) అల్ప సంఖ్యాక విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు, వసతులు కల్పిస్తుందో వాటి పట్టికను తయారుచేయండి.

(3) జాతీయ ఎన్నికల కమిషన్ యొక్క అధికారిక వెబ్‌సైట్‌ను (సంకేతస్థలాన్ని) సందర్శించి దాని గురించి అధిక సమాచారాన్ని సేకరించండి.

(4) మీ పరిసరాలలోని స్థానిక పరిపాలనా సంస్థలలో ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా ప్రతినిధులను కలుసుకొని వారితో ముఖాముఖి తీసుకోండి.

5B69HD

# 2. ఎన్నికల ప్రక్రియ

భారతదేశం ప్రజాస్వామ్య దిశగా సాగుతున్న ప్రస్థానంలో ఎన్నికల భాగం చాలా ఎక్కువగా ఉన్నది. ఎన్నికలు మరియు ప్రాతినిధ్యం ఇవి ప్రజాస్వామ్యానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన ప్రక్రియలు కావడం వల్ల ఎన్నికల మాధ్యమం ద్వారా ప్రజా ప్రతినిధులు ఎన్నుకోబడతారని మనకు తెలుసు. ఎన్నికల వల్ల అధికారం శాంతియుత మార్గంలో మారుతూ ఉంటుంది. వేర్వేరు పార్టీలకు పరిపాలన అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ విధానాలలో మార్పు జరుగుతుంది. సామాజిక జీవనం కూడా మారుతుంది. మనం ఏ ప్రతినిధులను ఎన్నుకొంటామో వారిలో కార్యక్షమత, ప్రామాణికత, విశ్వాసం, ప్రజాభిప్రాయాన్ని గౌరవించే గుణం ఉండాలనే భావన ఉంటుంది. ఏ ఎన్నికల ప్రక్రియ ద్వారా మనం వారిని ఎన్నుకుంటామో, ఆ ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా న్యాయబద్ధంగా, విశ్వసనీయంగా ఉండవలసి వస్తుంది. ఈ దృష్టితో భారతదేశ సంవిధానం ఎన్నికలు జరపడానికి ఒక స్వతంత్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

భారతదేశ ఎన్నికల కమిషన్(సంఘం) మరియు రాష్ట్ర స్థాయిలో గల రాష్ట్ర ఎన్నికల కమిషన్ మన దేశంలోని అన్ని ముఖ్యమైన ఎన్నికలను నిర్వహిస్తాయి. ఎన్నికల తేదీలు ప్రకటించడం నుండి ఎన్నికల ఫలితాలను వెల్లడించు వరకు అన్ని ఎన్నికల ప్రక్రియలు ఎన్నికల కమిషన్ యొక్క మార్గదర్శకత్వంలో మరియు నియంత్రణలో నిర్వహించబడతాయి. ఒక పెద్ద మరియు విస్తృతమైన ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికల ప్రక్రియ అనునది ఒక అవిభాజ్య భాగము.

**మీకు తెలుసా ?**

ప్రాతినిధ్యం అంటే ఏమిటి? ఆధునిక ప్రజాస్వామ్యం ఇది ప్రతినిధిత్వ ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలోని నిర్ణయ ప్రక్రియలో యావత్ ప్రజానీకాన్ని కలుపుకొని పోవడం సాధ్యం కాదు. వారిలో నుండి ప్రజల వారి తరపున కొంత మంది ప్రజలను దేశ పరిపాలన చేయుటకు ప్రతినిధులుగా ఎన్నుకొను పద్ధతి నిర్మాణమైంది. ప్రతినిధులు ప్రజలకు జవాబుదారులుగా ఉంటూ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ దేశ పరిపాలన గావించుటను ఆశించడం జరిగింది.

ప్రస్తుత పాఠంలో మనం ఎన్నికల కమీషన్ నిర్మాణం, పనులు, పాత్ర అర్థం చేసుకోబోతున్నాం. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సవరణలు అవసరం, వీటి గురించి కూడా మనం చర్చ చేయబోతున్నాం.

## ఎన్నికల కమీషన్

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ యొక్క కేంద్ర స్థానం అనగా ఎన్నికల కమీషన్. భారతదేశ సంవిధానం యొక్క ప్రకరణ 324తో ఈ స్వయం ప్రతిపత్తి గల యంత్రాంగంను నిర్మాణం చేసి అందులో ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇతర ఇద్దరు ఎన్నికల కమీషనర్‌లను నియమించడం జరిగింది.

ఎన్నికల కమీషనర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఎన్నికల కమీషన్ స్వేచ్ఛను కాపాడాలని ప్రధాన ఎన్నికల కమీషనర్‌ను సహజంగా లేక ఏదేని ఒక రాజకీయ కారణంతో పదవి నుండి తొలగించడం జరగదు. ఎన్నికల కమీషన్ ఖర్చుల కోసం స్వతంత్ర ఆర్థిక ఏర్పాటు ఉంటుంది.

**మీకు తెలుసా ?**



సుకుమార్ సేన్

స్వతంత్ర భారతదేశంలోని మొదటి ప్రధాన ఎన్నికల కమీషనర్‌గా సుకుమార్ సేన్ ఉండెను. 1921వ సంవత్సరంలో సేన్ బ్రిటిషు కాలంలోని భారతీయ పరిపాలనా సేవలో చేరాడు. తరువాత 1950లో ఎన్నికల కమీషన్ స్థాపన జరిగిన తరువాత అతనిని ఎన్నికల కమీషనర్ పదవిలో నియమించారు. విపరీత, ప్రతికూల, క్లిష్ట పరిస్థితుల్లో సేన్ మిక్కిలి చాకచక్యంతో కమీషన్ కార్యకలాపాలు నిర్వర్తించాడు.

ఎన్నికల కమీషన్ వద్ద స్వతంత్ర ఉద్యోగ సిబ్బంది లేదు. ఇతర పరిపాలనా విభాగాలలోని అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తుల సహాయంతో ఎన్నికల ప్రక్రియ నిర్వహింపబడుతుంది.

### ఎన్నికల కమీషన్ పనులు

**(1) ఓటర్ల జాబితా తయారుచేయుట :** 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన ప్రతి భారతీయ పౌరునకు ఓటు వేసే హక్కు కలదు. అది వినియోగించుకోవాలంటే అతని పేరు ఓటర్ల జాబితాలో నమోదయి ఉండాలి. ఓటర్ల జాబితాలు తయారు చేయడం, వాటిని నూతనీకరించడం, క్రొత్త ఓటర్లను నమోదు చేయడం మొదలగు పనులు ఎన్నికల కమీషన్ చేయును. ఓటర్లకు గుర్తింపు కార్డు ఇచ్చు అధికారం ఎన్నికల కమీషన్‌కు కలదు.



**మీకు తెలుసా?**

ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక ఓటరు జాగృతి కార్యక్రమం చేపట్టబడుతుంది. అందుకోసం జాతీయ ఓటరు దినోత్సవం జరపబడుతుంది.

**(2) ఎన్నికల సమయ సూచిక, సంపూర్ణ కార్యక్రమం నిర్ణయించుట.** ఎన్నికల యొక్క సంపూర్ణ కార్యనిర్వహణా బాధ్యత ఎన్నికల కమీషన్‌దే అయినందున ఏ రాష్ట్రంలో ఎప్పుడు, ఎన్నెన్ని దశలలో ఎన్నికలు జరపాలి అనేది ఎన్నికల కమీషన్ నిర్ణయిస్తుంది.

**(3) అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన :** ఎన్నికల తేదీలు ప్రకటించిన తరువాత వివిధ రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఎన్నికల కోసం నిలబెడతాయి. అదే విధంగా ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్ర అభ్యర్థులుగా కొంతమంది ఎన్నికల్లో పోటీ చేస్తారు. ఆ విధంగా ఏ పార్టీకి చెందని అభ్యర్థులతో సహా ఎన్నికల్లో పోటీపడుటకు ఇష్టపడు అభ్యర్థులందరు నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది, అందులో తమకు సంబంధించిన అన్ని వివరాలను తెలియపరచవలసి ఉంటుంది. ఈ నామినేషన్ పత్రాలను ఎన్నికల కమీషన్ జాగ్రత్తగా పరిశీలిస్తుంది. పాత్రులైన అభ్యర్థులకు ఎన్నికల్లో పోటీ చేయుటకు అనుమతినిస్తుంది.



**ఇలా ఎందుకు చేయవలసిఉంటుంది?**

- అభ్యర్థులకు కేవలం వయస్సు నిబంధన ఉన్నప్పటికి వారు ఇతర వివరాలు ఎన్నికల కమీషన్‌కు ఇవ్వడం ఎందుకు ముఖ్యమైనది.
- అభ్యర్థులు వారివద్దనున్న ఆస్తుల వివరాలను ఎన్నికల కమీషన్‌కు ఎందుకు సమర్పించవలసి ఉంటుంది?

**(4) రాజకీయ పార్టీలకు గుర్తింపునిచ్చుట:** మన దేశంలో బహుళ పార్టీ పద్ధతి కలదు. అదే విధంగా కొత్త కొత్త పార్టీలు ఏర్పడుతుంటాయి. పార్టీల మధ్య చీలికలు ఏర్పడి కొత్త పార్టీలు ఆవిర్భవిస్తాయి. అలాంటి అన్ని పార్టీలకు ఎన్నికల కమీషన్ యొక్క గుర్తింపు అవసరం. ఏదేని పార్టీ యొక్క గుర్తింపును రద్దు చేయు అధికారం కూడా ఎన్నికల కమీషన్‌కు ఉంటుంది. ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీలకు ఎన్నికల చిహ్నాలను కేటాయిస్తుంది.

**5) ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుట:** ఎన్నికలకు సంబంధించిన కొన్ని వివాదాలు ఏర్పడినట్లయితే వాటిని పరిష్కరించు బాధ్యత ఎన్నికల కమీషన్‌పై ఉంటుంది. దానిననుసరించి ఏదేని ఒక నియోజకవర్గంలో మళ్ళీ ఎన్నికలు జరపటం లేదా అభ్యర్థి అపాత్రతను ప్రకటించడం వంటి పనులను ఎన్నికల కమీషన్ చేస్తుంది.

**మీరు చెప్పగలరా?**

ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీలకు గుర్తింపు నివ్వటానికి ఎలాంటి ప్రమాణాలను పాటిస్తుంది?




**ఇలా ఎందుకు?**

- షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కోసం కొన్ని నియోజకవర్గాలు కేటాయించబడతాయి.
- అన్ని రాజకీయ పార్టీలకు రాజకీయ చిహ్నాలు ఉంటాయి.
- ఓటింగ్ సమయంలో, ఓట్ల లెక్కింపు చేయునప్పుడు రాజకీయ పార్టీల అధికారిక ప్రతినిధులు హాజరవుతారు.
- దూరదర్శన్, ఆకాశవాణి వంటి ప్రసార మాధ్యమాలలో తమ విజ్ఞప్తిని తెలుపుకొనుటకు గుర్తింపు గల అన్ని పార్టీలకు సమాన అవకాశాలు ఉంటాయి.

**నియోజక వర్గాల పునర్నిర్మాణం :** లోకసభలో మొత్తం సభ్యుల సంఖ్య 543. ఈ సభ్యులు ఎలా ఎన్నుకోబడతారు? ప్రతి సభ్యుడు ఒకే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. అనగా లోకసభలో 543 నియోజక వర్గాలు కలవు. ఈ నియోజక వర్గాలను ఏర్పాటు చేయు పనులు పరిసీమ సమితి (Delimitation Commission) చేస్తుంది. ఎలాంటి ఒత్తిళ్ళకు లోనుకాకుండా ఈ యంత్రాంగం నిష్పక్షపాతంగా నియోజకవర్గాల పునర్నిర్మాణం చేపడుతుంది.

**తెలుసుకోండి?**

ఓటు వేయడం మన కర్తవ్యం మరియు బాధ్యత కూడా!




**కింది వాటిలో ఏ రెండు అంశాలు నియమావళిని భంగం చేయగలవని మీకు అనిపిస్తుంది?**

* అభ్యర్థుల నుండి గ్రామస్థులకు (ఓటర్లకు) గృహోపయోగ వస్తువుల పంపిణీ.
* గెలిపించినచో నీటి సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం.
* ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలుసుకోవడం, గెలిపించాలని విజ్ఞప్తి చేయడం.
* కుల మతాల పేరుతో వేడుకొని ఓటర్ల అండను పొందడం.

ఓటర్ల కొరకు ఎన్నికల నియమావళిలో నీవు ఏ నియమాలను పొందుపరుస్తావు?



**దృష్టిలో పెట్టుకో**

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో శ్యామ్ శరణ్ నేగి భారతదేశ మొదటి ఓటరుగా గుర్తింపబడ్డాడు. 25 అక్టోబర్ 1951వ రోజున జరుపబడిన లోకసభ ఎన్నికల్లో అతడు తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

### ఎన్నికల ప్రక్రియ

నియోజకవర్గ నిర్మాణం
↓
ఓటర్ల జాబితా నిశ్చయం
↓
అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలు, పరిశీలన
↓
ఎన్నికల ప్రచారం
↓
ప్రత్యక్ష ఓటింగ్
↓
ఓట్ల లెక్కింపు
↓
ఎన్నికల ఫలితాలు
↓
ఎన్నికలకు సంబంధించిన వివాదాలు పరిష్కరించుట

#### నియమావళి అనగా ఏమి?

భారతదేశంలో ఎన్నికలు అత్యధిక స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహించటానికి ఎన్నికల కమీషన్ స్వతంత్రంగా ఏ తరుణోపాయాలను అమలు పరచిందో అందులో నియమావళి (code of conduct)ని పొందుపరచడమైనది. గడిచిన కొన్ని దశాబ్దాల నుండి ఎన్నికల కమీషన్ తమ అధికారాలన్ని ఉపయోగించి ఎన్నికల్లోని అవకతవకలను నియంత్రించు ప్రయత్నం చేసింది. ఎన్నికల ముందు కొంత కాలం, ఎన్నికల సమయంలో ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ఓటర్లు ఎన్నికలకు సంబంధించిన ఏ విధమైన నియమాలను పాటించాలనేది నియమావళిలో స్పష్టం చేయడం జరిగింది. ఈ నియమాలను ప్రభుత్వం కూడా భంగం చేయలేదు. గడిచిన కొన్ని ఎన్నికల్లో నియమావళికి సంబంధించిన చర్యల వలన సామాన్య ఓటర్లు నిరాశకు గురయినట్లు కనిపిస్తుంది.

**స్వేచ్ఛాయుత-నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం ముందున్న సవాళ్ళు :** మన దేశ విస్తీర్ణము, ఓటర్ల సంఖ్యను దృష్టియందుంచుకొన్నచో ఎన్నికలు నిర్వహించడం అనేది మిక్కిలి సవాళ్ళతో కూడుకొనిన పని. ఎన్నికల కమీషన్‌కు చట్ట పరిధిలో ఉంటూనే ఈ సవాళ్ళను ఎదుర్కోవలసి ఉంటుంది. కొన్ని సవాళ్లను ఇక్కడ పేర్కొనడం జరిగింది. ఉదా:,

- ఎన్నికల్లో ఆర్థికపరమైన అవకతవకలు పెద్ద ఎత్తున జరుగుతూ ఉంటాయి. వాటిని అరికట్టటానికి ఎన్నికల కమీషన్‌కు అనేక నివారణోపాయాలు చేయవలసి ఉంటుంది.
- కొంత మంది అభ్యర్థులు నేర చరిత కలిగి ఉన్నను రాజకీయ పార్టీలు వారికి టికెట్ ఇస్తాయి మరియు వారు ఎన్నుకోబడతారు కూడా. అందువల్ల రాజకీయం నేరపూరితం అవడమే కాకుండా దానితో పాటు ఎన్నికల కమీషన్‌కు స్వేచ్ఛాయుత వాతావరణం ఏర్పాటు చేయుటకు అడ్డంకులు ఏర్పడతాయి.
- ఎన్నికల్లో జరుగు హింస కూడా ఒక పెద్ద సవాలు. ఎన్నికల సమయంలో జరుగుచున్న హింసా ప్రమాణము పెరుగుచున్నది. హింసను అరికట్టుటకు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వచ్చి ఎన్నికల కమీషన్‌కు సహాయపడాలి.



**మీకు తెలుసా ?**

మొదటి లోకసభ ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలు తయారు చేయు పని ఒక సవాలుగా ఉండేది. మన దేశంలో నిరక్షరాస్యుల ప్రమాణం ఎక్కువగా ఉండేది, దానివల్ల విశేషమైన ఓటు వేయు పద్ధతి ఉపయోగించ బడింది. ఓటింగ్ కోసం దాదాపు ఇరవై లక్షల ఓట్ల డబ్బాలు తయారు చేయబడ్డాయి. ఆ ఓట్ల డబ్బాలపై పార్టీల ఎన్నికల చిహ్నాలు అతికించబడ్డాయి. ఏ పార్టీకి ఓటు వేయాలో ఆ పార్టీ ఎన్నికల చిహ్నం గల డబ్బాలో ఓటరు తెల్ల కాగితాన్ని మడిచి వేయాలనే పద్ధతి నిర్ణయించబడింది. దాని వల్ల నిరక్షరాస్యులకు ఓటు వేయడం సాధ్యమయింది.

- రాజకీయాలపై మన కుటుంబ ప్రభావం ఉండటం కోసం బంధువులకే ఎన్నికల్లో అభ్యర్థిత్వాన్ని ఇచ్చే ప్రయత్నం చేయబడుతుంది. దాని వల్ల ప్రాతినిధ్య సంస్థల్లో కుటుంబ గుత్తాధిపత్యం నిర్మాణమవవచ్చు.

**ఆలోచించండి.**

- కుటుంబ పాలన వల్ల రాజకీయ పార్టీలకు ఎలాంటి నష్టం జరుగుతుంది?
- 'ఒక ఓటు, ఒక విలువ' దీని నుండి మీకు ఏమి అర్థం అవుతుంది?

**ఎన్నికల సంస్కరణలు :** ఎన్నికలనేవి నిరంతరంగా జరిగే ఒక ప్రక్రియ. ఎన్నికలపై ప్రజాస్వామ్య భవితవ్యం ఆధారపడి ఉంటుంది. సరియైన సంస్కరణలు చేసినచో ఎన్నికల ప్రక్రియ యొక్క విశ్వసనీయత పెరుగుతుంది. ఇక్కడ కొన్ని ఎన్నికల సంస్కరణలు సూచించబడినవి. వాని వలన ఏ పరిణామము కలుగుతుందని మీకు అనిపిస్తుంది?

- రాజకీయాలలో స్త్రీల ప్రాతినిధ్యం పెంచటానికి రాజకీయ పార్టీలు అభ్యర్థిత్వాన్ని ఇస్తున్నప్పుడు 50% మహిళా అభ్యర్థులకు ఇవ్వాలి మరియు వారిని గెలిపించే ప్రయత్నం చేయాలి.
- నేర చరిత్ర గల వ్యక్తులకు రాజకీయ పార్టీలు అభ్యర్థిత్వాన్ని ఇవ్వకూడదు. ఈ సందర్భంలో కోర్టులు ఇచ్చిన తీర్పులను తూచాతప్పక పాటించి తీరాలి.
- ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వం భరించాలి. దానివల్ల రాజకీయ పార్టీలు ఆర్థికపరమైన అవకతవకలు చేయలేరు, ఎన్నికల్లో డబ్బు దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు.
- ప్రజా ప్రతినిధిత్వపు చట్టాలను కూడ ఆ దృష్టితో మార్పు చేసి నేర చరిత్ర గల అభ్యర్థులు ఎన్నికల్లో పాల్గొనకుండా జాగ్రత్తవహించాలి.

### ఓట్ల పెట్టె నుండి ఇవియం యంత్రం వరకు ప్రస్థానం

స్వతంత్ర భారత దేశంలో మొదటి ఎన్నికలు 1951-52లో జరిగాయి. ఎన్నికల రాజకీయం మరియు దాని నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ రూపుదిద్దుకోవడం ఈ కాలంలో ప్రారంభమైంది. ప్రారంభంలోని అనేక ఎన్నికలలో ఓట్ల పెట్టెలు ఉపయోగించబడేవి. 1980 దశాబ్దం నుండి మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (EVM Machine) ఉపయోగించబడుతూ ఉంది. ఓటు వేయటానికి యంత్రాన్ని ఉపయోగించటం ప్రారంభం కావటం వల్ల అనేక అంశాలు సాధ్యమవుతూ వచ్చాయి. ఇవియం యంత్రం పై కనిపించు అభ్యర్థులలో ఎవరిపై కూడా





ఇష్టం లేకపోయినట్లయితే పైవాటిలోని ఎవరూ కాదు (None Of The Above-NOTA) అనే ప్రత్యామ్నాయాన్ని ఓటర్లకు ఇవ్వడం సాధ్యమయింది. దివ్యాంగులకు కూడా ఓటు వేయడం సులభమవుతూ వచ్చింది. పర్యావరణాన్ని రక్షించటానికి సహాయ పడింది. ప్రత్యేకించి చెట్లు నరకడం అరికట్టబడింది. అదే విధంగా ఎన్నికల ఫలితాలు త్వరగా వెలువడుతున్నాయి.

**ఇది కూడా తెలుసుకోండి.**

**సార్వత్రిక ఎన్నికలు** - ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగు లోకసభ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలు అని అంటారు.

**మధ్యంతర ఎన్నికలు** - ఎన్నుకోబడిన ప్రభుత్వం కాల పరిమితి ముగియక ముందే స్వల్ప మెజారిటీలోకి వెళ్ళిన లేదా సంకీర్ణ ప్రభుత్వం అయినట్లయితే లేదా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములైన పార్టీలు మద్దతు ఉపసంహరించుకొనినచో ప్రభుత్వ మెజారిటీ అంతమవుతుంది. ప్రత్యమ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం సాధ్యం కాని సమయంలో కాలపరిమితి ముగియక ముందే ఎన్నికలు జరపవలసి ఉంటుంది. ఇవి మధ్యంతర ఎన్నికలుగా గుర్తించబడతాయి.

**ఉప ఎన్నికలు** - విధాన సభ, లోకసభ, స్థానిక సంస్థల్లోని ఒక ప్రజాప్రతినిధి రాజీనామా చేసినా లేదా ఒక ప్రజాప్రతినిధి మరణించినా ఆ స్థానం ఖాళీ అవుతుంది. ఆ స్థానం కోసం మళ్ళీ ఎన్నికలు జరుపబడుతాయి, వాటిని ఉప ఎన్నికలు అని అంటారు.

**మీకు తెలుసా?**

8 అక్టోబర్ 2010 రోజున ఎన్నికల కమీషన్ నిపుణులతో కూడిన ఒక సమితిని స్థాపించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో ఓటర్లను పరిశీలన చేయు కాగితం VVPAT (Voter Verified Paper Audit Trail) సదుపాయం పొందుపరచాలని నిర్ధారించారు, దానికి అన్ని రాజకీయ పార్టీలు మద్ధతునిచ్చాయి. ఓటర్లు తాము వేసిన ఓటు సరియైన విధంగా రికార్డ్ అయిందా లేదా అనేది పరీక్షించు అనుకూలత లభించింది. ఎన్నికలలోని అవకతవకలను అరికట్టటానికి ఒక ముఖ్యమైన అడుగువేయడం జరిగింది.

ఈ పాఠంలో మనం ఎన్నికల ప్రక్రియలను అన్ని కోణాల నుండి పరిశీలించాం. రాబోవు పాఠంలో మనం భారతదేశంలోని రాజకీయ పార్టీల గురించిన అధ్యయనం చేయబోతున్నాం.

## అభ్యాసం

**1. ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

1. ఎన్నికల కమీషనర్ ను ............ నియమిస్తాడు.
   (అ) రాష్ట్రపతి (బ) ప్రధాన మంత్రి
   (క)లోకసభ స్పీకర్ (డ) ఉపరాష్ట్రపతి
2. స్వతంత్ర భారత దేశంలోని మొదటి ప్రధాన కమీషనర్‌గా ............ ను నియమించడం జరిగింది.
   (అ) డా. రాజేంద్రప్రసాద్ (బి) టి. ఎస్. శేషన్
   (క) సుకుమార్ సేన్ (డ) నీల సత్యనారాయణ
3. నియోజకవర్గాలను ఏర్పాటు చేయు పనులు ఎన్నికల కమీషన్ యొక్క ............ సమితి చేస్తుంది.
   (అ) ఎన్నిక (బ) పరిసీమ
   (క) ఓటింగ్ (డ) కాలనిర్ణయ

**2. కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) ఎన్నికల కమీషన్ ఎన్నికల సమయంలో నియమావళిని అమలు చేస్తుంది.

(2) ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఎన్నికల కమీషన్ ఏదేని ఒక నియోజకవర్గంలో మళ్ళీ ఎన్నికలు జరుపుతుంది.


(3) ఒక రాష్ట్రంలో ఎప్పుడు, ఎన్ని దశలలో ఎన్నికలు నిర్వహించాలనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

**3. టిప్పణులు రాయండి.**

(1) నియోజక వర్గాల పునర్నిర్మాణం

(2) ఓట్ల పెట్టె నుండి ఇవియం యంత్రం వరకు ప్రస్థానం.

4. కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.




5. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.

(1) ఎన్నికల కమీషన్ యొక్క పనులను స్పష్టం చేయండి.

(2) ఎన్నికల కమీషనర్ పదవికి సంబంధించిన అధిక సమాచారాన్ని రాయండి.

(3) ఎన్నికల నియమావళి అనగానేమి స్పష్టం చేయండి.

**ఉపక్రమం**

అభిరూప ఓటింగ్‌ప్రక్రియను (mock poll) పాఠశాలలో నిర్వహించి ఓటింగ్ ప్రక్రియను అర్థం చేసుకోండి.

5BF5J1

# 3. రాజకీయ పార్టీలు

క్రితం పాఠంలో మనం సంవిధానం యొక్క ప్రస్థానం, ఎన్నికల ప్రక్రియ స్వరూపం అర్థం చేసుకున్నాం. సామాన్య ప్రజలు, ప్రజాస్వామ్యం, ప్రతినిధిత్వం మరియు ఎన్నికలు వీటన్నింటిని కలుపునటువంటి అతి ముఖ్యమైన వారధి రాజకీయ పార్టీ. మనం రాజకీయాల గురించి ఏదైతే వింటామో, చదువుతామో అది చాలా పార్టీలకు సంబంధించినదై ఉంటుంది. రాజకీయ పార్టీల మనుగడ అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ఉంటుంది. క్లుప్తంగా ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ పార్టీలు అధికారం కోసం పోటీ పడతాయి. ప్రస్తుత పాఠంలో మనం భారతదేశంలోని రాజకీయ పార్టీల పద్ధతి గురించి తెలుసుకోబోతున్నాం.

మీ పాఠశాలలలో, పరిసరాలలో మీరు అనేక సముదాయాలు, సంస్థలు లేదా సంఘాలు ఏదో విధమైన పనికి సహాయపడటాన్ని చూసి ఉంటారు. సార్వజనిక సమస్యలను పరిష్కరించటానికి ఏదో ఒక సంఘం కూడా ముందుకు వస్తుంది. వివిధ ఉద్యమాల ఆందోళనల గురించి మీరు చదువుతారు. సమాజంలో ఏవిధంగా సముదాయాలు, సంస్థలు, ఉద్యమాలు క్రియాశీలకంగా ఉంటాయో అదే విధంగా రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీ పడటానికి ముందుకు వస్తుంటాయి అని దాని అర్థం. సమాజంలోని ఇతర సంస్థలు, సంఘాలు, రాజకీయ పార్టీలలో వ్యత్యాసం ఉంది. రాజకీయ పార్టీలు ఇవి కూడా సామాజిక సంస్థలే కాని వాటి ఉద్దేశాలు, పనితీరు మాత్రం వేరుగా ఉంటుంది. ఈ నేపధ్యంలో మనం ఇలా అనుకోవచ్చు, ఏమిటంటే రాజకీయ అధికారం పొందటానికి ఎప్పుడైతే ప్రజలు ఒకచోట చేరి ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములవుతారో అప్పుడు ఆ సంస్థలను 'రాజకీయ పార్టీలు' అని అంటారు. రాజకీయ పార్టీ అనగా ఎన్నికల్లో పోటీ పడి గెలవటానికి, ఆ తరువాత అధికారం పొందటానికి తమ పార్టీ యొక్క ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయు ప్రజా సమూహం.

రాజకీయ పార్టీల కొన్ని ముఖ్యమైన విశిష్టతలను మనం ఈ విధంగా చెప్పుకోవచ్చు.

**అధికారం పొందుట :** రాజకీయ పార్టీల ఉద్దేశం కేవలం ఎన్నికల మాధ్యమం ద్వారా అధికారం పొందుటయే ఉంటుంది. అందువల్ల అధికారం కోసం వివిధ రాజకీయ పార్టీలు ఒకరితోఒకరు నిరంతరం పోటీపడుతుంటారు. అలాంటి పోటీ పడటంలో అసమంజసమేమీ లేదు. కానీ పోటీ స్వరూపం ఆరోగ్యకరమైనదిగా ఉండాలి.

**ఆలోచనా సరళి ఆధారం :** ప్రతి రాజకీయ పార్టీ కొన్ని ధోరణులను, ఆలోచనలను ప్రోత్సహించేదిగా ఉంటుంది. సార్వజనిక సమస్యల విషయంలో పార్టీలది ఒక విశిష్టమైన పాత్ర ఉంటుంది. వీటన్నింటి సమ్మేళనం నుండి పార్టీ ఆలోచనాసరళి తయారవుతుంది. ఈ ఆలోచనా సరళి ఎవరికైతే సరియైనదిగా తోచుతుందో ఆ ప్రజలు ఆయా పార్టీలకు మద్దతునిస్తారు. పార్టీలకు ప్రజల యొక్క ఏ మద్దతు లభిస్తుందో, దానిని ఆ 'పార్టీ జనాదరణ' అని అంటారు. ఆధునిక కాలంలో అన్ని రాజకీయ పార్టీల ఆలోచనా సరళి ఒకే విధంగా కనిపిస్తుంది. అందువల్ల పార్టీల ఆలోచనా సరళి ఆధారంగా వ్యత్యాసాన్ని గుర్తించడం కఠినమయింది.

**పార్టీల కార్యక్రమాలు :** ఆలోచనా సరళి ప్రత్యక్షంగా అమలు చేయటానికి రాజకీయ పార్టీలు వాటిపై ఆధారపడిన కార్యక్రమాలను రూపొందిస్తాయి. అధికారంలోకి రావటంతోనే ఈ కార్యక్రమాలను అమలు చేస్తుంటాయి. అధికారంలోకి రాకపోయినప్పటికి కార్యక్రమాల ఆధారంగా ప్రజల మద్ధతు పొందటానికి రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తుంటాయి.

**ప్రభుత్వమును స్థాపించుట :** రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని స్థాపిస్తాయి. పరిపాలన చేస్తాయి. అనగా ఈ కార్యాలు ఎన్నికల్లో సంఖ్యాధిక్యతతో గెలిచిన పార్టీలు చేస్తుంటాయి. ఏ పార్టీలు సంఖ్యాధిక్యతతో గెలుపొందలేవో అవి ప్రతిపక్షాలుగా పని చేస్తాయి.

**ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధి :** రాజకీయ పార్టీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తాయి. ప్రజల కోరికలు, ఫిర్యాదులను ప్రభుత్వం వద్దకు చేరవేర్చు పని రాజకీయ పార్టీలు చేస్తే ప్రభుత్వం పార్టీల ద్వారా తమ ధోరణులు-కార్యక్రమాలకు మద్దతును పొందు ప్రయత్నం చేస్తుంది.

**వార్తా పత్రికలలోని ఈ వార్తల నుండి మీకు ఏమి అర్థమయిందో క్లుప్తంగా చెప్పండి.**

- అధికార పార్టీకి విరుద్ధంగా అన్ని ప్రతిపక్షాలు ముంబయిలో సమావేశమయ్యాయి. రైతుల సమస్యలను చేపడతారు!
- అధికార పార్టీ గ్రామీణ ప్రాంతాలలో సంభాషణ యాత్రలను నిర్వహించింది.

నీవు ప్రతిపక్ష నేతవు, ఆరోగ్య రంగంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేయలేదు, అది మీ పార్టీ దృష్టికి వచ్చిందనుకో ప్రతిపక్ష నేతగా నీవేమి చేయగలవు ?

**విచారించండి, రాయండి.**

మహాత్మా గాంధీ, వినోభాభావె, జయప్రకాష్ నారాయణ్ వీరు 'పార్టీ విహీన' ప్రజాస్వామ్య సంకల్పనను ప్రతిపాదించారు. ఆధునిక కాలంలో అలాంటి ప్రజాస్వామ్యాన్ని తీసుకరావలసి వస్తె ఏమి చేయవలసి ఉంటుంది ?

## భారతదేశంలో పార్టీల పద్ధతి యొక్క మారుతున్న స్వరూపం :

(1) స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ ఒక బలమైన పార్టీగా ఉండేది. కొన్ని సార్లు మినహాయిస్తే కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఈ పార్టీకి ఆధిక్యత ఉండేది. భారతదేశంలోని రాజకీయాలలో ఈ పార్టీకి పట్టు ఉండేది. అందువలన ఈ కాలంలోని పార్టీ పద్ధతిని 'ఒక బలమైన పార్టీ పద్ధతి' అని వర్ణించడం జరిగింది.

(2) ఒక బలమైన పార్టీ పద్ధతికి 1977లో సవాలు చేయడం జరిగింది. ఈ సవాలు కాంగ్రేసేతర పార్టీలన్నీ ఏకమై చేశాయి.

(3) 1989వ లోకసభ ఎన్నికల తరువాత రాజకీయాలలో ఒకే పార్టీ అధికారంలో ఉండే అంశం అంతమైంది. దాని తరువాత కాలంలో అనేక పార్టీలు ఒకటై సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచుటను ప్రారంభించాయి. సంకీర్ణ ప్రభుత్వ స్థాపన చేయు ప్రయోగం భారతీయ జనతా పార్టీ మరియు కాంగ్రెస్ ఈ రెండు పార్టీలు చేశాయి. సంకీర్ణ ప్రభుత్వం ద్వారా అస్థిరత నిర్మాణమవుతుందనే భావన మనదేశంలోని పార్టీ పద్ధతి తప్పుగా రుజువు చేసింది. సంకీర్ణ ప్రభుత్వమనే అంశం ఇప్పుడు భారతదేశ రాజకీయ వ్యవస్థలో స్థిరపడింది.



**మీకు తెలుసా ?**

- ఒకే రాజకీయ పార్టీ చేతిలో అధికారం దీర్ఘకాలం ఉన్నట్లయితే మరియు ఇతర ఏ పార్టీ కూడా రాజకీయాలలో ప్రభావవంతమైనదిగా లేకపోతే ఆ పార్టీ పద్ధతిని 'ఏక పక్ష పద్ధతి' అని అంటారు.
- రాజకీయాలలో రెండు రాజకీయ పార్టీలు ప్రభావవంతమైనవిగా ఉంటాయి, ఒకదాని తరువాత మరొకటి ఈ రెండు రాజకీయ పార్టీల చేతుల్లోకి అధికారం వెలుతుంది అప్పుడు ఆ ప్రభుత్వ పద్ధతి 'ద్విపక్ష పద్ధతి' అవుతుంది.
- అనేక రాజకీయ పార్టీలు అధికార పోటీలో పాల్గొంటాయి, అన్నింటికి తక్కువ-ఎక్కువ ప్రమాణంలో రాజకీయ బలం ఉంటుంది. అలాంటి పద్ధతి 'బహుళపార్టీ పద్ధతి' అని గుర్తించబడుతుంది.



**చేసి చూడండి.**

రాజకీయ పార్టీల యొక్క ప్రముఖమైన రెండు కూటములు ఇక్కడ ఇవ్వబడ్డాయి. అందులోని పార్టీలను (పక్షాలను) వెతకండి, వాటి పేర్లు రాయండి.

(1) జాతీయ ప్రజాస్వామ్య కూటమి (NDA)

(2) సంయుక్త పురోగామి కూటమి (UPA)

**ఇది కూడా తెలుసుకోండి.**

జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలని వేనిని అంటారు?

**జాతీయ పార్టీగా గుర్తింపు పొందటానికి ఎన్నికల కమీషన్ స్పష్టం చేసిన కింది లక్షణాలను పూర్తి చేయవలసి ఉంటుంది.**

అ) నాలుగు లేక అధిక రాష్ట్రాలలో లోకసభ లేదా విధాన సభ యొక్క గత ఎన్నికల్లో కనీసం 6% చట్టబద్ధమైన ఓట్లు లభించడం అవసరం. అదే విధంగా గత ఎన్నికల్లో ఏదేని రాష్ట్రం నుండి లేదా రాష్ట్రాల నుండి కనీసం నలుగురు సభ్యులు లోకసభకు ఎన్నుకోబడాలి.

లేదా

(బ) మొత్తం లోకసభ నియోజక వర్గాలలో కనీసం 2% నియోజక వర్గాల నుండి అదే విధంగా కనీసం మూడు రాష్ట్రాల నుండి అభ్యర్థులు ఎన్నుకోబడటం అవసరం.

**ప్రాంతీయ లేదా రాష్ట్ర స్థాయిలో పార్టీగా గుర్తింపు పొందాలంటే ఎన్నికల కమీషన్ కింది లక్షణాలను స్పష్టం చేసింది.**

(అ) లోకసభ లేదా విధానసభ యొక్క గత ఎన్నికల్లో కనీసం 6% ఓట్లు పొందడం, కనీసం ఇద్దరు సభ్యులు విధానసభకు ఎన్నుకోబడటం అవసరం.

లేదా

(బ) విధానసభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో కనీసం 3 % స్థానాలు లేదా కనీసం మూడు స్థానాలు పొందుట అవసరం.

భారతదేశంలోని కొన్ని ప్రముఖ రాజకీయ పార్టీల గురించి మనం పరిచయం చేసుకుందాం.

## జాతీయ పార్టీ

(సందర్భం : Election Commission of India, Notification No. 56/201/PPS-111, dated 13 December 2016)

**(1) భారత జాతీయ కాంగ్రెస్ :** 1885వ సంవత్సరంలో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగింది. స్థాపన సమయంలో కాంగ్రెస్ సర్వసమావేశక స్వరూపంలో జాతీయ స్వాతంత్ర్యం కోసం ప్రయత్నించు ఉద్యమంగా ఉండెను. అందువల్ల అందులో వివిధ ఆలోచనా సరళి గల సముదాయాలు ఒక చోటికి వచ్చాయి. స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ అన్నింటికంటె సమర్థవంతమైన పార్టీగా రూపు దాల్చింది. లౌకిక, సర్వతోముఖ వికాసం, బలహీన వర్గాల కోసం, అల్పసంఖ్యాక వర్గాల కోసం 'సమాన హక్కులు, విస్తృతమైన సమాజ సంక్షేమం' అనేవి ప్రారంభం నుండి ఈ పార్టీ ధోరణిగా ఉండెను. దానినసురించి ఈ పార్టీ అనేక కార్యక్రమాలు నిర్వహించింది. సామ్యవాద ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ శాంతి, సామాజిక సమానత్వం వంటి వాటిపై ఈ పార్టీకి విశ్వాసం కలదు.

**(2) భారతీయ కమ్యునిష్టు పార్టీ :** మార్క్సువాదీ సిద్ధాంతాలపై రూపొందిన ఈ పార్టీ స్థాపన 1925 సంవత్సరం లో జరిగింది. ఇది భారతదేశం లోని ఒక పురాతనమైన పార్టీ. కూలీలు, శ్రామిక వర్గం, కార్మిక వర్గాల సంక్షేమం కోసం ఈ పార్టీ పని చేస్తుంది. ఈ పార్టీ పెట్టుబడిదారీ విధానానికి విరుద్ధం.

రమారమి 1962లో చైనా, సోవియెట్ యూనియన్ ఈ రెండు సామ్యవాద దేశాలలోకెల్ల ఎవరి నాయకత్వం స్వీకరించాలి అను దానిపై ఈ పార్టీ నాయకుల మధ్య సిద్ధాంతపరమైన అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి. భారతీయ కమ్యునిష్టు పార్టీలో చీలిక వచ్చింది. దాని నుంచి భారతీయ కమ్యునిష్టు పార్టీ (మార్క్సువాది) అనే పార్టీ స్థాపించబడింది.

**(3) భారతీయ జనతా పార్టీ :** భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో ఒక ముఖ్యమైన పార్టీ.

భారతీయ జన సంఘ్ అనే పార్టీ 1951లో స్థాపించబడింది. 1977లో స్థాపించబడిన జనతా పార్టీలో భారతీయ జనసంఘ్ విలీనమయింది కాని జనతాపార్టి యొక్క ఈ స్వరూపం చాలా కాలం నిలవలేదు. పార్టీ చీలిపోయింది, దానిలోని భారతీయ జనసంఘ్ భారతీయ జనతా పార్టీ అనే పేరుతో 1980లో కొత్త పార్టీని స్థాపించింది. ప్రాచీన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించుకోవాలనేది ఈ పార్టీ పాత్ర. ఆర్థిక సంస్కరణలకు ఈ పార్టీ ప్రాధాన్యత నిచ్చింది.

**(4) భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) :** సామ్యవాదం, ధర్మనిరపేక్షత, ప్రజాస్వామ్యం వంటి వాటిని ఈ పార్టీ ప్రోత్సహిస్తుంది. సామ్రాజ్యవాదానికి ఈ పార్టీ విరోధం. కార్మికుల, రైతుల, రైతు కూలీల వంటి వారి ప్రయోజనాలను కాపాడటం అనునది ఈ పార్టీ విధానం.

**(5) బహుజన్ సమాజ్ పార్టీ :** బహుజన్ సమాజ్ పార్టీ ఇది సామ్యవాద సిద్ధాంతాల పార్టీ. బహుజనుల శ్రేయస్సు ఈ పార్టీ ఉద్దేశం. 1984 సంవత్సరంలో ఈ పార్టీ స్థాపన జరిగింది. దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన వర్గాలు, అల్ప సంఖ్యాకులు మొదలగు వారు 'బహుజన్' అనే పదంలో పొందుపరచబడి ఉంటారు. బహుజన్ సమాజానికి అధికారం లభింపచేయాలనేది ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం.


**(6) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ :** కాంగ్రెస్ నుండి వైదొలగి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని 1999లో స్థాపించడం జరిగింది. ప్రజాస్వామ్యం, సమానత్వం, లౌకికవాదం వంటి విలువల పై పార్టీకి విశ్వాసం కలదు. కాంగ్రెస్ పార్టీతో కూటమిగా ఏర్పడి ఈ పార్టీ 1999 నుండి 2014 వరకు మహారాష్ట్రలో అధికారంలో కలదు. అదే విధంగా కేంద్రంలో కూడా 2004 నుండి 2014 సుదీర్ఘకాలం వరకు ఈ పార్టీ కాంగ్రెస్ నాయకత్వం లోని సంకీర్ణ ప్రభుత్వంలో ఒక భాగస్వామ్య పార్టీగా ఉంది.

**(7) తృణమూల్ కాంగ్రెస్ :** అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ స్థాపన 1998లో జరిగింది. 2016లో ఎన్నికల కమీషన్ ఈ పార్టీకి జాతీయ పార్టీగా గుర్తింపునిచ్చింది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, బలహీన వర్గాల సంరక్షణ ఇవి ఈ పార్టీ విధానాలు.

**లోకసభ ఎన్నికలు 2009 మరియు 2014లో**

**జాతీయ పార్టీలకు లభించిన స్థానాలు (సీట్లు)**

| జాతీయ పార్టీల పేర్లు | లభించిన స్థానాలు | |
|---|---|---|
| | 2009 | 2014 |
| భారతీయ జాతీయ కాంగ్రెస్ | 206 | 44 |
| భారతీయ కమ్యూనిస్టు పార్టీ | 4 | 1 |
| భారతీయ జనతా పార్టీ | 116 | 282 |
| భారతీయ కమ్యూనిస్టు పార్టీ(మార్క్సవాది) | 16 | 9 |
| బహుజన్ సమాజ్ పార్టీ | 21 | – |
| నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ | 9 | 6 |




వార్తా పత్రికల్లో మీరు ఇలాంటి వార్తలు చదివి ఉంటారు. దీని నుండి వాస్తవంగా మనకు భారతీయ సమాఖ్య దేశంలో వివిధ రాష్ట్రాలలోని పార్టీల గురించిన సమాచారం అర్థమవుతుంది.

- ఈ పార్టీలు కేవలం రాష్ట్రం వరకు మాత్రమే ఎందుకు పరిమితమైనవి?
- రాష్ట్రంలోని కొంతమంది నాయకులు జాతీయ స్థాయిలో కనబడితే మరికొంత మంది రాష్ట్రం వరకు మాత్రమే సమర్థవంతులుగా ఉంటారు. అలా ఎందుకు?

మీకు తట్టిన ఇలాంటి ప్రశ్నల ఆధారంగా మనం భారతదేశంలోని కొన్ని ప్రాంతీయ పార్టీల గురించి క్లుప్తంగా పరిచయం చేసుకుందాం. భారతదేశం యొక్క నలుదిశలలోని రాష్ట్రాలలో కొన్ని ప్రాతినిధ్య పార్టీలను గురించి మనమిక్కడ తెలుసుకుందాం.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ భాషలను మాట్లాడువారు మరియు సాంప్రదాయం, సంస్కృతులలో కూడ భిన్నత్వం కలిగిన ప్రజలు ఉంటారు. ప్రాంతానికొక స్వతంత్ర భాష ఇలాంటి దృశ్యం మనకు కనిపిస్తుంది. ప్రాంతాల యొక్క భౌగోళిక స్వరూపాలలో కూడా భిన్నత్వం కలదు. మహారాష్ట్రలోని వివిధ భౌగోళిక ప్రాంతాలను గురించి నీవు అధ్యయనం చేశావు. మహారాష్ట్ర ఏ విధంగా మధ్యప్రదేశ్ లేదా కర్నాటకల కంటె భిన్నంగా ఉందో అదే విధంగా మహారాష్ట్రలో కూడా భౌగోళిక, సాంస్కృతిక భిన్నత్వం కనిపిస్తుంది.

మన భాష, మన ప్రాంతం వీటి విషయంలో ఆత్మీయతా భావన రూపొంది కొంత కాలం తర్వాత దాని విషయంలో అభిమానం రూపుదిద్దుకుంటే దాని నుండి 'ప్రాంతీయతత్వం' నిర్మాణమవుతుంది. ప్రజలు తమ ప్రాంతాల సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రధానంగా ఆలోచిస్తుంటారు. తమ భాష, తమ సాహిత్యం, సాంప్రదాయం, సామాజిక సంస్కరణల చరిత్ర, విద్య మరియు సాంస్కృతిక ఉద్యమాలు మొదలగు వాటి గురించిన అభిమానం పెరుగుతుంటుంది, దాని నుండి భాషాభిమానం బలపడుతుంది. తమ ప్రాంతం అభివృద్ధి చెందాలని, అక్కడి వనరులు మరియు ఉద్యోగాలు వంటి అవకాశాలపై తమకు హక్కు ఉండాలనే భావన నుండి ప్రాంతీయ అభిమానం రూపుదిద్దుకుంటుంది.

ఈ విధమైన భాష, ప్రాంత, సాంస్కృతిక మరియు వాటితో అనుబంధం కలిగిన అభిమానం సంఘటితమయితే దాని నుంచి ప్రాంతీయ భావం ప్రబలమవుతుంది. దాని నుండి కొన్ని సమయాలలో స్వతంత్ర రాజకీయ పార్టీలు ఆవిర్భవిస్తాయి, మరి కొన్ని సమయాలలో వివిధ శక్తి వంతమైన సముదాయాలు, ఉద్యమాలు నిర్మాణమవుతాయి. వీటన్నిటి ఉద్దేశం ఒకటే అదేమనగా తమ ప్రాంత సంక్షేమ ప్రయోజనాలను కాపాడుకోవటం.

## ప్రాంతీయ పార్టీలు

ప్రత్యేకమైన ప్రాంతం యొక్క ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించుట, అది అభివృద్ధి చెందాలని అధికారంకోసం పోటీలోకి దిగు రాజకీయ సముదాయాలను 'ప్రాంతీయ పార్టీలు' అంటారు. వాటి ప్రభావం ఆయా ప్రాంతాల వరకు మాత్రమే పరిమితమై ఉంటుంది. అయినప్పటికి తమ ప్రాంతంలో బలమైన పాత్రను పోషిస్తూ అవి రాజకీయాలపై తమ ప్రభావాన్ని చాటుతాయి. ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ / రాష్ట్ర సమస్యలకు ప్రాధాన్యతనిస్తాయి. తమ ప్రాంతాన్ని

అభివృద్ధి చేసుకొనుటకు వాటికి కేవలం అధికారం మాత్రమే కాకుండా స్వయంప్రతిపత్తి అవసరమనిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తూనే తమ స్వయంప్రతిపత్తి క్షేత్రానికి అడ్డంకులు లేకుండా ప్రాంతీయ పార్టీలు ప్రయత్నం చేస్తాయి.

అదే విధంగా ప్రాంతీయ సమస్యలు ప్రాంతీయ స్థాయిలోనే చేపట్టాలి. అధికారం అనేది ఆయా ప్రాంతాల వ్యక్తుల చేతుల్లోనే ఉండాలి. పరిపాలనలో, వృత్తుల్లో ఆ ప్రాంత స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలనే పట్టుదల ప్రాంతీయ పార్టీలకు ఉంటుంది.

**భారతదేశంలో ప్రాంతీయ పార్టీల మారుతున్న స్వరూపం :** స్వాతంత్ర్యానంతర కాలం నుండి భారతదేశంలో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయి, కాని వాటి స్వరూపంలో, పాత్రలో మాత్రం ముఖ్యమైన మార్పులు జరిగినట్లు గోచరిస్తోంది.

(1) ప్రారంభ కాలంలో ప్రాంతీయాభిమానం నుండి కొన్ని చీలిక తిరుగుబాటు ఉద్యమాలు రూపుదిద్దుకున్నాయి. స్వతంత్ర ఖలిస్తాన్, ద్రవిడస్తాన్ వంటి కోరికల కారణంగా సమాఖ్యదేశం నుండి వైదొలగి స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేసుకోవటం. పంజాబ్, తమిళనాడు, జమ్మూ-కాశ్మీర్ ఈ రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీల ఉదాహరణలు ఈ సందర్భంగా పేర్కొనవచ్చును.

(2) ప్రాంతీయ పార్టీల పాత్ర నెమ్మదిగా మారుతూ వచ్చింది. స్వతంత్ర రాష్ట్రాల కోరికలకు బదులుగా వారికి అధిక స్వయంప్రతిపత్తి లభించాలనే ప్రయత్నాలు ప్రారంభించాయి. ఇది ప్రాంతీయ పార్టీల అభివృద్ధిలో రెండవ దశ. ఈ దశ యొక్క ప్రారంభం సుమారుగా 1990 తర్వాత జరిగింది.

(3) తమ ప్రాంతాల అభివృద్ధి కోసం తమ ప్రాంతాలలోని వాస్తవ్యులకు (స్థానికులకు) రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారం లభించాలని, ఇలాంటి పాత్రను ఇప్పుడు ప్రాంతీయ పార్టీలు పోషిస్తున్నాయి. ఉదా. శివసేన, తెలుగుదేశం


(4) ఈశాన్య భారతదేశంలోని ప్రాంతీయ పార్టీల అభివృద్ధి ఒక ప్రత్యేక నైజంగా కనిపిస్తుంది. ఈ ప్రాంతాలలోని రాజకీయ పార్టీలు చీలిపోవు కోరికలను వదిలిపెట్టాయి, వాటి స్వయం ప్రతిపత్తిని కోరడం మొదలుపెట్టాయి. ఈశాన్య భారతదేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు దశలు దశలుగా ప్రధాన జాతీయ స్రవంతిలోకి వస్తున్నాయి.

క్లుప్తంగా చెప్పాలంటే భారతదేశంలోని ప్రాంతీయ పార్టీల ప్రయాణం చీలిక, స్వయంప్రతిపత్తి, ప్రధాన జాతీయ స్రవంతిలో కలియుట అనునవి దశల వారీగా జరిగింది. అదే విధంగా జాతీయ రాజకీయాలలో కూడా వాటి ప్రభావం పెరగడంతో దాని పరిణామంగా సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడినవి.

భారతదేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు కలవు. అన్ని పార్టీల సమాచారం ఇక్కడ ఇవ్వడం సాధ్యం కాదు. అందుకని మనం భారతదేశం యొక్క తూర్పు, పడమర, దక్షిణ, ఉత్తర లాంటి ప్రాంతాలలోని కొన్ని ప్రాతినిధ్య పార్టీలను పరిచయం చేసుకోబోతున్నాం.

## కొన్ని ప్రధాన ప్రాంతీయ పార్టీలు కింది విధంగా

(1)




మహారాష్ట్రలోని ప్రధాన రాజకీయ పార్టీ 1966లో స్థాపన.

మరాఠీ ప్రజల హక్కులను కాపాడుట, మరాఠీ భాషా సంవర్ధనం, ఇతర ప్రాంతీయులను వ్యతిరేకించడం.

1995లో భారతీయ జనతా పార్టీతో కూటమిగా ఏర్పడి శివసేన పార్టీ ప్రప్రథమంగా మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చింది. 2014 ఎన్నికల తర్వాత మహారాష్ట్రలో భాజాపాతో అధికారంలో భాగస్వామ్యం.

(2)

**శిరోమణి అకాలీ దల్**

- పంజాబ్‌లో ముఖ్యమైన ప్రాంతీయ పార్టీ. 1920లో స్థాపన.
- మతపరమైన, ప్రాంతీయ అభిమానాన్ని కాపాడుకోవటానికి ప్రాధాన్యత.
- పంజాబ్‌లో చాలా సంవత్సరాలు అధికారంలో ఉంది.

(3)

**జమ్మూ - కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్**

- కాశ్మీర్‌లో ప్రధాన ప్రాంతీయ పార్టీ. 1932 సంవత్సరంలో స్థాపన.
- కాశ్మీర్ ప్రజల సంక్షేమానికి మద్దతు, స్వయం ప్రతిపత్తిని కాపాడుకొనుటకు ప్రయత్నం.

(4)

**అస్సాం గణ పరిషత్**

- ప్రభుత్వంతో చర్చలు జరిపి 1985లో అస్సాం ఒప్పందం. 1985లో స్థాపన.
- నిర్వాసితుల సమస్యలను పరిష్కరించుట, అస్సాం సాంస్కృతిక విద్య, సామాజికపరమైన వైవిధ్యాన్ని కాపాడుకోవటం. ఆర్థికాభివృద్ధి కోసం ప్రయత్నం.
- గత అనేక సంవత్సరాలు అస్సాంలో అధికార పార్టీ.

(5)

**ద్రవిడ మున్నేత్ర కజగం**



1920 మధ్య జస్టిస్ పార్టీ బ్రాహ్మణేతర ఉద్యమం ద్రవిడ మున్నేత్ర కజగంగా రూపాంతరం చెంది రాజకీయ పార్టీగా ఏర్పడింది. 1944లో జస్టిస్ పార్టీ ద్రవిడ కజగంగా గుర్తించబడుతూ వచ్చింది. 1949లో దాని నుండి ఒక సముదాయం వైదొలగింది, ఆ సముదాయమే ద్రవిడ మున్నేత్ర కజగం పార్టీని స్థాపించింది. దాని నుండి కూడా వైదొలగిన ఒక సముదాయమే ఆల్ ఇండియా అణ్ణా ద్రవిడ మునేత్ర కజగం అనే పార్టీని 1972లో స్థాపించింది.

తమిళ అభిమానాన్ని కాపాడుకునే ప్రయత్నం. కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వంలో కూడా కొంత కాలం భాగస్వామ్యం.

అన్ని స్థాయిల్లోని ఓటర్లు పార్టీకి మద్దతు పలికారు. దీర్ఘకాలం అధికారంలో ఉండడం వల్ల అనేక ప్రణాళికలను చేపట్టింది.

భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో అనేక ప్రాంతీయ పార్టీలు కలవు. అవి ఆయా రాష్ట్రాల రాజకీయాలపై ప్రభావాన్ని చూపాయి. దానికి ఒక ఉదాహరణగా మహారాష్ట్రలోని ప్రాంతీయ పార్టీల రెండు ఎన్నికల సందర్భాలలోని కార్యకలాపాలను కింది పట్టికలో ఇవ్వడం జరిగింది.

**మహారాష్ట్రలోని ప్రాంతీయ పార్టీలు (విధానసభలోని ప్రాతినిధ్యం)**

| పార్టీల పేరు | గెలిచిన స్థానాలు(సీట్లు) | |
|---|---|---|
| | ఎన్నికల సంవత్సరం2009 | ఎన్నికల సంవత్సరం2014 |
| శివసేన | 44 | 63 |
| మహారాష్ట్ర నవ నిర్మాణ సేన | 13 | 1 |
| శేతకరీ కామ్‌గార్ పార్టీ | 4 | 3 |
| భారతీయ రిపబ్లికన్ పార్టీ బహుజన్ మహాసంఘ్ | 1 | 1 |
| భారతీయ రిపబ్లికన్ పార్టీ | | |
| సమాజ్‌వాదీ పార్టీ | 4 | 1 |
| బహుజన్ వికాస్ కూటమి | 2 | 3 |

| పార్టీల పేరు | గెలిచిన స్థానాలు(సీట్లు) | |
|---|---|---|
| | ఎన్నికల సంవత్సరం2009 | ఎన్నికల సంవత్సరం2014 |
| రాష్ట్రీయ సమాజ్ పార్టీ | 1 | 1 |
| ఆల్ ఇండియామజ్లీస్-ఈ-ఇతెహదుల్లా ముస్లిమన్ | * | 2 |
| జన్ సురాజ్య శక్తి | 2 | – |
| లోకసంగ్రామ్ | 1 | – |
| స్వాభిమానీ పార్టీ | 1 | – |

(* ఈ పార్టీ 2009 లో ఆవిర్భవించలేదు.)



**చెప్పుకోండి చూద్దాం.**

భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. వాటన్నింటిని ఇక్కడ పేర్కొనడం జరగదు. భారతదేశ మానచిత్రపటం ఆధారంగా మరి కొన్ని ప్రాంతీయ పార్టీల గురించిన సమాచారం సేకరించండి.

ఈ పాఠంలో మనం భారతదేశంలోని జాతీయ, ప్రాంతీయ స్థాయిల్లోని రాజకీయ పార్టీల గురించిన పునర్విమర్శ చేసుకున్నాం. రాబోవు పాఠంలో రాజకీయ ఉద్యమాలు మన జీవితంలో ముఖ్యమైనవని అర్థం చేసుకుందాం.

## అభ్యాసం

1. **ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) రాజకీయ అధికారం పొందడానికి ఎప్పుడైతే ప్రజలు ఒక్కటై ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములవుతారో, అప్పుడు ఆ సంస్థలను ............. అంటారు.

(అ) ప్రభుత్వం (బ) సమాజం

(క) రాజకీయ పార్టీ (డ) సామాజిక సంస్థ

(2) నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ............ రాష్ట్రంలో కలదు.

(అ) ఒడిస్సా (బ) అస్సాం

(క) బిహార్ (డ) జమ్మూ - కాశ్మీర్

(3) జస్టిస్ పార్టీ బ్రాహ్మణేతర ఉద్యమం ............. అనే రాజకీయ పార్టీగా రూపాంతరం చెందింది.

(అ) అస్సాం గణ పరిషద్

(బ) శివసేన

(క) ద్రవిడ మున్నేత్ర కలఘమ్

(డ) జమ్మూ - కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్

2. **కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) రాజకీయ పార్టీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తాయి.

(2) రాజకీయ పార్టీలు సామాజిక సంస్థలై ఉంటాయి.

(3) సంకీర్ణ ప్రభుత్వం నుండి అస్థిరత నిర్మాణమవుతుంది.

(4) 'శిరోమణి అకాలీ దల్' అనేది జాతీయ పార్టీ.

3. **కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) ప్రాంతీయతత్వం (2) జాతీయ పార్టీ

4. **కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) రాజకీయ పార్టీల ముఖ్యమైన ఉద్దేశాలను స్పష్టం చేయండి.

(2) భారతదేశంలోని పార్టీల పద్ధతి యొక్క స్వరూపంలో ఏమి మార్పు వచ్చింది?

### ఉపక్రమం

(1) మీ తల్లిదండ్రుల పేర్లు ఏ లోకసభ నియోజకవర్గంలోకి వస్తాయో ఆ నియోజకవర్గం మహారాష్ట్ర యొక్క మానచిత్ర పటంలో చూపండి.

(2) భారతదేశ మానచిత్ర పటంలో ప్రధాన రాజకీయ ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కడెక్కడ కలదో ఆ ప్రదేశాలను చూపండి.

5BP1KN

# 4. సామాజిక మరియు రాజకీయ ఉద్యమాలు

ఒక స్థానిక వార్తా పత్రికలోని ఈ వార్తను చదవండి.

> బాల్య వివాహాలకు విరుద్ధంగా జరుగుతున్న ఉద్యమానికి గొప్ప విజయం కలగడంతో బాల్య వివాహాల సంఖ్యలో సుమారు 50% తగ్గిపోవడం జరిగింది. ఈ ఉద్యమంలోని కార్యకర్తలు చాలా సమర్థవంతంగా పని చేశారు.
>
> వరకట్న నిషేధ ఉద్యమాల కార్యకర్తలు కూడా వారికి మద్ధతునిచ్చారు. ఇదే పరిసరాలలో ఇప్పుడు పౌష్టికాహార లోపానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేపట్టడం అవసరం. ఎందుకంటె పేదరికం మరియు పోషకాహారలోపం అనునవి మరింత శ్రద్ధ వహించవలసిన సమస్యలు.

- వార్తా పత్రికలోని ఈ వార్తలో ఉద్యమాల ప్రసావన కలదు. దాని అర్థం నీవు చెప్పగలవా?
- ఈ వార్తలో విడి విడిగా ఒక్కొక్క విషయం కన్పిస్తుంది. అనగా ఉద్యమాలు ఒకే విషయానికి సంబంధించినవై ఉంటాయా?
- ఉద్యమాలు పరస్పరం సహకరించుకుంటె అది అధిక సమర్థవంతంగా అవుతుంది అని నీకు అనిపిస్తుందా?

గత పాఠంలో మనం జాతీయ, ప్రాంతీయ పార్టీల గురించి తెలుసుకున్నాం. రాజకీయ పార్టీలు అధికార పోటీలో ఉంటాయి. ఎన్నికలు గెలిచి అవి సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించు ప్రయత్నం చేస్తాయి. రాజకీయ పార్టీల పాత్ర అందరిని కలుపుకొని వెళ్ళునదిగా ఉంటుంది. వారికి ఏదైనా ఒకే సమస్యపై దృష్టి కేంద్రీకరించుట కుదరదు. సార్వజనిక పరిశుభ్రత నుండి అది అంతరిక్ష పరిశోధన వరకు అన్ని అంశాలను వారు జాతీయ స్థాయి నుండి ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. సమాజంలోని అన్ని సమాజాల సమస్యల కోసం రాజకీయ పార్టీల వద్ద కొన్ని కార్యక్రమాలు ఉండవలసి వస్తుంది. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, మహిళలు, యువకులు, జ్యేష్ఠ పౌరులు లాంటి వారందరి గురించి ఆలోచించి రాజకీయ పార్టీలు ధోరణులను నిర్ణయిస్తాయి.

## ఉద్యమం ఎందుకు?

సమాజంలోని వ్యక్తులందరు రాజకీయ పార్టీలో భాగస్వాములవుతూ సార్వజనిక సంక్షేమం కోసం ఏదో చేయటం సాధ్యమవుతుందని చెప్పలేము. కొంత మంది ప్రజలు ఒకే ఒక్క సమస్యపై దృష్టి పెట్టి ఆ సమస్యను వెల్లడిస్తూ ఉంటారు. వాటి నివారణ కొరకు ప్రజలను ఐక్యపరచి ఏదో ఒక చర్య తీసుకోమని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చు ప్రయత్నం చేస్తారు. నిరంతరం క్రియాశీలురుగా ఉంటూ ఆ సమస్య గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించి రాజకీయ పార్టీలు మరియు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చు ప్రయత్నం చేస్తుంటాయి. ఈ సామూహిక కార్యాలను 'ఉద్యమం' అని అంటారు. సామూహిక కార్యం అనేది ఉద్యమము యొక్క మౌలిక అంశం.

ప్రజాస్వామ్యంలో ఉద్యమాలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఉద్యమాల ద్వారా అనేక సార్వజనిక సమస్యలు చర్చకు వస్తుంటాయి. ప్రభుత్వానికి ఆ సమస్యలపై దృష్టి పెట్టవలసి వస్తుంది. ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి ఆ సమస్యల సందర్భంలో కావలసిన సమాచారాన్ని అందజేస్తారు. ఈ సమాచారం విధానాలను రూపొందించునప్పుడు ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది.

ప్రభుత్వం యొక్క కొన్ని నిర్ణయాలను లేదా విధానాలను వ్యతిరేకించుటకు కూడా ఉద్యమాన్ని లేవదీస్తారు. నిషేధించు లేదా ప్రతిఘటించు హక్కు (Right to protest) ప్రజాస్వామ్యంలోని ఒక ముఖ్యమైన హక్కు. అయినప్పటికి దానిని అత్యంత సామరస్యంతో, బాధ్యతతో ఉపయోగించుకోవాలి.



**చెప్పుకోండి చూద్దాం?**

నిరాశ్రయులకు/నిర్వాసితులకు పునర్వాసం సరియైన విధంగా జరగాలని, వారి జీవనోపాధి ఆధారాలు భద్రంగా ఉండాలని చేయబడిన మన దేశంలోని క్రియాశీలకమైన ఉద్యమాలు ఏవి?

### ఉద్యమం అంటే ఏమిటి?

- ఉద్యమం అనేది ఒక సామూహిక కార్యం. అందులో అనేక మంది ప్రజలు క్రియాశీలంగా పాల్గొనాలనే అపేక్ష ఉంటుంది.
- ఉద్యమం ఇది ప్రజల ప్రత్యేకమైన సమస్యల కోసం నిర్మాణమైన సంస్థ. ఉదా: కాలుష్యం అనే ఒకే ఒక సమస్యను తీసుకొని ఉద్యమం నిలబడగలదు.
- ఉద్యమం ముందు ఏదేని ఒక నిర్దిష్టమైన సార్వజనిక కారణం లేదా సమస్య ఉంటుంది. ఉదా: అవినీతికి విరుద్ధంగా ఉద్యమం యొక్క ఉద్దేశం అవినీతిని అంతం చేయడంగా ఉంటుంది.
- ఉద్యమానికి నాయకత్వం ఉంటుంది. నాయకత్వం వల్ల ఉద్యమం క్రియాశీలంగా ఉంటుంది. ఉద్యమం యొక్క ఉద్దేశం, కార్యక్రమం, ఆందోళనాత్మకమైన సంసిద్ధత వంటి విషయాలపై నిర్ణయం తీసుకోబడుతుంది. బలమైన నాయకత్వం ఉన్నట్లయితె ఉద్యమం పరిణామాత్మకంగా ఉంటుంది.
- ఉద్యమానికి సంఘాలు ఉంటాయి. సంఘాలు లేకుండా ఉద్యమాలు నిరంతరంగా సమస్యలకు మద్దతివ్వడం కుదరదు. ఉదా: రైతులకు సంబంధించిన ఉద్యమానికి రైతు సంఘం పని చేస్తుంది.
- ఏ ఉద్యమానికైనా ప్రజల మద్దతు అవసరం ఉంటుంది. ఉద్యమం ఏ సమస్య కోసం రూపుదిద్దుకుందో ఆ సమస్య ప్రజలకు మన సమస్య అనిపించాలి. దాని కోసం నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపొందించి వాటి ఆధారంగా ఉద్యమం ప్రజాభిప్రాయానికి ఆకారాన్నిచ్చే ప్రయత్నం చేస్తారు.

**చర్చించండి.**

ఉద్యమం ఒకవేళ ఒకే సమస్యకు సహాయపడినప్పటికి ఉద్యమాల వెనుక విస్తృతమైన సిద్ధాంతం ఉంటుంది. ఉదా: బాల్య-వివాహం లేదా వరకట్న నిషేధం ఉద్యమాలకు ప్రజాస్వామ్యం, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం వంటి విలువలపై నమ్మకం ఉంటుంది. కొన్ని ఉద్యమాలు అవకాశాలు కలిసొచ్చి రాజకీయ పార్టీలుగా రూపాంతరం చెందుతాయి.



**చెప్పుకోండి చూద్దాం?**

- భారతదేశంలోని ఏ ఉద్యమాల వల్ల న్యాయస్థానాల్లో ప్రజా ప్రయోజనాల కోసం వ్యాజ్యం వేయడంతో న్యాయస్థానానికి దానిపై నిర్ణయం తీసుకోవలసి వచ్చింది?
- మహాత్మా ఫులే, మహాత్మా గాంధీ, సంత్ గాడ్గే మహారాజ్, డా. బాబా సాహెబ్ అంబేడ్కర్‌లు ఎలాంటి ఉద్యమాలను లేవదీసారు?

**కింది సంభాషణలను చదివి దానిపై ఒక పరిచ్ఛేధం రాయండి.**



**చర్చించండి.**

భారతదేశంలోని రైతు ఉద్యమాలు ఏ విషయాల గురించి పట్టుదలగా ఉంటాయి?

**చేసి చూడండి.**

మూఢనమ్మకాల నిర్మూలనా ఉద్యమం, నదుల కాలుష్య నివారణకు సంబంధించిన ఉద్యమం, స్త్రీ భ్రూణహత్యా వ్యతిరేక ఉద్యమం, 'నాట్ ఇన్ మై నేమ్' వంటి ఉద్యమాలు గురించి వార్తా ప్రతికల్లో వస్తున్న వార్తలను సేకరించండి.

**మీకు తెలుసా?**

- సార్వజనిక సమస్యలు కేవలం సామాజిక రంగాలలోనివే ఉంటాయని కాదు, కాని అవి సమాజంలోని ఏ రంగం నుండైనా నిర్మాణం కావచ్చు. సమాజాన్ని సంస్కరించడం కోసం మన దేశంలో, ప్రత్యేకించి మహారాష్ట్రలో అనేక ఉద్యమాలు లేచాయి. వాటినుండి ఆధునికమైన సమాజం ఏర్పడటం ప్రారంభమయింది.
- మన స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం కూడా ఒక సామాజిక ఉద్యమమే.
- రాజకీయ, ఆర్థిక ఉద్యమాల ద్వారా పౌర హక్కుల్ని కాపాడుకొనుట, ఓటు హక్కు, కనీస వేతనం, ఆర్థిక భద్రత లాంటి సమస్యలను చేపట్టడం జరుగుతుంది. స్వదేశీ అనేది ఒక ముఖ్యమైన ఆర్థిక ఉద్యమం.

## భారతదేశంలో ప్రధాన ఉద్యమాలు

**ఆదివాసీల ఉద్యమం :** స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో బ్రిటిషు వారు ఆదివాసీల యొక్క అటవిక సంపదపై



బిర్సా ముండా

జీవనోపాధిని పొందు హక్కుపై నిషేధం విధించారు. చోటా నాగపూర్ పరిసరాలలోని కోలామ్, ఒడిషాలోని గోండులు, మహారాష్ట్రలోని కోళీలు, భిల్లులు, రామోశీలు, బిహార్‌లోని సంథాల్, ముండా ఆదివాసీలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారు. అప్పటి నుండి ఆదివాసీల పోరాటం కొనసాగుతూనే ఉంది. భారతదేశంలోని ఆదివాసీల సమస్యలు అనేకం కలవు. వాటిలో ప్రధానమైన సమస్య అనగా వారికి అడవులపై అధికారాన్ని తిరస్కరించటం. ఆదివాసీ ఉద్యమం ముఖ్యమైన కోరిక ఏమిటంటే, ఆదివాసీలకు అడవులపై అధికారాన్ని అనుమతించటం, అటవిక ఉత్పత్తులను ప్రోగు చేసుకొను, అటవీ భూముల్లో సాగుబడి చేసుకొను అధికారం వారికి లభించుట.

**భారతదేశంలో రైతు ఉద్యమం :** భారతదేశంలో రైతు ఉద్యమం ఇది ఒక అతి ముఖ్యమైన ఉద్యమం. బ్రిటిషు వారి పరిపాలనా కాలంలో వ్యవసాయ విరుద్ధంగా ప్రభుత్వం రూపొందించిన విధానాల వల్ల రైతులు ఐక్యం కాసాగారు. బార్డోలి, చంపారణ్య, ఖోతీ సమస్యల వంటి రైతుల ఉద్యమాలకు సంబంధించిన విషయం గురించి మీకు తెలిసే ఉంటుంది. మహాత్మా ఫులే, న్యాయమూర్తి రానడే, మహాత్మా గాంధీ వంటి వారి ఆలోచనా ధోరణుల నుండి రైతు ఉద్యమాలు ప్రేరణ పొందాయి.

వ్యవసాయ విషయంలో కొన్ని సంస్కరణల వల్ల (ఉదా: వ్యవసాయ కూలీల చట్టం, దున్నే వాడిదే భూమి మొదలగునవి) రైతు ఉద్యమం నెమ్మదిగా సాగింది. హరిత విప్లవానంతరం మాత్రం రైతు ఉద్యమం అధిక క్రియాశీలంగా, పరిణామాత్మకంగా జరగసాగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడం కోసం, ఆహార ధాన్యాల స్వయం సమృద్ధి కోసం హరిత విప్లవం చేపట్టవలసి వచ్చింది, అయినప్పటికి పేద రైతులకు దాని యొక్క లాభం జరుగలేదు. రైతుల మధ్య పేదవారు, ధనవంతులనే వర్గాలు ఏర్పడ్డాయి. వారిలో అసంతోషం పెరిగి రైతుల ఆందోళన ప్రారంభమైనది.

వ్యవసాయ పంటకు గిట్టుబాటు ధర లభించాలని, వ్యవసాయానికి పారిశ్రామిక హోదా లభించాలని, స్వామినాథన్ ప్రతిపాదనలను అంగీకరించాలని, ఋణ మాఫీ, ఋణ ముక్తి, జాతీయ వ్యవసాయ సంబంధ విధానాలు అనేవి రైతు సంఘాల ప్రధాన కోరికలు.

రైతు సంఘాలు, భారతీయ కిసాన్ యూనియన్, ఆల్ ఇండియా కిసాన్ సభ ఇవి భారతదేశంలోని కొన్ని ముఖ్యమైన రైతు సంఘాలు.



**చేసి చూడండి.**

రైతుల, రైతు కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి పథకాలను చేపట్టింది?

**కార్మికుల ఉద్యమం :** భారతదేశంలోని కార్మికుల ఉద్యమానికి పారిశ్రామికీకరణ యొక్క నేపథ్యం కలదు. 19వ శతాబ్దంలోని ఉత్తరార్థంలో భారతదేశంలో వస్త్ర పరిశ్రమలు, రైల్వే కంపెనీలు వంటి పరిశ్రమలు ప్రారంభించబడ్డాయి. 1899లో రైల్వే కార్మికులు తమ కోర్కెల కోసం సమ్మె చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించటం కోసం విశాలమైన సంఘం మాత్రం 1920లో స్థాపించబడింది. అది 'ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్' అని పిలువబడుతుంది.

స్వాతంత్ర్యానంతర కాలంలో కార్మికుల ఉద్యమం అధిక శక్తివంతంగా పనిచేస్తూ వచ్చింది. 1960 మరియు 1970వ దశాబ్దంలో కార్మికుల ఉద్యమాలకు సంబంధించిన అనేక ఆందోళనలు జరిగాయి. అయినప్పటికి 1980 నుండి కార్మికుల ఉద్యమం అస్తవ్యస్తమైపోయింది. భారతదేశమంతట కార్మికుల సమస్యలు నూతనంగా ఏర్పడుతూ ఉన్నాయి. కారణం ప్రపంచీకరణ పరిణామం కార్మిక ఉద్యమాలపై పడింది. అస్థిరమైన ఉద్యోగాలు, ఒప్పంద కార్మికులు, ఆర్థిక అభద్రత, కార్మిక చట్టాల సంరక్షణ లేకపోవడం, అపరిమిత పని గంటలు, పనిచేయు ప్రదేశంలో ఉండే అభద్రత, అనారోగ్యం మొదలగునవి ఈనాటి కార్మికుల ఉద్యమాల ముందున్న సమస్యలు.



**చేసి చూడండి.**

భారతదేశంలో స్వాతంత్ర్యానంతర కాలంలో ఆమోదింపబడిన కార్మికులనుద్దేశించిన చట్టాల గురించిన సమాచారాన్ని అంతర్జాలం సహాయంతో సేకరించండి.

**స్త్రీ ఉద్యమం :** స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో భారతదేశంలో స్త్రీ ఉద్యమం యొక్క ప్రారంభం అభ్యుదయ భావాలు గల పురుషుల నాయకత్వంలో జరిగింది. స్త్రీలపై జరుగుచున్న అన్యాయాలు, వారిపై జరుగుచున్న పీడనను అరికడుతూ వారు గౌరవంగా జీవించాలని, సార్వజనిక జీవనంలో భాగస్వాములవుతూ ఉండాలని అందుకోసం అనేక సంస్కరణోద్యమాలు ప్రారంభమయ్యాయి. ఈశ్వరచంద్ర విద్యాసాగర్, రాజారామ్ మోహన్ రాయ్, మహాత్మా జ్యోతిరావు పులే, సావిత్రీభాయి పులే, మహర్షి ధోండో కేశవ్ కర్వే, పండిత రమాబాయి, రమాబాయి రానడే వంటి వారి నాయకత్వం వలన సతీ సహగమన ఆచారానికి వ్యతిరేకంగా, వితంతువుల పునర్వివాహం, స్త్రీ విద్య, బాల్య వివాహ వ్యతిరేకత, స్త్రీలకు ఓటు హక్కును కల్పించడం వంటి సంస్కరణలు సాధ్యమయ్యాయి.



సావిత్రీభాయి పులే

స్వాతంత్ర్యానంతరం భారతదేశ సంవిధానంలో స్త్రీలకు అన్ని విషయాలలో సమాన హక్కులు కల్పించడం జరిగింది. అయినప్పటికి అనేక రంగాలలో స్త్రీలకు ప్రత్యక్షంగా మాత్రం సమాన హోదా కల్పించబడకుండెను. స్త్రీ స్వాతంత్ర్యం అనేది ఈ కాలంలోని స్త్రీల ఉద్యమాల ఉద్దేశం. ఈ కాలంలో స్త్రీల ఉద్యమం ముఖ్యంగా మనిషిగా హోదా లభించాలనే దాని కోసం జరిగింది. స్త్రీలకు స్వాతంత్ర్యం కావాలనేది దానివెనుకనున్న ఒక ఉద్దేశం.



రమాభాయి రానడే

భారతదేశంలో అవినీతి, కులవ్యవస్థ వ్యతిరేకత, మత ఛాందసత్వానికి వ్యతిరేకత లాంటి సమస్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు ప్రారంభమయినవి. ఈ ఆందోళనల్లో స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. దాని నుండి స్త్రీలకు తమపై జరుగుచున్న అన్యాయాల గురించి తెలిసింది.

స్త్రీల నాయకత్వంతో స్త్రీల ఉద్యమం ప్రారంభమయింది. భారతదేశంలో స్త్రీ ఉద్యమాల యొక్క స్వరూపం సంఘటితంగా లేనప్పటికి స్త్రీల ఆరోగ్యం, వారి సామాజిక భద్రత, వారి ఆర్థిక స్వావలంబన, సాధికారత ఈ విషయాలకు సంబంధించి స్త్రీ సంఘాలు వివిధ స్థాయిల్లో ఆలోచనలు చేస్తున్నట్లు కన్పిస్తున్నాయి. స్త్రీ విద్య, వారికి మనిషిగా హోదా, ప్రతిష్ఠ లభించాలనే పట్టుదల ఇది స్త్రీ ఉద్యమం ముందున్న నేటి సవాలు.

**పర్యావరణ ఉద్యమం :** పర్యావరణ కాలుష్యం అనేది నేటి కాలంలో ఒక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గంభీరమైన సమస్య అని మనకు తెలుసు. పర్యావరణ కాలుష్యం అరికట్టటానికి అంతర్జాతీయ స్థాయిలో కూడా అనేక ఉద్యమాలు క్రియాశీలంగా పని చేస్తున్నాయి. ఈ రంగంలో అంతర్జాతీయ సహకారం కూడా చాలా పెద్ద ఎత్తున ఉంది.



డా. రాజేంద్రసింహ రాణా

భారతదేశ జల పురుషుడు అనే పేరుతో గుర్తించబడుతున్న డా. రాజేంద్రసింహ రాణా అనునతడు రాజస్థాన్‌లో పెద్ద జల విప్లవం తీసుకొచ్చాడు. రాజస్థాన్‌లో వేలకొలది 'జోహడ్' (నదులలో అడ్డకట్టలు) ఏర్పాటు చేయు మాధ్యమం నుండి రాజేంద్రసింహ ప్రసిద్ధిగాంచాడు. ఇతడు రాజస్థాన్ యొక్క ఎడారుల్లోని నదులను పునరుద్ధరించాడు. అతడు 'యువక భారత సంఘం' అనే సంఘాన్ని స్థాపించి వందలకొలది గ్రామాలలో సుమారు పదకొండు వేల జోహడ్‌లను నిర్మించాడు. దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి జల సంవర్ధన, నదులను పునరుద్ధరించుట, అడవులను అభివృద్ధి చేయుట, వన్య ప్రాణులను రక్షించుట మొదలగు కార్యక్రమాలను చేపట్టెను. గత 31 సంవత్సరాల నుండి అతని ఈ సామాజిక ఉద్యమం కొనసాగుతుంది. డా. రాజేంద్రసింహ రాణా ఇతడు నీటి యొక్క నోబల్ బహుమతిగా భావింపబడు 'స్టాక్ హోం వాటర్ ప్రైజ్'తో సన్మానింపబడ్డాడు.



పర్యావరణ సంరక్షణ

భారతదేశంలో కూడా పర్యావరణంలోని వివిధ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక ఉద్యమాలు క్రియాశీలంగా పని చేస్తున్నాయి. జీవవైవిధ్యతను రక్షించుట, వివిధ నీటి మూలాలను కాపాడుట, అడవుల విస్తరణ, నదుల కాలుష్యం, పచ్చని భూములను రక్షించుట, రసాయనిక పదార్థాల ఉపయోగం వాటి దుష్పరిణామం మొదలగు సమస్యలను గైకొని ఉద్యమాలు పోరాటం చేస్తున్నాయి.

**వినియోగదారుల ఉద్యమం :** 1986 సంవత్సరంలో వినియోగదారుల సంరక్షణ చట్టం ఆవిర్భవించింది. ఆ తర్వాత వినియోగదారుల ఉద్యమం ఉద్భవించింది. ఈ ఉద్యమం యొక్క ఉద్దేశాలు విస్తృతంగా ఉన్నాయి. సమాజంలోని ప్రతి వాడు ఒక వినియోగదారుడై ఉంటాడు. ఆర్థిక వ్యవస్థలోని మార్పుల వల్ల, అదేవిధంగా సమాజ వ్యవస్థ మారడం వల్ల వినియోగదారులపై వాటి పరిణామం పడుతుంది. అతనికి అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అవి కల్తీ, పెరిగిన వస్తువుల ధరలు, తూకంలో మోసం మొదలగునవి. ఈ విధమైన మోసం నుండి వినియోగదారులను రక్షించుట కొరకు వినియోగదారుల ఉద్యమం మనగడలోనికి వచ్చింది.




ఉద్యమాలు సార్వజనిక జీవనంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచుతుంది. 1980 తర్వాత ఉద్యమాలను 'నూతన సామాజిక ఉద్యమాలు' అని అంటారు. కారణం దాని స్వరూపం మొదటి ఉద్యమాల కంటె భిన్నంగా ఉండెను. అవి ఎక్కువ విషయ ప్రాధాన్యమైనవి కాసాగాయి,

అనగా ఒక్కొక్క విషయం గురించి ప్రజాందోళనను చేపట్టు ప్రయత్నం జరుగసాగింది.

రాబోవు పాఠంలో మనం ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్ళ గురించి అధ్యయనం చేయబోతున్నాం.



## అభ్యాసం

**1. ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) రైతు ఉద్యమం యొక్క ........................ అనునది ప్రధాన కోరిక.

(అ) అటవీ భూములలో సాగుబడి చేసుకొను అధికారం లభించాలి.

(బ) పంటలకు గిట్టుబాటు ధర లభించాలి.

(క) వినియోగదారులను రక్షించుట.

(డ) ఆనకట్టలు నిర్మించుట.

(2) వ్యవసాయ ఉత్పత్తులను పెంచటానికి, ఆహారధాన్యాల స్వయం సమృద్ధి కావటానికి .................. చేయవలసి వచ్చింది.

(అ) జల విప్లవం (బ) హరిత విప్లవం

(క) పారిశ్రామిక విప్లవం (డ) క్షీర విప్లవం

**2. టిప్పణులు రాయండి.**

(1) ఆదివాసీల ఉద్యమం

(2) కార్మికుల ఉద్యమం

**3. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) పర్యావరణోద్యమం యొక్క పనులను స్పష్టం చేయండి.

(2) భారతదేశంలోని రైతు ఉద్యమం యొక్క స్వరూపాన్ని స్పష్టం చేయండి.

(3) స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో స్త్రీ ఉద్యమాలు ఏ సంస్కరణల కోసం పోరాడుతుండేవి?

**4. కింది వాక్యాలకు సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) ప్రజాస్వామ్యంలో ఉద్యమాలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది.

(2) ఉద్యమాలకు బలమైన నాయకత్వం అవసరం లేదు.

(3) వినియోగదారుల ఉద్యమం మనుగడలోనికి వచ్చింది.

### ఉపక్రమం

(1) వివిధ సామాజిక విప్లవాల యొక్క ఆందోళనల గురించిన విషయాన్ని వార్తాపత్రికల్లోని వార్తలను సేకరించండి.

(2) మీ పరిసరాలలోని సార్వజనిక సమస్యలను పరిష్కరించటానికి ప్రయత్నం చేయుచున్న ఉద్యమాల యొక్క కార్యాల నివేదికను రాయండి.

(3) కూరగాయలు లేదా ధాన్యాలు కొనుచున్నప్పుడు తూకంలో మోసం జరిగినట్లయితే వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం నీవు ఎలాంటి ఫిర్యాదు చేస్తావు, దాని నమూనాను తయారుచేయుము.

5BXWHB

# 5. భారతదేశ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్ళు

ఇంతకుముందు చెప్పుకున్న విధంగా ప్రజాస్వామ్యం అనేది ఒక నిరంతరంగా జరుగు సజీవ ప్రక్రియ. ప్రజాస్వామ్యాన్ని స్వీకరించామంటే ప్రజాస్వామ్యం మనుగడలోనికి వచ్చిందని చెప్పలేము. అందువల్ల ప్రజాస్వామ్యం మనగలుగాలంటే సమర్థత కలిగి ఉండాలి, ఉద్దేశపూర్వక ప్రయత్నాలు చేయవలసి ఉంటుంది. ప్రజాస్వామ్యానికి గల ప్రమాదాలను సమయానికి గుర్తించి వాటిని ప్రజాస్వామ్య మార్గంలోనే నివారించుట అవసరం. ప్రస్తుత పాఠంలో మనం భారతదేశ ప్రజాస్వామ్యం ముందు ఎలాంటి సవాళ్ళు ఉన్నాయో వాటిని అధ్యయనం చేద్దాం. అంతకుముందు ప్రపంచ స్థాయిలో ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్ళ గురించి మనం క్లుప్తంగా అధ్యయనం చేద్దాం.

- నేడు ప్రపంచంలోని ప్రతి దేశం ప్రజాస్వామ్యవాద దేశంగా చెప్పుకుంటుంది. కాని ప్రత్యక్షంగా మాత్రం ప్రజల హక్కులు, స్వాతంత్ర్యాన్ని సమృద్ధిగా ఉంచునటువంటి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చునటువంటి ప్రజాస్వామ్యం చాలా తక్కువ దేశాలలో ఉన్నది. సైనిక పరిపాలన ప్రజాస్వామ్యం ముందున్న పెద్ద ప్రమాదం. అందువల్ల ప్రపంచ స్థాయిలో అసలైన ప్రజాస్వామ్యం వ్యాప్తిచెందుట, ప్రతి దేశంలో దానిని అవలంబించుట అనేది ప్రజాస్వామ్యం ముందున్న పెద్ద సవాలు. ప్రజాస్వామ్యం వ్యాప్తినొందించుట అనునది ప్రపంచ స్థాయి సవాలు.

> అప్రజాస్వామ్య వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ వైపు ప్రయాణం చేయవలసి వస్తే ఎటువంటి ప్రజాస్వామ్య సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది?

- ఏ దేశంలోనైతే ప్రజాస్వామ్యం వేళ్ళూనుకుందని మనం అనుకుంటామో అక్కడ కూడా ప్రజాస్వామ్యపు ఉపయోగం పరిమితంగానే ఉంది. భారతదేశం మాదిరిగా ఇతర దేశాలలో కూడా ప్రజాస్వామ్యం అనగా కేవలం ఓటు వేయడం, ఎన్నికలు, ప్రభుత్వ వ్యవహారాలు, కోర్టులు మొదలగు వాటి గురించే అర్థమవుతాయి. కాని ఇది కేవలం ప్రజాస్వామ్యపు రాజకీయ స్వరూపం. ఒకవేళ ప్రజాస్వామ్యం ఒక జీవన మార్గం అయినట్లయితే ప్రజాస్వామ్యం సమాజం యొక్క విభిన్న క్షేత్రాలకు చేరవలసి ఉంటుంది. సమాజంలోని అన్ని వర్గాలను విలీనీకరణం, సామాజిక సంస్థలకు స్వయం ప్రతి పత్తి, పౌరుల సాధికారత, మానవీయ విలువలను కాపాడుట మొదలగు మార్గాలను అందుకోసం అవలంబించవలసి ఉంటుంది. అసలైన ప్రజాస్వామ్యం వేళ్ళూనుకోవాలంటే ఈ పనులు పూర్తి కావలసిన అవసరముంటుంది.



**చెప్పుకోండి చూద్దాం?**

> ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పాల్గొని అధికారంలో ప్రవేశిస్తాయి, కాని రాజకీయ పార్టీలకు అంతర్గత ఎన్నికలు జరుగుతాయా? రాజకీయ పార్టీలు సంఘాంతర్గత ఎన్నికలు జరుపడం అవసరం, కాని అటువంటి ఎన్నికలు జరుగుతాయా?

**నాకు కలిగిన సందేహం...**

> చైనా ఆర్థిక సంస్కరణలను చేపట్టింది. ప్రపంచ వ్యాపార సంస్థలో సభ్యత్వాన్ని కూడ పొందింది. కాని అక్కడ ఒకే పార్టీ అధికారం ఎలా ఉంటుంది? చైనా ప్రజాస్వామ్య దేశమేనా?

- ప్రజాస్వామ్యపు వేర్లను ఇంకా లోతుకు తీసుకువెళ్ళడం అనునది ప్రపంచంలోని అన్ని ప్రజాస్వామ్య దేశాల ముందున్న పెద్ద సవాలు. స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు న్యాయం, శాంతి, అభివృద్ధి మరియు మానవతావాదం అను విలువలను సమాజం యొక్క అన్ని స్థాయిల్లోకి తీసుకువెళ్ళడం అవసరం. అందుకోసం అవసరమైన విస్తృత సమ్మతి కూడా మళ్ళీ ప్రజాస్వామ్య మార్గంలోనే తయారు చేయడం సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యాన్ని లోతుగా తీసుకెళ్ళడానికి ఈ సంస్కరణల అవసరం ఉన్నది.

## భారతదేశ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్ళు

ప్రజాస్వామ్యాన్ని మరింత అర్థవంతంగా చేయు దృష్టితో ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ చేయటం, మహిళ మరియు బలహీన వర్గాలకు రిజర్వేషన్ లాంటి కార్యక్రమాలను

నిర్వహించింది. అయినప్పటికి దాని నుండి అసలైన అధికారం పౌరుల చేతుల్లోకి వచ్చిందా అను విషయం గురించి ఆలోచించాల్సిన అవసరముంది.

**జాతివాదం-ఉగ్రవాదం :** మతపరమైన ఘర్షణలు వాటి నుండి నిర్మాణమగు తీవ్రవాదం ఇది భారతదేశ ప్రజాస్వామ్యం ముందున్న అతి పెద్ద సవాలు. సమాజంలో మతపరమైన భేదాలు పెరగడంతో సామాజిక స్థిరత్వం నశించిపోతుంది. ఉగ్రవాదం వంటి సంఘటనల వల్ల ప్రజాస్వామ్యంలో ప్రజలు భాగస్వామ్యం తగ్గుతుంది.

**సామ్యవాద తీవ్రవాదం (నక్సలిజం) :** తీవ్రవాద మనేది భారతదేశంలోని అతి పెద్ద సమస్య. భూమిలేని రైతులు, ఆదివాసీలపై జరుగుచున్న అన్యాయాన్ని దూరం చేయటానికి నక్సలిజం ప్రారంభమయింది. ఈ నక్సలిజం ఇప్పుడు ఉగ్రరూపం దాల్చింది. కాని దీనిలోని రైతులు-ఆదివాసీల యొక్క సమస్యల ప్రాధాన్యత తగ్గిపోయి ప్రభుత్వాన్ని హింసాత్మక పద్ధతిలో వ్యతిరేకించటం, పోలీసు బలగాలపై దాడి చేయటం వంటి మార్గాలను నక్సలిజం దళాలు ఉపయోగిస్తున్నాయి.

**అవినీతి :** భారతదేశంలోని సార్వజనిక రంగాలలో అధిక మోతాదులో అవినీతి సమస్య కనిపిస్తుంది. రాజకీయ, పరిపాలనా స్థాయిలో అవినీతి మూలంగా ప్రభుత్వ కార్యనిర్వాహణ క్షమత తగ్గిపోతుంది. ప్రభుత్వ పనులకు పట్టు సమయం, సార్వజనిక వసతులు-సౌకర్యాలలో దిగజారిపోయిన నాణ్యత, వేర్వేరు ఆర్థిక కుంభకోణాల వలన మొత్తం వ్యవస్థపై అవిశ్వాసం, అసంతృప్తి భావన ప్రజల్లో ఏర్పడుతుంది. ఎన్నికల ప్రక్రియలో జరుగుచున్న అవినీతి, బూటకపు ఎన్నికలు, ఓటర్లకు లంచం ఇవ్వటం, అపహరణ వంటి సంఘటనల మూలంగా ప్రజలకు ప్రజాస్వామ్య ప్రక్రియపై నమ్మకం ఎగిరి పోగలదు.

**మీకేమనిపిస్తోంది?**

రాజకీయాలలో కుటుంబ పెత్తనం అనేది మన ప్రజాస్వామ్యం ముందున్న పెద్ద సమస్య. రాజకీయంలో ఒకే కుటుంబ గుత్తాధిపత్యం ఏర్పడడం వల్ల ప్రజాస్వామ్యపు జగత్తు (democratic space)కుంచించుకుపోతుంది. సామాన్య ప్రజలకు సార్వజనిక రంగాలలో భాగస్వామ్యం లభించదు.

**రాజకీయపు అపరాధీకరణ :** రాజకీయ ప్రక్రియలో అపరాధులు భాగస్వాములగుట పెరుగుతుండటమనేది ప్రజాస్వామ్యం ముందున్న ఒక గంభీరమైన సమస్య. అపరాధ నేపథ్యం, అపరాధ స్వరూప ఆరోపణలు, అవినీతి ఆరోపణలు కలిగిన వ్యక్తులకు కొన్ని సమయాలలో రాజకీయ పార్టీల నుండి అభ్యర్థిత్వం ఇవ్వబడుతుంది. అందువల్ల రాజకీయాలలో డబ్బు, గూండాయిజం వంటి వాటికి ప్రాముఖ్యత పెరిగిపోతుంది. ఎన్నికల సమయంలో హింసను వాడుకోవడం జరుగుతుంది.

**సామాజిక సవాళ్ళు :** పైన పేర్కొనబడిన సవాళ్ళు కాకుండా ప్రజాస్వామ్యం ముందు కొన్ని సామాజిక సవాళ్ళు కూడా కలవు. నిరుద్యోగం, వ్యసనాలకు లోనగుట, క్షామము, వనరుల అసమాన పంపిణీ, పేదవారు-ధనికుల మధ్య పెరుగుతున్న అఘాతం, జాతీయత మొదలగు సామాజిక సమస్యలను పరిష్కరించుట అవసరం.

### భారతదేశ ప్రజాస్వామ్యం విజయవంతం చేయటానికి ఏమి చేయాల్సి వస్తుంది?

(1) ప్రజాస్వామ్యంలో అధిక మెజారిటీకి ఎక్కువ ప్రాముఖ్యత కలదు. ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతిలో మెజారిటీ పొందిన పార్టీ అధికారంలోకి వస్తుంది. పార్లమెంట్‌లో అన్ని నిర్ణయాలు మెజారిటీతో తీసుకోబడతాయి. అధిక సంఖ్యాకుల సమాజ సంక్షేమమే ప్రజాస్వామ్య ఉద్దేశం. మెజారిటీకి ప్రాధాన్యత నిచ్చినట్లయితె అల్ప మెజారిటీ కలిగినవారు, అల్ప సంఖ్యాకులుగా ఉన్న వారికి అన్యాయం జరిగే అవకాశముంది. ప్రజాస్వామ్యమనేది మెజారిటీ స్థానాలు పొందినవారితో పరిపాలించబడు ప్రభుత్వమయినప్పటికి అల్ప మెజారిటీ స్థానాలుగల ప్రజలను నిర్ణయ ప్రక్రియలో కలుపుకొని వెళ్ళుట, వారి ప్రయోజనాల గురించి ఆలోచించుట అనేది కూడా ప్రభుత్వ కర్తవ్యం. క్లుప్తంగా చెప్పాలంటే ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అందరి అభిప్రాయాలకు ప్రాముఖ్యత ఉండాలి. అదే విధంగా అధిక మెజారిటీ సాధించిన ప్రభుత్వం అనునది అధిక సంఖ్యాకులు గల సమాజపు ప్రభుత్వం అని చెప్పటానికి లేదు. అన్ని మతాలు, కులాలు, భాషలు, జాతి వర్గాలకు ప్రజాస్వామ్యంలోని నిర్ణయ ప్రక్రియలో భాగస్వాములగుటకు సమాన అవకాశాలు కల్పించబడాలి.

(2) భారతదేశంలోని కోర్టులు రాజకీయ ప్రక్రియ

మరింత పారదర్శకంగా జరుగుటకు మనస్ఫూర్తిగా ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ప్రత్యేకించి రాజకీయ అపరాధీకరణమును నిరోధించుట కొరకు అపరాధులను కఠినంగా శిక్షించి, రాజకీయ ప్రక్రియలో భాగస్వాములగుటను నిషేదం విధిస్తూ కోర్టులు నిర్బంధాన్ని అమలుపరుస్తున్నాయి.

(3) భారతదేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కావటానికి కేవలం ప్రభుత్వం, కార్యనిర్వహణ, న్యాయస్థానాల స్థాయిల్లో ప్రయత్నం చేయటం సరిపోదు. దీనికోసం సామాజిక, వ్యక్తిగత స్థాయిలో ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా ప్రయత్నం చేయాలి. ప్రభుత్వ మరియు పరిపాలన స్థాయిల్లో సర్వశిక్షా అభియాన్, స్వచ్ఛ భారత్ అభియాన్, గ్రామ సమృద్ధి యోజనా, స్వయం-సహాయ సంఘాల స్థాపన, మహాత్మా గాంధీ రాష్ట్రీయ గ్రామీణ రోజ్‌గార్ యోజన (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం) వంటి అనేక ఉపక్రమాలను అమలు చేస్తుంది. స్త్రీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచటానికి స్థానిక పరిపాలనా సంస్థలలో స్త్రీలకోసం 50% స్థానాలను కేటాయించడం (రిజర్వ్) జరిగింది.

4) భారతదేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే అన్ని స్థాయిల్లో పౌరుల భాగస్వామ్యం పెరగాలి. ప్రత్యేకించి ప్రభుత్వ వ్యవహారాల స్థాయిలో అది పెరిగినచో సార్వజనిక విధానాల స్వరూపం మారుతుంది. చర్చల ద్వారా (సంభాషణల ద్వారా) వాటి రూపకల్పన జరుగుతుంది. అధికారంలోకి రాలేకపోయిన వారితో బాటు కూడా ఇచ్చిపుచ్చుకోవటాలు ఉండటం ప్రజాస్వామ్యం యొక్క విజయానికి అవసరం.

సమానత్వం, స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం, లౌకికవాదం మన వ్యక్తిగత జీవనంలో కూడా ఈ విలువలను ఆదరించటం, కాపాడుకోవటం జరగాలి. మీరు దేశం యొక్క బాధ్యతాయుతమైన పౌరులు అనే భావనను ప్రతి ఒక్కరు కలిగియున్నట్లయితే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది.



## అభ్యాసం

5N3A28

**1. ఇవ్వబడిన ప్రత్యామ్నాయాల నుండి సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని కింది ఖాళీలను పూరించండి.**

(1) ప్రజాస్వామ్యంలో ......................... ఎన్నికల్లో పాల్గొని అధికారంలోకి ప్రవేశిస్తాయి.

(అ) రాజకీయ పార్టీలు (బ) కోర్టులు

(క) సామాజిక సంస్థలు (డ) పై వాటిలో ఏదీ కాదు.

(2) ప్రపంచంలోని అన్ని ప్రజాస్వమ్య దేశాల ముందున్న పెద్ద సవాలు అనగా ................ .

(అ) మత సంఘర్షణలు

(బ) నక్సలిజం యొక్క కార్యకలాపాలు

(క) ప్రజాస్వామపు వేర్లను మరింత లోతుకు తీసుకెళ్ళుట

(డ) గూండాయిజానికి ప్రాధాన్యత

**2. కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి సరియైన కారణాలను స్పష్టంగా రాయండి.**

(1) ప్రజాస్వామ్యం మనగలగాలంటే సమర్థవంతగా ఉండాల్సి వస్తుంది.

(2) సామ్యవాద తీవ్రవాద (నక్సలిజం) ఉద్యమంలో నేడు రైతులు, ఆదివాసీల సమస్యలు పెరుగుతున్నాయి.

(3) ఎన్నికల్లో అవినీతి మూలంగా ప్రజలకు ప్రజాస్వామ్య ప్రక్రియపైనున్న విశ్వాసం ఎగిరిపోగలదు.

**3. కింది భావనలను స్పష్టంగా రాయండి.**

(1) సామ్యవాద తీవ్రవాదం (నక్సలిజం)

(2) అవినీతి

**3. కింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులు రాయండి.**

(1) భారతదేశంలో ప్రజాస్వామ్యపు విజయం కోసం ఏయే అంశాలు అవసరం?

(2) రాజకీయపు అపరాధీకరణ జరగడంవల్ల ఎలాంటి పరిణామాలు జరుగుతాయి?

(3) రాజకీయ ప్రక్రియ పారదర్శకం కావటానికి ఎలాంటి ప్రయత్నాలు చేయబడుతున్నాయి?

### ఉపక్రమం

(1) అవినీతిని అరికట్టటానికి నీవు ఏయే నివారణోపాయాలను సూచించగలవు వాటి పట్టికను తయారుచేయుము.

(2) 'భారతదేశంలోని ఉగ్రవాదం' అను సమస్యపై తరగతిలో సమూహ చర్చలను నిర్వహించండి.

(3) 'వ్యసన ముక్తి' అను విషయంపై వీధి నాటకాన్ని ప్రదర్శించండి.

## రాజనీతి శాస్త్ర అభ్యాసం వల్ల...


భారతదేశంలోని ప్రతి పౌరుడు అనగా గ్రామంలో, తాలూకా ప్రాంతంలో లేదా పట్టణంలో నివసించేవాడు ఇలా ఎవరైనా కావచ్చు, ప్రతి రోజు అనేక పౌర మరియు రాజకీయ సమస్యలతో నిరంతరం ముడిపడి యుంటాడు. స్థిరనివాస ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్ లాంటి వాటి కోసం ఎవరిని కలవాలి? నీరు, సార్వజనిక స్వచ్ఛత విషయంలో ఎక్కడ ఫిర్యాదు చేయాలి? గృహ సంబంధ దస్తావేజులు ఎక్కడి నుండి పొందాలి? సార్వజనిక సౌకర్యాలను పొందుటకు ఏం చేయాలి? వంటి అనేక అంశాల గురించిన సమాచారం పౌరశాస్త్రం, రాజనీతి శాస్త్రం యొక్క అధ్యయనం ద్వారా తెలుస్తుంది. దేశ పౌరుడుగా తమకు గల హక్కులు-బాధ్యతల జ్ఞానం కూడా ఈ అధ్యయనం వలన కలుగుతుంది. భారతదేశంలో, భారతదేశం బయట మీరు ప్రయాణం చేయవలసి వస్తే పౌరునిగా అవసరమైన పరిజ్ఞానం ఈ విషయ అధ్యయనం ద్వారా ఏర్పడుతుంది.


పాఠశాల చదువు ముగించుకొని ఎప్పుడైతే నీవు భవిష్యత్తు గురించి ప్రణాళిక రూపొందించుకుంటావో అప్పుడు కూడా నీకు రాజనీతి శాస్త్ర విషయం సహాయపడుతుంది. కేంద్రీయ ప్రజాసేవా కమీషన్, మహారాష్ట్ర ప్రజాసేవా కమీషన్, బ్యాంకుల్లో నియామకాల కోసం జరుపబడు పరీక్షల పాఠ్యప్రణాళికలో భారతదేశ ప్రభుత్వం, రాజకీయం విషయాలను పొందుపరిచారు. నీవు వృత్తి అవకాశాల కోసం ఏ విధమైన రంగాన్ని ఎన్నుకొన్నను రాజనీతి శాస్త్రం అనునది దానికి ఆధారం అవుతుంది. అదే విధంగా అంతర్జాతీయ రాజకీయం, ప్రజా పరిపాలన, శాంతి, సంఘర్షణల గురించిన అధ్యయనం రాజనీతి శాస్త్రం లేకుండా జరుగదు. ఈ అధ్యయన విషయాలలో ఇప్పుడు అనేక ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయి. అవి కేవలం అధ్యాపన, పరిశోధన రంగాలలోనే కాకుండా సమాచార సాంకేతిక పరిజ్ఞానం, విధానాల విశ్లేషణ, రాజకీయ నాయకుల సలహా సంఘాలలో లభిస్తాయి.


ప్రపంచీకరణ వల్ల రాజనీతి శాస్త్రాన్ని వ్యవహారికంగా ఉపయోగించుకోవచ్చుననే అనేక అవకాశాలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం, రాజకీయాల గురించి తెలిసిన పరిశోధకులు, మధ్యవర్తిత్వ వ్యక్తుల అవసరం నేడు రాజకీయ పార్టీలకు, పీడిత వర్గాలకు, ప్రభుత్వేతర సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు కలదు. రాజకీయ ప్రక్రియ, ఉద్యోగిస్వామ్య యంత్రాంగం గురించి తెలిసిన మరియు విశ్లేషణాత్మక కౌశల్యం కలిగిన వ్యక్తుల అవసరం కలుగుతుంది.

# छत्रपती शिवाजी महाराज स्मृतिग्रंथ

- सामान्य रयतेच्या कल्याणासाठी स्थापन केलेल्या स्वराज्य स्थापनेची कथा उलगडणारे पुस्तक.
- छत्रपती शिवाजी महाराजांच्या उत्तुंग कार्य व त्यामागची तेवढीच उत्तुंग व उदात्त भूमिका वाचकांसमोर आणणारे प्रेरणादायी वाचन साहित्य.
- इतिहास वाचनासाठी पूरक असे संदर्भ पुस्तक.







- इतिहास वाचनासाठी पूरक अशी संदर्भ पुस्तके.
- निवडक लेखक, इतिहासकारांचे प्रेरणादायी लेख.

**पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेतस्थळावर भेट द्या.**

**साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.**

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

इतिहास व राज्यशास्त्र इ. १० वी (तेलुगु माध्यम )

₹ 56.00

